www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

బుధవారం | 21-3-2018 | పేజీలు: 18 + 28 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 సంచిక: 335 | శ్రీవిళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, శుక్లపక్షం; తిథి: చవితి మ. 3.29 తదుపరి పంచమి; నక్షత్రం: భరణి రా. 7.02 తదుపరి కృత్తిక; వర్జ్యం: తె. ఉ. 6.36 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.59-12.47; అమృతఘడియలు: మ. 2.22-3.55; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.23; సూర్యాస్తమయం: 6.23 | హైదరాబాద్ సిటీ

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఉచిత వైద్యం?

అందరికీ పరిమితుల్లేని చికిత్స.. ఉచితంగా ఆరోగ్య సేవలు

కేసీఆర్ మరో భారీ పథకం.. ఎన్నికల ముందు ప్రకటన!?



రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో భేటీ అయిన సీఎం కేసీఆర్

ఫ్రంట్ దిశగా..

మరిన్ని రాష్ట్రాలకు సీఎం.. తొలుత యూపీ, మహారాష్ట్రకు.. ఆ తర్వాత ఢిల్లీ మీడియా ముందుకు

ఫెడరల్ ఫ్రంట్‌వైపు అడుగులు.. బెంగాల్ పర్యటన విజయవంతం.. గవర్నర్‌కు నివేదన

పవార్ ఆధ్వర్యంలో సమావేశం కానున్న విపక్షాలు.. హాజరుకానున్న మమతా బెనర్జీ 6

నాలుగు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం.. సోనియా, రాహుల్‌తోనూ మమత మంతనాలు

పెట్టుబడి సాయం పథకంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేసిన సీఎం కేసీఆర్.. దేశంలో ఎక్కడా లేని మరో పథకాన్ని ప్రవేశ పెట్టబోతున్నారా!? పేద, ధనిక తేడా లేకుండా ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించనున్నారా!? నిరుపేదలకు ఆరోగ్యశ్రీ! ఉద్యోగులు, జర్నలిస్టులకు ఆరోగ్య పథకం! ఉచితంగా మందుల పంపిణీ! చిన్నారులకు కేసీఆర్ కిట్! గర్భిణులు, బాలింతలకు 12 వేల ఆర్థిక సాయం వంటి వినూత్న పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ సర్కారు.. అమెరికా తరహాలో సార్వత్రిక వైద్యాన్ని అందుబాటులోకి తేనుందా!? అవుననే అంటున్నాయి విశ్వసనీయ వర్గాలు!!



హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ మరో వినూత్న పథకాన్ని ప్రకటించబోతున్నట్లు సమాచారం. పేద, ధనిక తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ వైద్యాన్ని ఉచితంగా అందించేలా ఆయన సరికొత్త స్కీంకు రూపకల్పన చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా 'అందరికీ ఉచిత వైద్యం' అనే భారీ పథకంతో ఆయన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దూకుతారని సూచించాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతున్నామని, వచ్చే ఎన్నికల్లోనూ తమదే విజయమని భావిస్తున్న కేసీఆర్.. విజయాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి 'అందరికీ ఉచిత వైద్యం' పథకంతో ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు

మిగతా 2వ పేజీలో...

» ఆర్థిక మంత్రి పుట్టిన రోజు.. అందరికీ అది నచ్చిన రోజు!



మంత్రి ఈటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ తినిపిస్తున్న స్పీకర్, చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు

ఏ పార్టీకీ పుట్టగతులు లేకుండా చేస్తాం

బడ్జెట్‌పై చర్చలో ఈటల ఉద్ఘాటన

ముున్ముందు తెలంగాణలో ఉండేది టీఆర్ఎస్ మాత్రమే 6

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పథకాలపై త్వరలో సీఎం ప్రకటన

మంత్రి జవాబు.. బీజేపీ, టీడీపీ, సీపీఎం అసంతృప్తి.. వాకౌట్

తొలి దశలో పదో తరగతి వరకు

బోధనాంశంగా తెలుగు తప్పనిసరి

అన్ని రకాల బడుల్లో అమలు.. ఈ సమావేశాల్లోనే బిల్లు: సీఎం

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): 2018-19 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని మాధ్యమాల్లోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా తెలుగు భాషను ఒక సబ్జెక్టుగా బోధించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. ఈ విధానం అమలు చేయడానికి ఈ అసెంబ్లీ సమావేశంలోనే చట్టం తెస్తున్నట్లు వెల్లడించారు. మాతృభాష బోధన అమలుకు సంబంధించి తమిళనాడులోని విధానాన్ని అధ్యయనం చేసి వచ్చిన అధికారులతో సీఎం మంగళవారం ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించడంపై రూపొందించాల్సిన విధి విధానాలపై చర్చించారు. "మన మాతృభాష తెలుగును రక్షించుకోవడం, మన సంస్కృతిని కాపాడుకోవడం లక్ష్యంగా తెలంగాణలోని అన్ని

మిగతా 2వ పేజీలో...

అదుపులోనే అప్పులు

అమెరికా, జపాన్ అప్పులు చేశాయి

కేంద్రంలో మోదీ అప్పు చేయలేదా?

బీజేపీ రాష్ట్రాలు రుణం తీసుకోలేదా?

మన జీఎస్‌డీపీలో అప్పు 21 శాతమే

బీజేపీని నిలదీసిన సీఎం కేసీఆర్

ఉద్యోగులకు పీఆర్సీ, మధ్యంతర భృతి కూడా ఇస్తామని స్పష్టీకరణ 6

పోలవరంపై కేంద్రం కన్ను

పనులు, వ్యయంపై పీఎంవో ఆరా

ఒప్పందాలు, నిర్ణయాలపై పరిశీలన

జలవనరుల కార్యదర్శితో చర్చలు

అవకతవకలుంటే చెప్పాలని ఆదేశం

జలవనరుల నుంచి గడ్కరీ ఔట్? 16

మళ్లీ నిరాశే

మూడో రోజూ తేలని అవిశ్వాసం

సభ ఆర్డర్‌లో లేదన్న స్పీకర్

టీడీపీకి పెరిగిన విపక్షాల మద్దతు

మరోసారి నోటీసిచ్చిన టీడీపీ, వైసీపీ 16

సినిమా వాళ్లకు ఏమైంది?

ఏపీకి అన్యాయం చేస్తుంటే పట్టదా?

హీరోలు, ఆర్టిస్టులకు చేవ చచ్చిందా?

కోలీవుడ్‌ను చూసి బుద్ధి తెచ్చుకోండి

టీడీపీ నేత రాజేంద్రప్రసాద్ ఆగ్రహం



ఢిల్లీలో హోంమంత్రి రాజ్‌నాథ్‌తో టీఆర్ఎస్ ఎంపీలు

పక్కింట్లో పెళ్లయితే..

మన ఇంటికి రంగులేసుకుంటామా?

మాది సామంత రాష్ట్రం కాదు.. స్వార్థంతోనే అవిశ్వాసం

జనం కోసమే మా పోరాటం.. టీఆర్ఎస్ ఎంపీల స్పష్టీకరణ

రాజ్‌నాథ్‌తో భేటీ.. కోటా, రైతులు, వర్గీకరణపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమే తాము పోరాడుతున్నట్లు టీఆర్ఎస్ ఎంపీలు స్పష్టం చేశారు. తెలంగాణ ఎవరికీ సామంత రాష్ట్రం కాదన్నారు. రాజకీయ స్వార్థంలో భాగంగా ప్రజల మద్దతు పొందేందుకు ఏపీకి చెందిన పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వంపై అవిశ్వాసమంటే పిల్లలాట కాదన్నారు. టీడీపీ, వైసీపీల అవిశ్వాసంపై స్పందిస్తూ.. 'పక్కింట్లో పెళ్లయితే మన ఇంట్లో రంగులేస్తామా?' అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ గుణాత్మక మార్పు అనే అజెండాతో ముందుకు వెళుతుందన్నారు. కాంగ్రెస్ కోసమో, బీజేపీ కోసమో

మిగతా 2వ పేజీలో...

ఆ 39 మందీ చనిపోయారు!

ఐఎస్ రక్తకేళికి బలి.. మోసుల్‌లో మృతదేహాల గుర్తింపు

సుష్మ ప్రకటన.. కన్నీరే మిగిల్చిన నాలుగేళ్ల కిడ్నాప్ కథ

ఇరాక్‌కు భారత కూలీల వలస.. బందీలుగా పట్టివేత 18

చంపి పాతేసిన ఉగ్రవాదులు.. దేశమంతా ఆందోళన

మాల్స్, మల్టీప్లెక్సుల్లో పార్కింగ్ ఉచితం

1 నుంచి అమలు 13

సర్కారు ఉత్తర్వులు

తొలి అరగంట ఫ్రీ

ఆ తరువాత బిల్లును బట్టి సదుపాయం

మూడు విడతలుగా ఎంసెట్ కౌన్సెలింగ్

యూనివర్సిటీల్లో సీట్ల మిగులుకు చెక్

విద్యార్థుల నుంచి సర్టిఫికెట్ల సేకరణ 3



★ అందరిలోనూ భగవంతుడు



'స ఈశః అనిర్వచనీయ ప్రేమ స్వరూపః
స ప్రత్యక్ష సర్వేషాం ప్రేమరూపః'

ఈశ్వరుడు.. అనిర్వచనీయమైన ప్రేమయే స్వరూపముగా కలవాడు. అందరిలోనూ ప్రత్యక్షంగా ప్రేమ రూపంలో ఉంటాడు. ఇందుకు ఉదాహరణగా ఒక కథ. ఒక ఊరిలో ఒక భక్తుడుండేవాడు. భగవదారాధనలోనే సమయాన్ని గడిపేవాడు. ఒకరోజు అతనికి కలలో తను కొలిచే రూపంతో భగవంతుడు కనిపించి 'నీ భక్తికి మెచ్చి రేపు నేను నీ యింటికి భోజనానికి వస్తున్నాను. సిద్ధంగా ఉండు' అని చెప్పాడు. మర్నాడు అతడు దేవుడి కోసం పంచభక్ష్య పరమాన్నాలు సిద్ధం చేయసాగాడు. అంతలో ఒక బాలుడు వంటగది కిటికీలోంచి తొంగి చూస్తూ "నాక్కొంచెం పెట్టరా?" అని అడిగాడు. ఆ కుర్రాణ్ణి కసిరి పంపేశాడా భక్తుడు. మధ్యాహ్నమైంది. ఇంటిముందుకు ఒక భిక్షగాడు వచ్చాడు. అతణ్ని కూడా భక్తుడు ఉత్తిచేతులతో పంపేశాడు. సాయంకాలమైంది. ఓ సాధువు 'భవతి భిక్షాం దేహి' అంటూ వచ్చేడు. ఆ సాధువును కూడా ఏమీ పెట్టకుండా పంపించేశాడు భక్తుడు. రాత్రయిపోయింది. భగవంతుడు రాలేదు. అదే ధ్యాసతో నిద్రకూడా సరిగా పట్టలేదు ఆ భక్తునికి. ఆ కలత నిద్రలోనే అతనికి భగవంతుడు కనిపించాడు. 'స్వామీ నువ్వు ఈ రోజు నా యింటికి భోజనానికి వస్తానని రాలేదు' అన్నాడు భక్తుడు. అప్పుడా స్వామి.. 'నేను ఈ రోజు నీ యింటికి మూడుసార్లు వచ్చాను. కానీ నువ్వే ఏమీ పెట్టకుండా పంపించేశావు.' అన్నాడు. అప్పుడర్థమైందా భక్తుడికి ఆ రోజు తన ఇంటికి వచ్చిన ముగ్గురూ ఎవరో. 'ఎంత పొరపాటు చేశాను. ఎంత అపచారం చేశాను. నన్ను క్షమించు స్వామీ!' అని లెంపలు వేసుకున్నాడు. 'ఆకలిగొన్నవాడు ఏ రూపంలో వచ్చినా అది నా స్వరూపమే. మానవ సేవయే మాధవ సేవ' అని ఆ భక్తుడికి సత్యదర్శనం చేయించాడు భగవంతుడు.

-మురళీధర శర్మ

Paramjyothi పరంజ్యోతి

తెలుగు సబ్జెక్టు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంస్థల్లో తెలుగును సబ్జెక్టుగా బోధించాలని నిర్ణయించాం. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఇంగ్లిష్ మీడియంలో చదవడం అందరికీ అనివార్యమవుతున్నది. పిల్లల భవిష్యత్తును కూడా దెబ్బతీయవద్దు. అదే క్రమంలో తెలుగు కనుమరుగు కావద్దు. అందుకే ఆంగ్ల మాధ్యమంలో చదివే విద్యార్థులు కూడా తెలుగు భాష నేర్చుకోవాలనే నిబంధన పెడుతున్నాం. మొదట ఇంటర్మీడియట్ వరకు తెలుగును తప్పనిసరి చేయాలని భావించాం. అయితే ఇంటర్మీడియట్ (10+2) అన్ని విద్యాసంస్థల్లో ఒకే మాదిరిగా లేదు. ఇంటర్మీడియట్‌లో తెలుగును అమలు చేయడం కాస్త ఇబ్బందిగా మారుతుంది. మొదటి దశలో 10వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలని నిర్ణయించాం" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. తరగతుల వారీగా తెలుగులో బోధించాల్సిన అంశాలకు సంబంధించి సిలబస్ రూపొందించాల్సిందిగా తెలుగు యూనివర్సిటీ, సాహిత్య అకాడమీలకు ముఖ్యమంత్రి సూచించారు. భాషను కాపాడుకోవడంతో పాటు, మాతృభాష ద్వారా జీవితంలో ఉపయోగపడే విషయాలను విద్యార్థులకు బోధించాలని చెప్పారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తిని పెంచే అంశాలుండాలని వివరించారు. తెలుగు చదివే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉండడం కోసం అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసకుంటుందని, ప్రైవేటు పాఠశాలల్లోనూ తప్పనిసరిగా ఒక తెలుగు పండిట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి కడియం, మంత్రులు కేటీఆర్, జూపల్లి, పద్మారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ ఆచార్య, సాహిత్య అకాడమీ అధ్యక్షుడు సిధారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు.. తెలుగు సబ్జెక్టు తప్పనిసరి పేరుతో ఇంటర్మీడియట్‌లో సంస్కృతం సబ్జెక్టును ఎత్తివేయరాదని కోరుతూ సంస్కృతం బోధిస్తున్న అధ్యాపకులు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆందోళన చేశారు.

ఉచిత వైద్యం?

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. రాష్ట్రంలో ఎక్కువమంది ప్రజలు తమ సంపాదనలో అత్యధిక మొత్తాన్ని విద్య, వైద్యానికే ఖర్చు చేస్తున్నారు. దీనిపై గణాంకాలతో కూడిన సమాచారం సీఎం కేసీఆర్ వద్ద ఉంది. మారిన ప్రజల జీవన విధానం, ఆహారపు అలవాట్లు, రోగ నిరోధక శక్తి తగ్గడం, ఇతరత్రా అనేక కారణాల వల్ల వ్యాధుల బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. భారీగా పెరుగుతున్న వైద్య ఖర్చులతో చాలా మంది ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ విషయాన్ని ఉద్యమ నేతగా ఉన్నప్పుడే గుర్తించిన కేసీఆర్.. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వాస్పత్రుల పనితీరును మెరుగుపర్చడంపై దృష్టి సారించారు. ఆరోగ్యశ్రీ పథకం అమలును పటిష్ఠపర్చడం, ఉచిత వైద్య పరీక్షలు, కేసీఆర్ కిట్ల పంపిణీ, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు తదితర వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. తాజాగా, వైద్య ఖర్చుల నుంచి రాష్ట్ర ప్రజలకు పూర్తిగా విముక్తి కల్పించాలని సీఎం కేసీఆర్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఆరోగ్యశ్రీ కార్డులు, ఉద్యోగులు, జర్నలిస్టులకు హెల్త్ కార్డులతో కొంత పరిమితి మేరకు ఉచిత వైద్యం అందిస్తున్న నేపథ్యంలో ప్రజలందరినీ దీని పరిధిలోకి తీసుకురావాలని ఆయన ఆలోచిస్తున్నట్లు తెలిసింది. పేద, ధనిక తేడా లేకుండా వ్యాధులు ప్రతి ఒక్కరినీ గుల్లచేస్తున్న దరిమిలా ప్రభుత్వం తరఫున అందరికీ పరిమితి లేకుండా ఉచితంగా వైద్యం అందించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా ఎన్నికల ముందు ఈ పథకం ప్రకటిస్తారని అధికార టీఆర్ఎస్ ముఖ్యులకు ఇప్పటికే సంకేతాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఈ పథకం విధివిధానాలు ఇంకా ఖరారు కావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నా ప్రజలపై నయాపైసా భారం పడకుండా చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కేసీఆర్ ఆలోచన మేరకు అందరికీ ఉచిత వైద్యం పథకాన్ని ప్రకటిస్తే మాత్రం దేశంలో మరో సంచలనం అవుతుందని, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుందని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. 'హెల్త్ ప్రొఫైల్ ఆఫ్ తెలంగాణ' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులు ఇస్తామని ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ముందస్తుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి, మందులు అందిస్తే.. సదరు వ్యక్తులకు, కుటుంబాలకు ఆర్థిక భారం తప్పుతుందన్నది ప్రభుత్వ ఆలోచన. ఆ పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసి, ప్రతి వ్యక్తికి ఒక యునీక్ కోడ్ ఇస్తారు. రోగి ఎప్పుడు మందులు తీసుకోవాలి.. మళ్లీ ఎప్పుడు పరీక్షలకు రావాలన్న సమాచారం ఫోన్‌కు మెసేజ్ వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. దానికి కొనసాగింపుగానే ఉచిత వైద్యం పథకాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

కంటి పరీక్షల కార్యాచరణ సిద్ధం

రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేసేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. మూడు నుంచి ఆరు నెలల్లో మొత్తం నాలుగు దశల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. తొలి దశలో ఆశ వర్కర్లు ఇంటింటికీ వెళ్లి కంటి చూపు సమస్యలతో బాధపడేవారిని గుర్తిస్తారు. రెండో దశలో రోగుల రిజిస్ట్రేషన్, పీహెచ్‌సీ వైద్యుడిచే ప్రాథమిక పరీక్షలు, మందులు, అద్దాల పంపిణీ ఉంటాయి. మూడో దశలో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. నాలుగో దశలో శస్త్రచికిత్స చేయించుకున్న రోగులకు తదుపరి వైద్య సేవలు అందిస్తారు.

రక్తసంబంధిత వ్యాధులకూ..



జన్యుపరంగా సంక్రమిస్తూ.. జీవితాంతం ఇబ్బందిపెట్టే రక్త సంబంధిత వ్యాధులకు అడ్డుకట్టవేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శిశువు తల్లి గర్భంలో ఉన్న దశ నుంచే పరీక్షలు చేసి, నివారణ చేపట్టనుంది. ఇందుకోసం మూడు దశల్లో పరీక్షలు చేస్తారు. రోగ నిర్ధారణ జరిగితే.. వారికి సర్కారు ఉచిత చికిత్స కూడా అందించనుంది. అందుకోసం తొలిదశలో రెండు డే కేర్ కేంద్రాలను ప్రారంభించనుంది. 10-12 వారాల గర్భస్థ శిశువులకు ఈ పరీక్షలు చేస్తారు. పుట్టిన 1-2 ఏళ్ల చిన్నారులకు, 8వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు చేయాలని మార్గదర్శకాల్లో ఉంది. ఈ పరీక్షల కోసం రక్త నమూనాలను సేకరించే బాధ్యతలను ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులకు అప్పగిస్తారు. వాటిని స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలో పరీక్ష చేస్తారు. రాష్ట్రంలో 1.6 లక్షల మంది గర్భిణులు, 1.6 లక్షల మంది చిన్నారులు, 80 వేల మంది 8వ తరగతి విద్యార్థులకు తొలిదశలో రక్త నమూనాలను సేకరించి పరీక్షించనున్నారు. పరీక్ష చేసిన నమూనాలను చివరిగా జన్యు పరీక్షకు పంపుతారు. తీవ్రమైన వ్యాధిగ్రస్తులను డే కేర్ కేంద్రాలకు పంపించి రక్తం ఎక్కిస్తారు. తొలిదశలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రి, ఆదిలాబాద్ రిమ్స్‌లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,235 తలసేమియా కేసులున్నట్లు గుర్తించారు. తలసేమియా వ్యాధిగ్రస్థుల కోసం ఆరోగ్యశ్రీ పరిధిలో రెండు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఐఆర్‌సీఎస్-హైదరాబాద్, తలసేమియా సికిల్‌సెల్ సొసైటీ, హిమోఫీలియా సొసైటీ, కొన్ని ఎన్జీవోలు ఈ వ్యాధిగ్రస్థులకు సేవలందిస్తున్నాయి. వీటన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పరీక్షల కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది.

ఏమిటీ హిమోగ్లోబినోపతీస్?

తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా ఏ, హిమోఫీలియా బీ.. ఈ నాలుగు రకాల జబ్బులనే హిమోగ్లోబినోపతీస్‌గా వైద్య పరిభాషలో వ్యవహరిస్తారు. జన్యు సంబంధిత లోపాల వల్ల ఇవి కలుగుతాయి. ఈ జబ్బుల కారణంగా తీవ్రమైన రక్తహీనత కలుగుతుంది. రక్తం గడ్డకట్టదు. కాలేయం, ప్లీహం పెద్దదిగా కావడం, గాయమైతే రక్తస్రావం ఆగదు. తలసేమియా వచ్చిన వారికి నిత్యం కొత్త రక్తం ఎక్కిస్తుండాలి. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఏడాదికి సగటున రూ.2-2.5 లక్షల వరకు ఖర్చవుతుంది.

లోకం తీరు




ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
ఖమ్మం	39.0	23.0
ఆదిలాబాద్	38.8	16.7
హైదరాబాద్	36.9	22.3
విశాఖపట్నం	36.6	23.0
విజయవాడ	35.6	23.0

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దాదాపు 70వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. సర్వదర్శనానికి సుమారు 12గంటలు, దివ్యదర్శనానికి 2గంటల సమయం పడుతోంది. గురువారం సేవలకు సంబంధించి విజయాబ్యాంకులో బుధవారం లాటరీ ద్వారా జారీచేసే సుప్రభాతం:50, కల్యాణోత్సవం:80, డోలోత్సవం:25, అర్చన:12, తిరుప్పావడ:25టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో రూ.300 టిక్కెట్లు పొందడానికి www.ttdsevaonline.comలో సంప్రదించాలి.


- ఆంధ్రజ్యోతి, తిరుమల



నా వెనుక దేవుడున్నాడు

నా వెనుక బీజేపీ లేదు
నా వెనుక దేవుడు ఉన్నాడు
నా వెనుక ప్రజలున్నారు.

- రజనీకాంత్



గాంధీ కరడుగట్టిన హిందువు

మహాత్మాగాంధీ కరడుగట్టిన హిందువు. తాను సనాతన హిందువునని ఆయనే ఓ పుస్తకంలో చెప్పుకొన్నారు. హిందువులు ఎంతగా సనాతన వాదులైతే.. అంత ఉదారవాదులని భావించాలి. ఆ లెక్కన గాంధీ కరడుగట్టిన హిందువే.

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

ఆర్టీసీలో పీఆర్సీపై పురోగతి

- వారంలో స్పష్టత ఇస్తామన్న మంత్రులు
- సెలవు దినాలుగా సకల జనుల సమ్మెకాలం
- ఉద్యోగాల భర్తీకి పచ్చజెండా

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో కొత్త పీఆర్సీ అమలుపై కార్మికసంఘాలు కొంత పురోగతి సాధించాయి. వారం రోజుల్లో దీనిపై స్పష్టత ఇవ్వడానికి మంత్రులు ఒప్పుకొన్నారు. టీఎస్‌ఆర్టీసీలోని, కార్మికుల సమస్యలపై చర్చించేందుకు శాసనసభ కమిటీ హాలులో మంత్రులు ఈటల, హరీశ్‌రావు, మహేందర్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణతో కార్మిక సంఘ నేతలు వరుసగా రెండో రోజైన మంగళవారం సమావేశమయ్యారు. ఆర్టీసీలో కొత్త వేతనాలకు సంబంధించి పీఆర్సీని 2017 ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాల్సి ఉంది. దీనిపై ఆర్టీసీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ మేరకు తాజా సమావేశంలో దీనిపై చర్చించారు. వారం రోజుల్లో మరో సమావేశాన్ని నిర్వహించి ఫిట్‌మెంట్‌ను ప్రకటిస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు కార్మిక సంఘం నేతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఆర్టీసీ కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవు దినాలుగా మంజూరు చేయడానికి మంత్రులు అంగీకరించారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న సుమారు 2వేల డ్రైవర్, కండక్టర్, శ్రామిక్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించారు.

మైనారిటీ గురుకులాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు

- బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు

హైదరాబాద్ మార్చి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన విద్యార్థులకు 50% రిజర్వేషన్ కింద ప్రవేశాలు ఉంటాయని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు పేర్కొన్నారు. బీసీలకు 12%, ఎస్సీలకు 6%, ఎస్టీలకు 4% రిజర్వేషన్లు, ఓసీలకు 3% కలిపి మొత్తం 25% రిజర్వేషన్లు ఉంటాయన్నారు. అదేవిధంగా ముస్లింలకు 64%, క్రిస్టియన్లకు 7% పార్శీలకు 1%, బుద్ధిస్ట్, సిక్కులకు 1% చొప్పున ప్రతి తరగతిలో ముస్లిమేతరులకు 14 సీట్లకు పైగా ప్రవేశా లు లభిస్తాయని చెప్పారు. ప్రతి తరగతిలో బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసీలకు 1 చొప్పున రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఏప్రిల్ 20లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

అన్ని కోర్టుల్లో ప్రాసిక్యూటర్ కార్యాలయాలు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అన్ని కోర్టుల్లోనూ ప్రాసిక్యూటర్ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. హైకోర్టు అనుమతితో ఇప్పటికే జిల్లాల వారీగా కోర్టుల ప్రాంగణాల్లో అనువైన స్థలం కోసం సమాచారం సేకరిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రాసిక్యూషన్ శాఖ బలోపేతంపై అధికారులు దృష్టి సారించారు. ప్రస్తుతం కోర్టుల్లో ప్రాసిక్యూటర్లకు సరైన కార్యాలయాలు లేక సతమతమవుతున్నారు. కార్యాలయాలు నిర్మిస్తే పోలీసు శాఖతో సమన్వయం పెరుగుతుంది. ప్రాసిక్యూషన్ విభాగంలో సుమారు 400 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

పక్కింట్లో పెళ్లయితే..

(మొదటి పేజీ తరువాయి)

పోరాడబోమని.. ప్రజల అభివృద్ధే తమకు ముఖ్యమని చెప్పారు. రిజర్వేషన్లపై రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి వెల్లడించారు. పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాల ప్రారంభమైన రోజు నుంచీ తాము ఆందోళన చేస్తున్నామని, కొత్తగా టీడీపీ కోసం నిరసనలు చేయడం లేదని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు పోరాడతామని, తమపై చౌకబారు విమర్శలు చేయొద్దని హెచ్చరించారు. అవిశ్వాసంపై టీఆర్ఎస్ ఎందుకు మద్దతు ఇవ్వడం లేదని విలేకర్లు అడగ్గా.. 'పక్కింట్లో పెళ్లయితే మా ఇంట్లో రంగులు ఎందుకేస్తాం' అని ఎంపీ బూర నర్సయ్యగౌడ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. తెలంగాణ ఎవరికీ సామంత రాష్ట్రం కాదని చెప్పారు. కేసీఆర్‌ను ఎవరో ఆడిస్తున్నారని విమర్శిస్తున్నారని.. ఆయనే ఎవరినైనా ఆడించగలరన్న విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. టీడీపీ మమ్మల్ని అడిగి ఎన్డీయేలో చేరిందా? మమ్మల్ని అడిగి విడాకులు తీసుకుందా? అని నిలదీశారు. తమతో చర్చించకుండా అవిశ్వాస తీర్మానం పెడితే ఎలా మద్దతిస్తామని ప్రశ్నించారు. 12 రోజుల నుంచి తాము ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని ఎంపీ సీతారాంనాయక్ ఆరోపించారు. అసలు సభను నడిపే ఉద్దేశం బీజేపీకి ఉందో లేదో అర్థం కావడం లేదన్నారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే తాము రిజర్వేషన్లపై పార్లమెంటు సాక్షిగా గొంతెత్తామని ఎంపీ బాల్క సుమన్ పేర్కొన్నారు. దీనిపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ డిమాండ్ ఉందని చెప్పారు. టీఆర్ఎస్ ఎంపీలు రాష్ట్ర సమస్యలపై మంగళవారం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిశారు. రిజర్వేషన్లపై రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టాలని, వ్యవసాయానికి ఉపాధి హామీ(నరెగా)ని అనుసంధానించాలని, ఎస్సీ వర్గీకరణపై బిల్లును ఈ సమావేశాల్లోనే తీసుకురావాలని ఆయన్ను కోరారు. వీటిపై మంత్రిమండలిలో చర్చించి చెబుతామని రాజ్‌నాథ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీలు మీడియాతో మాట్లాడారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి తమ నిరసన అడ్డంకి కాదని వినోద్ తెలిపారు. స్పీకర్‌కు చిత్తశుద్ధి ఉంటే మద్దతిచ్చేవారి పేర్లు అడిగి మరీ చర్చకు తీసుకొచ్చే అవకాశముందన్నారు. నిరసన తెలిపే సమయంలో వెల్‌లో నిలబడి ఉంటామని, స్పీకర్ తమ కంటే చాలా ఎత్తులో కూర్చుంటారని.. ఆమె తలపైకెత్తి చూస్తే మద్దతిచ్చేవారిని సులభంగా గుర్తించవచ్చని చెప్పారు. అప్పటికీ కనిపించకపోతే లేచి నిలబడితే ఇంకా స్పష్టంగా కనిపిస్తుందని, ఇంత కన్నా గందరగోళం మధ్య కూడా బిల్లులను ఆమోదించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్, టీడీపీలు తమను నిందించడం సరికాదన్నారు. అవిశ్వాసం చర్చకు వస్తే ఏపీ హామీల అమలుపై తాము తప్పక మాట్లాడతామని ఆయన చెప్పారు.



పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్ ఎంపీలు

ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటా

- బీజేపీపై ఎంపీ కవిత ఆగ్రహం

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): "బీజేపీ తీరు చూస్తుంటే 'ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటా' అన్న చందంగా ఉందని టీఆర్ఎస్ ఎంపీ కవిత అన్నారు. సభా కార్యక్రమాలకు అడ్డుపడుతూ విలువైన సమయాన్ని వృథా చేసే ఎంపీల జీతాల్లోంచి కోత విధించాలని కోరుతూ బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. 'నో వర్క్.. నో పే' అంటూ ఆయన రాసిన లేఖను కవిత ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ పై వ్యాఖ్యలు చేశారు.

ఇంటర్ విద్యార్థులకు 'దోస్త్' మెసేజ్‌లు

- డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్లపై ప్రచారం

హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల(దోస్త్)పై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులందరికీ మెసేజ్ ద్వారా దోస్త్ సమాచారం అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఈ ఏడాది 5 లక్షలకుపైగా విద్యార్థులు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు రాశా రు. విద్యార్థులు ఇంటర్నెట్ నుంచి ఫలితాలు డౌన్‌లోడ్ చేసుకొనే సమయంలో మార్కుల మెమోతో పాటు దోస్త్ సూచనలు, సలహాల పేపర్ కూడా డౌన్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక, 2018-19 విద్యాసంవత్సరానికి గాను దోస్త్ ప్రక్రియలో అధికారులు కీలక మార్పులు చేశారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ ఏడాది నుంచి డిగ్రీలో ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు. వారి వారి సబ్జెక్టుల ఆధారంగా డిగ్రీ మొదటి సంవత్సరం లేదా రెండో సంవత్సరంలో ప్రవేశం కల్పించనున్నారు. ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు డిగ్రీలో బీకాం తీసుకునే అవకాశం ఇచ్చారు. దీనికోసం ఇంటర్‌లో సీఈసీ చేసిన విద్యార్థులకు 60%, ఇతరులకు 40% సీట్లు కేటాయించాలని నిర్ణయించారు. కాలేజీలు ఏ ప్రాంతంలో ఉన్నాయో సులువుగా తెలుసుకునేందుకు అన్ని డిగ్రీ కాలేజీలను జియో ట్యాగింగ్ చేయనున్నారు. మొబైల్ ద్వారా కూడా దోస్త్‌కు దరఖాస్తు చేసుకునేలా మార్పులు చేశారు. మరోవైపు, వరుస గా మూడేళ్లలో 25 శాతం కన్నా తక్కువ అడ్మిషన్లు నమోదైతే కోర్సులను, కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని, ఆ కాలేజీల వివరాలు దోస్త్ వెబ్‌సైట్‌లో పొందుపరచవద్దని వర్సిటీలను ఉన్నత విద్యామండలి ఆదేశించింది.

ఆన్‌లైన్ అడ్మిషన్ల షెడ్యూల్

తేది	ప్రక్రియ
08-05-2018	నోటిఫికేషన్ విడుదల
10-05-2018 నుంచి 26-05-2018 వరకు	దరఖాస్తు, వెబ్ ఆప్షన్లకు అవకాశం
27-05-2018 నుంచి 29-05-2018 వరకు	రూ.400 ఆలస్య రుసుముతో దరఖాస్తు
04-06-2018	మొదటి దశ సీట్ల కేటాయింపు
05-06-2018 నుంచి 12-06-2018 వరకు	కాలేజీల్లో రిపోర్టింగ్‌కు అవకాశం
13-06-2018 నుంచి 14-06-2018 వరకు	రెండవ విడత వెబ్ ఆప్షన్లు
19-06-2018	రెండో దశ సీట్ల కేటాయింపు
20-06-2018 నుంచి 25-06-2018 వరకు	కాలేజీల్లో రిపోర్టింగ్‌కు అవకాశం
జూన్ 26, 27 తేదీల్లో	మూడో విడత, చివరి విడత వెబ్ ఆప్షన్లు
30-06-2018	మూడో దశ సీట్ల కేటాయింపు
02-07-2018 నుంచి 04-07-2018 వరకు	కాలేజీల్లో రిపోర్టింగ్‌కు అవకాశం
02-07-2018	మొదటి సెమిస్టర్ తరగతులు

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.76.46	పాత ధర 68.23
కొత్త ధర రూ.76.46	కొత్త ధర 68.23
మార్పులేదు	మార్పులేదు



గరం చాయ్‌తో గ్లకోమా పరార్

లాస్ ఏంజెలిస్, మార్చి 20: తలనొప్పిగా ఉన్నా, అలసటగా ఉన్నా ఓ కప్పు చాయ్ తాగితే ఉపశమనం కలుగుతుంది. శరీరం ఉత్తేజితమై ఉల్లాసంగా పనిచేసేలా చేస్తుంది. అంతేనా ఆరోగ్యంగానూ చాయ్‌తో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అమెరికాలోని కాలిఫోర్నియా వర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రోజూ ఒక కప్పు గరం చాయ్ తాగితే నీటికాసులు(గ్లకోమా) ముప్పు తగ్గుతుందని అంటున్నారు. కాఫీతో మాత్రం ఆ ప్రయోజనం లేదని తెలిపారు.

ముఖ వర్ణము చెప్పున్ నీలోని భావముల్!

వాషింగ్టన్, మార్చి 20: ముఖాన్ని చూసి మదిలోని భావాలను చెప్పొచ్చా? అంటే కొన్ని సార్లు సాధ్యమే. కానీ, ముఖంపై ఉండే రంగును చూసి లోపల ఏం అనుకుంటున్నారో చెప్పవచ్చా? అంటే అసాధ్యం. కానీ, మనసులోని భావాలను ముఖ వర్ణంతో చెప్పవచ్చు అంటున్నారు శాస్త్రవేత్తలు. కనుబొమ్మలు, ముక్కు, చెక్కిళ్లు, దవడకు జరిగే రక్త ప్రసరణ రంగుతో సదరు వ్యక్తి అనుభూతులను 75% అంచనా వేయవచ్చని ఓహియో స్టేట్ వర్సిటీ పరిశోధకులు తెలిపారు.

3 విడతలుగా ఎంసెట్ కౌన్సెలింగ్

హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీల్లోని ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు ఇతర ప్రముఖ కాలేజీల్లోని సీట్ల మిగులుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి చెక్ పెట్టనుంది. దీనికోసం తొలిసారి ఈ ఏడాది నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్‌ను మూడు విడతల్లో నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు ఎంసెట్ కౌన్సెలింగ్‌ను 2 విడతల్లోనే నిర్వహిస్తున్నారు. అయితే, ప్రతి ఏడాది జేఎన్‌టీయూ, ఓయూ ఇంజనీరింగ్ కాలేజీల్లోని కొన్ని బ్రాంచుల్లో సీట్లు మిగిలిపోతున్నాయి. వీటిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు చివరలో ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు రావడంతో వెళ్లిపోతుండటమే సీట్ల మిగులుకు కారణం. అప్పటికి ఇక్కడ ఎంసెట్ కౌన్సెలింగ్ ముగుస్తుంది. దీంతో ఆ విద్యార్థుల సీట్లు ఖాళీగానే ఉండిపోతున్నాయి. ఈ కారణంగా గత ఏడాది ఓయూ, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ క్యాంపస్ కాలేజీల్లో సుమారు 300, అంతకు ముందు ఏడాది 500 వరకు సీట్లు మిగిలిపోయాయి. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎంసెట్ కౌన్సెలింగ్‌ను మూడు దశల్లో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఐఐటీ, ఎన్ఐటీల్లో అడ్మిషన్‌కు నిర్వహించే కౌన్సెలింగ్ జూలైకి పూర్తవుతుంది. ఆ తర్వాత ఎంసెట్ మూడో కౌన్సెలింగ్ నిర్వహించి ఖాళీ అయిన సీట్లను భర్తీ చేయవచ్చని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. అంతేకాదు, వర్సిటీల్లో సీటు సంపాదించిన విద్యార్థుల నుంచి అధికారులు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోనున్నారు. ఒక వేళ విద్యార్థి సీటు రద్దు చేసుకున్నా, ఐఐటీ, ఎన్ఐటీల్లో సీటు వచ్చినా ఆ సర్టిఫికెట్లు తిరిగి ఇచ్చేస్తారు. సర్టిఫికెట్లు తీసుకుంటే సీటు రద్దు చేసుకున్న విద్యార్థి సర్టిఫికెట్ల కోసం వస్తారు కాబట్టి.. అప్పుడు ఆ సీటు ఖాళీ అయిందనే విషయం అధికారులకు తెలియనుంది. ఈ విధంగా వర్సిటీల్లో సీట్ల మిగులుకు అధికారులు చెక్ పెట్టనున్నారు.

మెడికల్ పీజీ సీట్లలో ఇన్ సర్వీస్ కోటా ఎత్తివేత

- కోటాకు బదులుగా వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
- నీట్ మార్కులు, వెయిటేజీ ఆధారంగానే మెడికల్ పీజీ సీట్లు
- 2 జీవోలు విడుదల.. వ్యతిరేకిస్తున్న ఇన్ సర్వీస్ వైద్యులు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పీజీ వైద్య విద్యలో ఇన్ సర్వీస్ కోటాను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కోటాకు బదులుగా వెయిటేజీ ఇవ్వాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు భారతీయ వైద్య మండలి నిబంధనల మేరకు పీజీలో నేషనల్ పూల్‌కు 50 శాతం సీట్లు పోగా, మిగిలిన 50 శాతం సీట్లు స్థానికులకే దక్కుతాయని పేర్కొంటూ మంగళవారం రెండు వేర్వేరు జీవోలు విడుదల చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్ సర్వీస్ చేస్తున్న వైద్య విద్యార్థులకు పీజీ ప్రవేశాలలో ఫిక్స్‌డ్ కోటా ఉంది. అది క్లినికల్‌కు 30 శాతం, నాన్ క్లినికల్‌కు 50 శాతంగా ఉంది. దానినే ప్రభుత్వం ఎత్తివేసింది. ఇన్ సర్వీస్ వైద్య విద్యార్థులకు నీట్‌లో వచ్చిన మార్కులకు ఇన్ సర్వీస్ వెయిటేజీ మార్కులను కలుపుతూ మెరిట్‌ను నిర్ణయించనున్నారు.

వెయిటేజీ ఇలా ఇస్తారు..

- ఇన్‌సర్వీస్ వైద్య విద్యార్థులు గిరిజన ప్రాంతాల్లో మూడేళ్లు పూర్తిచేసి ఉంటే.. ఏడాదికి 10 చొప్పున గరిష్ఠంగా 30 మార్కులు ఇస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో మూడేళ్లు పూర్తిచేసి ఉంటే.. ఏడాదికి 8 మార్కుల చొప్పున గరిష్ఠంగా 24 మార్కులు కలుపుతారు.
- తాత్కాలిక, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వారికి వెయిటేజీ ఇవ్వరు.
- పీజీ వైద్యవిద్యను అభ్యసించాలనుకుంటున్న ఇన్ సర్వీస్ డాక్టర్లు "అర్హత సర్వీస్ సర్టిఫికెట్" కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- సంబంధిత విభాగాధిపతి ఇచ్చిన అర్హత సర్వీస్ సర్టిఫికెట్‌ను ధ్రువపత్రాల పరిశీలన సమయంలో కచ్చితంగా జతపరచాలి.

ఇలా వచ్చిన వెయిటేజీ మార్కులకు నీట్‌లో వచ్చిన మార్కులను కలుపుతారు. మొత్తం మార్కుల ఆధారంగా వారికి పీజీ సీట్లు లభిస్తాయి.

కోటా ఎత్తివేతతో అన్యాయం: సర్వీస్ డాక్టర్లు

ప్రభుత్వం విడుదల చేసిన జీవో తమ ప్రయోజనాలకు పూర్తి విరుద్ధంగా ఉందని సర్వీసు డాక్టర్లు అంటున్నారు. దీనివల్ల తాము నష్టపోతామని సర్వీస్ డాక్టర్లెవరికీ పీజీ సీటు దక్కే అవకాశాలుండవని పేర్కొంటున్నారు. కాగా, ఇప్పటిదాకా ఇన్ సర్వీస్ అభ్యర్థులు డిప్లొమా చేసిన సబ్జెక్టుల్లోనే పీజీ చేయాలనే నిబంధన ఉండేది. ప్రస్తుతం ఆ నిబంధనను తొలగించారు.

హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- భయంతోనే బహిష్కరించారు : ఉత్తమ్
- మమతను చూసి కేసీఆర్ నేర్చుకోవాలి : కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రాజ్‌భవన్ వేదికగా రాజకీయాలు : రేవంత్



సీఎల్పీ నేత జానారెడ్డి నివాసంలో భేటీ అయిన సందర్భంగా ఉత్తమ్‌తో ముచ్చటిస్తున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : శాసన సభ సభ్యత్వాల రద్దుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌ను అన్యాయంగా బహిష్కరించారని, దేశంలోని ఏ రాష్ట్ర శాసనసభలోనూ ఈ తరహా ఘటన జరగలేదని తెలిపారు. జానారెడ్డి నివాసంలో మంగళవారం జరిగిన సమావేశం అనంతరం ఆయన కోమటిరెడ్డి, రేవంత్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ అవినీతి బయటపడుతుందన్న భయంతోనే శాసనసభ, మండలి నుంచి కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యులు హెడ్‌ఫోన్ విసిరితేనే స్వామిగౌడ్‌కు గాయమైనట్లు చిత్రీకరించే ప్రయత్నం చేశారని, హైకోర్టులో అడ్వకేట్ జనరల్ అసలు ఆ వాదనే వినిపించలేదని చెప్పారు. కోమటిరెడ్డి మాట్లాడుతూ థర్డ్ ఫ్రంట్ గురించి సీఎం కేసీఆర్ మాట్లాడటమే ఓ విడ్డూరమన్నారు. ఓవైపు ప్రధాని మోదీకి మద్దతు తెలుపుతూ మరోవైపు థర్డ్ ఫ్రంట్ అంటే ఎలా..? అంటూ కేసీఆర్‌కు మమతాబెనర్జీ మొట్టికాయలు వేశారని ఎద్దేవా చేశారు. సీఎం పదవిలో ఉండి కూడా సాధారణ జీవితాన్ని ఎలా గడపాలో మమతను చూసి కేసీఆర్ నేర్చుకోవాలని హితవు చెప్పారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు, కుట్రలకు రాజ్‌భవన్ వేదికగా మారిందని, వాటిని ప్రగతి భవన్ అమలు చేస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్ విప్‌గా రామ్మోహన్‌రెడ్డి

సీఎల్పీ తరఫున విప్‌గా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిని నియమిస్తున్నట్లు స్పీకర్ మధుసూధనాచారికి జానారెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఇంతవరకు విప్‌గా వ్యవహరించిన సంపత్‌కుమార్ స్థానంలో ఈ నియామకం జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

న్యాయ పోరాటం చేద్దాం

ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు, సస్పెన్షన్‌పై ఏ విధమైన వ్యూహం అనుసరించాలనే విషయమై జానారెడ్డి నివాసంలో చర్చ జరిగింది. మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ స్పీకర్లు సురేష్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కోమటిరెడ్డి, సంపత్ రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయవచ్చా? అనే విషయం కూడా చర్చకు వచ్చింది. మొత్తం వ్యవహారంపై న్యాయస్థానంలో గట్టిగా పోరాటం చేయాలని, అవసరమైతే సుప్రీం కోర్టు వరకు వెళ్లాలని నేతలు నిర్ణయించినట్లు తెలిసింది. కాగా, శాసనసభ సభ్యత్వాల రద్దుపై టీపీసీసీ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ ఢిల్లీలోని చీఫ్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయనుంది.

కోమటిరెడ్డి, సంపత్‌కు గన్‌మెన్ ఉపసంహరణ

- పోలీస్ ఉన్నతాధికారుల నిర్ణయం

హైదరాబాద్/గద్వాల/నల్లగొండ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): శాసనసభ నుంచి బహిష్కరణకు గురైన కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్ఏ సంపత్‌కుమార్‌కు గన్‌మెన్‌ను ఉపసంహరించాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి నల్లగొండ, గద్వాల జిల్లా ఎస్పీలకు ఉన్నతాధికారులు సమాచారం చేరవేశారు. రెండు, మూడు రోజుల్లో ఉపసంహరణ ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఒక్కో ఎమ్మెల్యేకు నలుగురు చొప్పున మొత్తం ఎనిమిది మంది గన్‌మెన్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్నతాధికారుల నిర్ణయంతో వారంతా సంబంధిత జిల్లాల ఎస్పీలకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. మొన్న ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సైతం వీరిద్దరికీ వసతి సౌకర్యం కల్పించేందుకు అధికారులు నిరాకరించిన విషయం తెలిసిందే.

ధైర్యంగా పోరాడండి.. అండగా ఉంటాం!

- సంపత్‌కు భరోసా ఇచ్చిన రాహుల్

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల పక్షాన స్ఫూర్తిదాయకంగా పోరాటం చేయాలని, పార్టీ అధిష్ఠానం అన్ని విధాలా అండగా ఉంటుందని టీపీసీసీ నేతలకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలు ముగిసిన తర్వాత టీపీసీసీ నేతలతో రాహుల్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌సీ ఖుంటియా, సంపత్‌కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును రాహుల్‌కు వివరించారు. దీనిపై రాహుల్ మాట్లాడుతూ హైకోర్టులో సమస్య వస్తే, సుప్రీంకోర్టులో కేసులు వేసి వాదించేందుకు పార్టీ సీనియర్లు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీ ఉన్నారని భరోసా ఇచ్చారు. సంపత్‌కు మంచి వాగ్ధాటి ఉందని, పార్టీలో గొప్ప భవిష్యత్తు ఉంటుందని వ్యాఖ్యానించారు.

సెలవుల్లో పనిచేసినందుకు ఈఎల్స్ ఇవ్వాల్సిందే..

- జాక్టో టీచర్ల సంఘం

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవుల్లో (2016 సంవత్సరానికి గాను) మధ్యాహ్న భోజనం విధులకు హాజరైన ఉపాధ్యాయులకు ఈఎల్స్ ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం జాక్టో ఉపాధ్యాయ సంఘం నేతలు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కిషన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ కరువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వేసవి సెలవుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించిందని తెలిపారు. ఇందుకోసం 49 రోజుల పాటు విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఈఎల్స్ బదులు గౌరవ వేతనంగా రోజుకు ఎస్‌జీటీలకు రూ. 18.75, స్కూల్ అసిస్టెంట్లకు రూ. 25లు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమన్నారు.



మళ్లీ పుతిన్!

వ్లాదిమిర్ పుతిన్ మరోమారు నెగ్గుతారని, ఆరేళ్లపాటు రష్యాను ఏలుతారని అనుకున్నదే. ఆయన విజయం అనూహ్యమైనదేమీ కాదు. అయితే, 76శాతం ఓట్లతో ఆయన సాధించిన ఘన విజయం కూడా గిట్టనివారికి గొప్పగా కనిపించడం లేదు. 2012లో పోలైన్ల ఆయనకు మరో పన్నెండుశాతం ఓట్లు అధికంగా దక్కాయి. పుతిన్ తరువాతి స్థానంలో ఉన్న ప్రత్యర్థికి 11శాతం మాత్రమే వచ్చి, మిగతా అభ్యర్థులకు నామమాత్రపు ఓట్లు పడ్డాయి. తన ప్రధాన ప్రత్యర్థిని బరిలో నిలవనీయకుండా చేసినందునే పుతిన్ ఈ ఘన విజయాన్ని దక్కించుకొని వుండవచ్చును కానీ, ఎవరు బరిలో ఉన్నా పుతిన్ నెగ్గడమైతే ఖాయమన్నది నిజం. దేశాధ్యక్ష పదవికి రెండుపర్యాయాలు మాత్రమే పోటీ చేయాలన్న నిబంధన కారణంగా రెండు దశాబ్దాలుగా ఆయన అధ్యక్షుడిగా, ప్రధానిగా అవతారాలు మారుస్తూ అధికారాన్ని కాపాడుకొస్తున్నమాట వాస్తవం. కన్నుమూసేవరకూ కుర్చీనే అంటిపెట్టుకొని ఉండాలన్న కోరిక తనకేమీ లేదని మరోమారు ఉద్ఘాటించిన పుతిన్ ఆ మాటకు కట్టుబడతారో లేదో అప్రస్తుతం కానీ, ప్రస్తుతానికైతే 2024వరకూ అధికారంలో ఉంటారు.

జోసెఫ్ స్టాలిన్ తరువాత సుదీర్ఘకాలం రష్యాను ఏలుతున్న నాయకుడు ఆయనే. యూరప్‌కు నచ్చినా లేకున్నా ఆయన తన ప్రజలకు నానాటికీ నచ్చుతున్నారన్నదీ, ఎన్నికల అక్రమాలకు పాల్పడినా ప్రజాస్వామ్య విధానంలో మరోమారు అధికారాన్ని దక్కించుకున్నారన్నదీ నిజం. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత దానినీ, మిగతా ప్రపంచాన్నీ అమెరికా ఎలా ఆడించిందో తెలియనిదేమీ కాదు. సోవియట్ రిపబ్లిక్కుల్లో అమెరికా చక్రం తిప్పుతున్నప్పుడు రష్యా చేష్టలుడిగి చూడవలసి వచ్చింది. రష్యాను తిరిగి నిలబెట్టడం, చుట్టూ మోహరించివున్న అమెరికాను తరిమికొట్టడం అసాధ్యమనుకుంటున్న కాలంలో తాత్కాలిక ప్రాతిపదికన పుతిన్ అధికారంలోకి వచ్చారు. విచ్ఛిన్నమైపోయిన ఆర్థిక వ్యవస్థను గాడిన పడవేయడమే కాదు, తన పొరుగుదేశాల్లోకి చొచ్చుకొచ్చిన అమెరికా అనుకూల శక్తులను ఆయన తిరగ్గొట్టారు. ఒకప్పుడు సూపర్‌పవర్ అనిపించుకున్న తాము దుర్భరస్థితిలోకి జారిపోయామన్న వేదనానుంచి రష్యన్లను బయటపడవేసి ఆత్మస్థైర్యాన్ని నింపగలిగారు. రష్యాను తిరిగి ప్రాబల్య రాజ్యంగా నిలబెట్టే విషయంలో పుతిన్ అనేక తప్పిదాలకు పాల్పడివుండవచ్చు, తప్పటడుగులు అనేకం వేసి వుండనూ వచ్చు. కానీ, ఆ ప్రయత్నంలో ఆయన విజయం సాధించినమాట వాస్తవం.

మీడియాను నియంత్రిస్తూ, తప్పిదాలను ఎత్తిచూపేవారిని శిక్షిస్తూ, ప్రశ్నించేవారిని భయపెడుతూ పుతిన్ సానుకూల వాతావరణాన్ని సృష్టించుకున్నారన్నది ఆరోపణ. కానీ, ఉక్రెయిన్‌ను కొంతమేరకు స్వాధీనం చేసుకోవడం నుంచి అమెరికా, యూరప్ దాడికి ఎదురొడ్డి నిలవడం వరకూ పుతిన్ చర్యలు అనేకం ప్రజలను సంతృప్తిపరచిన మాట వాస్తవం. ఆయన మాటలు, దూకుడు, ఇతరదేశాల వ్యవహారాల్లో వేలుపెట్టడం ఇత్యాదివన్నీ రష్యా ప్రయోజనాల కంటే స్వప్రయోజనాల పరిరక్షణకోసం చేసేవేనన్న వాదనలూ లేకపోలేదు. అసద్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చాలని అమెరికా, దాని మిత్రదేశాలు ప్రయత్నిస్తున్నప్పుడు హఠాత్తుగా యుద్ధరంగంలోకి దూకిన పుతిన్ సహజంగానే వాటికి నచ్చడు. అమెరికా ఎన్నికల్లో తలదూర్చారన్న ఆరోపణలతో విధించిన ఆంక్షలు కానీ, రష్యా మాజీ గూఢచారి ఒకరు బ్రిటన్‌లో హత్యకు గురైన ఉదంతం కానీ ప్రజల్లో ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయకపోగా ఆదరణ మరింత పెంచినట్టు కనిపిస్తున్నది. ఆయన దేశాన్ని ఆర్థికంగా బలంగా తీర్చిదిద్దలేకపోవచ్చును కానీ, ప్రజల్లో వారు కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి ప్రతిష్ఠించగలిగారు. ఒక శక్తిమంతుడైన నాయకుడు ఉన్నాడన్న నమ్మకం రష్యన్లతో పాటు, భారత్ వంటి అనేక దేశాలకు కూడా అందించగలిగారు. 2024లోగా నిబంధనలన్నీ మార్చివేసి మరిన్ని పర్యాయాలు తానే అధికారంలో కొనసాగేట్టు చూసుకుంటారో లేదో తెలియదు కానీ, రష్యాను తిరిగి ఉన్నతంగా నిలబెట్టేందుకు ఆయనకు ఇక ఏ అడ్డంకులూ లేవు. అమెరికా విషయంలో ఇదే మాట చెబుతున్న ట్రంప్ తన అస్తవ్యస్త విధానాల ద్వారా ఆ పనిచేయలేరన్నది ఇప్పటికే అర్థమవుతున్నది. అంతర్జాతీయంగా పుతిన్ రాబోయే కాలంలో ఎంతటి విశిష్టమైన భూమిక పోషిస్తారన్నది అటుంచితే, భారతదేశ జీడీపీలో సగం మాత్రమే ఉన్న రష్యాకు ఆయన చేయవలసింది చాలా ఉన్నది. ఆర్థికరంగాన్ని పటిష్ఠపరచి సామాన్యుల జీవితాన్ని మెరుగుపరచేందుకు ఆయన ఈ పదవీకాలాన్ని వినియోగించడం అవసరం.

'భావ భారత' విప్లవకారుడు

హేతువాదం, మానవవాదం నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అజ్ఞానం, అంధ విశ్వాసాలు, అక్రమాలు ఒక వైపు రాజ్యమేలుతుంటే, దోపిడీ పీడనలు, అధికార దాహంతో కూడిన రాజకీయాలు, మతోన్మాదం, తీవ్రవాదం వంటివి మరోవైపు ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఇటువంటి విషమ పరిస్థితుల్లో అన్ని సమస్యలకు సరియైన పరిష్కార మార్గాలను చూపించ గలిగేది హేతువాద మానవ వాదాలే.

సమాజాన్ని బాగు చేయడానికి, సమస్యలను పరిష్కరించడానికి అనేక సిద్ధాంతాలు బయలుదేరాయి. వాటిలో ఉదారవాదం, మార్క్సిజం, సోషలిజం వంటివి ఉన్నాయి. ఆధ్యాత్మికవాదాలు, మత వాదాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో వీటికి అదనంగా గాంధీయిజం కూడా ఉంది. అయితే ఆచరణలో ఈ సిద్ధాంతాలన్నీ విఫలమైనట్టు చరిత్ర రుజువు చేసింది. ప్రజాస్వామ్య సిద్ధాంతమైనా పనికివస్తుందనుకుంటే అది రాజకీయ పార్టీల కుంపటిస్వార్థంలో పడి భ్రష్టుపట్టి పోయింది. అన్ని రకాల సిద్ధాంతాలను, వాదాలను పరిశీలించి వాటిలోని సత్యాసత్యాలను విశ్లేషించి, సత్యాలను స్వీకరించి అసత్యాలను విడనాడే వాదమే మానవవాదం. భారతదేశంలో అటువంటి మానవవాదాన్ని ప్రతిపాదించిన తత్వవేత్త ఎం.ఎన్.రాయ్ . దాన్నే రాడికల్ హ్యూమనిజం అని అంటారు. మిగతా సిద్ధాంతాలకు భిన్నంగా, ఆధునిక విజ్ఞాన శాస్త్రం మీద ఆధారపడి నిర్మించిన తాత్విక రాడికల్ హ్యూమనిజం లేదా నవ్యమానవ వాదం.

ఎం.ఎన్.రాయ్‌గా ప్రసిద్ధమైన మానవేంద్రనాథ్ రాయ్ (1887–1954) అఖండ మేధో సంపన్నుడు. ఉద్వేగ, హేతువాదాల మేలుకలయిక అతని మేధస్సు. ఆలోచనారంగంలో , ఆచరణరంగంలో అతడు ఆరితేరినవాడు. విప్లవ భావాలకు, విప్లవ ఆచరణకు నిలువెత్తు నిదర్శనం అతని జీవితం. విలక్షణమైన అతని జీవితం మూడు దశలుగా రూపొందింది. రాయ్ తీవ్ర జాతీయవాదిగా బయలుదేరి అంతర్జాతీయ స్థాయి కమ్యూనిస్టు నాయకుడుగా రూపొంది , సృజనాత్మక శక్తి



సమాజం ఏ రంగంలో అభివృద్ధిని సాధించాలన్నా ముందుగా ఆ మార్పు భావ రంగంలో రావాలి. ఆర్థిక, రాజకీయ, సామాజిక విప్లవాలకు ముందు భావ విప్లవం రావాలనేది మానవవాద దృక్పథం. ఇటువంటి భావ విప్లవానికి తోడ్పడేదే ఎం.ఎన్.రాయ్ ప్రవచించిన నవ్యమానవవాదం.

గల చురుకైన రాడికల్ హ్యూమనిస్టుగా తేలాడు. రాడికల్ హ్యూమనిజం తాత్వికరంగంలో భౌతిక వాస్తవికవాదాన్ని , సామాజిక రంగంలో సమతావాదాన్ని, రాజకీయరంగంలో పార్టీరహిత నిర్మాణాత్మక ప్రజాస్వామ్యాన్ని , ఆర్థికరంగంలో సహకార ఆర్థిక విధానాన్ని ప్రతిపాదిస్తుంది . ఆధునిక విజ్ఞానశాస్త్రం మీద ఆధారపడిందే భౌతిక వాస్తవికవాదం. వ్యక్తులే సమాజ నిర్మాతలు. వ్యక్తులను మినహాయిస్తే సమాజం ఉండదు. వ్యక్తి అభివృద్ధి సామాజికాభ్యుదయానికి ప్రమాణం కావాలి . అందుకే రాడికల్ హ్యూమనిజం వ్యక్తివాదాన్ని ప్రతిపాదిస్తుంది. కులం, మతం, జాతి, వర్గం, ప్రాంతం, లింగం, భాష, రంగు వంటి సంకుచిత తత్వాలకు మానవవాదంలో తావులేదు. ఈ సమష్టి తత్వాలు మనిషిని బలి తీసుకుంటున్నాయి. అందుకే వాటిని విడనాడాలి.సమానత్వ భావాన్ని ఆదరించి , ఆచరించాలి. అదే అభ్యుదయానికి పునాది.

సమాజం ఏ రంగంలో అభివృద్ధిని సాధించాలన్నా ముందుగా ఆ మార్పు భావ రంగంలో రావాలి. ఆర్థిక, రాజకీయ, సామాజిక విప్లవాలకు ముందు భావ విప్లవం రావాలనేది మానవవాద దృక్పథం . దేశాన్ని ఏ పార్టీ పాలించినా , చట్టాలు ఎన్ని తెచ్చినా సమాజంలో ఆశించిన ఫలితాలు రావడం లేదు . భావ విప్లవాలు విజయవంతం కానంతవరకు ఈ పరిస్థితులు కొనసాగుతూనేవుంటాయి. ప్రపంచ మానవాళిచరిత్రలో రెండే రెండు భావ విప్లవాలు విజయవంతమైనాయి. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో ప్రారంభమైన భావ విప్లవోద్యమం . అది విజయవంతమై అనేక విదేశాలకు సైతం చేరింది . ప్రపంచానికే ఆదర్శప్రాయమై దాదాపు వెయ్యి సంవత్సరాలు దేదీప్యమానంగా వెలిగింది. రెండవది ఐరోపా ఖండంలో 15, 16 శతాబ్దాలలో వచ్చిన భావ పునర్వికాసోద్యమం . దాన్నే రినైజాన్స్ ఉద్యమంగా పేర్కొంటారు. ఆ రెండు భావోద్యమాలు అద్భుతమైన సత్ఫలితాలను సాధించిరుునట్లు చరిత్ర సాక్ష్యం పలుకుతోంది. అటువంటి భావపునర్వికాసోద్యమం భారతదేశంలో నేటికీ రాకపోవడానికి ఇక్కడ కొనసాగుతున్న పౌరాణిక సంస్కృతే కారణం. ఆ సంస్కృతిని గట్టి పునాదుల మీద నిర్మించినవారు ఆచార్యత్రయం– శంకరాచార్య, రామానుజాచార్య, మధ్వాచార్య. వారు నిర్మించిన అంధకారయుగం వెయ్యేండ్లు దాటినా ఇంకా అంతరించి పోవడం లేదు. దానికి కారణం మతాలు, రాజకీయ పార్టీలు, మీడియా కుమ్మక్కై సంప్రదాయం పేరిట , సనాతన ధర్మం పేరిట ఆ విష సంస్కృతిని పెంచి పోషిస్తుండడమే . అందుకే నేడు హేతువాద , మానవనవమానవతకు నూతన మార్గాలువాద భావాలతో కూడిన తాత్విక భావ విప్లవం రావలసిన అవసరం సమాజంలో మునుపెన్నడూ లేనంతగా ఉన్నది. రాజ్యాంగంలోని అధికరణ 5లో రాసుకున్న విధంగా ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని , మానవ వాదాన్ని పెంపొందించడానికి మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పుడే భారతదేశంలో భావవిప్లవం విజయవంతమవుతుంది. ఇటువంటి భావ విప్లవానికి తోడ్పడేదే ఎం.ఎన్.రాయ్ మానవాళికందించిన రాడికల్ హ్యూమనిజం.

■ గుమ్మా వీరన్న

(నేడు ఎం.ఎన్.రాయ్ 132వ జయంతి)

'చలివేంద్రం' గురించి

17మార్చి 2018 శనివారం నాటి జనవాక్యంలో కె. రవీంద్ర కుమార్ అనే సహ పాఠకుడు ' చలివేంద్రం' అన్న మాట గురించి చర్చ చేశారు. దీనికి మూలం ' చలిపందిరి' అన్న మాట కావచ్చునని నలిమెల భాస్కర్ గారు అన్నట్టు ఆ పాఠకుడు రాశారు. చలిపందిరి అన్న మాటకు, చలివేంద్రానికి శబ్ద స్వరూపంలో చాలా తేడా ఉంది. 'శబ్ద రత్నాకరం'లో 'చలివేంద్రం' అన్నమాటే లేదు. 'చలిపందిరి' అన్న మాట మాత్రం అదే అర్థంలో ఆరూపంగా ఇచ్చారు. ప్రభావతీప్రద్యుమ్నం కావ్యంలో ఆ పదం ప్రయోగించినట్టు ఆ నిఘంటువు పేర్కొంది. "వేంద్రం" అన్న మాటకు "తాపము" అన్న అర్థాన్ని ఆ నిఘంటువే చెప్పింది. తాపవేళ చలువను కలిగించేది అనే అర్థంలో 'చలివేంద్రం' పుట్టి, చలివేంద్రంగా మారిందేమో? భాషావేత్తలు ఈ విషయంలో వివరణ ఇవ్వగలరని కోరుతున్నాను.

కె. రామమనోహర్, హైదరాబాద్

విద్యా వ్యాపారాన్ని వ్యతిరేకించండి!

చదువు మనిషి జీవితంలో ఒక భాగం మాత్రమే కాని చదువే జీవితం కాదు. మనుషులను చంపే చదువులను పారద్రోలి మనిషి వికాసానికి తోడ్పడే విద్యకై పోరాటం చేయాల్సిన అవసరముంది. అందుకే, 1) కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. 2) విద్యార్థులు చనిపోవడానికి ప్రత్యక్ష కారణమైన విద్యా సంస్థల యాజమాన్యాలపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి. 3) విద్యార్థుల మృతిపై సిట్టింగ్ జడ్జిచేత న్యాయ విచారణ జరిపించాలి... అన్న డిమాండ్లతో తెలంగాణ విద్యార్థి వేదిక ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

మార్చి 15 నుండి 22 వరకు గ్రామాలలో, 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతంగా ప్రచార క్యాంపెయిన్, మార్చి 24న జిల్లా కేంద్రాలలో నిరసనలు, మార్చి 27న విదార్థుల మృతికి కారణమైన కార్పొరేట్ కాలేజీల అనుమతి రద్దుచేయాలని ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడి.. కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము.

తెలంగాణ విద్యార్థి వేదిక (టివీవీ) రాష్ట్ర కమిటీ

ప్రశ్నల మొలకలు!

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

'అక్షరాలు గడ్డకట్టే చలిలోనూ మరణించవు. అక్షరాలు సాహసం కోల్పోయినప్పుడు మరణిస్తాయి, ఉక్కబోసే వాతావరణంలోనే మరణిస్తాయి.' అని రాసిన ప్రముఖ హిందీకవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత కేదార్ నాథ్ సింగ్ ఇక లేరు. 84 ఏళ్ల కేదార్ నాథ్ సింగ్ మరణించినప్పుడు ఢిల్లీలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించేందుకు ఆయన కవితాభిమానులు వేలాది మంది విచ్చేశారు. హిందీ సాహిత్యంలో అభ్యుదయ, నవ్య సంప్రదాయాలను ప్రవేశపెట్టిన కేదార్ నాథ్ మరణించిన నాడు భారత దేశం లో ఒక సంధియుగం నడుస్తోంది. స్వాతంత్ర్యాన్ని సాధించి, ఎన్నో పోరాటాలు, అస్తిత్వ, చైతన్య ఉద్యమాలు సాగిన నేలలో ప్రేమ్ చంద్, శ్రీశ్రీ, కేదార్ నాథ్ లాంటి కవులు గొంతెత్తిన నేలలో ఇవాళ అక్షరం మళ్లీ తన ఉనికిని వెదుక్కునే క్రమంలో ఉన్నది. తన స్వతంత్రతను మరోసారి నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉన్నది.

కేదార్ నాథ్ జన్మించింది ఉత్తర ప్రదేశ్ లోని గోరఖ్ పూర్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలోనే. గోరఖ్ పూర్ హిమాలయాల పర్వత పాదాల వద్ద నేపాల్ సరిహద్దుల్లో ఉంటుంది. ఇదే గోరఖ్ పూర్ లో అర్జునుడికి ప్రశ్నించడం నేర్పి, జవాబు చెప్పిన కృష్ణుడి భగవద్గీతను, ఉత్తర భారతంలో ఇంటింటా ప్రతి రోజూ పఠించే రామచరిత మానస్ ను కొన్ని కోట్లకు పైగా కాపీలు ప్రింట్ చేసిన గీతా ప్రెస్ ఉన్నది. ఈ గీతా ప్రెస్ ఆర్థిక ఇబ్బందులకు గురై మూత పడినప్పుడు ఇదే గోరఖ్ పూర్ లో అయిదు సార్లు గెలిచిన యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తనకున్న ఆధ్యాత్మిక నేపథ్యం రీత్యా ఆ ప్రెస్ ను కాపాడతారేమోనన్న ఆశను గీతాప్రెస్ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ వ్యక్తం చేశారు. కాని అదేమీ జరిగినట్లు లేదు. ఇదే గోరఖ్ పూర్ లో మెదడు వాపు వ్యాధికి గురై ప్రతి ఏడాది వర్షాకాలంలో వందలాది మంది మరణిస్తున్నా ప్రభుత్వాలు చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడవు. యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఒక ఆసుపత్రిలో ఇదే వ్యాధికి గురై చేరిన 30 మంది పిల్లలు ఆక్సిజన్ అందక ఊపిరాడక మరణించారు. ఇదే గోరఖ్ పూర్ లో ఆదిత్యనాథ్ ఖాళీ చేసిన నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి పరాజయం చెందారు. నిజానికి గోరఖ్ పూర్ నుంచి గెలిచిన ఆదిత్యనాథ్ ఎప్పుడో ఒకప్పుడు దేశానికి ప్రధానమంత్రి అవుతారని సంఘ్ పరివారం భావించింది. మోదీ తర్వాత హిందూత్వ రాజకీయాలకు సార్థకత కలిగించగల నాయకుడు యోగి ఆదిత్యనాథేనని భావించింది. బహుశా అందుకే ఆయనను గుజరాత్ లో ఎక్కువగా తిప్పకపోయినా కర్ణాటకలో ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే రంగంలోకి దింపి ప్రధాన ప్రచారాస్త్రంగా ఉపయోగించుకోవాలని బిజెపి నేతలు భావించారు. కాని కర్ణాటక ఎన్నికలను ప్రకటించక ముందే గోరఖ్ పూర్ లో బిజెపి ఓడిపోవడం బహుశా యోగి సమర్థతపై సంఘ్ కు అనుమానాలు రేకెత్తించవచ్చు. తమ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఒక యోగిని ప్రధానమంత్రి గా చూసే అదృష్టం గోరఖ్ పూర్ ప్రజలకు దక్కుతుందో లేదో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకరకంగా మోదీకి ఇది ఊరట కలిగించే విషయమే కాని ఉత్తర ప్రదేశ్ లో ప్రజల మనస్సు అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఏడాదిలోనే ఎందుకు మారిందో విశ్లేషణ చేసుకుంటే ఆ పరాజయం తన పీఠాన్ని కూడా కదలించవచ్చుననే ఆలోచన ఆయనకు రాక మానదు.

ఇంతకీ గోరఖ్ పూర్, ఫూల్ పూర్ లలో పరాజయానికి కారణం ఎవరు? ఇది యోగి ఆదిత్యనాథ్ పరాజయం కాదని, నరేంద్రమోదీ పరాజయం అని పార్లమెంట్ సెంట్రల్ హాలులో ఒక ఎంపి విశ్లేషించారు. ఇది మోదీ పరాజయం కన్నా బిజెపి పరాజయం అని అని మరో ఎంపి అంటున్నారు. ఇంతకీ ఇది ఎవరి పరాజయం? ఈ ప్రశ్నలకు జవాబు ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ కేబినెట్ లో మంత్రే చెప్పారు.

'ఉత్తర ప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వం కేవలం గుళ్లూ గోపురాలపై దృష్టి కేంద్రీకరించింది. తనను అధికారంలోకి తీసుకువచ్చిన పేద ప్రజల సంక్షేమం గురించి ప్రభుత్వానికి పట్ట లేదు. ఉత్తర ప్రదేశ్ గ్రామాల్లో అవినీతి తాండవిస్తోంది. మాటలు బాగానే చెబుతారు కాని ఆచరణలో మాత్రం జరిగింది శూన్యం. గత ఏడాదిగా యోగి ప్రభుత్వం ఏమీ చేయనందువల్లే గోరఖ్ పూర్, ఫూల్ పూర్ నియోజకవర్గాల్లో బిజెపి చిత్తుగా ఓడిపోయింది..' అని ఉత్తర ప్రదేశ్ లో దళిత మంత్రి ఓంప్రకాశ్ రాజ్ భర్ చెప్పారు.

యోగులకు కులం ఉండదని యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చిన కొత్తలో అన్నారు. కాని తమకు అధికారం లభించిందని ములాయం సింగ్ హయాంలో యాదవులు, మాయావతి హయాంలో దళితులు భావించినట్లే తమకు అధికారం లభించిందని యోగీ ఆదిత్యనాథ్ హయాంలో జాట్లు భావిస్తున్నారని వార్తలు వచ్చాయి. యోగి ప్రభుత్వంలో పోలీసు అధికారులతో సహా అత్యధికులు ఒకే వర్గానికి చెందిన వారే. యోగి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అలీఘడ్ లో ని కేశోపూడ్ జాఫరీ గ్రామంలో అక్రమనిర్మాణాన్ని వ్యతిరేకించినందుకు జాట్లు దళితులపై కాల్పులు జరిపారు. అంతకు ముందు సహరాన్‌పూర్ లోనూ భారీ ఎత్తున దళితులపై దాడులు జరిగాయి. దళితుల తరపున నిలిచి పోరాడినందుకు భీమ్ ఆర్మీ ఛీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ ను అరెస్టు చేశారు. హైకోర్టు బెయిల్ ఇచ్చినా మళ్లీ నాసా క్రింద నిర్బంధించారు.

ఈ పరిణామాల ప్రతిఫలనమేనా గోరఖ్ పూర్, ఫూల్ పూర్ లలో ఎస్ పి, బిఎస్ పి కలిసికట్టుగా పోటీ చేయడం జరిగింది? గతంలో కూడా బిజెపికి వ్యతిరేకంగా ఎస్ పి, బిఎస్ పి ఏకం అయిన సందర్భాలు లేకపోలేదు. ఆ ఐక్యత విఫలమైంది. కాని ఇప్పుడు జరుగుతున్న ఐక్యత ఒక చారిత్రక, సామాజిక పరిణామంలో భాగంగా జరుగుతున్నదా? గుజరాత్ లో జిగ్నేష్ మేవానీ, అల్పేష్ ఠాకూర్, యుపిలో చంద్రశేఖర్ ఆజాద్ లు ముందుకు రావడం ఈ పరిణామంలో భాగమేనా? ఒక చారిత్రక అవసర క్రమంలోనే ఎస్ పి, బిఎస్ పిలు కలిసికట్టుగా రాని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయా? విశ్లేషించాల్సిన అవసరం ఉన్నది

దేశమంతా ఘన విజయం సాధిస్తున్నామని, ఈశాన్యాన్ని చేజిక్కించుకున్నామని బిజెపి విర్రవీగుతున్న తరుణంలోనే ఒక చిన్న షాక్ ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల ఫలితాలు నిచ్చాయి. ఎన్డీఏ నుంచి తెలుగుదేశం తప్పుకోవడం, ఫెడరల్ ఫ్రంట్ వైపు మమత, కెసిఆర్ పావులు కదపడం, యుపిలో బిజెపికి భాగస్వామ్యంగా ఉన్న మరో ప్రాంతీయ పార్టీ నిరసన వ్యక్తం చేయడం, మొదలైన పరిణామాలు వరుసగా జరిగాయి. ఇవి చిన్న పరిణామాలా లేక మహాపరిణామానికి ప్రారంభమా? కర్ణాటకలో ఒక బిసి ముఖ్యమంత్రిని ఓడించడానికి ఒక అగ్రవర్ణ జాట్ ముఖ్యమంత్రిని రంగంలోకి దింపడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? పార్లమెంట్ లో ఇవాళ దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీలు బిజెపికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శిస్తున్నాయి. వాటిని నియంత్రించే శక్తి గానీ, వాటితో వ్యవహరించగల నైపుణ్యం కానీ బిజెపికి ఉన్నట్లు కనపడడం లేదు. బహుశా బిజెపికి పార్లమెంట్ ను ఎదుర్కొనే ధైర్యం లేదేమో? చర్చకు, ప్రశ్నలకు జవాబు ఇచ్చే శక్తి కోల్పోయిందేమో? పార్లమెంట్ లో అన్నాడిఎంకే ఇవాళ అవిశ్వాస పరీక్ష జరగకుండా అడ్డుకుంటున్నదేమో కాని దానికి ప్రేరణ భారతీయ జనతా పార్టీయేనన్న అనుమానాలు సర్వత్రా నెలకొన్నాయి. అవిశ్వాస పరీక్షను ఎదుర్కోవడానికి బిజెపి ఎందుకు వెనుకాడాలి.. ఇలాంటి సందర్భాలు వచ్చినప్పుడల్లా ప్రభుత్వాలు స్వయంగా విశ్వాస పరీక్షను ధైర్యంగా ఎదుర్కొన్న సమయాలున్నాయి .కాని అలా ఎందుకు చేయడం లేదు. దీని వల్ల తన స్వంత పార్టీ లోనే లుకలుకలు బయటపడుతాయని భయపడుతున్నదేమో అన్న అనుమానాలకు బిజెపి ఆస్కారం కలిగిస్తోంది. వెల్ లోకి వస్తున్న పార్టీల సమస్యల్ని తీర్చేందుకు కేంద్రం ఎలాంటి ప్రయత్నం చేస్తున్న దాఖలాలు కనపడడం లేదు. అంటే సభ ప్రతిష్టంభనకు గురి కావాలని ప్రభుత్వమే కోరుకుంటున్నదన్న విషయం స్పష్టం అవుతున్నది.

అవినీతిని నిర్మూలిస్తున్నామని, నల్లధనాన్ని అరికడుతున్నామని, బ్లాక్ మార్కెటీర్ల ఆటకడుతామని, స్మార్ట్ సిటీలను నిర్మిస్తామని, భారత్ ను స్వచ్ఛమయం చేస్తామని, మేక్ ఇన్ ఇండియాను అమలు చేస్తామని గత నాలుగు సంవత్సరాలుగా ఊదర గొడుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వం ఆచరణలో ఏమి చేసిందనే ప్రశ్న ఇప్పటికీ ప్రజల మనస్సుల్లో కదలాడుతోంది. నాలుగు సంవత్సరాల్లో కొట్టొచ్చినట్లు కనపడే దృశ్యాలు ప్రజలు పెద్ద ఎత్తున క్యూలలో నిలుచోవడం, పన్నులు కట్టలేక వ్యాపారులు కుదేలవడం, ధరలు పెరగడం, బ్యాంకులు అంటే భయం కలగడం, న్యాయవ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలూ కుంచించుకుపోవడం, మతభావనల్ని రాజకీయాల్లోకి చొప్పించి, ప్రశ్నిస్తే మత వ్యతిరేకిగా, దేశభక్తి లేదన్నట్లుగా చిత్రించడం, ప్రజల మధ్య ద్వేషాలు ప్రబలిపోయేలా చేయడం కనపడుతోందని ప్రచారాలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో అన్ని వర్గాలు, అన్ని రకాల ప్రచారం చేయడం ప్రారంభించడంతో ఏది నిజం, ఏది వాస్తవం తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో నిజాయితీని నిరూపించుకోవాల్సిన ప్రభుత్వం చర్చను తప్పించుకోవడం, ఎన్నికల్లో విజయమే పరమావధిగా వ్యూహరచనలు చేసుకోవడం ప్రచారాలు నిజమేనన్న అభిప్రాయాన్ని కలిగిస్తోంది. ఉత్తర ప్రదేశ్ లో దళిత మంత్రి ఒకరు ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ను ప్రశ్నించే ధైర్యం చేసినట్లుగా నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించే సాహసం ఏ కేంద్ర మంత్రి అయినా చేసే అవకాశాలు లేకపోలేదు. మోదీ బాహుబలి.. ఆయనను ఢీకొనడం అంత సులభం కాదు. అని ఒక సీనియర్ జర్నలిస్టు ఇటీవల ఒక చర్చాగోష్టిలో అన్నారు. కాని ప్రశ్నలకు ఆస్కారం కలిగినప్పుడు, ప్రశ్నించడం ప్రారంభమైనప్పుడు, అక్షరాలు ఫీనిక్స్ పక్షుల్లా మళ్లీ ఊపిరిపోసుకుంటున్నప్పుడు కాలం మారక తప్పదు. ఆ క్రమం ప్రారంభమైనదని పలు పరిణామాలు తెలుపుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)



ప్రశ్నలకు ఆస్కారం కలిగినప్పుడు, ప్రశ్నించడం ప్రారంభమైనప్పుడు, అక్షరాలు ఫీనిక్స్ పక్షుల్లా మళ్లీ ఊపిరిపోసుకుంటున్నప్పుడు కాలం మారక తప్పదు. ఆ క్రమం ప్రారంభమైనదని ప్రధాని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చోటు చేసుకొంటున్న పలు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

నవ మానవతకు నూతన మార్గాలు


అనంత విశ్వం, ప్రకృతి, జీవోత్పత్తి దాని పరిణామం, మానవ సమాజాలు వీటి పరిణామ వికాసాల గురించిన అనేక వాస్తవాలను ఆయా విజ్ఞాన శాస్త్రాలు నేటికి గొప్పగా ఆవిష్కరించి ఉన్నాయి. వీటిని సైతం అధిగమిస్తూ, ఇంకా వ్యవస్థాపరమైన పరిశీలన, పరిశోధనల అగాధాలవైపు దేశదేశాల శాస్త్రజ్ఞులు తమ దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికి సాధించిన విజయాలే ఎంతో మినుమిట్లు గొలిపేవిగా ఉన్నాయి. అయినా ఇంతవరకు మనిషికి తెలిసింది అల్పం. తెలియనిది అనల్పం, అనంతం. ఈ కఠిన వాస్తవం మనిషి వినయంతో వినమ్రుడై పట్టుదలతో ముందుకు పోవలసిన అవసరాన్ని మనకు గుర్తు చేస్తూంటుంది. ఈ విషయాలన్నీ మనకు సంపూర్ణంగా ఆకళింపై మన తాత్వికత మేరలను కొత్త దూరాలకు విస్తరింపజేయాలి. అప్పుడే మన అభ్యుదయానికి దృఢమైన చక్కని పునాది ఏర్పడుతుంది. దానిమీద సాధించగల్గిన నిర్మాణాలు పదికాలాలపాటు నిలుస్తాయి.

నేడు మానవ జాతి మొత్తం ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంఘిక, వాతావరణాది సంక్షోభాల నుండి అతి తక్కువ నష్టంతో బయట పడగల్గిన పరిష్కారాలు కనిపించేందుకు పలువిధాలైన విశృంఖల ఆలోచనల మథనం జరగాలి. ఒకే గాటిలో సుడులు తిరిగే మన ఆలోచనలు ఆ గాటి నుండి బయటికి కొత్త పరిష్కారాలను అన్వేషించాలి. ఒక సమస్యకు ఒకే పరిష్కారం మాత్రమే కాక పలువిధాలుంటాయి.. వీలైనన్ని చూసి అనువైవిధానాన్ని ఎన్నుకోగల్గిన నేర్పు కలిగితేనే మార్పు సుగమం అవుతుంది. ఆ దిశలో అందరి భావాల మథనం అవశ్యమైన మొదటి అడుగౌతుంది.

ఏ నాగరికతలోనైనా కొన్ని లక్షణాలు ఆయాదేశకాలాలకే విలక్షణమై ప్రత్యేకించి ఉంటాయి. కొన్ని, అన్ని ప్రాంతాలవారూ అన్వయించుకొని ఉపయోగించుకోగలవిగా ఉంటాయి. నేడు దేశాల మధ్య సంబంధాలు ప్రపంచమంతా వ్యాపించి చిక్కనౌతున్నాయి. భూగోళమంతా ఒకే కుటుంబమన్న సహస్రాబ్దాల కల కనుచూపుమేరలో– కొన్ని శతాబ్దాల దూరంలోనే అగుపడుతున్న తరుణంలో, ఆయా ప్రాంతాలకే విలక్షణమైన లక్షణాలను, తప్పుదారులు పట్టినవాటిని విడిచిపెట్టక తప్పదు. జీవ శాస్త్రజ్ఞులు నిర్వచించే 'ప్రకృతి ఎంపిక' సమాజాలకూ కొంత వరకూ అన్వయిస్తుంది.

నేడు ప్రపంచమంతా జరుగుతున్న ఈ కలిసిపోతలోని అంతరాంతర మూల సూత్రాలను కనుగొని, పాటిస్తే అతి తక్కువ ఆటుపోటులతో ప్రపంచీకరణ సాగిపోగల అవకాశముంది. ఈ మహత్తర మార్పుకు మనస్ఫూర్తిగా సిద్ధపడి, కాలం తీరిన వాటిని నిర్దాక్షిణ్యంగాతొలగించుకొని, కొత్తదనంలోని మంచిని నిండు మనసుతో ఆలింగనం చేసుకొందామన్న దృఢచిత్తంతో నడుచుకొన్నప్పుడే అది సాధ్యం.

నా దృష్టిలో ఇవీ ఆ మూలసూత్రాలు 1) మానవజాతి అభివృద్ధి అవిభాజ్యం. ప్రపంచ స్వరూపంలోని ఒక అవయవము గాయపడి జబ్బుపడితే మిగిలిన అవయవాలు సుఖపడలేవు. నరజాతి సమస్తం ఒకే రాతిలో మలచిన శిల్పంగా ఊహించి మన ఆలోచనల పరిధిని విస్తరించుకోవాలి 2) ప్రకృతి సంపద యావత్తూ భూగోళంపై నివసించే ప్రాణికోటికంతటికీ చెందుతుంది. అయితే ఆ సంపదపై హక్కులు స్థానికుల స్థాయి నుండి గ్లోబల్ స్థాయి వరకూ వివిధంగా ఉంటాయి. అందరికీ సమానం కాదు. అలాగే మనిషికీ వివిధ ప్రాణులకు కూడా హక్కులు ఒకేలా ఉండవు. 3) సమాజపు ఉత్పత్తి కేటాయింపులలో సామాన్యులకు, వారిలో ఆంత్రప్రొనార్లకు, ప్రతిభావంతులకు ఉత్తమ భాగం చెందాలి. వారి సేవలు సమాజాభివృద్ధికి కీలకమైనవిగా గ్రహించి తగు కేటాయింపులు జరగాలి. ఇందులో జాతి చిత్తశుద్ధితో నడచుకోవాలి. 4) ప్రకృతి సంపదను కనీస వ్యర్థంతో



గరిష్ఠంగా ఉపయోగంలోకి తెచ్చుకోవాలి. అలా ఉపయోగంలోకి తెచ్చుకొన్న సంపద వినిమయంలో కూడా వ్యర్థం అతి తక్కువగా ఉండేలా చూడాలి. అలా వ్యర్థాలు పోను మిగిలిన దాని వినిమయంలో చలనం– బుద్ధి– జీర్ణం, ఈ ప్రాథమిక ప్రక్రియల మధ్య అనుకూల నిష్పత్తి విధిగా పాటించాలి.

ప్రకృతి విపాకమంతటిలోనూ కదలికయే కీలకమైన అంశం. 'చలనాత్మకం కర్మ' అని మన పూర్వీకుల నిర్వచనం. నేటి భౌతిక శాస్త్రజ్ఞులు విశ్వంలో జరిగే సర్వస్వానికీ పరమాణు చలనమే మౌలికం అంటారు. మన ప్రయాణాలు, వలసలు, వస్తు రవాణా, శక్తి సరఫరా లేనిదే జరగదు. అలాగే ప్రాణుల శరీరాల్లో, చెట్లు చామలలో పదార్థాలు, శక్తీ పైకి, కిందకి రవావాణా అవుతుంటేనే ప్రాణులు, మొక్కలు బతికిఉంటాయి. ఇలా అంతర్గతంగా జరిగే రవాణాలకు, బయట జరిగే రవాణాలకు శక్తి వినిమయమవుతుంది. ఇందంతా చలనంకింద లెక్క చూసుకోవాలి...

మన దినకృత్యాలు, ప్రకృతి కలాపాల అదుపునకు, అదుపుచేయలేని చోట మనమే ఒదిగి ఉండేందుకు , మనిషి తగు నిర్ణయాలను అనుక్షణం తీసుకోవలసి ఉంటుంది. చిన్నవి, పెద్దవీ కూడా. ఆ నిర్ణయాలు సరైనవి తీసుకొనేందుకు తెలివితేటలు కావాలి. అలా బుద్ధిని నిశితంగా ఉంచి పెంపొందించేందుకు ప్రయత్నం జరగాలి.

ఒక ప్రకృతి వనరును ఉపయోగంలోకి తెచ్చుకొన్న తరువాత దానిని శక్తిగా మార్చినప్పుడే అది మనకు వినియమ యోగ్యమౌతుంది. అలా పదార్థంకాని, సహజశక్తిగాని మన వినియమానికి వీలైన శక్తిగా మార్చే ప్రక్రియే జీర్ణం.

ఎక్కడైనా, ఎప్పుడైనా వివిధ రంగాల మధ్య పెరుగుదలా అభివృద్ధీ సమానంగా ఉండవు. కారణం ఏ అభివృద్ధి అయినా అనేకాంశాల చర్యా ప్రతి చర్యల వల్లే జరుగుతుంది. ఆ అంశాల్లో ఒక్కొక్క దానినీ శాసించే సూత్రాలు వేరుగా

మన తాత్వికత మేరలను కొత్త దూరాలకు విస్తరింపజేయాలి. అప్పుడే మన అభ్యుదయానికి దృఢమైన చక్కని పునాది ఏర్పడుతుంది. దానిమీద సాధించగల్గిన నిర్మాణాలు పదికాలాలపాటు నిలుస్తాయి. సమాజాల పునర్నిర్మాణానికి ప్రపంచ వ్యాప్తంగా బుద్ధి జీవులు, మేధావులు ఏకమై విప్లవాల టెక్నాలజీని ముందుకు తీసుకెళ్లాలి.

ఉంటాయి. అన్నీ ఖచ్చితంగా సమపాళ్ళలో కలపడం అసంభవం. ఇంచుమించుగానే ఆ నిష్పత్తులు ఉంటాయి. ఈ అసమానత తొలగి అన్నీ సమాన స్థాయినందుకొనే పోటీలే మొత్తం అభివృద్ధి ప్రేరకాలుగా పనిచేస్తాయి. అవి అభ్యుదయ వాహనాలకు ఆరోగ్యకరమైన ఇంజన్లు. ఈ సత్యాలు జీవితంలో అనేక వైరుధ్యాల ద్వారా వ్యక్తమవుతాయి. ఒక వ్యవస్థలోనైతే అది కీలకమైన కేంద్రానికీ దాని ప్రభావానికి చివరనున్న కైవారానికీ మధ్య వైరుధ్యంగా కన్పిస్తుంది. వ్యక్తులలోనైతే వారిని అదుపులో ఉంచే కట్టడులకూ, అవి కాదని ధిక్కరిస్తూ ముందుకేగవలసిన అవసరానికీ మధ్య వైరుధ్యంగా బయట పడుతుంది.ఈ సూత్రాలు అచరణకు సాధ్యపడని నీతులు వల్లించే ఆదర్శవాది ఊహలు కావు. నేల విడిచిన సాములూ కావు. విశ్వ సృష్టి దాని పరిణామం; జీవోత్పత్తి దాని పరిణామం; సమాజాల, ముఖ్యంగా మానవ సమాజాల పరిణామం, మొదలైన వివిధ పరిణామాల చరిత్రలను వ్యవస్థా ధర్మాల వృద్ధి క్షీణతల దృష్టితో లోతుగా పరిశీలిస్తే ఈ సూత్రాలు స్పష్టంగా కన్పిస్తాయి.

ప్రజల్లో నాటవలసిన సంస్కార బీజానికి ఈ క్రింది ప్రాతిపదికలు కావాలి. 1) ఈ ప్రకృతిలోకెల్లా ప్రాణం– అందులో మనిషి ప్రాణం మిక్కిలి విలువైనది. దాని విలువకు సమానమైనది ఈ విశ్వంలో లేదు. ఆయుర్దాయం, పంచేద్రియాల సామర్థ్యం, జీర్ణశక్తి వంటివి జీవి పరిణామక్రమంలోనే ఏర్పడి ఉంటాయి. ఆ పరిమితులకు లోబడి ప్రతి మనిషీ సంపూర్ణాయుర్దాయంతో సంతృప్తిగా జీవించే అవకాశముండాలి.2) ప్రకృతిలో ఏదీ ఉచితంగా లభించదు. ఉచితానుభవమన్నది కేవలం ఒక అమాయక భ్రమ. ఉచితంగా అనుభవించామని భ్రమపడితే దాని నష్టం తెలీకుండా మరొక చోట మనం కాకపోతే మరెవరైనా భరిస్తుంటారు. హక్కులు– బాధ్యతలు, కాయకష్టం– శరీర సౌఖ్యం, సంతృప్తి– అసంతృప్తి, పుట్టుక– మరణం ఇలా అనేక వైరుధ్యాలు మన జీవితంలో పెనవేసుకొని ఉంటాయి. ఇట్టి జంటల్లోని అంశాలు ఒకదానికొకటి విరుద్ధంగా కన్పించినా సమయానుకూలంగా అన్వయించుకొంటే , ఒకదానితో ఒకటి సహకరించుకొంటాయి. ఒక దాన్నొకటి బలపరుస్తాయి. వీటిని అర్థం చేసుకొని తగురీతి ఉపయోగించుకోక, తగు మాల్యం చెల్లించేందుకు మనసురాక, అడ్డదారులు తొక్కి లాభం పొందుదామనుకొంటే మాత్రం వాటి దుష్ఫలితాలు క్రమంగా పేరుకొని పోయి చివర విశేషంగా నష్టాలు తెస్తాయి. లాభాల అనుభవం ఒక చోట అయితే, నష్టాలు దేశకాలాల్లో వేరుకావచ్చును. చివర జటిలమైన సమస్యల ఊబిని సృష్టిస్తాయి. 3) అడ్డదారులు తొక్కకుండా, ఎంత మేరకు మనం నిగ్రహం పాటిస్తామో, స్వంత లాభం కొంత మానుకొని వ్యవస్థను బాగుపరచే దిశలో లేదా పాతది కూల్చి దాని స్థానంలో కొత్తదాన్ని ఏర్పాటు చేసే దిశలో ఎంత మేరకు అడుగులు వేస్తామో అంతమేరకే వ్యక్తుల ఆయుః ప్రమాణమూ, వ్యవస్థల మన్నికా దక్షతా నిల్చి పెరుగుతాయి 4) మానవుల బలం , వ్యవస్థల బలం రెండూ వాటి బుద్ధిబలపు ఉన్నతి మీద దాని వెనుక నిలిచిన సంఘపు దన్ను మీద మాత్రమే ఆధారపడతాయి. అసలు బలం పుట్టుకయే వాటి నుంచి అయితే!5) పైన పేర్కొన్నట్టు ప్రకృతి వనరులు వెలికితీసి వాటి వినిమయంలో అతి తక్కువ వ్యర్థం పోయేలాగ చూసుకొంటూ, చలనం, బుద్ధి, జీర్ణం ఈ మూడింటి నిష్పత్తి అనుకూల స్థితిలో మెయిన్‌టెయిన్ చేయాలి, దాట కూడదు. ఈ ప్రాతిపదికాంశాలు ఐదూ గత చరిత్ర ప్రసాదించిన వివేకంలో పుట్టినవే కాని అన్యం కాదు. ఈ ప్రాతిపదికలపై సమాజాల పునర్నిర్మాణానికి ప్రపంచ వ్యాప్తంగా బుద్ధి జీవులు, మేధావులు ఏకమై విప్లవాల టెక్నాలజీని ముందుకు తీసుకెళ్లాలి.

■ సాధు సుబ్రహ్మణ్యం శర్మ

వేసవి తాపాలు.. బతుకు తంటాలు



నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ శివారులో ఉన్న తాటి వనంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసు కున్నది. కల్వకుర్తి-దేవరకొండ ప్రధాన రహదారికి అతి సమీపంలో దాదాపు 15 ఎకరాల్లో వందలాది తాటి, ఈత చెట్లు కాలి బూడిదయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు వేయడంతో ప్రమాదవశాత్తు వనమంతా మంటలు చెలరేగాయి. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. - చారకొండ



నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్‌లో వర్షాభావం వల్ల భూగర్భజలాలు అడుగంటిపోయాయి. పశు గ్రాసం కొరత తీవ్రమైంది. పశువులకు మేత వేయలేక, వాటి గొంతు తడపలేక చందంపేట, నేరెడుగొమ్ము, డిండి మండలాల రైతులు వాటిని ఏపీలోని గుంటూరు జిల్లాకు తరలిస్తున్నారు.- దేవరకొండ



వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని ధర్మాపూర్ ప్రజలు ఏళ్లుగా పడుతున్న అవస్థ ఇది. ఊర్లో బోర్లు, బావులు గానీ లేవు. తాగునీరు కోసం 3 కిలోమీటర్లు నడిచి వెళ్లి, అడవిలో ఓ చోట సన్నగా పారుతున్న చెలిమ నీటిని మోదుగాకులతో బిందెల్లో పట్టుకుంటారు. - కొడంగల్

ఇంటర్ విద్యార్థులకు 25న సివిల్స్‌పై అవగాహన సదస్సు



డాక్టర్ పి.వి.లక్ష్మయ్య

గుంటూరు(విద్య), మార్చి 20: ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు ఈ నెల 25న డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సిల్ మెంబర్, పార్ట్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పీవీ లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీతోపాటు సివిల్స్‌కు శిక్షణ, తదుపరి ఉన్నత చదువులు అనే అంశాలపై అవగాహన తరగుతులు ఉంటాయని పేర్కొన్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మధ్యాహ్నం 1.30 నుంచి సదస్సు ప్రారంభమవుతుందని, దీనికి రావాలనుకునేవారు 040-27671427, 8500218036 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

భార్యాపిల్లల్ని చంపేశాడు

క్షణికావేశంలో ఓ భర్త దారుణం.. పోలీసు స్టేషన్‌లో లొంగుబాటు



నిందితుడు సురేందర్(ఫైల్)

సురేందర్, వరలక్ష్మిల పెళ్లి ఫొటో(ఫైల్)

సరూర్‌నగర్/హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ఆ భర్త ఎంత కఠినాత్ముడో కదా! క్షణికావేశంలో కట్టుకున్న భార్యను.. ముక్కుపచ్చలారని తన ఇద్దరు పిల్లలను నిర్దాక్షిణ్యంగా చంపేశాడు. ఆపై.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. హైదరాబాద్ మీర్‌పేట పరిధిలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేటలో చోటు చేసుకున్న ఈ దారుణం స్థానికంగా పెను విషాదాన్ని నింపింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. గౌలీపురాకు చెందిన తుమ్మ మహేశ్, జ్యోతి దంపతులు ఏడాది క్రితం బడంగ్‌పేటలోని సాయి ప్రభు హోమ్స్‌కు వచ్చి నివసిస్తున్నారు. పెద్ద కూతురు వరలక్ష్మిని ఏడేళ్ల క్రితం బీహెచ్‌ఈఎల్ సమీపంలోని తెల్లాపూర్‌కు చెందిన ఆటో మెకానిక్ సంగిశెట్టి సురేందర్(35)కు ఇచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు నితీశ్(5), యశస్విని(3) సంతానం. సోమవారం వరలక్ష్మి పిల్లలతో కలిసి పుట్టింటికి వచ్చింది. అదే రోజు రాత్రి సురేందర్ కూడా అక్కడికి వచ్చాడు. అర్ధరాత్రి సురేందర్, వరలక్ష్మి మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఉదయం 7 గంటల ప్రాంతంలో తెల్లాపూర్‌కు వెళ్లేందుకు రెడీ అవుతుండగా దంపతుల మధ్య మరోసారి గొడవ జరిగినట్టు తెలిసింది. భార్యపై పగ పెంచుకున్న సురేందర్ మంగళవారం ఉదయం తన మామ మహేశ్, బావమరిదిని తనకోసం కల్లు తేవాలంటూ ఆదిభట్లకు పంపించాడు. అప్పటికే బాబు నితీశ్ నిద్ర లేవగా అతడికి వంటింట్లో అమ్మమ్మ జ్యోతి బిస్కెట్లు తినిపిస్తోంది. పాప యశస్విని ఇంకా నిద్ర లేవలేదు. మామ, బావమరిది బయటకు వెళ్లడం.. అత్త వంటింట్లో ఉండడంతో బెడ్‌రూంలో భార్య వరలక్ష్మిని సురేందర్ ఆమె చున్నీతోనే గొంతు బిగించి హత్య చేశాడు. అనంతరం నిద్రలో ఉన్న కూతురు యశస్వినిని ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి చంపాడు. తర్వాత అమ్మమ్మ వద్ద బిస్కెట్లు తింటున్న నితీశ్‌ను ఫోన్లో గేమ్ డౌన్‌లోడ్ చేసిస్తానంటూ బెడ్‌రూంలోకి పిలిచి గొంతు నులిమి చంపేశాడు. ఆ తర్వాత మీర్‌పేట పోలీసు స్టేషన్‌కు చేరుకుని లొంగిపోయాడు. అప్పటికే సురేందర్ తెల్లాపూర్‌లోని తన అన్నకు ఫోన్ చేసి విషయాన్ని చెప్పాడు. అతడి ద్వారా మహేశ్‌కు, ఆయన భార్య జ్యోతికి దారుణం తెలిసింది. దీంతో జ్యోతి గదిలోకి వెళ్లి చూసే సరికి ముగ్గురూ అచేతనంగా పడివున్నారు. భోరున విలపించిన జ్యోతి.. కూతురు, పిల్లలు కొన ఊపిరితో ఉన్నారేమోనన్న ఆశతో ఒవైసీ ఆస్పత్రికి తరలించింది. పరీక్షించిన వైద్యులు అప్పటికే ముగ్గురూ చనిపోయారని ధ్రువీకరించారు. తన తల్లిదండ్రులు ఇంటికి రావొద్దంటూ, ఇతర మహిళలతో మాట్లాడొద్దంటూ చీటికి మాటికి తనతో గొడవ పడుతుండడంతోనే భార్యను హత్యచేశానని.. తాను జైలుపాలైతే పిల్లలు అనాథలవుతారని భావించి వారినీ చంపేశానని నిందితుడు పోలీసుల ఎదుట చెప్పినట్టు సమాచారం. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.



నిందితులను చూపుతున్న డీఎస్పీ సాయిబాబా

బాలికపై అత్యాచారం కేసులో 14మంది అరెస్టు

పరారీలో ఒకరు.. నిందితుల్లో తాత వరుసయ్యే వ్యక్తి

పినపాక , మార్చి 20: తీవ్ర సంచలనం సృష్టించిన పాండురంగాపురం బాలిక కిడ్నాప్, సామూహిక అత్యాచారం కేసును పోలీసులు ఛేదించారు. అత్యాచారం చేసిన 15మందిలో బాలికకు తాత వరుసయ్యే వ్యక్తి కూడా ఉన్నాడు! ఈ మేరకు 14మందిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. పుట్టినరోజు అని పాండురంగాపురానికి చెందిన బాలిక.. ఈ నెల 11న చాకెట్లు కొనుక్కునేందుకు దుకాణానికి వెళ్లింది. అక్కడే ఉన్న కుంజా ఏసు, భరత్, కిరణ్, వినోద్, నవీన్.. ఆమెను ఇంటి వద్ద దింపుతామని ఆటో ఎక్కించుకుని జానంపేట రిజర్వు ఫారెస్ట్ చప్టా ప్రాంతానికి తీసుకెళ్లి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితుల్లో ఏసు, భరత్ మరి కొందరికి ఫోన్‌చేసి రప్పించారు. తర్వాత వారూ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. స్పృహ కోల్పోయిన బాలికను నిందితులు అదే ఆటోలో అమరారంలో బాలికకు తాత వరుసయ్యే సమ్మిరెడ్డి వద్ద దింపారు. అతడు కూడా బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం తెల్లవారుజామున బాలిక.. తన అన్న ఇంటికి వెళ్లి జరిగిన దారుణాన్ని చెప్పుకొని భోరుమంది. ఊళ్లో పెద్దలు పంచాయితీ నిర్వహించారు. ఈ విషయాన్ని పోలీస్‌స్టేషన్ దాకా వెళ్లనీయొద్దని, నష్టపరిహారంగా రూ.5లక్షలు ఇస్తామని కొందరు ప్రలోభపెట్టారు. అయితే, బాలిక కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 15మందిపై కేసు నమోదుచేసి, 14మందిని అరెస్టు చేసినట్లు మణగూరు డీఎస్సీ సాయిబాబా చెప్పారు.



ఎల్లమ్మ ఆలయ హుండీలను లెక్కిస్తున్న సేవాసమితిసభ్యులు

కొమురవెల్లి మల్లన్నకు కానుకల వాన

3 నెలల జాతరలో 3 కోట్లకుపైగా ఆదాయం

చేర్యాల, మార్చి 20 : కొమురవెల్లి మల్లికార్జునస్వామికి కానుకల రూపంలో కాసులవర్షం కురిసింది. మంగళవారం ఇన్‌చార్జి ఈవో రామకృష్ణారావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. రూ.73,50,909 నగదు, 125 గ్రాముల బంగారం, 11,070 కిలోల వెండి, 21.25 క్వింటాళ్ల ఒడిబియ్యం లభ్యమయ్యాయి. గత డిసెంబరు 17న స్వామివారి కల్యాణంతో బ్రహ్మోత్సవాలు మొదలైనప్పటి నుంచి నాలుగుసార్లు హుండీ లెక్కించగా, మొత్తం రూ.3 కోట్లకుపైగా ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

'డప్పు, చెప్పు' వృత్తిదారులకు పెన్షన్!

45 ఏళ్లుపైబడిన వారికి నెలకు 1000

శాసనసభలో త్వరలో సీఎం ప్రకటన



హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): డప్పు, చెప్పులు కుట్టే వృత్తిదారులకు రూ.1000 పెన్షన్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. పెన్షన్‌పై ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటన చేయనున్నారు. అన్ని రకాల చేతివృత్తిదారులకు పెన్షన్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. వివరాలు అందగానే కేసీఆర్ శాసన సభలో పెన్షన్‌పై ప్రకటన చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మంది లబ్ధిదారులు ఉన్నట్లు ఆర్థిక శాఖ అధికారులు తేల్చారు. వారికి పెన్షన్ ఇస్తే ప్రభుత్వంపై నెలకు రూ.4 కోట్ల భారం పడనుంది. అందుకు ఏడాదికి రూ.48 కోట్ల ఖర్చవుతుందని అధికారులు భావిస్తున్నారు. 45 ఏళ్ల పైబడిన డప్పు, చెప్పులు కుట్టే వృత్తిదారులు ఈ పెన్షన్‌కు అర్హులు. కాగా, దళిత వృత్తిదారుల సంక్షేమంపై చొరవ తీసుకుంటున్నందుకు సీఎం కేసీఆర్‌కు టీఎమ్మార్పీఎస్ నేత యాతాకుల భాస్కర్ మాదిగ కృతజ్ఞతలు చెప్పారు.

అదుపుతప్పి గాల్లో వేలాడింది



కంకర లోడ్‌తో వెళుతున్న టిప్పర్ ముందు టైర్ పంక్చర్ కావడంతో అదుపుతప్పి ఫ్లైఓవర్‌పై ఇలా గాలిలో వేలాడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బాలరాజు, క్లీనర్ గణేష్ సురక్షితంగా బయటపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)కు కంకరలోడ్‌తో వెళుతున్న టిప్పర్ రాయగిరి ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి ముందు చక్రం టైరు పంక్చర్ అయ్యింది. దీంతో అదుపుతప్పి డివైడర్‌ను దాటి కుడివైపు ఫ్లైఓవర్ బ్రిడ్జి రక్షణ గోడను ఢీకొట్టి గాలిలో వేలాడింది. ప్రమాద సమయంలో అటుగా వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

- ఆంధ్రజ్యోతి, యాదాద్రి

ఆంధ్రజ్యోతి
సభాపర్వం
హైదరాబాద్ • బుధవారం 21 మార్చి 2018



నేను భువనగిరి ఎంపీ.. రాజయ్య వరంగల్ ఎంపీ: ముత్తిరెడ్డి



హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో తాను భువనగిరి ఎంపీగా గెలుపొందితే.. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వరంగల్ ఎంపీగా గెలుస్తారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో జాతీయ రాజకీయాల ప్రస్తావన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. అదే సమయంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అటుగా రావడంతో సరదాగా ఈ వ్యాఖ్యలు చేశారు. జాతీయ రాజకీయాల నేపథ్యంలో తాను సారు(కేసీఆర్) వెంటే ఉంటానన్నారు. దేశ వ్యవసాయరంగాన్ని పునర్నిర్మాణం చేసే శక్తి సీఎం కేసీఆర్‌కు ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవసాయానికి 70వేల టీఎంసీల సాగునీటిని అందించే అవకాశం ఉన్నా ఇన్నాళ్ల పాలించిన కాంగ్రెస్, బీజేపీలు నిర్లక్ష్యం చేశాయన్నారు.

60 దాటినోళ్లే ఢిల్లీకి

▸ నేను రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటా: జగదీశ్



హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మంత్రి హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నాయకులను వచ్చే ఎన్నికల్లో పార్లమెంటుకు పోటీ చేయించి ఢిల్లీకి పంపుతారని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్న నేపథ్యంలో మంత్రి జగదీశ్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. అరవై ఏళ్లు దాటిన నాయకులనే వచ్చే ఎన్నికల్లో ఎంపీలుగా పోటీ చేయించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. తాను మాత్రం ఎమ్మెల్యేగా పోటీ చేసి రాష్ట్ర రాజకీయాల్లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. తమ పార్టీలో చాలా మంది సీనియర్లు ఉన్నారని, వాళ్లందరికీ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మంగళవారం ఇక్కడ అసెంబ్లీ లాబీలో ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "ఎన్నికైన వాళ్లలో ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య 117. వీళ్లకి మాత్రమే అసెంబ్లీలోకి రావడానికి అనుమతి ఉంది. అలాంటిది బహిష్కరణకు గురైన వాళ్లకి రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేసే హక్కు ఎక్కడిది?" అని కాంగ్రెస్ నేతలు సంపత్‌కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఉద్దేశించి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తే అలంపూర్‌ను మించిన మెజారిటీ నల్లగొండలో టీఆర్ఎస్‌కి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమ జిల్లాలో ఇప్పటివరకు ఏ మంత్రి తిరగని విధంగా తాను పర్యటనలు చేస్తున్నానని చెప్పారు. "మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన సీఎల్పీ నేత జానారెడ్డి కూడా ఇప్పటివరకు ఆయన సొంత నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించలేకపోయారు. నేను నా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించాను"ని చెప్పారు.

అదుపులోనే అప్పులు

అమెరికా, జపాన్ అప్పులు చేశాయి.. అవన్నీ బుద్ధి తక్కువ దేశాలా..!

▸ కేంద్రంలో మోదీ అప్పు చేయడం లేదా?
▸ తెలంగాణ జీఎస్‌డీపీలో అప్పు 21 శాతమే
▸ కొత్త రాష్ట్రానికి శాపనార్థాలు పెట్టొద్దు
▸ రాష్ట్రంలో పథకాలు ఎక్కడైనా ఉన్నాయా?
▸ అసెంబ్లీలో బీజేపీని నిలదీసిన సీఎం కేసీఆర్
▸ పీఆర్సీ, మధ్యంతర భృతి ఇస్తామని వెల్లడి

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): "అమెరికా జీడీపీ 14 ట్రిలియన్ డాలర్లు. ఆ దేశ అప్పులు దాని కన్నా ఎక్కువే. జపాన్ రుణాలు ఆ దేశ జీడీపీ కంటే 250 శాతం ఎక్కువున్నయ్. ఆ రెండూ కూడా బుద్ధి తక్కువ దేశాలేనా? రాష్ట్రంలో పరిమితి లోబడే అప్పులు చేస్తున్నాం. అప్పులు తీసుకోవడమే కాదు.. పదేళ్ల ఉమ్మడి రాష్ట్రంలో రూ.1.12 లక్షల కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చు చేస్తే.. నాలుగేళ్లలో రూ.1.17 లక్షల కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చు చేశాం. అది కూడా పది జిల్లాల్లోనే. ఏం జరుగుతోందో తెలుసుకోకుండా విమర్శలు చేస్తే ఎట్లా!?" అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలదీశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. "బీజేపీ పాలించే రాష్ట్రాల్లో, కేంద్రంలో అప్పు తీసుకోకుండా ఉందా!? దేశ జీడీపీ రూ.167 లక్షల కోట్లు. కేంద్రానికి ఉన్న అప్పులు రూ.82 లక్షల కోట్లు. అంటే, జీడీపీలో 49.5 శాతం అప్పు ఉంది. అంతేనా, మూడేళ్లలో మోదీ ప్రభుత్వం అప్పులు చేయలేదా? 2016-17లో రూ.5,35,618 కోట్లు, 2017-18లో రూ.5,94,849 కోట్లు, 18-19లో రూ.6,24,271 కోట్లు అప్పు చేశారు. ఈ ఏడాది రూ.8.76 లక్షల కోట్లు అప్పు చేస్తున్నట్లు బడ్జెట్‌లో జైట్లీ చెప్పారు. కానీ, రాష్ట్రం అప్పులు తెలంగాణ జీఎస్‌డీపీలో 21 శాతం మాత్రమే. అది కూడా కేంద్రం తెచ్చిన ఉదయ్ ఒప్పందంతో రూ.9 వేల కోట్లు మా మీద పడ్డది. లేకుంటే 19 శాతం దాటదు" అని వివరించారు. నాలుగేళ్లలో ఒక్క మంచి జరగలేదా అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. "మిషన్ భగీరథ కనిపించదు. కనిపిస్తే వక్రం కనిపిస్తది. పేదల సంక్షేమం కనబడదు. ఉన్నాయా ఇన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఎక్కడైనా? హాస్టళ్లు ఉన్నాయా ఎక్కడైనా!? మనమిచ్చే పింఛన్ భారతదేశంలో ఒక్క బీజేపీపాలిత



రాష్ట్రమైనా ఇస్తోందా!? కేసీఆర్ కిట్‌ను తీసుకొని 'పుట్టిన కాడి నుంచి సచ్చిన కాడికి' స్కీమ్ తెస్తున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి చెప్పినాడు" అని తెలిపారు. నిర్మాణాత్మకంగా విమర్శిస్తే స్వీకరిస్తామని, తిమ్మిని బమ్మిని చేయవద్దని హితవు పలికారు. రాష్ట్రాన్ని పాజిటివ్ కేరెక్టర్‌లో తీసుకొని పోతున్నామని, కొత్త రాష్ట్రానికి శాపనార్థాలు పెట్టుకోవడం మంచిది కాదని చెప్పారు. రాష్ట్ర ప్రస్తుత వృద్ధి రేటు 22 శాతానికి పోతోందని, ఇది దేశంలోనే నంబర్ వన్ అని చెప్పారు. ఇక్కడున్న స్కీమ్‌లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్కచోటైనా ఉన్నాయా అని ప్రశ్నించారు.

నాలుగు రోజుల్లో రుణ మాఫీ నిధులు

"రైతు రుణ మాఫీలో 99 శాతం క్లియర్ చేశాం. 16 వేల కోట్లు ఇచ్చిన ప్రభుత్వం.. 100 కోట్లు ఇవ్వదా!? మూడు నాలుగు రోజుల్లోనే వంద శాతం క్లియర్ చేస్తాం. చెడ్డపేరు ఎందుకు తెచ్చుకుంటాం?" అని కేసీఆర్ స్పష్టం చేశారు. "17 వేల కోట్లు రుణమాఫీ చేశాం. దీనిపై కాంగ్రెసోళ్ల విమర్శలన్నీ సుద్దతప్పు. 38 లక్షల మంది రైతుల్లో ఒకరికో ఇద్దరికో జరగకపోవచ్చు. దీనిపై మాట్లాడడం సభకు గౌరవమా? మాట్లాడేటోళ్లకు గౌరవమా!? ఇసుక మీద ఇప్పుడు మేం తెచ్చే ఆదాయంలో కాంగ్రెసోళ్లు పది శాతం కూడా తేలేదు. ఎవడు మాఫియా? మాట్లాడేటోళ్లు మాఫియానా... మేం మాఫియానా!?" అని మండిపడ్డారు.

పీఆర్సీ వేస్తాం.. మధ్యంతర భృతి కూడా ఇస్తాం

దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు అత్యుత్తమ వేతనాలు ఇస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానికన్నా ఎక్కువే ఇస్తున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. "కలిగింది కాబట్టి.. ఉన్నది కాబట్టి ఇచ్చాం. ఉద్యోగస్తులకు ఖిలాఫ్ (వ్యతిరేకం) లేం. పీఆర్సీ టైమ్ అయిపోలే. తప్పకుండా పీఆర్సీ ఇస్తాం.. ఈలోగా మధ్యంతర భృతి కూడా ఇస్తాం" అని సీఎం ప్రకటించారు.

ఫ్రంట్ దిశగా..

▸ అసెంబ్లీ తర్వాత మరిన్ని రాష్ట్రాలకు సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మూడో కూటమి ఏర్పాటు దిశగా ఎవరి ప్రయత్నాల్లో వాళ్లు ఉన్నారు. ఇప్పటికే కోల్‌కతా వెళ్లి మమతా బెనర్జీతో చర్చించి వచ్చిన సీఎం కేసీఆర్.. అసెంబ్లీ సమావేశాల తర్వాత మరింత మందితో చర్చించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర పర్యటనలకూ ఆయన సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఖరారైన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 27న అసెంబ్లీ, మండలి ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించనున్నాయి. తర్వాత ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత కేసీఆర్ ఉత్తరప్రదేశ్ వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. కేసీఆర్ ప్రకటించిన ఫ్రంట్‌పై దేశవ్యాప్తంగా సానుకూల ప్రకటనలు చేసిన ముఖ్యుల్లో యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ కూడా ఉన్నారు. తదుపరి మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు వెళ్లి కలిసి వచ్చే ప్రాంతీయ పార్టీల నేతలతో భేటీ కావాలని భావిస్తున్నారు. నాలుగైదు రాష్ట్రాల్లో పర్యటించిన పిదప ఢిల్లీకి వెళ్లి ఫ్రంట్ ఏర్పాటు, ఆ ప్రకటన చేయడానికి కారణాలు, తన ఆలోచనలను జాతీయ మీడియాతో పంచుకోవాలని కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇక, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ వచ్చే వారంలో ఢిల్లీలో బీజేపీయేతర ప్రతిపక్ష పార్టీల సమావేశాన్ని నిర్వహించనున్నారు. దీనికి కూడా మమతా బెనర్జీ హాజరు కానున్నారు. మార్చి 26న ఢిల్లీ వెళ్లనున్న మమత.. 4 రోజులు అక్కడే ఉంటారు. యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌తోనూ ఆమె సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, ఫ్రంట్ ఏర్పాటు ప్రకటన తర్వాత తాను తొలిసారి చేపట్టిన అంతర్రాష్ట్ర పర్యటన, దీదీతో సమావేశం విజయవంతం కావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

ఫెడరల్ ఫ్రంట్ దిశగా అడుగులేస్తున్నాం: గవర్నర్‌తో కేసీఆర్

బీజేపీ, కాంగ్రెసేతర ప్రాంతీయ రాజకీయ శక్తులను ఏకం చేసే క్రమంలో తన పశ్చిమ బెంగాల్ పర్యటన ఫలప్రదంగా ముగిసిందని సీఎం కేసీఆర్ అన్నారు. రాజ్‌భవన్‌లో మంగళవారం ఆయన గవర్నర్ నరసింహన్‌ను కలుసుకున్నారు. దాదాపు గంటపావుపాటు వీరి భేటీ జరిగింది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలన్నీ బీజేపీకి దూరమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ శక్తులను ఏకీకరణ చేసి, కేంద్రంలో సత్తా చాటుతామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ అసైన్డ్ భూముల సవరణ చట్టంతోపాటు పీజీ మెడికల్ విద్యార్థులకు ఏడాది ప్రభుత్వ సర్వీసు నిబంధన బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టామని, ఆ బిల్లులు రాజ్‌భవన్‌కు చేరిన వెంటనే ఆమోదించాలని గవర్నర్‌ను సీఎం కేసీఆర్ కోరారు.

కార్బైడ్ వాడితే కఠిన చర్యలు

▸ పండ్ల మార్కెట్లలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాం: హరీశ్



హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): పండ్లను మాగబెట్టేందుకు కాల్షియం కార్బైడ్ వాడితే కఠిన చర్యలు తప్పవని మార్కెటింగ్ శాఖ మంత్రి టీ హరీశ్‌రావు హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని పండ్ల మార్కెట్లలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం శాసన మండలిలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. 2015-16, 2016-17లో నిర్వహించిన తనిఖీల్లో 623 అతిక్రమణలు జరిగాయని, ఇందులో 19 మందికి శిక్ష పడిందన్నారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌ను రంగారెడ్డి జిల్లా కొహెడలో, జగిత్యాలలోని మామిడి పండ్ల మార్కెట్‌ను చెల్గల్‌లో ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామన్నారు. ఖమ్మంలో పండ్ల మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, జిల్లా నుంచి ప్రతిపాదనలు పంపాలని కోరారు. అలాగే మిషన్ కాకతీయపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. చెరువులను బాగు చేసేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ఈ పథకానికి రూ.5 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రానికి నీతి ఆయోగ్ సూచించిందన్నారు. అయినా కేంద్రం నుంచి ఎలాంటి నిధులు రాలేదన్నారు. ఈ పథకం ద్వారా 244 టీఎంసీల నీటి సామర్థ్యం గల చెరువులను పునరుద్ధరిస్తామన్నారు. 10 లక్షల ఆయకట్టను స్థిరీకరిస్తామన్నారు. మొదటి దశలో 2.85 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామన్నారు. పంట దిగుబడి కూడా పెరిగినట్లు తెలిపారు.భూగర్భ జలాలు 6.1% నుంచి 9.2%కు పెరిగినట్లు తెలిపారు.

చెరుకు, ఉద్యాన పంటలకూ 'పెట్టుబడి'

▸ రైతులకు ఆర్డర్లీ చెక్కులు.. కౌలు రైతులకు ఇవ్వం
▸ స్థలాలిస్తే.. వెంటనే రైతు వేదిక భవనాలు: పోచారం



హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఉద్యానవన పంటలు, చెరుకు, శనగ వంటి దీర్ఘకాలిక పంటలకూ రెండు విడతల వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. చెరుకు ఏడాది పంట అని, దీనికి ఖరీఫ్, రబీ సీజన్ల వారీగా ఇచ్చే రెండు విడతల సాయాన్ని వర్తింపజేస్తారా? అని మంగళవారం శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పైసమాధానమిచ్చారు. ఈ పథకం కోసం బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించామన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ఈ ఏప్రిల్ 20 నుంచి, యాసంగికి నవంబరు 20 నుంచి చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. ఖాతా లేని బ్యాంకులోనూ రైతులు డబ్బు తీసుకోవచ్చన్నారు. 72,13,111 మంది రైతులకు రూ.4000 చొప్పున రెండు విడతల్లో ఏడాదికి రూ.8000 పెట్టుబడి సాయాన్ని అందిస్తామన్నారు. ఆర్‌వోఎఫ్ఆర్ కింద పట్టాలిచ్చిన భూములు, పోడు భూములకు సాయాన్ని అందించే విషయాన్ని కేసీఆర్ దృష్టికి తెచ్చామని, పునరాలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇక కౌలు రైతులకు ఆయా భూములపై శాశ్వత హక్కులు ఉండవని, అందుకే వారికి పెట్టుబడి సాయం ఇవ్వబోమని పోచారం స్పష్టం చేశారు. గ్రామాల్లో స్థలాలిస్తే వెంటనే రైతు వేదిక భవనాలను నిర్మిస్తామని చెప్పారు. ప్రతి 5000 ఎకరాలకు ఒకటి చొప్పున మొత్తం 2,638 క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి క్లస్టర్‌కు ఒక రైతు వేదిక భవనాన్ని నిర్మిస్తున్నామని, ఇందులోనే అగ్రికల్చర్ ఆఫీసర్ ఉంటారని, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ఉంటుందని తెలిపారు.

ఎన్డీఏకు మరికొందరు మిత్రుల దూరం!

▸ బీజేపీ అందర్నీ కలుపుకొనిపోవాలి: పాశ్వాన్

పట్నా, మార్చి 20: తెలుగుదేశం పార్టీ బాటలో మరిన్ని భాగస్వామ్య పార్టీలు సాగనున్నాయా? ఎన్డీఏకు గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నాయా? పూర్తిగా బయటపడడం లేదు గానీ వాటి వ్యాఖ్యల్లో ఆంతర్యం మాత్రం అదే! గడచిన మూడురోజులుగా-బిహార్‌కు రెండు కీలక మిత్ర పక్షాలు-లోక్‌జన శక్తి (ఎల్‌జేపీ), జేడయూల అధినేతలు చేస్తున్న వ్యాఖ్యలు ఈ సంకేతాలను ఇస్తున్నాయి. యూపీ, బిహార్ ఉప ఎన్నికలపై స్పందించిన రామ్ విలాస్ పాశ్వాన్- 'బీజేపీ కూడా అన్ని పార్టీలనూ కలుపుకొనిపోవాలి. కాంగ్రెస్ కూడా ఈ దేశాన్ని దశాబ్దాల పాటు పాలించింది. అందర్నీ కలుపుకొనిపోయి సమ్మిళిత సమాజాన్ని ఏర్పరచింది. బీజేపీ కూడా కాంగ్రెస్ నుంచి నేర్చుకోవాలి. సబ్‌కా వికాస్.. సబ్ కా సాథ్ అన్న నినాదాన్ని పూర్తిగా అమలు చేయాలి. రాష్ట్రాల వినతుల్ని సానుకూలంగా పరిష్కరించాలి. లేకుంటే కష్టమే' అని అన్నారు. దళితులు, మైనార్టీలలో బీజేపీ పట్ల ఏర్పడ్డ ప్రతికూల వైఖరిని మార్చేందుకు బీజేపీ ప్రయత్నించాలి అని కూడా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను బిహార్ సీఎం నితీశ్ కుమార్ సమర్థించడం విశేషం. రాజకీయ వాతావరణాన్ని కరెక్టుగా అంచనా వేసి, గాలి ఎటువైపు వీస్తోందో పాశ్వాన్ ఒక్కరే చెప్పగలరని ట్విట్టర్‌లో కామెంట్లు వచ్చాయి.

హైవేలకు 6 నెలల్లో భూసేకరణ: తుమ్మల

హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేపడుతున్న జాతీయ రహదారుల విస్తరణ పనులకు 6 నెలల్లోగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. భూసేకరణలో జాప్యం వల్ల పనులు పెండింగ్ పడుతున్నాయని బీజేపీ శాసన సభాపక్ష నేత కిషన్‌రెడ్డి ప్రస్తావించగా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1333 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను కేంద్రం ప్రకటించిందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మరో 1767 కిలోమీటర్ల పొడవు గల 13 రోడ్లను జాతీయ రహదారులుగా ప్రకటించడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. వీటి కోసం 147.71 హెక్టార్ల భూమిని సేకరించినట్లు చెప్పారు.

శ్మశానాలకు 3 రకాలుగా భూసేకరణ: జూపల్లి

రాష్ట్రంలో శ్మశానవాటికల సమస్య తీవ్రంగా ఉందని, దీనిని పరిష్కరించడానికి పలు చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 4271 శవ దహన వాటికలను మంజూరు చేశామని, ఇందులో 1000 వరకు పురోగతిలో ఉన్నాయన్నారు. వీటి కోసం భూమిని మూడు రకాలుగా సేకరిస్తున్నామని తెలిపారు. దాతలు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేసినా.. భూమి ఖరీదులో 25% డబ్బు ఇచ్చినా.. దహనవాటికలకు వారు సూచించిన పేర్లు పెడతామన్నారు. మైనారిటీలకు ప్రత్యేక శ్మశానవాటికలను ఏర్పాటు చేస్తామన్నారు.

సర్వే పూర్తయ్యాక కొత్త డిగ్రీ కాలేజీలు: కడియం

కొత్త డిగ్రీ కాలేజీల ఏర్పాటు కోసం రాష్ట్రంలో చాలా ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు ప్రతిపాదనలు పంపారని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చెప్పారు. అయితే 78 ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. వీటి కోసం డిమాండ్ వయోబిలిటీ సర్వే చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని చెప్పారు. ఈ సర్వే పూర్తయ్యాక డిగ్రీ కాలేజీలను మంజూరు చేస్తామన్నారు.

'ధరణి'లో భూముల వివరాలు: మహమూద్ అలీ

భూ రికార్డుల కోసం ప్రభుత్వం ప్రారంభించే 'ధరణీ ప్రాజెక్టు'లో పలువురు దానం చేసిన భూములు, విద్యాశాఖ, దేవాదాయ శాఖ.. ఇలా అన్ని రకాల భూముల వివరాలను పొందుపరుస్తామని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ శాసనమండలిలో తెలిపారు. దీని ద్వారా 48 గంటల్లో మ్యుటేషన్ చేస్తామన్నారు. ప్రతి రిజిస్ట్రేషన్ సమాచారాన్ని సదరు వ్యక్తికి ఎస్ఎంఎస్ ద్వారా తెలుపుతామన్నారు. అన్ని భూములకు జియో ట్యాగింగ్ చేస్తామని, అటవీ భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులకూ పెట్టుబడి అందిస్తామన్నారు.

31 జిల్లాల్లో కేన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలు: లక్ష్మారెడ్డి

కేన్సర్ నిర్ధారణకు 13 జిల్లాల్లో కేన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, త్వరలో 31 జిల్లాల్లోనూ ఏర్పాటు చేస్తామని ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి మండలిలో చెప్పారు. 5 లక్షల మందికి పరీక్షలు నిర్వహించగా 2 వేల మందికి కేన్సర్ నిర్ధారణ అయిందన్నారు. ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రితో పాటు నిమ్స్‌లోనూ పూర్తిస్థాయి చికిత్స అందిస్తామన్నారు.

గ్రేటర్‌లో పార్కింగ్ సమస్య పరిష్కారానికి కృషి: కేటీఆర్

గ్రేటర్ హైదరాబాద్‌లో పార్కింగ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఐటీ, పరిశ్రమలు, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ వివరించారు. గ్రేటర్ పరిధిలో 10,15,431 ఫోర్ వీలర్స్, 40,14,034 ద్విచక్ర వాహనాలున్నాయని తెలిపారు. 22 పార్కింగ్ స్థలాల కోసం పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించామని తెలిపారు.

ఏ పార్టీకీ పుట్టగతులుండవ్

రాష్ట్రంలో ఉండేది టీఆర్ఎస్ మాత్రమే

▸ ప్రజలకు భరోసా, విశ్వాసాన్నిచ్చిన ప్రభుత్వం మాది
▸ కేటాయింపులే కాదు.. ఖర్చు కూడా చేస్తున్నాం: ఈటల



హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): "రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డమీద ఏ పార్టీకి పుట్టగతుల్లేకుండా చేస్తాం. రాబోయే రోజులు మావే. రాష్ట్రంలో మేమే ఉంటాం" అని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. నాలుగేళ్లలో తమ ప్రభుత్వం గొప్ప విజయాలు సాధించిందని, నాదీ తెలంగాణ రాష్ట్రం అని అందరూ గర్వంగా గల్లా ఎగరేసుకొని చెప్పుకొనే పరిస్థితిని తాము కల్పించామన్నారు. తెలంగాణ వచ్చిన తొలి ఏడాది ఢిల్లీకి వెళితే ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు ఢిల్లీకి వెళితే కుర్చీబెట్టి మర్యాదలు చేస్తున్నారని, ఏయే పథకాలు అమలు చేస్తున్నారంటూ ఆరా తీస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం శాసనసభలో 2018-19 సాధారణ బడ్జెట్‌పై వివరణ ఇస్తూ మంత్రి ఈటల మాట్లాడారు. తెలంగాణలో ఏ కుటుంబ పెద్దయినా చనిపోతే.. ఆధారం కోల్పోయిన ఆ కుటుంబాలకు తండ్రి పాత్రను ప్రభుత్వమే పోషిస్తోందన్నారు. "జాలర్లు, కల్లుగీత కార్మికులు చనిపోతే రూ.6 లక్షలు, పిడుగుపాటుకు గురై చనిపోతే రూ.6 లక్షలు పరిహారంగా ఇస్తున్నాం. రైతులకు రూ.5 లక్షల బీమా పథకాన్ని తెస్తున్నాం. రూ.12 వేల కోట్లను నేరుగా రైతులకు ఇస్తున్నాం" అని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం సీఎం త్వరలో కొత్త పథకాలు ప్రకటించనున్నారని వెల్లడించారు.

నీతి ఆయోగ్ చెప్పినా నిధులేవీ?

మిషన్ కాకతీయకు రూ.5వేల కోట్లు, మిషన్ భగీరథకు రూ.19,205 కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసిందని, అయితే.. నిధులివ్వలేదని మంత్రి ఈటల అన్నారు. "మీరు ఢిల్లీకి వెళ్లి.. ఈ నిధుల కోసం అమిత్‌షాతో చెప్పించండి" అని బీజేపీ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 2017-18లో వ్యవసాయరంగంలో వృద్ధి తెలంగాణలో 14.1 శాతం ఉండగా, దేశంలో ఇది 9.8 శాతమేనన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.1.12 లక్షలు ఉంటే.. తెలంగాణలో తలసరి ఆదాయం రూ.1.75 లక్షలుగా ఉందన్నారు. సభను మంత్రి తప్పుదోవ పట్టిస్తున్నారంటూ ఒకదశలో బీజేపీ సభ్యులు నిరసన వ్యక్తం చేయగా.. తాను గణాంకాలకు పోదల్చుకోలేదని ఈటల అన్నారు. "మరే రాష్ట్రంలో లేనివిధంగా గుడులకు బాజాప్తాగా నిధులు ఇచ్చామని, మీరు చెప్పుకునేటోళ్లు (దేవుడి పేరు), మేం చేసేటోళ్లం.. మీ మాటల్లో నిజాయితీ లేదు" అని బీజేపీ సభ్యులను ఉద్దేశించి అన్నారు.

నాలుగేళ్లలో రూ.1.20 లక్షల కోట్ల మూలధన వ్యయం

ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాల్లో రూ.1.29 లక్షల కోట్ల మూలధన వ్యయం ఖర్చుపెడితే... నాలుగేళ్లలో కేవలం 10 జిల్లాల్లో రూ.1.20 లక్షల కోట్ల మూలధన వ్యయం ఖర్చు చేశాం అని మంత్రి ఈటల తెలిపారు. "అప్పులు చేయొద్దంటారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టొద్దా? అప్పులు చేసి రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడం తప్పా? ఎన్సీడీసీ నుంచి రూ.5 వేల కోట్ల రుణం తీసుకొని గొల్లకురుమలకు గొర్రెలు ఇవ్వడం తప్పా? ఉపకార వేతనాలు, గురుకులాలు పెట్టడం తప్పా?" అని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కేటాయింపులతో సరిపెట్టడం లేదని, నిధులను ఖర్చుచేస్తున్నామని మంత్రి వివరించారు. "2014-15లో 10 నెలల కాలంలో బడ్జెట్ కేటాయింపుల్లో 60 శాతం ఖర్చు చేశాం. 2015-16లో రూ.1.15 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.97 వేలకోట్లు... 2016-17లో రూ.1.42 లక్షలకోట్ల కేటాయింపుల్లో 95 శాతం.. 2017-18లో 99 శాతం ఖర్చుచేశాం" అని ఈటల తెలిపారు. 2018-19లో 95 శాతం ఖర్చు చేస్తామని ప్రకటించారు. పన్నుల వాటాలో 2017-18లో రూ.17వేల కోట్లు అనుకుంటే... రూ.16 వేల కోట్లు వచ్చాయన్నారు. 2018-19లో రూ.19,207 కోట్లు వస్తాయని అంచనాలు వేసుకున్నామన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల గ్రాంట్లలో కోతలు విధించారని మండిపడ్డారు. 2014-15లో రూ.21,721 కోట్లు ఇస్తారనుకుంటే రూ.7118 కోట్లు మాత్రమే ఇచ్చారని,. 2015-16లో రూ.12,400 కోట్లు ఇస్తారనుకుంటే రూ.9,076 కోట్లు, 2016-17లో రూ.14,560 కోట్లకుగాను రూ. 9 వేల కోట్లే వచ్చాయని మండిపడ్డారు.

స్పీకర్ చాంబర్‌లో ఈటల జన్మదిన వేడుకలు

స్పీకర్ చాంబర్‌లో ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈటలతో స్పీకర్ మధుసూదనాచారి బర్త్‌డే కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. కాగా ఈటలను అసెంబ్లీలోని ఆయన చాంబర్‌లో పలువురు ఎమ్మెల్యేలు, కరీంనగర్ జిల్లా నేతలు కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంగా కేసీఆర్ 20 ఏళ్లు ఉంటే..తెలంగాణ దరిద్రం పోతుంది: ఫరూక్

▸ అప్పులన్నీ మేమే తీరుస్తాం: శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 20(ఆంధ్రజ్యోతి): "మరో 20 ఏళ్ల పాటు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే తెలంగాణ దరిద్రం పోతుందని రాష్ట్ర ప్రజలు మొక్కుతున్నారు. నేను కూడా మొక్కుతున్నాను" అని ఎమ్మెల్సీ ఎండీ ఫరూక్‌హుస్సేన్ వ్యాఖ్యానించారు. వార్షికాదాయ-వ్యయంపై మంగళవారం శాసనమండలిలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. మిషన్ కాకతీయ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. అనంతరం "2018-19 బడ్జెట్ వార్షికాదాయ-వ్యయం"పై చర్చ ముగిసిందని ప్రకటించిన చైర్మన్ స్వామిగౌడ్ సభను బుధవారానికి వాయిదా వేశారు. కాగా, "రాష్ట్రంలో మరో 20 ఏళ్లు అధికారంలో ఉంటాం. చేసిన అప్పులన్నీ తీర్చేస్తాం" అని టీఆర్ఎస్ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 2018-19 బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ ప్రయోగశాలగా మారిందన్నారు. ప్రసంగాన్ని ఆపాలంటూ వి.శ్రీనివాస్‌గౌడ్ మైక్‌ను స్పీకర్ మూడుసార్లు కట్ చేసినా ఆగలేదు. రీపీటెడ్‌గా రిక్వెస్ట్ చేస్తున్నా పట్టించుకోరా? అంటూ స్పీకర్ చురక అంటించారు.

బడ్జెట్‌పై ప్రభుత్వ సమాధానం..
ప్రతిపక్షాల అసంతృప్తి..
వాకౌట్

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంపై ప్రతిపక్షాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. మంగళవారం ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ సమాధానం ఇవ్వగా.. తాము అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం రాలేదని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. ఇందుకు నిరసనగా బీజేపీ, టీడీపీ, సీపీఎం సభ్యులు మంగళవారం సభ నుంచి వాకౌట్ చేశారు. కాగా, మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మైనారిటీ సంక్షేమానికి కేటాయింపులు భారీగా ఉన్నప్పటికీ నిధుల విడుదల మాత్రం అంతంతమాత్రంగానే ఉందన్నారు. 12వ తరగతి వరకు తెలుగును కచ్చితంగా అమలు చేయడంపై ప్రభుత్వం నుంచి మరింత స్పష్టత కావాలన్నారు. ముఖ్యంగా ఇతర భాషల పరిస్థితేంటని ప్రశ్నించారు. పాతనగరం అభివృద్ధికి రూ.5 వేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. బీజేపీ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్న పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రభుత్వం ఇస్తున్న సాయం అందడం లేదన్నారు. వీరితోపాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అర్చకుల జీతాలు వంటి విషయాల్లోనూ అదే పరిస్థితి ఉందన్నారు. కాగా టీడీపీ సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య, సీపీఎం సభ్యుడు సున్నం రాజయ్య.. రైతు సమస్యలు, ఉద్యోగులకు పాత పింఛన్ విధానం వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ అంశాలపై ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రానందున వాకౌట్ చేస్తున్నట్లు బీజేపీ, టీడీపీ, సీపీఎం సభ్యులు ప్రకటించి బయటికి వెళ్లిపోయారు. అనంతరం మంత్రి ఈటల మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బాగా తెలుసని, ప్రతిపక్షాల నుంచి తాము నేర్చుకోవాల్సిందేమీ లేదన్నారు. అనంతరం సభను స్పీకర్ బుధవారానికి వాయిదా వేశారు.

శాసనసభలో మూడు బిల్లులు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : శాసనసభలో మంగళవారం తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ ప్రొహిబిషన్(పీవోటీ) సవరణ బిల్లు, తెలంగాణ మెడికల్ ప్రాక్టీస్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు, తెలంగాణ అడ్వకేట్స్, క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ యాక్ట్ బిల్లులను మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి ప్రవేశపెట్టారు. అసైన్డ్ ల్యాండ్స్ క్రమబద్ధీకరణ, పీజీ వైద్య విద్య తర్వాత ఏడాది సర్వీసు నిబంధన తొలగింపు, న్యాయవాదులు, గుమాస్తాల సంక్షేమ నిధి స్టాంపు విలువను రూ.50 నుంచి రూ.100 పెంచేందుకు బిల్లులను ప్రవేశపెట్టారు.





వివాదం

నిన్న... తమిళనాడు మంత్రి ఒక మహిళా జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు సమాధానమివ్వకుండా 'నువ్వు అందంగా ఉన్నావు' అన్నారు. మొన్న... నిర్భయ తల్లి ఆశాదేవిపై కర్నాటక మాజీ పోలీసు ఉన్నతాధికారి 'నిర్భయ తల్లి శరీరాకృతి ఇంత అందంగా ఉందంటే, ఇక కూతురు ఇంకెంత అందంగా ఉంటుందో ఊహించలేను...' అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వెకిలి మాటలు విని భరించాల్సిందేనా? ఆడవారిని 'సెక్స్ సింబల్'గా చూస్తున్న మృగాహంకారానికి ముగింపు లేదా? ఇదే విషయంపై కొందరు మహిళా ప్రముఖులను 'నవ్య' పలకరించింది. వారేమన్నారంటే...

మృగాహంకారం

ఆడవాళ్లంటే చులకన

'మనం పురుషాధిక్య ప్రపంచంలో ఉన్నాం. రాజకీయ పార్టీల్లో గూండాయిజం ఏలుబడి అవుతోంది. నైతిక విలువలు లేని వాళ్లు రాజకీయ నాయకులవుతున్నారు. డబ్బున్నవాడిదే రాజ్యం. అలాంటి వాళ్లు ఏమన్నా... ఎలా ప్రవర్తించినా చెల్లుబాటవుతోంది. రాజకీయాల్లో సైతం ఎందరో మహిళలు వేధిపులకు గురవుతున్నారు. నిజానికి జర్నలిస్టుపై అలాంటి కామెంట్ చేసిన మంత్రిపై వెంటనే చర్య తీసుకోవాలి. అలాగే తమ తెలివితేటలను, ప్రొఫెషనలిజాన్ని కించపరిచిన వారిపై మహిళలు అక్కడికక్కడే చెప్పు దెబ్బ కొట్టినట్టు జవాబివ్వగలగాలి. అలాంటివారిపై తగిన చర్యలు చేపట్టగల సత్తా ప్రదర్శించాలి. అప్పుడే ఆడవాళ్లంటే బ్యూటీ సింబల్స్ అనే పురుషుల ఆలోచనా ధోరణిలో మార్పు తేగలం.

సామాజిక బాధ్యత గల ఒక మహిళా జర్నలిస్టు పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మంత్రే చౌకబారుగా వ్యవహరిస్తే సాధారణ వ్యక్తుల ప్రవర్తన ఎలా ఉంటుందో ఊహించగలం. మంత్రి తన మాటలకు క్షమాపణ చెప్పడం దీనికి పరిష్కారం కాదు. ఒక మహిళ నన్ను ప్రశ్నించడమేంటి, ఆమెకు నేను సమాధానం చెప్పాలా... అనే అహంకారం, మహిళల పట్ల ఉన్న చులకన భావం మంత్రి ప్రవర్తన వెనుక దాగున్నాయి. ఆ మంత్రిపై చట్టప్రకారం చర్య తీసుకోవాలి. అలాగే నిర్భయ తల్లిపై మాజీ డిజిపి స్థాయి అధికారి చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. ఆమె శారీరక అందాన్ని ప్రస్తావించడమే కాకుండా, ఆమె కూతురు ఇంకెంత అందంగా ఉంటుందో అనడం... అలాగే అత్యాచారం చేసిన మృగాళ్లకు అమ్మాయిలు లొంగి ప్రాణాలు కాపాడుకుని తర్వాత వారిపై కేసులు వేయాలని ఆయన మాట్లాడడం మరింత హేయనీయం. అంత ఘోరమైన సంఘటన పట్ల ఆయన వ్యక్తంచేసిన అభిప్రాయాలు స్త్రీల గౌరవానికి, అస్తిత్వానికి అవమానకరంగా ఉన్నాయి. అయితే ఆయన కూడా తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి చేతులు దులుపుకున్నారు. స్త్రీల పట్ల మన వ్యవస్థ దృక్కోణంలో పూర్తిగా మార్పు రావాలి. ముఖ్యంగా స్త్రీ, పురుషులు ఇరువురికీ సమాజంలో సమాన హక్కులుంటాయనే వాస్తవాన్ని పురుషాధిక్య ప్రపంచం అర్థం చేసుకోవాలి.



- అనురాధ
అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ

భావజాలంలో మార్పు అవసరం

ఒక మహిళ ప్రొఫెషన్ ఏమిటి? ఆమె జర్నలిస్టా లేదా మరొకటా..? ఇలాంటి విషయాలేవీ ఈ తరహా వ్యాఖ్యలు చేసే వాళ్లకి అవసరం లేదు. ఈ వ్యవస్థలో ఆడవాళ్లంటే సెక్స్ సింబల్ అనే భావజాలం చాలా మందిలో నాటుకుపోయింది. ఆడవాళ్లను అందం దృష్టిలోంచే చూస్తారు. అమ్మాయిలను సంస్కృతి, సంప్రదాయాల చిహ్నంగానే పరిగణిస్తారు. ఈ భావజాలం మన సమాజంలో వ్యవస్థీకృతమైపోయింది. స్త్రీ అనగానే ఆమెను 'కొలతల బ్యూటీ'లోంచి చూస్తారు. మగాడి కళ్లకు తెలిసిన బ్యూటీ అదే. అంటే పురుషులకు నచ్చేది బాహ్యసౌందర్యమే. ఇందులో వ్యాపార భావజాలం కూడా ఉంది. ఈ రుగ్మత పురుషాధిక్య సమాజంలో మనకు కనిపిస్తుంది.

దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఆడవాళ్లు కూడా 'అందం' అనే బలహీనతలో కొట్టుకుపోతున్నారు. నిజానికి జర్నలిస్టును ప్రజలకు వారధిగా చూడాలి. కానీ... మహిళా జర్నలిస్టులూ ఈ సమాజంలో బాధితులే. వీరిని బ్యూటీ దృష్టి లోంచి మంత్రులు, నాయకులతో పాటు ప్రతి ఒక్కరూ చూస్తున్నారు. పెద్ద పదవుల్లో ఉన్న వారు కూడా మహిళలపై జరుగుతున్న దాడుల గురించి చర్చించినప్పుడు... ఆ విషయాన్ని వాళ్ల అందంతో, వస్త్రధారణతో ముడివేసి ప్రస్తావిస్తుంటారు. అందుకే సమాజ భావజాలంలో మార్పు రావాలి. దీనికి చట్టాలు ఆయుధాలు మాత్రమే. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి చట్టాలకు కరవు లేదు. కానీ అవి రాతల వరకే పరిమితమయ్యాయే తప్ప అమలుకు నోచుకోవడం లేదు. ఇదే సమయంలో స్త్రీలలో కూడా మార్పు అవసరం. బ్యూటీ, స్వేచ్ఛలకు నిర్వచనాలు సరిగా ఉండాలి. మహిళలు హక్కుల చైతన్యంతో అడుగు ముందుకు వేయాలి. వ్యాపార మాయాజాలంలో పడకుండా శక్తివంతమైన, మానసిక పటుత్వంతో కూడిన వ్యక్తులుగా ఎదగాలి. అప్పుడు ఇలాంటి ఎన్నో సమస్యలకు అడ్డుకట్టవేయగలం.



- ఝాన్సీ, దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్

> కర్ణాటక మాజీ డీజీపీ సాంగ్లియానా మాటలు మా అమ్మాయిని తీవ్రంగా అగౌరవపరిచేలా ఉన్నాయి. అమ్మాయిలకు ఎంత అన్యాయం జరిగినా, వారిపై ఎలాంటి దాడులు జరిగినా, అబలలుగానే బతకాలని ఆయన చెప్తున్నారు. నా కూతురు మీద అత్యాచారానికి పాల్పడిన నిందితుల్లో ఒకరైన ముఖేష్ టీవీ ఇంటర్వ్యూలో అన్న మాటలే మాజీ డీజీపీ గొంతులో కూడా ధ్వనించడం తీవ్ర ఆవేదనను కలిగిస్తోంది. నేను పాల్గొన్న సమావేశంలో, నా ఎదురుగానే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం నన్ను తీవ్ర షాక్‌కి గురిచేసింది. ఆయన వ్యాఖ్యలు ఇంకా మారని మన సమాజ స్వరూపాన్ని వెల్లడిస్తోంది.
>
> **- ఆశాదేవి,** నిర్భయ తల్లి



మైండ్‌సెట్ మారాలి

'తమిళనాడు మంత్రి మహిళా జర్నలిస్టుపై చేసిన వ్యాఖ్యను తీవ్రంగా ఖండించాలి. విధి నిర్వహణలో ఉన్న ఒక జర్నలిస్టుపై ఇలా కామెంట్ చేయడమంటే ఆమెను అవమానపరిచినట్టే. ఈ ఉదంతంతో ఆ మంత్రి దృక్కోణం ఏమిటో అర్థమవుతుంది. 'మహిళా జర్నలిస్టు వేస్తున్న ప్రశ్నలకు స్పందించకుండా ఉండేందుకే అలా అన్నాను' అని ఆ మంత్రి చెప్పడం మరింత హేయమైంది. మహిళా జర్నలిస్టుల పట్ల ఆయనకున్న చిన్నచూపుతో పాటు సెక్స్ సింబల్‌గా ఆడవాళ్లని చూసే తీరు అర్థమవుతోంది. సమాచారాన్ని బయటపెట్టదలచుకోకపోతే దానికి సదరు మంత్రి వ్యవహరించే తీరు హుందాగా ఉండాలి. సదరు మహిళా జర్నలిస్టుకు ఆ మంత్రి క్షమాపణ చెబితే సరిపోదు. అతనిపై చట్టప్రకారం చర్య తీసుకోవాలి. జర్నలిస్టు పట్ల ఆ మంత్రి వ్యవహరించిన తీరును అందరం తీవ్రంగా ఖండించాలి. నైతికంగా రాజకీయాల్లో ఉండే అర్హత ఆయనకు లేకుండా చేయాలి.

అలాగే నిర్భయ తల్లి విషయంలో కూడా మాజీ పోలీసు ఉన్నతాధికారి చేసిన కామెంట్లు నిర్భయకు జరిగిన అన్యాయానికి మరో రంగు అద్దేలా ఉన్నాయి. మహిళల పట్ల ఏహ్యంగా వ్యవహరించిన ఈ రెండు ఘటనలు ఇటీవల బయటకు వచ్చాయి కానీ, బయట పడని సంఘటనలు చాలానే ఉన్నాయి. అలాగే అన్ని రంగాల్లో అమ్మాయిలకు ప్రోత్సాహం ఉందంటూ చాలామంది రాతలు రాస్తుంటారు. కానీ అదంతా అబద్ధమే.

ఆడవాళ్లను తమతో సమానంగా చూడగల విశాల దృక్పథం రావాలంటే మగవాళ్ల మైండ్‌సెట్‌లో మొదట మార్పు రావాలి. జర్నలిజంలోనే కాదు ఏ రంగంలోనైనా అమ్మాయిలు పైకి రావడమంటే ఎన్నో కష్టాలతో కూడిన విషయం. అయితే ప్రజాసమస్యల గురించి ప్రశ్నించి, వారి ప్రయోజనాల కోసం పనిచేసే జర్నలిస్టుకే ఇలాంటి పరిస్థితి ఎదురైందంటే... ఇక మామూలు ఆడవాళ్ల పరిస్థితి ఏమిటి? మహిళల పట్ల ఉన్న చులకన భావనకు, వారి సామర్థ్యంపై ఉన్న చిన్న చూపుకు ఈ ఘటనలు ఉదాహరణలు మాత్రమే. ఈ సమాజంలో నిత్యం సెక్సువల్ వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలెందరో ఉన్నారు.



- స్వాతి
ఎంటెక్, ప్లానింగ్ విద్యార్థిని, పిడిఎస్‌యు స్టేట్ లీడర్

మౌనం వీడాలి

ఈ ఘటనలు కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటివి నిత్యం స్త్రీలపై ఎన్నో జరుగుతున్నాయి. సమాజంలోగాని, సంప్రదాయాల పరంగా గాని మన వ్యవస్థలో ఎలాంటి మార్పు రాలేదు. ఆడవాళ్లపై సెక్సువల్ రిమార్క్స్ చాలా సహజమైపోయాయి. ఇలాంటి కామెంట్లు చట్టప్రకారం ఎంతో నేరం. అలాగే చట్టాలకు, పురుషుల ప్రవర్తనకు ఎలాంటి సంబంధం లేదు. తాగి భార్యను కొట్టడం, తిట్టడం, అగౌరవ పరచడం, లైంగిక హింసకు పాల్పడడం, లైంగికవేధింపులు, ప్రేమంటూ యువతులపై దాడులు ఇవన్నీ చట్టపరంగా నేరాలే. అలాంటి ఘటనలు ఎన్నో రోజూ మహిళలపై జరుగుతున్నాయి. దురదృష్టం ఏమిటంటే మనం చట్టాలు తెచ్చుకున్నామే తప్ప మన మైండ్‌సెట్‌లో మార్పు లేదు. స్త్రీలను చూసే దృక్పథంలో మార్పుకు జరగాల్సినంత ఇంకా జరగలేదు. నిజాయితీగా చట్టాలు అమలుచేస్తే సగం మంది మగవాళ్లు జైల్లో ఉండాలి. నిర్భయ తల్లి విషయంలో కర్ణాటకలో మాజీ డిజిపి ఒకరు చేసిన కామెంట్లు, అలాగే తమిళనాడులో మహిళా జర్నలిస్టు పట్ల మంత్రి ప్రవర్తన విన్నప్పుడు నాకు ఒకటే అనిపించింది. స్త్రీలను సున్నితంగా చూడాలి అంటూ వివిధ శాఖల్లో అధికారులు ఒకటి రెండురోజులు మగవాళ్లకు శిక్షణ ఇస్తే సరిపోతుందా? అన్ని స్థాయిల్లోనూ మార్పు రావాలి. ఇప్పుడు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు విద్యే బలమైన ఆయుధం. చిన్నతనం నుంచి పాఠశాల పుస్తకాల్లో మహిళా సమస్యలతోపాటు, చట్టాలు , అవి తెచ్చిన మార్పులు వంటివి ప్రవేశపెట్టాలి. జండర్‌సెన్సిటివిటీని పిల్లల్లో పెంపొందించాలి. మనం అనుసరిస్తున్న ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి విద్యావ్యవస్థ నేటి సమాజానికి అవసరమయ్యే 'పాఠాలు' నేర్పడం లేదు. అలాగే కుటుంబవ్యవస్థ కూడా మారలేదు. పితృస్వామిక భావజాలం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇలాంటి వ్యవస్థ నుంచి పెరిగిన మగవాళ్లు అలాగే ప్రవర్తిస్తారు. అందుకే విద్యావ్యవస్థను సమూలంగా మార్చాలి. సమాజం నుంచి మనం ఆశిస్తున్న మార్పును చదువు ద్వారా సాధించాలి.. చట్టాల పట్ల అవగాహన కూడా చాలామందిలో లేదు. పిల్లలకు చట్టాల పరంగా ఎంత జ్ఞానంతో ఉందో మన పరిపాలనా యంత్రాంగంలోని ఉన్నతాధికారుల పరిస్థితి సైతం అంతే. నేను చెప్పేదొకటే స్త్రీల హక్కుల విషయంలో చదువుకున్న వాళ్లు, చదువుకోని వాళ్లు ఇద్దరూ ఒకే తీరుగా ప్రవర్తిస్తున్నారు. అలాగే చట్టాలను నిజాయితీగా అమలు చేయకపోవడం వల్ల కూడా ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇపుడు హింస ఆడవాళ్ల మీద బాగా జరుగుతోంది. ఇది భవిష్యత్తులో మరింత పెరుగుతుందే కాని తగ్గదు. ఈ పరిస్థితికి అంతర్గతంగా మరో కారణం కూడా ఉంది. నేటి స్త్రీలు బాగా చదువుకుంటున్నారు. తమ హక్కుల గురించి ప్రశ్నిస్తున్నారు. ఇది పురుషాధిక్య సమాజానికి నచ్చడంలేదు. ఆడవాళ్లం మౌనం వీడాలి. ఘటన జరిగిన చోటే వెంటనే నోరు విప్పాలి. స్పందించాలి. పోరాటానికి సిద్ధపడాలి. ఇలాంటి వ్యక్తులను సోషల్‌గా బాయ్‌కాట్ చేయాలి. బయటకు వచ్చి జరిగినది ధైర్యంగా ప్రజలకు చెప్పాలి. ఆడవాళ్లు మౌనం వీడితే అందరూ భయపడతారు.



- కొండవీటి సత్యవతి, భూమిక

హక్కుల చైతన్యం అవసరం

మహిళలకు ఇంటా బయటా ఎక్కడా కూడా భద్రతతో కూడిన పరిస్థితులు లేవు. జెండర్ సెన్సిటివిటీతో కూడిన వాతావరణం అస్సలు లేదు. ఆడవాళ్లలో సైతం తమ హక్కుల పట్ల సంపూర్ణ అవగాహన లేదు. దానిని వాళ్లు బాగా పెంపొందించుకోవాలి. తమ సమస్యలను ఆఫీసుల్లో మేనేజ్‌మెంట్‌తో చర్చించే వాతావరణం సృష్టించాలి. మహిళాదినోత్సవాన్ని కూడా పంద్రాగస్టు, రిపబ్లిక్ దినోత్సవాల్లాగే ఘనంగా నిర్వహిస్తే సమాజంతోపాటు మహిళలు తమకున్న హక్కులు, చట్టాల గురించి తెలుసుకుంటారు. ఈ విషయంలో మగవాళ్లను కూడా చైతన్యపరచాలి. ప్రతి ఆఫీసులో మహిళా ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటుచేయాలి. తమ హక్కులేమిటో అడగడాన్ని ఆడవాళ్లు అలవాటు చేసుకోవాలి. ఇలా ఎందుకు చెప్తున్నానంటే జెండర్ సెన్సిటివిటీ ద్వారా మహిళలు తమ హక్కులను తెలుసుకుంటారు. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు మహిళలు మరింత శక్తివంతంగా స్పందిస్తారు. ఆడవాళ్ల పట్ల అమానవీయంగా ప్రవర్తించే మగవాళ్లకు బుద్ధిచెప్పగలుగుతారు. చట్టపరంగా ముందుకు వెళతారు. మహిళలందరూ ఒక సంఘటిత శక్తిగా ఏర్పడి నిలబడి పోరాడితే ఇలాంటి సంఘటనలే కాదు మహిళా సమస్యలనెన్నింటినో సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. చట్టాలను నిర్లజ్జగా అతిక్రమించే వారికి, స్త్రీలను గౌరవించని వారికి తగిన బుద్ధి చెబుతారు.



- డా.సత్యలక్ష్మి
డైరెక్టర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి, పుణె

• నాగసుందరి

సమ్మర్ జ్యూస్

గోండ్ కా షర్బత్



గోండ్ అంటే బాదం పిసిన్ లేదా బాదం బంక. ఇది తాగితే చల్లగా ఉంటుంది.

కావలసినవి: బాదం పిసిన్ (బంక) - రెండు టీస్పూన్లు, మంచినీళ్లు - రెండు కప్పులు, చల్లటి పాలు - నాలుగు కప్పులు, రోజ్ సిరప్ - తొమ్మిది టేబుల్ స్పూన్లు, ఐస్‌క్యూబ్స్ - సరిపడినన్ని.

తయారీ:

- బాదం పిసిన్‌ను శుభ్రంగా కడిగి ఒక పెద్ద గిన్నెలో వేయాలి. కొంచెం బాదం పిసిన్‌ను నానబెడితే చాలు గిన్నె నిండుగా జెల్లీలా అవుతుంది.
- ఇందులో మంచినీళ్లను పోసి మూత పెట్టి రాత్రంతా బాదం పిసిన్‌ను నానబెట్టాలి. అంటే దాదాపుగా తొమ్మిది గంటలన్నమాట. బంక ముక్కల సైజ్ పెద్దగా ఉంటే కనుక వాటిని చిన్న ముక్కలుగా చేయాలి.
- మరుసటి రోజుకి బాగా నానిపోయి జెల్లీలా తయారవుతుంది. బంక నానబెట్టిన నీళ్లను వడకట్టాలి. నానిన బంకను ఫ్రిజ్‌లో ఉంచొచ్చు. ఒకవేళ ఇంకా అందులో నలకల్లాంటివి ఏమైనా కనిపిస్తే మళ్లీ ఒకసారి మంచి నీళ్లతో బంకను కడగాలి.
- సర్వింగ్ గ్లాసులో నాలుగు టేబుల్ స్పూన్ల నానిన బంకను తీసుకోవాలి. ఇందులో రోజ్ సిరప్, రూహాఫ్జా, ఖుస్ లేదా శాండల్‌వుడ్ సిరప్‌లను మూడు టేబుల్ స్పూన్లు వేయాలి.
- చల్లటి పాలు పోసి కలపాలి. పాలకు బదులు చల్లటి నీళ్లయినా కలపొచ్చు. అదీ కాదంటే పాలు సగం, నీళ్లు సగం కూడా కలపొచ్చు. పాలు తాగడం ఇష్టం లేని వాళ్లు బాదం పాలు కలిపైనా వాడొచ్చు.
- చివరగా ఐస్‌క్యూబ్స్ వేసుకుని వెంటనే తాగేయాలి. పైన డ్రైఫ్రూట్స్ పలుకులు వేసుకోవచ్చు. మిగతా పిసిన్‌ను ఫ్రిజ్‌లో పెట్టి అవసరమైనప్పుడు వాడుకోవచ్చు.


పేరెంటచ్

పలకరింపులూ ముఖ్యమే

పరీక్ష తేదీలు వెలువడిన మరుక్షణం నుంచి, పిల్లలు చదవడం తప్ప మరో పనే చేయకూడదనే నియమం పెట్టేస్తారు చాలా మంది తల్లిదండ్రులు. ఎడతెరిపి లేకుండా చదువుతూ ఉండిపోతే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికీ, అసహనానికీ లోనవుతారు. చదువుకున్న ఏ తల్లిదండ్రులకైనా ఇదేమీ అనుభవంలోకి రాని విషయం కాదు. తాము బాల్యంలో ఉన్నప్పుడు కూడా ఏదో ఒక రకంగా ఎంతో కొంత విరామం తీసుకున్నారనేది వాస్తవం.

ఒక్కోసారి సరిగ్గా పరీక్షల సమయంలోనే ఏ దూరప్రాంతం నుంచో బాగా ఆత్మీయులైన వాళ్లు ఇంటికి వస్తారు. పిల్లలకు వాళ్లతో మాట్లాడాలని చాలా ఆశగా ఉంటుంది. అందుకే పిల్లలు కాసేపు పుస్తకాలు పక్కన పెట్టి, గదిలో నుంచి వాళ్ల వద్దకు రావాలని చూస్తారు. అది చూసి పేరెంట్స్ మాత్రం కళ్లెర్రచేసి చూస్తారు. దాంతో గత్యంతరం లేక పిల్లలు గది దగ్గరే ఆగిపోతారు. పరీక్షల సమయంలో పిల్లలు ఎక్కువసేపు కబుర్లలో పడటాన్ని ఎవరూ సమర్థించరు కానీ, ఇంటికొచ్చిన అతిథులతో చిన్న పలకరింపు కూడా లేకుంటే ఎలా?

నిజానికి ఒక చిన్న పలకరింపు వల్ల చదువుకు ఎలాంటి ఆటంకం కలగదు. పైగా చదువు తాలూకు ఒత్తిడి కాస్తయినా తగ్గుతుంది. కొందరైతే, ఇంట్లో ఉండే పెంపుడు జంతువుల వద్దకు కూడా పిల్లలను వెళ్లనివ్వరు. నిజానికి పరీక్షల కోసం రోజంతా సీరియస్‌గా చదువుతున్న పిల్లలు నాలుగైదు నిమిషాలు వాటితో గడిపితే ఉపద్రవమేదీ రాదు. కానీ, చాలామంది అది కూడా సహించలేరు. ఈ తరహా కట్టడి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువనే నిజాన్ని తలిదండ్రులు గుర్తిస్తే మంచిది. పిల్లలకు లభించే కాసింత స్వేచ్ఛ వల్ల, పుస్తకాల మీద వారు మరింత శ్రద్ధగా మనసు లగ్నం



సాహసి

అగ్నిగుండంలో... అతనొక్కడే

అతడిది... పెను తుపాను తలొంచి చూసే సాహసం...
సెగలు విరజిమ్మే లావాకు ఎదురొడ్డి నిలిచే గుండె ధైర్యం...
రగిలే అగ్నిపర్వతాలపై భారత కీర్తి పతాక ఎగురవేసిన ఒకేఒక్కడు... తెలుగోడు...
ఇరవై ఐదేళ్ల సాయితేజ పెద్దినేని...
వెన్నులో వణుకు పుట్టించే సాయి సాహస యాత్ర అతని మాటల్లోనే...



అతడి హేళన కసి పెంచింది...

'దుకోనో'తో మొదలు...

'అగంగ్'.. అగ్నిపర్వతంతో చెలగాటం

అమ్మే ధైర్యం.. ప్రోత్సాహం


నా పని అయిపోయిందనుకున్నా

ప్రమాదంతో సహవాసం...

టార్గెట్... లావా డైవ్...

ప్రభుత్వ సహకారం ఉంటే మరిన్ని...

బద్దలవుతూనే ఉంది. ఇది ఎక్కడం ఎంతో క్లిష్టం. పర్వత ప్రాంతంలో బూడిద కప్పేయడం వల్ల చిన్నపాటి ఊబిలు...



...రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చులే. స్పాన్సర్ల కోసం ప్రయత్నిస్తున్నా. సహకారం అందించాను. కానీ ఇంతవరకూ ఎలాంటి ప్రోత్సాహం ...స్తే మరిన్ని విజయాలు సాధిస్తా.

● హనుమా

సెలబ్ స్టయిల్



సినిమా నటి కాకముందు బిపాషా బసు టాప్ మోడల్. చూపులకే కాదు... అభినయంతోనూ ఆకట్టుకోగలిగే టాలెంట్ తనది! ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు ఎంత స్లిమ్‌గా... సెక్సీగా ఉందో... ఇప్పుడు మూడు పదులు మీద పడినా అంతే ఫిట్‌నెస్‌తో నవయవ్వనిలా మతిపోగొడుతోంది. బాలీవుడ్‌లోనే కాదు... తెలుగు, తమిళ తదితర భాషా చిత్రాల్లోనూ నటించిన బిపాషా... మోడ్రన్ డ్రెస్సుల్లో ఎంతలా గిలిగింతలు పెడుతుంతో... సంప్రదాయ దుస్తుల్లో కూడా అంతే పొందిగ్గా ఒదిగిపోతుంది.

సొగసు చూడతరమా!

అత్యధిక పారితోషికం తీసుకొనే తారల సరసన ఓ వెలుగు వెలిగిన ఈ బెంగాలీ బ్యూటీ... ఇటీవల ఢిల్లీలో జరిగిన ఫ్యాషన్ షోలో కలర్‌ఫుల్ బ్రైడల్ లెహంగా ధరించి మెరిపించింది. హై వెయిస్టెడ్ స్కర్ట్, కాంబినేషన్‌గా షార్ట్ బ్లౌజ్, దానిపై నెట్ దుపట్టా... ఇదీ బ్రీఫ్‌గా డ్రెస్ డిజైన్. గ్రాండ్ లుక్ కోసం స్కర్ట్‌తో పాటు దుపట్టా బోర్డర్‌పై కూడా ఫ్లోరల్ త్రెడ్ ఎంబ్రాయిడరీ చేశారేమో... భారతీయత ఉట్టిపడుతున్న ఈ లెహంగాలో బిపాషా కొత్త పెళ్లికూతురిలా మురిపిస్తోంది. అమ్మాయిలూ ఈ ఫెస్టివ్ సీజన్‌లో మీరూ ఓ సారి ట్రై చేయండి.

ఏవియేటర్ మెటల్‌ఫ్రేమ్స్ గురించి తెలుసా! మీరు పాత హాలీవుడ్ సినిమాలు చూస్తే వాటిని ఠక్కున గుర్తుపడతారు. అమ్మమ్మలు... నానమ్మలు ఈ ఫ్రేమ్స్‌నే ఉపయోగించేవారు. ఆ తర్వాత ఈ ట్రెండ్ మూలపడిందని చెప్పచ్చు. మళ్లీ 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అంటూ యూత్ ఈ ఫ్రేమ్స్ మాయలో పడిపోయారు!

ట్రెండ్



ఓల్డే కానీ.. గోల్డ్ గురూ

...స్టయిల్‌గా, కాస్త డిఫరెంట్‌గా కనబడాలని గీక్ గ్లాసెస్ పెట్టడం నేటి ... మీకు తెలిసినవే! అసలు గీక్ గ్లాసెస్ అంటే ఏంటా అనుకుంటున్నారా? ...నే' సినిమా చూశారా? అందులో హీరో మహేశ్‌బాబు కళ్లద్దాలు ఆ సినిమా వచ్చిన కొత్తల్లో ఓ ...యూత్‌కి తెగ నచ్చేశాయి కూడా. కొన్నాళ్ల తర్వాత 'నాన్నకు ప్రేమతో' చిత్రంలో హీరో తారక్ వాడిన ...

అసలేంటీ ఏవియేటర్...?

మళ్లీ ట్రెండింగ్...

బిగ్ ఫ్రేమ్స్... బిగ్ ట్రెండ్

ఏవియేటర్ ఫ్రేమ్స్ ... లుక్‌నిస్తాయి. అవే ... కచ్చితంగా వీటిని ... అల్ట్రా మోడ్రన్‌లుక్ ... మంచిదని, కానీ ... ఇస్తున్నారు. ఈ ఏవి... అందరికీ సెట్ కావ... ...డటం లేదు. ఇక వీటని ధరిస్తే చాలు, ముఖ్యంగా పెద్ద ఆకారంలో ఉండేవే ... కనబడతారని ఫ్యాషన్ నిపుణులు సలహా ...ందరూ వీటినే కొనుగోలు చేస్తున్నారు. కానీ, ఇవి ...వారికే బాగా సెట్ అవుతాయన్నది వారి మాట.

మెరుగులద్దుకున్న డాట్సన్ గో



యూట్యూబ్ హిట్

క్రేజీ ఫాంటసీ

వ్యూస్: 1,12,833



మనస్ఫూర్తిగా కష్టపడితే కోరికలు తప్పకుండా నెరవేరుతాయి. మరి ఫ్యాంటసీలు?? అందకుండా ఊరించేవి. అసాధ్యమనిపించేవి! ఇలాంటి ఫ్యాంటసీ ప్రతి మనిషిలోనూ ఉంటుంది. కానీ నెరవేరడం కష్టమే. ఈ లఘుచిత్రంలో హీరో జైకి కూడా చిన్నతనం నుంచి ఓ చిలిపి కోరిక. కాస్త విచిత్రంగా, ...

...అనుకొంటాడు. కట్ చేస్తే, తర్వాతి రోజు పెళ్లిచూపుల్లో ఆ అమ్మాయే! అతని ఆనందానికి అవధులుండవు. ఇంతకీ ఆమె పేరు మధు. ఆమె కూడా జైని ఇష్టపడుతుంది. పెళ్లి బాజాలు మోగుతాయి. మరి తర్వాత ఏమైంది? అసలు జై ఫ్యాంటసీ ఏంటన్నదే మిగతా కథ! విఘ్నేశ్.కె దర్శకత్వం వహించిన ఈ లఘుచిత్రంలో ఇమ్రాన్ ఖాన్, మధు హాసిత హీరోహీరోయిన్లుగా నటించారు. మార్చి 2న ఆన్‌లైన్‌లో విడుదలైన ఈ లఘుచిత్రాన్ని ఇప్పటివరకూ లక్ష మందికి పైగా నెటిజన్లు వీక్షించారు.

ట్రీ సుడోకు - 137

3	8		2	9	4		6	
					6			
7							4	
	9		3	6	1			8
8								4
2			4	7	8		9	
	5							3
			6					
	3		1	4	9		2	7

సుడోకు - 136 సమాధానం

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

పేగు అల్సర్లకు హోమియో చికిత్స



పరిమాణంలో ఒకరికి...!

కారణాలు...

లక్షణాలు...


వ్యాధి నిర్ధారణ:

...ఇంటర్నేషనల్‌లో ఉండే జీర్ణకోశ సంబంధిత ప్రత్యేక పరిశోధన విభాగానికి ఇటువంటి కేసులను పరిష్కరించిన అనుభవం ఉంది. ముఖ్యంగా వ్యాధి నిర్మూలనకు కావాల్సిన కౌన్సెలింగ్ చేసి ఆధునిక చికిత్సతో పాటు డైట్ సలహాలు కూడా అందిస్తాం. దాని వల్ల కాంప్లికేషన్స్ లేకుండా శాశ్వతంగా నివారిస్తాం. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు. హోమియోపతిలో ఈ పేగు అల్సర్లకు ఆర్సనిక్ అల్బ్, యాసిడ్ నైట్రికమ్, మెర్కసాల్ లాంటి మందులు ఉన్నాయి. వీటిని డాక్టరు పర్యవేక్షణలో వాడాలి.



'డయాబెటిక్ నెఫ్రోపతి'కి హోమియోకేర్

నేటికాలంలో డయాబెటిస్‌తో బాధపడేవారి సంఖ్య చాలా అధికంగానే ఉంది. ఇంకొందరిలో ...



● పెయిన్‌కిల్లర్స్‌కు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలతో కిడ్నీ సమస్యలు తలెత్తకుండా కాపాడవచ్చు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వైద్యం: కాన్‌స్టిట్యూషనల్ హోమియోపతి విధానంలో భాగంగా, సూక్ష్మీకరణ పద్ధతిలో తయారైన హోమియో మందులతో, రోగి మానసిక, శారీరక లక్షణాలను విచారించి, చికిత్స చేయడం ద్వారా కిడ్నీ వ్యవస్థను సరిచేసి, 'డయాబెటిక్ నెఫ్రోపతి'ని నియంత్రించవచ్చు. అంతేకాకుండా 'డయాబెటిస్'ను నియంత్రణలో ఉంచి, మళ్లీ ఈ సమస్య రాకుండా నయం చేయవచ్చు.



అధ్యయనం

సోషల్ మీడియం మాత్రమే!

అయిపోయింది.... అంతా అయిపోయింది. సోషల్ మీడియా రాకతో మనుషులు దూరమైపోతున్నారు. మనసులు విచ్ఛిన్నమవుతున్నాయి. బంధాలకు బీటలు వారుతున్నాయి. సోషల్‌మీడియాపై వెల్లువెత్తుతున్న విమర్శలివి. ఎందుకంటే అందుకు తగ్గట్టే జరుగుతోన్న సంఘటనలూ ఈ విమర్శలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే పరిస్థితుల్లో మార్పు వస్తోంది. ఆన్‌లైన్‌లో ఎంత జోరుగా ఉన్నా సరే, ఆఫ్‌లైన్‌లో కూడా కుర్రకారు హుషారుగా ఉంటున్నారనీ, స్నేహితుల కోసం సమయం వెచ్చించడానికి ఏ మాత్రం సంకోచించడం లేదని ...



అపోహలు మాత్రమే!

ప్రభావం అంతగా లేదు!

...విమర్శలు వచ్చాయని ఈ సందర్భంగా జెఫ్రీ గుర్తుచేశారు.

మిస్ కాకూడదనే.....!

ఈ రోజు ఫ్రెండ్స్‌ను కలిశారు. తర్వాతి రోజు కుదరలేదు కానీ ఆన్‌లైన్‌లో చక్కగా మాట్లాడుకున్నారు. అలాగని రోజూ చాటింగ్‌తో ప్రతి రోజూ గడిపేస్తారా? అంటే ఆ ఛాన్సే లేదంటున్నారని ఈ అధ్యయనంలో వెల్లడైంది.

సేఫ్ డ్రైవింగ్

భద్రం బీ కేర్‌ఫుల్

రోడ్డు ప్రమాదాలవల్ల అత్యధిక మరణాలు సంభవిస్తున్న దేశాలలో భారత్‌ది మూడో స్థానం. ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడుతున్నారు. ఇక 'నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో' నివేదిక ప్రకారం ఒక్క 2017లోనే తెలంగాణాలో 6,595 మంది, ఏపీలో 8,210 మంది మరణించారు. దేశవ్యాప్తంగా ఈ సంఖ్య 1,46,377. వీరిలో అధికశాతం ద్విచక్ర వాహనదారులు. ప్రమాదానికి ప్రధాన కారణాలలో అతివేగం, మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనం నడుపడం వంటివి ఉంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాలను నివారించవచ్చంటున్నారు నిపుణులు...

- చలానా భయంతో కాకుండా భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ పెట్టుకుంటే 39% వరకూ మరణాలు నివారించవచ్చు.
- ఇటీవలి మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవ్ చేయడం పెరిగినట్లే, ఇయర్ ఫోన్స్‌లో పాటలు పెట్టుకుంటూ డ్రైవ్ ...



స్టార్ కార్

ఆడంబరం.. వేగం

భారత్‌లో సెలబ్రిటీలు ఎక్కువగా అల్ట్రా మోడరన్ లగ్జరీ కార్లంటే తెగ ఇష్టపడుతుంటారు. కొంత మందయితే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్స్ (ఎస్‌యూవీ)పై మనసు పారేసుకుంటారు. అందులో ముందుంటుంది మన 'మల్లీశ్వరి'. అదే... కత్రినా కైఫ్. కథల ఎంపికలో ఎంత పక్కాగా ఉంటుందో... ఇష్టమైన కార్లు కొనేటప్పుడు కూడా అంతే కచ్చితంగా వ్యవహరిస్తుంది. ఆడంబరం... సౌకర్యం... వేగం... కార్ల ఎంపికలో తన తొలి ప్రాధాన్యం వీటికే! అన్నింటి కంటే జర్మనీ కంపెనీ ఆడీ కార్లపై కత్రినాకు ప్రత్యేక ప్రేమ. ఎస్‌యూవీల్లో అల్టిమేట్‌గా పరిగణించే ఆడి క్యూ7తో పాటు ఆడీ క్యూ3, మెర్సిడెస్ బెంజ్ ఎంఎల్350 తదితర కార్లు ఈ సోగకళ్ల సుందరి గ్యారేజీలో ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ వెర్షన్లలో లభించే ఆడీ క్యూ7లో అద్భుతమైన ఫీచర్లెన్నో ఉన్నాయి. 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్), ఫ్రంట్, హెడ్‌సైడ్ ఎయిర్‌బ్యాగ్స్ ప్రత్యేకతలు. దీని ధర సుమారు రూ.80 లక్షలు. ఇక ఆడీ క్యూ3 ధర దాదాపు రూ.37 లక్షలుంటుంది. మెర్సిడెస్ ఎంఎల్350 ధర దాదాపు రూ.65 లక్షలు. ఇవే కాకుండా ఈ భామ గ్యారేజీలో జాగ్వార్ ఎక్స్‌ఎఫ్‌ఆర్ కూడా చేరింది. దీని రేటు సుమారు రూ.56 లక్షలు. స్పోర్ట్స్ కారను ఇష్టపడే ...



కథను నమ్ముకుంటేనే సక్సెస్ వస్తుంది!

- నందమూరి కల్యాణ్‌రామ్


కాజల్, కల్యాణ్‌రామ్

"కథను నమ్మి సినిమాలు తీసే నిర్మాతలంటే నాకు చాలా ఇష్టం. నేను కథను నమ్మే మా సంస్థలో సినిమా తీస్తా. మా నిర్మాతలు కథ విని, ఇందులో ఇంకొంచెం నిజాయితీ ఉంటే బావుంటుందని, కథలో మాకు కొంచెం సందేహాలున్నాయని చెప్పగానే నాకు నచ్చారు. వీళ్ళు పెద్ద నిర్మాతలు అవుతారు. కాంబినేషన్ సెట్ చేసి సినిమా తీయడం కరెక్ట్ కాదు. కథను నమ్ముకుంటే ఏదో ఒక రోజు సక్సెస్ వస్తుంది. నేనదే నమ్ముతా" అన్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఆయన హీరోగా, కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా ఉపేంద్ర మాధవ్ దర్శకత్వంలో భరత్ చౌదరి, కిరణ్‌రెడ్డి నిర్మించిన సినిమా 'ఎమ్మెల్యే'. మంచి లక్షణాలున్న అబ్బాయి... అనేది ఉపశీర్షిక. శుక్రవారం విడుదలవుతోంది. మంగళవారం రాత్రి జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుకలో శ్రీను వైట్ల మాట్లాడుతూ "నిజ జీవితంలో ఎలాంటి నేపథ్యం లేకుండా రాజకీయాలలోకి వచ్చి ఎమ్మెల్యే కావడం ఎంత కష్టమో నాకు తెలీదు. కానీ, ఎలాంటి నేపథ్యం లేకుండా చిత్ర పరిశ్రమకు వచ్చి దర్శకుడు కావడం ఎంత కష్టమో తెలుసు. ఉపేంద్ర ఈ సినిమాకి ఎంత కష్టపడ్డాడో తెలుసు. తను నా శిష్యుడు. అతని కలను నెరవేర్చిన కల్యాణ్‌రామ్‌కి థ్యాంక్స్. కాజల్‌ది లక్కీ లెగ్. సినిమా పెద్ద హిట్ కావాలి" అన్నారు. "కల్యాణ్‌రామ్‌ని కలిసేది తక్కువే కానీ బాగా క్లోజ్. తన సినిమా హిట్టయితే... నా సొంత సినిమా హిట్టయినట్టు ఫీలవుతా. క్వాలిటీ విషయంలో రాజీ పడకూడదని తన దగ్గర నేను నేర్చుకున్నా" అన్నారు 'అల్లరి' నరేష్. "నిర్మాతలకు ఎక్కడా నష్టం కలగకూడదని ఆలోచించే హీరో కల్యాణ్‌రామ్‌గారు. నిజంగా మంచి లక్షణాలున్న అబ్బాయి. ఆయనకు ఫ్రాక్చర్ అయినా సమయానికి సినిమా పూర్తి కావాలని చిత్రీకరణకు వచ్చారు" అన్నారు నిర్మాత కిరణ్‌రెడ్డి. నటుడు, రచయిత పోసాని మాట్లాడుతూ "చాలా మంది హీరోలవుతారు. వేల కోట్లు సంపాదిస్తారు. వాళ్ళు మాత్రమే సంపాదించుకుంటారు. దీనికి హరికృష్ణ, కల్యాణ్‌రామ్‌లు భిన్నం. అందుకని, కల్యాణ్‌రామ్ హీరోగా సక్సెస్ కావాలి. అసందర్భమైనా ఒక్క మాట... కల్యాణ్‌రామ్ మంచి లక్షణాలున్న అబ్బాయి (ఎమ్మెల్యే) అవ్వడం కంటే, రాజకీయంగా ఎమ్మెల్యే అయితే నాకిష్టం. నువ్వు (కల్యాణ్‌రామ్), మీ కుటుంబమైనా రాజకీయంలోకి రావాలని, ఉండాలని ఎందుకు అంటానంటే? తెలుగుదేశం మీది! రామారావుగారి కుటుంబం నుంచి నీలాంటివాడు వస్తే ప్రజలు బాగుపడతారు. సమాజం బాగుపడుతుంది" అన్నారు. "పోసానిగారు చెప్పినట్టు కల్యాణ్‌రామ్ ఎమ్మెల్యే అవ్వాలని చాలామంది కోరుకుంటూనే ఉంటారు. కానీ, మంచి లక్షణాలున్న అబ్బాయి అనేదానికి ఆయన మంచి ఉదాహరణ. ప్రతి రచయిత దర్శకుడు కావాలని తన దగ్గరున్న మంచి కథను దాచుకుంటారు. ఉపేంద్ర కూడా ఈ సినిమాతో అదే పని చేశారని అనుకుంటున్నా" అన్నారు వంశీ పైడిపల్లి. "తన పనినీ, బాధ్యతను ఎక్కువ ప్రేమించే అతి తక్కువ మంది దర్శకుల్లో ఉపేంద ఒకరు. అంత కష్టపడి పని చేసినవాళ్ళు తప్పకుండా సక్సెస్ అవుతారని ఉపాధ్యాయుడిగా నా నమ్మకం" అన్నారు బ్రహ్మానందం. ఈ కార్యక్రమంలో చిత్రసమర్పకులు టీజీ విశ్వప్రసాద్, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల, నిర్మాతలు డి. సురేశ్‌బాబు, ఎం.ఎల్. కుమార్‌చౌదరి, 'జెమినీ' కిరణ్, దర్శకులు ఎన్. శంకర్, భీమనేని శ్రీనివాసరావు, వి.ఎన్. ఆదిత్య, రచయిత కోన వెంకట్ తదితరులతో పాటు చిత్రబృందం పాల్గొంది.



ఎ ఫర్... అమర్! ఎ ఫర్... అక్బర్! ఎ ఫర్... ఆంటోనీ! మూడు 'ఎ'లను కలిపితే 'అమర్ అక్బర్ ఆంటోనీ'... రవితేజ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా. ఇందులో హీరోది త్రిపాత్రాభినయం అట! అంటే... తెరపై ముగ్గురు రవితేజలు కనిపిస్తారన్న మాట!

రవితేజతోనోయ్!

అప్పుడు ముగ్గురు హీరోయిన్లు కూడా కనిపించాలి కదా! ఆల్రెడీ అనూ ఇమ్మాన్యుయేల్‌ని ఓ హీరోయిన్‌గా ఎంపిక చేశారు. మరో హీరోయిన్‌గా కేథరిన్ త్రేసాను ఎంపిక చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారమ్. ఇప్పటివరకూ రవితేజ, కేథరిన్ కలిసి నటించలేదు. వాళ్ళ కాంబినేషన్‌లో ఇదే తొలి సినిమా. త్వరలో ప్రారంభం కానున్న సినిమా చిత్రీకరణలో కేథరిన్ పాల్గొంటాని తెలుస్తోంది. త్వరలో ఆమె పాత్ర వివరాలు తెలియనున్నాయి. కథ ప్రకారం సినిమాలో ముగ్గురు హీరోయిన్లకు సమానమైన పాత్రలు ఉంటాయట! నిన్నటితరం కథానాయిక లయ, ఆమె కుమార్తె శ్లోక, రవితేజ కుమారుడు మహాధన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాను ఎక్కువ భాగం అమెరికాలో చిత్రీకరించనున్నారు. రవితేజ వంటి స్టార్‌తో నటించే అవకాశం రావడంతో కేథరిన్ చాలా హ్యాపీగా ఉన్నారట!

వణక్కం తప్ప మరో మాట రాకున్నా...

- మల్కాపురం శివకుమార్


కల్యాణ్, శివకుమార్

"తమిళంలో సంక్రాంతికి విడుదలైందీ సినిమా. ఓసారి చెన్నైకి వెళ్ళినప్పుడు సినిమాకి వెళ్ళా. అక్కడ విడుదలైన ఐదో వారంలోనూ థియేటర్ హౌస్‌ఫుల్ అయ్యింది. నాకు తమిళంలో వణక్కం తప్ప మరో మాట రాదు. అయినా... సినిమాను ఎంజాయ్ చేశా. వెంటనే తెలుగులో రిలీజ్ చేయాలనుకున్నా" అన్నారు మల్కాపురం శివకుమార్. ప్రభుదేవా, హన్సిక జంటగా కల్యాణ్ దర్శకత్వంలో రూపొందిన తమిళ సినిమా 'గులేబకావళి'ను అదే పేరుతో ఏప్రిల్ 6న తెలుగులో విడుదల చేస్తున్నారాయన. వివేక్-మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా పాటలు, ప్రచార చిత్రాలను సోమవారం తెలంగాణ సాంస్కృతిక శాఖ సారథి రసమయి బాలకిషన్, తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం అధ్యక్షుడు ఎన్. శంకర్, నటి జీవితా రాజశేఖర్‌లు విడుదల చేశారు. "మల్కాపురం శివకుమార్‌గారు మంచి మనసున్న వ్యక్తి. మా 'పీఎస్వీ గరుడవేగ' బిజినెస్ కాలేదని టెన్షన్ పడుతుంటే... విడుదల విషయంలో ఆయనే సహాయం చేశారు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. అలాగే, ఆయన పెద్ద నిర్మాతగా ఎదగాలి" అన్నారు జీవిత. "విగ్రహం, నిధి నేపథ్యంలో వినోదం, ఉత్కంఠ అంశాలతో తీసిన చిత్రమిది. గతంలో ఇలాంటి చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. ఈ చిత్రం కూడా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా" అన్నారు ఎన్. శంకర్. "తమిళ చిత్రనిర్మాత తెలుగు వ్యక్తి. అందువల్ల... తెలుగు, తమిళ ప్రేక్షకులకు నచ్చేలా స్క్రీన్‌ప్లే రాసి, సినిమా తీశాం" అన్నారు దర్శకుడు కల్యాణ్. ఈ కార్యక్రమంలో నృత్యదర్శకుడు జానీ, నటులు 'రచ్చ' రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రేమలో రాజీలకు చోటు లేదు!

'నా తప్పులనూ అంగీకరిస్తున్నానని చెబుతున్నావా?' శ్రియ అడిగింది! అందుకు 'అవును' అని సమాధానమిచ్చాడు ఆండ్రీ కోశ్చీవ్! శ్రియ అడగటానికి ముందు అతను ఏమని ప్రమాణం చేశాడో తెలుసా? "ప్రేమ కోసం ఎవరైనా మిమ్మల్ని, మీ వ్యక్తిత్వాన్ని మార్చుకోమని అడిగితే... అది ప్రేమ కాదు! రాజీ పడటం అవుతుంది. ప్రేమలో మనం రాజీ పడటం ఉండదు. నిన్ను నిన్నుగా ప్రేమిస్తున్నా" అని! సోమవారం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో నటి శ్రియ, రష్యన్ వ్యాపారవేత్త అండ్రీ కోశ్చీవ్‌ల వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం జరిగింది. అనంతరం పైన చెప్పినట్టు ప్రమాణం చేశాడు ఆండ్రీ. ఈ పెళ్ళికి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు.

విద్యార్థుల ఆనంద యాత్ర



"మలయాళ హిట్ 'బెంగళూరు డేస్' దర్శకురాలు అంజలీ మీనన్ శిష్యుడు గణేశ్‌రాజ్. ఆయన తీసిన తొలి సినిమా 'ఆనందం'. ఇంజినీరింగ్ విద్యార్థుల నేపథ్యంలో ఎన్నో సినిమాలు వచ్చాయి. వాటికన్నా కొత్తగా ఉంటుందీ సినిమా" అన్నారు కేయల్ దామోదరప్రసాద్. అరుణ్ కురియన్, థామస్ మాథ్యూ, రోషన్ మాథ్యూ, విశాక్ నాయర్, అన్ను ఆంటోనీ ముఖ్య తారలుగా, 'ప్రేమమ్' ఫేమ్ నివిన్ పౌలి అతిథి పాత్రలో నటించిన మలయాళ సినిమా 'ఆనందం'. గణేశ్‌రాజ్ దర్శకుడు. ఆర్. సీతారామరాజు సమర్పణలో సుఖీభవ మూవీస్ పతాకంపై ఎత్తరి గురురాజ్ అదే పేరుతో ఈ నెల 23న తెలుగులో విడుదల చేస్తున్నారు. వనమాలి సాహిత్యం, సచిన్ వారియర్ సంగీతం అందించిన ఈ సినిమా పాటలను హైదరాబాద్‌లో విడుదల చేశారు. "ప్రేక్షకులకు తమ కాలేజ్ రోజులను గుర్తుకు తెచ్చే చిత్రమిది. విహార యాత్రకు వెళ్ళిన కొంతమంది విద్యార్థుల కథే ఈ సినిమా" అని గురురాజ్ అన్నారు. "తెలుగు 'హ్యాపీడేస్' స్ఫూర్తితో కథ రాసుకున్నా. మలయాళంతో అంతా కొత్తవాళ్ళతో సినిమా చేయడం రిస్క్. ఆరేళ్ళు కథపై నేను వర్క్ చేశా. ఆ కష్టానికి మలయాళంలో ప్రతిఫలం దక్కింది. తెలుగు ప్రేక్షకులకూ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నా" అన్నారు దర్శకుడు గణేశ్‌రాజ్. ఈ కార్యక్రమంలో హీరో తరుణ్, నిర్మాత ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండిల్ విత్ కేర్!


జితన్ రమేశ్

సూపర్‌గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్.బి. చౌదరి తనయుడు జితన్ రమేశ్ హీరోగా లార్డ్ వెంకటేశ్వర ఫిల్మ్స్ అందిస్తున్న చిత్రం 'ఒకటే లైఫ్'. హ్యాండిల్ విత్ కేర్ అనేది ఉప శీర్షిక. శ్రుతి యుగల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.వెంకట్ దర్శకుడు. సుమన్ ప్రధాన పాత్ర పోషించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను, మోషన్ పోస్టర్‌ను హీరో జీవా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సరికొత్త కథ, కథనాలతో సినిమా రూపుదిద్దుకొంది. ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. దర్శకుడు వెంకట్ మాట్లాడుతూ 'టెక్నాలజీ పేరుతో పరుగెడుతున్న నేటి తరం మానవ సంబంధాలకు , భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకొంది. మంచి సినిమా చూశామన్న అనుభూతి ప్రేక్షకులకు కలిగిస్తుంది' అని తెలిపారు. 'ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. అతి త్వరలోనే విడుదల చేస్తాం' అని చెప్పారు నిర్మాత నారాయణ్ రామ్.

మేరీ కోమ్ ఎన్‌జిఒపై హోం శాఖ దర్యాప్తు

న్యూఢిల్లీ: ప్రముఖ మహిళా బాక్సర్, రాజ్యసభ ఎంపి మేరీ కోమ్ ఏర్పాటు చేసిన ఎన్‌జిఒతో పాటు దేశీయ ఐటి, ఐటిఇఎస్ రంగ అసోసియేషన్ నాస్కామ్, రాజీవ్ గాంధీ ఛారిటబుల్ ట్రస్ట్ సహా మొత్తం 42 సంస్థలపై కేంద్ర హోం శాఖ దర్యాప్తు చేస్తోంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) నిబంధనలను ఏమైనా ఉల్లంఘించాయా అన్న కోణంలో ఈ సంస్థలపై దర్యాప్తు కొనసాగుతోంది. మేరీ కోమ్ రీజినల్ బాక్సింగ్ ఫౌండేషన్, రాజీవ్ గాంధీ ఛారిటబుల్ ట్రస్ట్, ఆసియా నెట్ న్యూ ఛారిటబుల్ ట్రస్ట్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌తో సహా 21 సంస్థలను వివరణ కోరినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

వర్కింగ్ క్యాపిటల్ రుణాల్లో చీకటి దందా

(వి. వెంకటేశ్వర రావు, ఆర్థిక నిపుణులు)



రకరకాల కారణాల వల్ల కార్పొరేట్ సంస్థల తమ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను పెంచిచూపడం అసాధారణమేమీ కాదు. అయితే, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ వ్యవహారంలో వర్కింగ్ క్యాపిటల్ పేరుతో గీతాంజలి జెమ్స్ తీసుకున్న రుణాలు కళ్లుచెదిరేట్టుగా ఉన్నాయి. అందుబాటులో ఉన్న సమాచారాన్ని బట్టి, మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ వర్కింగ్ క్యాపిటల్ రుణాల కోసం వజ్రాల (ముడి సరుకు, తుది సరుకు ఇన్వెంటరీ) ధరలను కనీసం 10 రెట్లు పెంచిచూపింది. బ్యాంకుల కన్సార్టియం నుంచి గీతాంజలి 5,290 కోట్ల రూపాయలను వర్కింగ్ క్యాపిటల్ రుణాలుగా తీసుకుంది. (నీరవ్ మోదీ కంపెనీలు బోగస్ ఎల్ఒయులతో పిఎన్‌బిని మోసగించిన 12,636 కోట్ల రూపాయలకు ఈ సొమ్ము అదనం)

బ్యాంకులు కార్పొరేట్ సంస్థలకు సాధారణంగా రెండు రకాల రుణాలను ఇస్తుంటాయి. ఒకటి వర్కింగ్ క్యాపిటల్ రుణాలు. రెండు ప్రాజెక్ట్ రుణాలు. వర్కింగ్ క్యాపిటల్ రుణాలు రోజువారీ వ్యాపార నిర్వహణ అవసరాలకు ఉద్దేశించినవి. నగదు, ఓవర్ డ్రాఫ్ట్ ఫండ్ లిమిట్స్, ఎల్ఒసిలు, ఎల్ఒయులు, బ్యాంక్ గ్యారంటీల వంటి నాన్ ఫండ్ లిమిట్స్ వర్కింగ్ క్యాపిటల్ రుణాల పరిధిలోకి వస్తాయి. ప్రాజెక్ట్ రుణాలను కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు, ఉన్న ప్రాజెక్టుల విస్తరణ కోసం మంజూరు చేస్తారు. ప్రాజెక్ట్ లోన్స్ ఒక రకంగా హౌజింగ్ లోన్స్ వంటివే. నిర్మాణంలో ఉన్న ఆస్తి మార్ట్‌గేజ్‌లో ఉంటుంది. అందువల్ల ఇది సెక్యూర్డ్ లోన్. వర్కింగ్ క్యాపిటల్ రుణాలు సెక్యూర్డ్ రుణాలు కాదు. కంపెనీలు కొనుగోలు చేస్తున్న లేదా విక్రయించనున్న వర్కింగ్ క్యాపిటల్ అసెట్స్ అంటే ముడి పదార్థాలు, ఫినిష్డ్ గూడ్స్‌కు సంబంధించి ఇన్వెంటరీ, వసూలు కావాల్సిన పద్దులు.. ఇవే సెక్యూరిటీగా ఉంటాయి.

వ్యాపార పరిణామాలకు అనుగుణంగా ఈ వర్కింగ్ క్యాపిటల్ అసెట్స్ విలువ, పరిమాణం కూడా మారుతుంది. ఎప్పటికప్పుడు వీటి విలువను మదింపు వేస్తూ కనిపెట్టుకొని ఉండటం బ్యాంకులకు సాధ్యమయ్యేపని కాదు. కంపెనీలు ప్రతినెలా సమర్పించే వర్కింగ్ క్యాపిటల్ నివేదికల్లో ఇన్వెంటరీల పరిమాణం, విలువకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అదే బ్యాంకులకు ఆధారం. ఈ పరిస్థితినే గీతాంజలి జెమ్స్ వంటి కంపెనీలు అవకాశంగా తీసుకొని వర్కింగ్ క్యాపిటల్ అసెట్స్ పరిమాణాన్ని, విలువను అనేక రెట్లు పెంచి బ్యాంకుల నుంచి భారీ ఎత్తున రుణాలు తీసుకుంటుంటాయి.

ఇలా మోసపూరిత పద్ధతుల్లో వర్కింగ్ క్యాపిటల్ అసెట్స్ కంటే అనేక రెట్లు ఎక్కువ రుణాలు తీసుకున్న సంస్థలకు వ్యాపార అవసరాలకు ఈ భారీ మొత్తాల అవసరం సహజంగానే ఉండదు. మరి అదనంగా బ్యాంకుల నుంచి రాబట్టిన ఈ సొమ్మును కార్పొరేట్ సంస్థలు ఏం చేస్తాయి? బ్యాంకుల నుంచి వర్కింగ్ క్యాపిటల్ రుణాల పేరుతో అదనంగా రాబట్టిన సొమ్మును ప్రమోటర్లు తాము సొంతంగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ కంపెనీలకు తరలిస్తారు లేదా రియల్ ఎస్టేట్‌లో తమ పేరు మీదా బినామీల పేరుతో పెట్టుబడులుగా పెడుతారు. దిగుమతుల విలువలను భారీగా పెంచిచూపి ఈ సొమ్మును విదేశాల్లోని తమ కంపెనీలకు తరలిస్తారు. వ్యాపారంలో నష్టాలను చవిచూస్తున్న కంపెనీలు కూడా పద్దులను ఏమార్చి లాభాలను చూపించి వర్కింగ్ క్యాపిటల్ పేరుతో అదనంగా రాబట్టుకున్న సొమ్మును దాచిపెట్టిన నష్టాలను భర్తీ చేయడానికి ఉపయోగించిన ఉదంతాలున్నాయి. నష్టాల్లో ఉన్న కంపెనీలకు బ్యాంకుల రుణాల లభించడం సాధ్యం కాదు. అందుకే మోసపూరిత పద్ధతుల్లో లాభాలను చూపించి మరిన్ని రుణాలను రాబట్టడంతో పాటు స్టాక్ మార్కెట్లో షేరు ధర కూడా తగ్గకుండా జాగ్రత్త పడుతుంటారు.

ఈ మొత్తం మోసకారి వ్యవహారంలో కీలక పాత్రధారి, సూత్రధారి ప్రమోటరే అయినా, బ్యాంకుల అధికారులు, ఆడిటర్లు, ఫైనాన్స్ ప్రొఫెషనల్స్, సీనియర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది.. ఈ దగా గురించి తెలిసి కూడా తెలియనట్టుగా మిన్నకుండిపోతారు. స్లీపింగ్ పార్ట్‌నర్స్‌గా పాత్ర నిర్వహిస్తారు. ప్రాజెక్టు రుణాల్లో సాధారణంగా ప్రాజెక్టు పూర్తయి కార్యకలాపాలు మొదలైన తర్వాత అసలు, వడ్డీ కిస్తీలను కార్పొరేట్ సంస్థలు బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. వర్కింగ్ క్యాపిటల్ రుణాల్లో అసలు చెల్లింపు అనేది ఉండనే ఉండదు. బ్యాంకులు రుణాన్ని రీకాల్ చేస్తే తప్ప. కంపెనీ సమర్పించే నివేదికల ఆధారంగా నిరంతరంగా ఈ రుణాలను రెన్యువల్ చేస్తూనే ఉంటారు. ఈ రుణాలకు ఎన్‌పిఎ ముద్రపడకుండా కంపెనీలు నెలనెలా వడ్డీని చెల్లిస్తే సరిపోతుంది.

పరిస్థితులు కలిసి వచ్చినంత కాలం ఇలా ఎన్‌పిఎ ముద్ర లేకుండా రుణాలను స్టాండర్డ్ అసెట్స్ ముద్రతోనే కొనసాగిస్తారు. ఎక్కడైనా కథ కొంచెం అడ్డం తిరిగితే, స్టాండర్డ్ అసెట్స్ పరిధిలో ఉన్న వర్కింగ్ క్యాపిటల్ రుణాల్లో ఎన్ని వెనక్కి వస్తాయో ఎవరూ చెప్పలేరు. వర్కింగ్ క్యాపిటల్ రుణాల పేరుతో సాగే ఈ చీకటి దందాకు బ్యాంకులు తెరవేయాలంటే చిత్తశుద్ధితో వ్యవహరించాలి. వ్యాపార సంస్థలకు ఉదారంగా, యధేచ్ఛగా వర్కింగ్ క్యాపిటల్ పేరుతో మంజూరు చేసే రుణాలన్నీ ప్రజాధనంతో చేస్తున్నవే. బ్యాంకులకు ఈ స్పృహ ఉంటే కంపెనీల దగ్గర ఉన్న వర్కింగ్ క్యాపిటల్ అసెట్స్ పరిమాణాన్ని, విలువను ఎప్పటికప్పుడు మదింపు వేయాలి. ఇందుకు అనుగుణమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి.

7.5 శాతం వృద్ధి ఏ మూలలకు?

2019 ఎన్నికల వరకు అటకెక్కనున్న సంస్కరణలు.. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

న్యూఢిల్లీ : ప్రతి ఏటా జాబ్ మార్కెట్ గడప తొక్కుతున్న 1.2 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించాలంటే 7.5 శాతం వృద్ధి సరిపోదని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. డిమాండ్‌కు తగ్గ స్థాయిలో ఉద్యోగావకాశాలు సృష్టించగలగాలంటే రెండంకెల స్థాయిలో, కనీసం 10 శాతం వృద్ధితోనే అది సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ టీవీ చానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే 10-20 ఏళ్లపాటు భారత్ పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తగినన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవడం, కంపెనీల మార్గాన్ని సుగమం చేయడం, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడంతోపాటు మానవ వనరుల నాణ్యతను పెంచుకోగలిగితే భారత్ 10 శాతం వృద్ధిని సాధించగలదన్నారు. భారత్‌లో సంస్కరణలు జరుగుతున్నప్పటికీ, ఆశించిన వేగం మాత్రం కొరవడిందన్నారు.

భారత్ వృద్ధి రేటు ఎప్పటికల్లా రెండంకెల స్థాయికి చేరుకోగలదన్న ప్రశ్నకు రాజన్ సమాధానమిస్తూ.. వచ్చే ఏడాది లోక్ సభ ఎన్నికల తర్వాతే సాధ్యమని అన్నారు. ఎన్నికల వరకు మోదీ ప్రభుత్వం సంస్కరణలను అటకెక్కించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత మళ్లీ సంస్కరణల్లో వేగం పెంచగలిగితే జిడిపి వృద్ధి గరిష్ఠ స్థాయికి దూసుకుపోయేందుకు అవకాశం ఉంటుందన్నారు.



వృద్ధి రేటుకు పిఎన్‌బి కుదుపు...?

పిఎన్‌బి కుంభకోణం వచ్చే ఆర్థిక సంవత్సరం జిడిపి వృద్ధి రేటుని దెబ్బతీయనున్నట్టు అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ 'గోల్డ్‌మన్ శాచ్' తాజా నివేదికలో తెలిపింది. ఈ కుంభకోణంతో 2018-19 ఆర్థిక సంవత్సరం భారత జిడిపి వృద్ధి రేటు 7.6 శాతం మించకపోవచ్చని పేర్కొంది. ఇదే సంస్థ ఇంతకు ముందు విడుదల చేసిన ఒక నివేదికలో వచ్చే ఆర్థిక సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థ 8 శాతం వరకు అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. పిఎన్‌బి కుంభకోణంతో రుణాల మంజూరు మరింత కఠినమై రుణ పరపతి వృద్ధి రేటు తగ్గిపోవడమే ఇందుకు కారణమని స్పష్టం చేసింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో మాత్రం భారత జిడిపి వృద్ధి రేటు 8.3 శాతం వరకు ఉంటుందని తెలిపింది.

వెలుపలి రిస్కులు తప్పవు

ఆర్థిక పరిస్థితి కుదుట పడుతున్నా, వచ్చే ఆర్థిక సంవత్సరం కూడా భారత ఆర్థిక వ్యవస్థకు బయటి ఒత్తిళ్లు తప్పేలా లేవు. అయితే పెరుగుతున్న విదేశీ మారక ద్రవ్య నిల్వల (ఫారెక్స్) సాయంతో ఈ ముప్పును కాచుకునే ఆర్థిక సత్తా కూడా భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ యుబిఎస్ భారత అనుబంధ సంస్థ యుబిఎస్ సెక్యూరిటీస్ ఇండియా ఒక నివేదికలో పేర్కొంది. 'అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే భారత ఆర్థిక పరిస్థితి ఇంకా సమస్యాత్మకంగానే ఉంది. కొన్ని వస్తువుల ధరలు పెరగడంతో రిస్కు (నష్ట భయం) కూడా పెరుగుతోంది. అయితే ఈ రిస్కు మేనేజ్ చేయగలిగిందే. స్థూలంగా చూస్తే ఇవేవీ భారత ఆర్థిక వ్యవస్థను పెద్దగా ఇబ్బంది పెట్టలేవు' అని యుబిఎస్ సెక్యూరిటీస్ ఇండియా ఆర్థికవేత్త తన్వీ గుప్తా జైన్ ఆ నివేదికలో పేర్కొన్నారు.

అమెరికా తీరుపై డబ్ల్యుటిఒ ఆందోళన

న్యూఢిల్లీ: అమెరికా ప్రభుత్వం స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడంపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) సభ్యుల్లో కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు పరస్పర సహకారంతో తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. డబ్ల్యుటిఒను మరింత బలోపేతం చేయాలని వారు కోరారు. భారత్‌లో ప్రారంభమైన డబ్ల్యుటిఒ సభ్య దేశాల మంత్రుల రెండ్రోజుల సమావేశం మంగళవారంతో ముగిసింది. ఈ సమావేశానికి అమెరికా, చైనా, యూరోపియన్ యూనియన్‌తో సహా మొత్తం 53 దేశాలకు చెందిన వాణిజ్య మంత్రులు హాజరయ్యారు. భారత్‌లోని పాకిస్థాన్ హై కమిషన్ ప్రతినిధి కూడా ఈ సమావేశంలో పాలుపంచుకున్నారు. ఈమధ్య ప్రపంచ మార్కెట్లో చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా ఈ సమావేశం చాలా కీలకమైందని భారత వాణిజ్య మంత్రి సురేష్ ప్రభు అన్నారు. కొన్ని దేశాల ప్రభుత్వాలు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు దీర్ఘకాలంలో అందరూ నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి ప్రపంచ వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ నుంచి అమెరికాకు స్టీల్‌ను పెద్దగా ఎగుమతి చేయడం లేదని, అయినప్పటికీ ఈ విషయాన్ని యుఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సురేశ్ ప్రభు మీడియాతో చెప్పారు.

టాటా వాహనాల ధరలు పెంపు

న్యూఢిల్లీ : పెరిగిపోయిన ఉత్పత్తి వ్యయాల భారాన్ని కస్టమర్లకు పంచడం కోసం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రయాణికుల వాహనాల ధరలు 60 వేల రూపాయల వరకు పెంచబోతున్నట్టు టాటా మోటార్స్ ప్రకటించింది. 2.28 లక్షల రూపాయల ప్రారంభ ధరలో జెన్‌ఎక్స్ నానో నుంచి 17.42 లక్షల రూపాయల ప్రీమియం ధరలో ఎస్‌యువి హెక్సా వరకు భిన్న వాహనాలు టాటా మోటార్స్ వాహన శ్రేణిలో ఉన్నాయి. పెరిగిన ఉత్పత్తి వ్యయాలు, మారిన మార్కెట్ పరిస్థితులు, ఇతర ఆర్థిక కారణాల వల్ల ధరల పెంపు తప్పలేదని టాటా ప్రయాణికుల వాహనాల విభాగం ప్రెసిడెంట్ మయాంక్ పరీఖ్ తెలిపారు.

అదేబాటలో నిస్సాన్

జపనీస్ ఆటో దిగ్గజం నిస్సాన్.. అన్ని మోడళ్ల కార్ల ధరలను 2% వరకు పెంచింది. పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. ఇన్‌పుట్ వ్యయాలు పెరిగిపోవటంతో ధరలను పెంచాల్సి వచ్చిందని నిస్సాన్ తెలిపింది.



వచ్చే ఏడాదినాటికి తెలంగాణలో మరో 30 సేఫ్ వాటర్ స్టేషన్లు

ఏర్పాటు చేయనున్న హనీవెల్ ఇండియా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సేఫ్ వాటర్ నెట్‌వర్క్ (ఎస్‌డబ్ల్యుఎన్) భాగస్వామ్యంలో హనీవెల్ ఇండియా తెలంగాణలో వందో సురక్షిత మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ వంద మంచి నీటి కేంద్రాల ద్వారా రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 3.30 లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారని, 400 మందికి ఉపాధి లభిస్తోందని హనీవెల్ ఇండియా ప్రెసిడెంట్ వికాస్ చడ్డా తెలిపారు. వచ్చే ఏడాది నాటికి మరో 30 సేఫ్ వాటర్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. దాంతో మంచినీటి కేంద్రాల ద్వారా ప్రయోజనం పొందే వారి సంఖ్య 4.20 లక్షలకు చేరుకోనుందని ఆయన చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా 20 లీటర్ల మంచినీటిని కేవలం రూ.5కే అందిస్తున్నట్లు ఎస్‌డబ్ల్యుఎన్ ప్రతినిధులు తెలిపారు. అంతర్జాతీయ సంస్థ హనీవెల్‌కు చెందిన భారతీయ విభాగమైన హనీవెల్ ఇండియా.. కార్పొరేట్ల సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎస్‌డబ్ల్యుఎన్ చేపట్టిన ఈ సురక్షిత మంచి నీటి ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తోంది.

కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో రూ.1,500 కోట్ల పెట్టుబడులు

కొరియా కంపెనీ టికె కెమికల్స్ సంసిద్ధత

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి) : వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. వరంగల్‌లో అభివృద్ధి చేస్తున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అన్ని రకాలుగా సానుకూలతలున్నాయని వివరించారు. మంగళవారం నాడిక్కడ టిఎస్ఐఐసి ప్రధాన కార్యాలయంలో దక్షిణ కొరియాకు చెందిన టికె కెమికల్స్ కార్పొరేషన్ ప్రతినిధి బృందంతో జయేష్ రంజన్, టిఎస్ఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల విదేశీ పర్యటనలో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె తారక రామారావు బృందం దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిన సందర్భంలో టికె కెమికల్స్ కార్పొరేషన్ టెక్స్‌టైల్ కంపెనీని సందర్శించారు.ఈ సందర్భంగా వరంగల్‌లో భారీ ఎత్తున నెలకొల్పుతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని టికె కెమికల్స్‌ను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన టికె కెమికల్స్.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో సుమారు 50 ఎకరాల్లో పరిశ్రమను స్థాపించి మూడేళ్లలో రెండు దశల్లో రూ. 1500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. ఇందులో భాగంగానే కొరియన్ ప్రతినిధి బృందం బుధవారం కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌ను సందర్శించనున్నది.

టాప్ టెన్ కార్ల జాబితాలో బొలెరో

పదిలో ఆరు స్థానాలు మారుతి కార్లవే..

న్యూఢిల్లీ: దేశంలో అధికంగా అమ్ముడవుతున్న టాప్ టెన్ ప్యాసింజర్ కార్లలో మహీంద్రా బొలెరో మళ్లీ చోటు దక్కించుకోగలిగింది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) డేటా ప్రకారం.. ఫిబ్రవరి నెలకు 8,001 యూనిట్ల విక్రయాలతో పదో స్థానంలో నిలిచింది. ఈ రెండేళ్లలో బొలెరో టాప్ టెన్ జాబితాలో చేరడం ఇదే మొదటిసారి. గత ఏడాది ఫిబ్రవరిలో 6,442 బొలెరోలు అమ్ముడయ్యాయి.

- ఇక మిగతా కార్ల విషయానికొస్తే.. టాప్ టెన్‌లో ఆరు స్థానాలతో మారుతి సుజుకీ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.
- దేశంలో అతిపెద్ద కార్ల తయారీదారు మారుతి సుజుకీ ఎంట్రీ లెవెల్ మోడల్ ఆల్టో తన నంబర్ వన్ స్థానాన్ని మరోసారి పదిలపర్చుకుంది. ఫిబ్రవరిలో సంస్థ 19,760 ఆల్టో కార్లను విక్రయించింది. గత ఏడాది ఇదేకాలానికి సేల్స్ 19,524 యూనిట్లుగా నమోదయ్యాయి.
- కాంపాక్ట్ సెడాన్ డిజైర్ 17,784 యూనిట్ల విక్రయాలతో రెండో స్థానంలో నిలిచింది.
- సరికొత్త లుక్‌తో ఈ ఏడాది మార్కెట్లోకి విడుదలైన స్విఫ్ట్‌కు మూడో స్థానం లభించింది. గత నెలలో వాహన వినియోగదారులు 17,291 స్విఫ్ట్‌లను కొనుగోలు చేశారు.
- మారుతికి చెందిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ మోడల్ బాలెనో 15,807 యూనిట్ల విక్రయాలతో నాలుగో స్థానానికి ఎగబాకింది.
- గత నెల 14,029 యూనిట్ల విక్రయాలతో మారుతి వ్యాగన్ ఆర్ ఐదో స్థానంలో నిలిచింది. గత ఏడాది ఇదే నెలకు 13,555 యూనిట్లు అమ్ముడైనప్పటికీ ఈ మోడల్‌కు మూడో స్థానం దక్కింది.
- హ్యుండయ్‌కి చెందిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ మోడల్ ఎలైట్ ఐ20కి ఆరో స్థానం దక్కింది. గత నెలలో 13,378 ఐ20లు అమ్ముడయ్యాయి.
- మారుతి క్యాంపాక్ట్ ఎస్‌యువి విటారా బ్రెజ్జా గత నెలలో 11,620 యూనిట్ల విక్రయాలతో ఏడో స్థానంలో నిలిచింది.
- హ్యుండయ్ క్యాంపాక్ట్ హ్యాచ్‌బ్యాక్ గ్రాండ్ ఐ10కు ఎనిమిదో స్థానం (10,198 యూనిట్ల విక్రయాలు), ఎస్‌యువి క్రెటాకు 9వ స్థానం (9,278 యూనిట్లు) దక్కింది.
- మారుతి సెలెరియో, రెనో క్విడ్‌లు గత నెలలో టాప్ టెన్ జాబితాలో చోటు దక్కించుకోలేకపోయాయి.



బాధ్యతాయుత రుణ వితరణపై తొలి నివేదిక

చేతులు కలిపిన లక్నో ఐఐఎం- ఎఫ్‌పిఎస్‌బిఐ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): పర్సనల్, కన్స్యూమర్ రుణాల మంజూరు విషయంలో బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బిఎఫ్‌సి)లు ఎంత పారదర్శకంగా, బాధ్యతగా వ్యవహరిస్తున్నాయనే దానిపై ఒక నివేదిక విడుదలైంది. లక్నో ఐఐఎంతో కలిసి భారత ఆర్థిక ప్రణాళిక ప్రమాణాల బోర్డు (ఎఫ్‌పిఎస్‌బిఐ) 'ఎ నావిగేటర్ స్టడీ ఆన్ రెస్పాన్సిబుల్ లెండింగ్ ఫర్ ఇండియా' పేరుతో ఈ నివేదిక రూపొందించింది. 'ఈ రుణాల మార్కెట్లో 75-80 శాతం మార్కెట్ వాటా ఉన్న 15 నుంచి 16 బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలను మాత్రమే ఇందుకోసం పరిగణనలోకి తీసుకున్నాం. పారదర్శకంగా లోన్ అప్లికేషన్ ప్రాసెస్ చేసే పద్ధతి, రుణాలు తీసుకునే అందరికీ అందుబాటులో ఉండే సమాచారం, ఫీజులు, చార్జీలు, లోన్ సర్వీసింగ్, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వంటి విషయాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించాం' అని ఎఫ్‌పిఎస్‌బిఐ వైస్ చైర్మన్, సిఇఒ రంజిత్ మధోల్కర్ చెప్పారు. చెల్లింపులకు సంబంధించి పెద్దగా హామీలు అవసరం లేని రూ.15,000 వరకు ఉండే పర్సనల్, కన్స్యూమర్ రుణాలను పరిగణనలోకి తీసుకుని ఎఫ్‌పిఎస్‌బిఐ-ఐఐఎం (లక్నో) ఈ నివేదిక రూపొందించాయి. గత ఏడాది జూలై నుంచి డిసెంబరు మధ్య కాలంలో ఇందుకు సంబంధించి సర్వే చేశారు. దీని ప్రకారం పర్సనల్ లోన్ల అప్లికేషన్లను ప్రాసెసెస్‌లో యాక్సిస్ బ్యాంక్, ఫ్యులర్టన్ క్రెడిట్ ఇండియా, హోమ్ క్రెడిట్ ఇండియా, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ ముందున్నాయని మధోల్కర్ చెప్పారు. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ విషయంలో మాత్రం టాటా క్యాపిటల్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ ముందున్నాయి. కన్స్యూమర్ లోన్ల అప్లికేషన్ల ప్రాసెస్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిబిఎఫ్ఎస్, హోమ్ క్రెడిట్ ఇండియా ముందుంటే, ఫైనాన్షియల్ ఇంక్లూజన్‌లో ఐసిఐసిఐ బ్యాంక్ ముందుంది. వచ్చే ఏడాది రుణ గ్రహీతల అభిప్రాయాలను కూడా తీసుకుని మరింత సమగ్రమైన నివేదిక విడుదల చేస్తామని చెప్పారు.

'బీమా'కు వీడియోకాన్ గుడ్‌బై


జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని విక్రయించిన సంస్థ

ముంబై: తలకు మించిన అప్పుల భారంతో దివాలా తీసిన వీడియోకాన్ ఇండస్ట్రీస్ బీమా వ్యాపారం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. సాధారణ బీమా వ్యాపార సంస్థ 'లిబర్టీ వీడియోకాన్ జనరల్ ఇన్సూరెన్స్'లోని 51 వాటాను డిపి జిందాల్ గ్రూప్, ఇనామ్ సెక్యూరిటీస్‌లకు విక్రయించింది. ఈ ఒప్పందం విలువ ఎంత అనే విషయాన్ని మాత్రం వీడియోకాన్ వెల్లడించలేదు. బీమా సంస్థలోని వీడియోకాన్ వాటాలో డిపి జిందాల్ 26 శాతం, ఇనామ్ సెక్యూరిటీస్ 25 శాతం దక్కించుకున్నాయి. అమెరికాకు చెందిన లిబర్టీ మ్యూచువల్ ఇన్సూరెన్స్ గ్రూపుతో కలిసి వీడియోకాన్ ఈ సాధారణ బీమా సంస్థను ఏర్పాటు చేసింది. ఇందులో లిబర్టీకి 49 శాతం వాటా ఉంది.

లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్‌గా పేరు మార్పు

వీడియోకాన్ వైదొలిగిన నేపథ్యంలో సంస్థ రీబ్రాండింగ్‌కు బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డిఎఐ అనుమతించింది. లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్‌గా పేరు మార్పు కోసం త్వరలోనే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్(ఆర్ఒసి) వద్ద దరఖాస్తు చేసుకోనున్నట్లు సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రూపమ్ ఆస్తానా తెలిపారు.

మరిన్ని అధికారాలివ్వాలి



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకు (పిఎస్‌బి)లకు సంబంధించి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బ్యాంక్స్ బోర్డు బ్యూరో (బిబిబి) కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ బ్యాంకుల పనితీరు, నిర్వహణ మెరుగు పరిచేందుకు తాము చేసిన సిఫారసులు, సూచనలను ప్రభుత్వం సరిగా పట్టించుకోవడం లేదని బిబిబి చీఫ్ వినోద్ రాయ్ అన్నారు. ప్రస్తుతం తమ సంస్థ కేవలం పిఎస్‌బిల పూర్తి కాలపు డైరెక్టర్లు, నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ల పోస్టులు భర్తీ చేసే సంస్థగానే మిగిలిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరుని దెబ్బతీయని రీతిలో పిఎస్‌బిలను ఎలా పటిష్ఠం చేయాలనే విషయంలో ప్రభుత్వం తమ సేవలు ఉపయోగించుకోవాలని బిబిబి కోరింది. పిఎస్‌బిల్లో జరిగే ఆర్థిక మోసాలను అరికట్టేందుకు తమకు మరిన్ని అధికారాలు కావాలని ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ ఇటీవల బహిరంగంగానే చెప్పారు. అది జరిగిన కొద్ది రోజులకే బిబిబి చీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. 'బిబిబి సాయంతో ప్రభుత్వం పిఎస్‌బిల నిర్వహణ మెరుగు పరచాలనుకుంటే, ప్రభుత్వం-బిబిబి మధ్య సరైన సమాచార మార్పిడి ఉండాలి' అని వినోద్ రాయ్ అన్నారు.

మా ఆర్థిక పునాదులు మహా స్ట్రాంగ్

- ఈ ఏడాది 1.3 కోట్ల కొత్త కొలువులు
- వాణిజ్య యుద్ధం మంచిది కాదు
- చైనా ప్రధాని లీ కియాంగ్



బీజింగ్ : చైనా ఆర్థిక వ్యవస్థపై వ్యక్తమవుతున్న భయాలను ఆ దేశ ప్రధాని లీ కియాంగ్ తోసిపుచ్చారు. కొన్ని సమస్యలున్నా చైనా ఆర్థిక పునాదులు ఇప్పటికీ పటిష్ఠంగానే ఉన్నట్టు చెప్పారు. ఆర్థికంగా ఎలాంటి ముప్పు ఉన్నా, దాన్ని ముందుగానే ఎదుర్కొనే సత్తా కూడా చైనాకు ఉందన్నారు. జాతీయ ప్రజా కాంగ్రెస్ (పార్లమెంట్) వార్షిక సమావేశం తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో లీ కియాంగ్ ఈ విషయం చెప్పారు. ఈ సంవత్సరం పట్టణ ప్రాంతంలో కొత్తగా 1.3 కోట్ల కంటే ఎక్కువ ఉద్యోగాలు కల్పించబోతున్నట్టు చెప్పారు. కొత్తగా కాలేజీల నుంచి బయటికి వచ్చే 80 లక్షల మందికి, సైన్యం నుంచి తొలగించిన మూడు లక్షల మంది, అధిక ఉత్పత్తిని తగ్గించేందుకు కొన్ని ఫ్యాక్టరీలను మూసివేయడంతో రోడ్డున పడిన నిరుద్యోగులకు దీంతో ఉద్యోగాలు లభిస్తాయన్నారు.

పరిమితుల్లోనే అప్పులు

అప్పుల కుప్పగా మారిన చైనా ఆర్థిక వ్యవస్థ ఎపుడైనా పడకేసే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్న సమయంలో చైనా ప్రధాని ఈ విషయం ప్రకటించడం విశేషం. చైనాలో స్థానిక ప్రభుత్వాల అప్పులు కూడా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన దాని కంటే తక్కువగానే ఉన్నట్టు ప్రధాని చెప్పారు. ఈ ఏడాది గ్రామీణ ప్రాంతాలకు చెం దిన 30 లక్షల మందికి పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు కల్పించాల్సి ఉంటుందని చైనా భావిస్తోంది. 20 కోట్ల మంది పింఛన్‌దారులకు పెన్షన్ చెల్లింపుల్లోనూ ఎలాంటి సమస్యల ఉండవని స్పష్టం చేశారు.

అందరికీ సమాన అవకాశాలు

దేశీయ ఇన్వెస్టర్లతో పాటు విదేశీ ఇన్వెస్టర్లకూ తమ ఆర్థిక వ్యవస్థలో సమాన అవకాశాలు కల్పిస్తామని చైనా ప్రధాని లీ చెప్పారు. చైనాలో ఏర్పాటు చేసే కొన్ని రంగాల కంపెనీల ఈక్విటీలో విదేశీ సంస్థలకు ఉండే పరిమితులపై ఉన్న ఆంక్షలనూ తొలగిస్తామన్నారు. అమెరికాతో వాణిజ్య యుద్ధం కోరుకోవడం లేదని చైనా ప్రధాని స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా ప్రభుత్వం భావోద్వేగాలతో కాకుండా, హేతుబద్ధంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో చైనాకు అనుకూలంగా ఉన్న 37,500 కోట్ల డాలర్ల మిగులును తగ్గించేందుకు అమెరికాతో ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందన్నారు. చైనా వస్తువులపై ట్రంప్ సర్కార్ ఎడాపెడా దిగుమతి సుంకాలు పెంచేస్తున్న సమయంలో లీ ఈ విషయం చెప్పడం విశేషం. వాణిజ్యపరంగా అమెరికాతో కొన్ని సమస్యలున్నా ఆ దేశ ప్రభుత్వ రుణ పత్రాల్లో తమ ప్రభుత్వం మదుపు చేసిన 1.19 లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులను వెనక్కి తీసుకునే ఆలోచన కూడా లేదన్నారు. వాణిజ్య యుద్ధం ఎవరికీ మంచిది కాదని మరీ చెప్పారు.

వాణిజ్య యుద్ధం వద్దు

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
73.64 ↑	30.10 ↑	60 ↑	120 ↑	↓	↑
32996.76	10124.35	30400	38020	65.20	67.25

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)



క్యాపిటల్ మార్కెట్లోకి ఐసిఐసిఐ సెక్

» ఇష్యూ ధర రూ.519-రూ.520

» రూ.4,000 కోట్ల సమీకరణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం ఐసిఐసిఐ బ్యాంక్ అనుబంధ సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీస్.. పబ్లిక్ ఇష్యూ (ఐపిఒ)కు వస్తోంది. మంగళవారం నాడిక్కడ సంస్థ హెడ్ (రిటైల్ సేల్స్) కేతన్ కర్ఖానిస్ మాట్లాడుతూ.. ఈ నెల 22న (గురువారం) ప్రారంభం కానున్న ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఇష్యూ 26వ తేదీన (సోమవారం) ముగియనుందని చెప్పారు. ఇష్యూ ద్వారా ఒక్కోటి ఐదు రూపాయల ముఖ విలువ కలిగిన 7,72,49,508 ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు కేతన్ వెల్లడించారు. పెయిడప్ క్యాపిటల్‌లో ఇది 23.98 శాతం వాటాకు సమానమని ఆయన తెలిపారు. ఇష్యూ ధరను కనిష్ఠ స్థాయిలో 519 రూపాయలు, గరిష్ఠ స్థాయిలో 520 రూపాయలుగా ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు. కనీస బిడ్ మొత్తం 28 ఈక్విటీ షేర్లు. గరిష్ఠ ధర వద్ద 4,017 కోట్ల రూపాయలు సమీకరించవచ్చని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆఫర్‌లో భాగంగా ఐసిఐసిఐ బ్యాంక్ వాటాదారులకు 38,62,475 షేర్లను రిజర్వ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాగా ఐసిఐసిఐ సెక్యూరిటీస్.. ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం నిలకడగా వృద్ధిని నమోదు చేసుకుంటూ వస్తోందని, మొత్తం రాబడిలో దీని వాటా 24 శాతంగా ఉందని కేతన్ తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 1,404 కోట్ల రూపాయల మొత్తం రాబడులపై 338.59 కోట్ల రూపాయల నికర లాభాన్ని నమోదు చేసిందన్నారు. సంస్థ వ్యాపారంలో బ్రోకరేజ్ విభాగం వాటా దాదాపు 64 శాతంగా ఉండగా మర్చంట్ బ్యాంకింగ్ వాటా 10 శాతంగా ఉంది.

కరెక్షన్‌కు చాన్స్..

దేశీయ స్థూల ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందని, స్టాక్ మార్కెట్లు ఆటుపోట్లు ఎదుర్కొంటున్నప్పటికీ.. ఇవి తాత్కాలికమేనని కేతన్ అన్నారు. దేశీయంగా సానుకూల పరిస్థితులు ఉన్నాయని అయితే అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల ప్రభావం మాత్రం దేశీయ మార్కెట్లపై ఒకింత పడుతున్నాయన్నారు. మరోవైపు మార్కెట్లు గడచిన కొన్నేళ్లుగా అప్రతిహతంగా దూసుకుపోవటంతో కొంత దిద్దుబాటుకు లోనయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. దాదాపు 10 శాతం వరకు కరెక్షన్ ఉండే అవకాశాలు లేకపోలేదని తెలిపారు. ఈ ఏడాది కొన్ని పెద్ద రాష్ట్రాల్లో జరుగనున్న ఎన్నికలు, రాజకీయంగా కొన్ని కొత్త కూటములు ఏర్పడే అవకాశం ఉండటం కూడా మార్కెట్లపై ప్రభావం చూపించవచ్చని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ఆటోమొబైల్, ఎఫ్ఎంసిజి, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ రంగ విభాగాల షేర్లు ఆకర్షణీయంగా ఉండే అవకాశం ఉందని కేతన్ తెలిపారు.

స్టెర్లైట్ చేతికి గోవా-తమ్నార్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ: రూ.1,500 కోట్ల విలువైన గోవా-తమ్నార్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టును కొనుగోలు చేసినట్లు స్టెర్లైట్ పవర్ వెల్లడించింది. ఈ ప్రాజెక్టు గోవాకు ఇంక్రిమెంటల్ పద్ధతిలో 400కెవి విద్యుత్‌ను సరఫరా చేయనుందని మంగళవారం విడుదల ప్రకటనలో సంస్థ పేర్కొంది. బ్రెజిల్‌లోని మూడింటితో సహా మొత్తం 15 విద్యుత్ సరఫరా ప్రాజెక్టులను పిపిపి (ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య) విభాగంలో కంపెనీ మార్కెట్ వాటా 30 శాతానికి పెరగనుందని స్టెర్లైట్ తెలిపింది. తాజా కొనుగోలుతో సంస్థ ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులు 21 రాష్ట్రాలకు విస్తరించినట్లైందని ప్రకటనలో పేర్కొంది. విద్యుత్ సరఫరా మౌలిక వసతుల రంగానికి చెందిన గ్లోబల్ సంస్థ స్టెర్లైట్ పవర్.. భారత్, బ్రెజిల్‌లో 10 వేలకు పైగా సర్క్యూట్ కిలోమీటర్లు, 15 వేల ఎంవిఎ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తోంది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,340	31,300	31,210	31,250	30,430
క్రితం ముగింపు	31,180	31,170	31,280	31,150	30,300
22 క్యారెట్లు	29,020	29,000	28,710	28,980	28,980
క్రితం ముగింపు	28,870	28,900	28,770	28,900	28,860
వెండి (కేజీ)	39,200	39,500	38,800	39,200	41,200
క్రితం ముగింపు	38,900	39,400	39,100	39,100	41,000

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.90 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	330.00	చిత్తూరు	363.00
వరంగల్	332.00	చెన్నై	370.00
విజయవాడ	317.00	నమక్కల్	360.00
గోదావరి	317.00	బెంగళూరు	365.00
విశాఖపట్నం	325.00	ముంబై	370.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెంకాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	66.00	విజయవాడ	67.00
కరీంనగర్	67.00	గుంటూరు	67.00
వరంగల్	66.00	ఒంగోలు	69.00
మహబూబ్‌నగర్	66.00	చిత్తూరు	68.00
కర్నూలు	66.00	నెల్లూరు	68.00
విశాఖపట్నం	70.00	అనంతపురం	68.00
గోదావరి	67.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.33	68.80
పౌండ్	83.26	96.57
యూరో	73.24	84.94
ఆస్ట్రేలియా డాలర్	45.73	52.93
బహ్రెయిన్ దినార్	160.68	184.13
కువైట్ దినార్	179.72	223.72
ఒమని రియాల్	157.35	180.02
సౌదీ రియాల్	15.78	18.69
సింగపూర్ డాలర్	45.11	53.43
యుఎఇ దిరమ్	16.15	18.88

ఆటుపోట్ల ట్రేడింగ్‌లో స్వల్ప రికవరీ

» ఐదు రోజుల నష్టాలకు తెర

» 74 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్



ముంబై : ఎట్టకేలకు ఐదు రోజుల నష్టాలకు మార్కెట్ తెర దించింది. అమెరికన్ ఫెడరల్ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో తీవ్ర ఆటుపోట్లతో సాగిన ట్రేడింగ్‌లో స్వల్ప రికవరీ కనిపించింది. ప్రధాన మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు అందుతున్న వాతావరణంలో మార్కెట్‌లో ఉత్సాహం ఏమీ కనిపించలేదు. అయినప్పటికీ ఇటీవలి మార్కెట్ తిరోగమనంలో తక్కువ ధరల వద్ద అందుబాటులోకి వచ్చిన ఐటి షేర్లతో పాటు ఇతర రంగాల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్లు మార్కెట్ రికవరీకి బాటలు పరిచాయి. అమెరికన్ ఫెడరల్ కొత్త చైర్మన్ జెరోమ్ పావెల్ నాయకత్వంలో తొలి విధాన కమిటీ రెండు రోజుల సమావేశం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొంత అప్రమత్తత కూడా కనిపించింది. విలువ ఆధారిత కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడేలో 33102.74 పాయింట్ల వరకు వెళ్లిన సెన్సెక్స్ తదుపరి ఆ లాభాల్లో కొంత పోగొట్టుకుని చివరికి 73.64 పాయింట్ల లాభంతో 32996.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.10 పాయింట్ల లాభంతో 10124.35 వద్ద క్లోజయింది.

ఎల్ఐసి గట్టెక్కించింది...

ప్రభుత్వ రంగ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) పబ్లిక్ ఇష్యూకు స్పందన కరువైంది. మంగళవారంతో ముగిసిన సంస్థ ఐపిఒ చిట్టచివరికి ఎల్ఐసి మద్దతుతో గట్టెక్కింది. ఎల్ఐసి కొనుగోళ్లతో మొత్తం మీద 99 శాతానికి సమానమైన బిడ్లు దాఖలయ్యాయి. మొత్తం 3,41,07,525 షేర్ల విక్రయానికి పెట్టగా 3,37,37,556 షేర్ల కొనుగోళ్లకు బిడ్లు వచ్చాయి. వ్యవస్థాగత ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన షేర్లకు 1.73 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి.

కెనరా బ్యాంక్ షేరు డౌన్

ఫోర్జరీ, చీటింగ్ కేసులో బ్యాంకు మాజీ సిఎండి ఆర్‌కె దూబే, ఇద్దరు మాజీ ఇడిలపై సిబిఐ చార్జిషీట్లు దాఖలు చేసిందన్న వార్తలతో కెనరాబ్యాంక్ షేరు 4 శాతం మేరకు నష్టపోయింది. బిఎస్ఇలో ఆ షేరు ఇంట్రాడేలో 5.41 శాతం నష్టపోయి 250 రూపాయలకు పడిపోయింది. చివరికి 3.84 శాతం నష్టంతో 254.15 రూపాయల వద్ద క్లోజయింది.

'ఐటి'కి కొనుగోళ్ల కిక్

రూపాయి నాలుగు నెలల కనిష్ఠ స్థాయికి దిగజారిందన్న వార్తలతో లభించిన కొనుగోళ్ల మద్దతుతో ఐటి షేర్లు 4 శాతం వరకు లాభపడ్డాయి. రూపాయి బలహీనత ఎగుమతి ఆధారిత రంగాలకు కలిసి వచ్చే అంశం. టెక్ మహీంద్రా 3.80 శాతం, హెక్సావేర్ టెక్నాలజీస్ 3.75 శాతం, విప్రో 1.98 శాతం, ఇన్ఫోసిస్ 1.30 శాతం, టిసిఎస్ 1.07 శాతం లాభపడ్డాయి.

రోల్స్ రాయిస్ అనుబంధ సంస్థతో

ఫోర్స్ మోటార్స్ జాయింట్ వెంచర్

ముంబై : ఫోర్స్ మోటార్స్.. రోల్స్ రాయిస్ పవర్ సిస్టమ్స్ అనుబంధ సంస్థ, జర్మనీకి చెందిన ఎంటియు ఫ్రెడ్రిక్‌షాఫెన్‌తో జాయింట్ వెంచర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ జాయింట్ వెంచర్‌లో ఫోర్స్ మోటార్స్ 51 శాతం వాటాలు కలిగి ఉంటుంది. ఈ జాయింట్ వెంచర్‌లో ప్రారంభంలో 300 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడతారు. పుణెలో ఫోర్స్ మోటార్స్ ప్లాంట్ చేరువలోనే ఈ జెవి ప్లాంట్ కూడా ఏర్పాటవుతుంది. ఈ ప్లాంట్‌లో మల్టీ అప్లికేషన్ ఇంజన్లను తయారుచేస్తారు. ప్రస్తుతం ఈ ఇంజన్లను జర్మనీలోని రోల్స్ రాయిస్ పవర్ సిస్టమ్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేస్తున్నారు. వచ్చే ఏడాది చివరికల్లా ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభమయ్యే ఆస్కారం ఉందని ఫోర్స్ మోటార్స్ ఎండి ప్రసన్ ఫిరోడియా చెప్పారు. తమ జెవి ఇంజన్ల తయారీతో పాటు దేశీయ, ప్రపంచ మార్కెట్ల కోసం 1600 సీరీస్ జనరేటర్లను కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. ఒకసారి ఈ 1600 సీరీస్ ఇంజన్ల తయారీ మొదలుపెట్టినట్టయితే తదుపరి దశలో ఇతర అప్లికేషన్లు, ఇంజన్లు, పవర్ సిస్టమ్స్ తయారీపై తాము దృష్టి సారిస్తామని రోల్స్‌రాయిస్ పవర్ సిస్టమ్స్ ప్రెసిడెంట్, సిఇఒ ఆండ్రియాస్ షెల్ తెలిపారు. ఫోర్స్ ఎంటియు పవర్ సిస్టమ్స్‌గా వ్యవహరించే కొత్త కంపెనీ ఆ ఇంజన్ల తయారీతో పాటు భారత్, నేపాల్, శ్రీలంక దేశాల కస్టమర్ల కోసం సర్వీసింగ్ కార్యకలాపాలు కూడా చేపడుతుందని ఫిరోడియా చెప్పారు.

వేదాంత
రూ.4,500 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: నాన్ కన్వర్టిబుల్ బాండ్ జారీ ద్వారా రూ.4500 కోట్ల నిధులు సమీకరించనున్నట్లు వేదాంత ప్రకటించింది. ఈ అంశం పరిశీలించేందుకు 23న డైరెక్టర్ల బోర్డు ప్రత్యేక కమిటీ సమావేశం ఏర్పాటు చేసింది. గత ఏడాది జూలై 14వ తేదీన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులు ఇందుకు ఆమోదం తెలపగా ఈ ఏడాది జనవరి 31వ తేదీ నాటి సమావేశంలో డైరెక్టర్ల బోర్డు కూడా దీనికి ఆమోదం తెలిపింది.

ఇఇఎస్ఎల్ చేతికి ఎడీనా

ముంబై: ప్రభుత్వ రంగంలోని ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్) ఇంగ్లాండ్‌కు చెందిన కంబైన్డ్ హీట్ అండ్ పవర్ డిస్ట్రిబ్యూటర్ కంపెనీ ఎడీనాను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. డీల్ విలువ రూ.493 కోట్లు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుబంధ కంపెనీ ఒకటి విదేశీ కంపెనీని కొనుగోలు చేయడం ఇదే ప్రథమం. ఇఇఎస్ఎల్ బ్రిటిష్ అనుబంధ సంస్థ ఎనర్జీ ప్రో అసెట్స్ ఈ కంపెనీని కొనుగోలు చేసింది.

కన్సాలిడేషన్ తప్పనిసరి

టెక్ వ్యూ

నిఫ్టీ 10100 కన్నా దిగువన నెగెటివ్‌గానే ప్రారంభమై 10050 వరకు వెళ్లినా ఇంట్రాడే రికవరీ సాధించి చివరికి 30 పాయింట్ల లాభంతో ముగిసింది. మార్కెట్ మైనర్ రికవరీ సాధించినా ఇంకా కీలక నిరోధ స్థాయిల కన్నా దిగువనే ఉంది. ప్రస్తుతం 200 డిఎంఎ కన్నా స్వల్పంగా దిగువన ఉంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం బౌన్స్‌బ్యాక్ అయి కన్సాలిడేట్ కావాల్సిఉంది.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10150 మద్దతు : 10000

- మైనర్ అప్‌ట్రెండ్ కోసం 10150 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 10300.
- దిగువన మద్దతు జోన్ 10000-9950. రానున్న రోజుల్లో ఈ ప్రధాన మద్దతు జోన్‌లో కన్సాలిడేట్ అయితేనే తదుపరి దిశ స్పష్టమవుతుంది. 10000 స్థాయిలో కన్సాలిడేట్ అయిన తర్వాతనే స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌కు ఆస్కారం ఉంటుంది.
- బ్యాంక్ నిఫ్టీ ప్రధాన మద్దతు స్థాయి 24000కి చేరువలోకి వచ్చింది. ఇదే కొద్ది రోజుల క్రితం ఏర్పడిన ప్రధాన బాటమ్.

■ వి.సుందర్ రాజా

ఉదయం మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి : చైత్ర శుద్ధ చవితి **నక్షత్రం :** భరణి

మృగశిర, చిత్త, ధనిష్ట నక్షత్ర జాతకులు, వృషభ, కన్యా రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10124.35 (+30.10)

ట్రెండ్ మార్పు వేళలు : 1.12

ధోరణి : గ్రహగతులను బట్టి నిలకడగా ప్రారంభమై 10.10 నుంచి 12.10 వరకు మెరుగ్గా ఉండి తదుపరి 2.30 వరకు నిలకడగా మారి చివరిలో తిరిగి మెరుగ్గా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 10.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 12.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12.45 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.30 సమయంలో క్లోజ్ చేసుకోవాలి.

నిరోధం : 10165, 10200 మద్దతు స్థాయిలు : 10085, 10050

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ADITYA SPIN. 8.6(8.92)20
AGRO TECH FO 653.8(662.15)1770
AISHWARYA TE 5.8(6.03)35432
ALPHAGEO (I) 747.05(755.4)8514
ALU FLUORIDE 106.4(106.15)7004
AMAR RAJA BA 783.05(772.5)15376
ANDHRA BANK 42.85(41.85)1431237
ANDHRA CEMEN 9.9(10.37)68996
ANDHRA PETRO 54.15(55.5)34815
ANJANI PORTL 175.4(177.6)1404
ASTRA MICRO 82(82.95)72261
AUROB.PHARMA 571.05(571.95)202858
AVANTEL LTD 517.65(520.35)2474
AVANTI FEEDS 2290.8(2298.35)11375
B.N.RATHI SE 39(38.95)16884
BALAJI AMINE 583.85(582.9)67273
BAMBINO AGRO 224.95(226.7)941
BARTRONICSIN 11.16(11.44)14303
BHAGIRA.CHEM 284(286)4525
BHAGYA INL 44.85(45.8)45889
BHARATFIN 1063.5(1065.2)93199
BNR UDYOG 28(28.75)27
CAMBRIDGE 68.8(68.75)851
CAT TECHN. .89(.89)600
CCHHL 12.78(12.7)12745
CCL PRODUCTS 287.8(284.25)4109
CELESTIAL 14.9(15)3697
CIL SECURITS 28.05(26.15)3150
COROM INTER 518.65(508.55)3951
CUBEX TUBING 22.1(22.9)50
CYBERMATE 2.91(2.85)18525
CYIENT 642.75(639.2)10189
DANLAW TECH. 70.35(71.1)2885
DECAN CEMENT 524.65(524.85)595
DECCAN POLYP 3.09(3.05)2000
DHAN ROTO SP 45(47)200
DIAMONPOWER 10.8(11.09)63138
DIVI'S LAB. 1092.2(1087.4)21140
DIVYA.GRANIT 98.2(98)450
DQ ENT 12.58(12.75)67892
DR.REDDY'S 2157.4(2118.2)27081
EMPEE SUGARS 2.85(3)9152
EVEREST ORG. 123.6(128.05)183
FACOR ALLOYS 2.4(2.52)143667
FIRSTOBJ 15.15(15.15)19553
GATI LTD. 100.2(101.25)49256
GAYATRI BIO 6.65(7)585
GAYATRI PROJ 186.8(186.95)7567
GENNEX LAB 3.9(4.01)331469
GMR INFRASTR 17.85(17.65)2372943
GODAVARI DRU 31.95(32.35)12351
GOLDST INFRA 189.85(197.95)22899
GOLDSTONE EN 13.84(13.6)30024
GRANULES (I) 108.45(108.3)74986
GVK POWERINF 14.05(14.5)1773088
HBL P SYS 47.95(49.5)85499
HERITGFOOD 719.55(743.7)1409
HIND.FLUROCA 9.61(9.98)1200
I.C.S.A. IND 3.1(3.21)154456
IKF TECHNO .59(.6)17178
INCAP LTD. 83(83)274
IPAPPM 291.65(292.25)5254
IVRCL LTD 3.62(3.65)260918
KAKATIYA CEM 257.2(259.65)2634
KALLAM SPG. 30.9(31.5)27009
KAVERI SEED 484(483.35)12985
KCP LTD 115.7(112.05)8752
KERNEX MICRO 40.15(39.1)5570
KNR CONST 290.1(289.15)4523
KREBS BIOCHM 170.1(175.5)3589
LANCO INFRA 1.23(1.27)3004184
LOKESH MACH 54.15(55.9)26475
LOTUS CHOC 50.95(50.25)100
MADHUCON PRJ 23(23.1)28761
MOLD-TEK TEC 53.15(53.5)56315
MOSCHIP SEMI 35.25(36.55)72754
MSR INDIA 43.05(43.3)26019
N C L IND. 224.05(216.3)4577
NACLIND 40.1(40.45)14273
NATCO PHARM 778.25(764.25)37444
NCC 121(119.2)316260
NEHA INTER. 6.25(6.14)16311
NETTLINX LTD 72.8(76.55)14093
NEULAND LAB. 715.3(733.2)3575
NIHAR INFO 14.8(14.8)700
NILE LTD. 700.35(715.65)12323
NTL 3.63(3.82)5905
OIL COUNTRY 34.25(36.5)73458
PADMALAYA TE 3.18(3.29)29352
PALRED 70.05(70.85)4760
PANYAM CEMEN 41.95(42.2)11147
PENNAR STEEL 52.9(53.4)87744
PFL INFOTECH 7.76(8.15)3894
PHYTOCHEM I. 64.15(64.6)4662
PITTI LAMIN. 85(83.75)12486
POKARNA LTD 192(192.1)6075
PRAJAY ENGS. 12.21(12.53)7763
PREMIER EXPL 346.05(351.65)973
PRISM CEMENT 114.6(112.55)2572396
RAIN 383.45(373.35)445547
RAJ PACKAGIN 38.75(38.05)3883
REG.CERAMIC 4.83(4.73)106
RESTILE CER. 6.76(6.74)170
SAGAR CEM. 896.15(908)476
SAMKRG PIST. 283.4(286.55)5484
SAMPRE NUTRI 51(48.85)28335
SANGHI IND. 115.3(118.3)15975
SATVAH.ISPAT 19.9(19.45)61096
SMPL 1.15(1.21)28141
SMS PHARMACE 75.7(76.6)14708
SREE RAYALA 154.25(150.45)4236
STEEL EXCH 25.65(26.95)27831
SUJANA INDUS .74(.71)37268
SURANATP 4.9(5.08)12348
SURYACHAKRA .9(.86)62773
SURYAMBA SP 72.5(71)505
SURYLAK.COTT 69.05(69.8)9610
SUVEN LIFE S 167.65(173.15)48595
TAJ GVK HOTL 155.6(162)314783
TANLA 33.35(33.6)96687
TRANSCORP IN 33(34.3)1569
TRANSGENE BI 2.2(2.29)9284
TRANSPORT CO 258.85(256.55)6131
USHER AGRO 4.76(4.98)15657
VICEROY HOTE 14.95(14.8)39372
VIJAY TEXTIL 42.7(43.95)3242
VIMTA LABS 195.6(197)1321
VIRAT CRANE 55.9(58.6)7392
VIRINCHI 105.6(103.2)30043
VISAKA IND. 671.6(673.15)4048
VISTA PHARMA 39.6(40.7)12399
VIVIMED LABS 75.8(76.95)105777
VST INDUS. 2900.5(2917.9)10
WATERBASE 282.3(281.5)225948
XLENERGY 2.23(2.2)20400
YBRANTDIGI 4.93(4.94)78050
ZEN TECH 120(118.2)49704
ZENOTECH 41.95(42.35)12044

ఎన్ఎస్ఇ-500 (NSE)

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 528.55(540.8)8233
AARTIIND 1112.3(1141.15)20509
ABAN 157.7(158.7)575261
ABB 1304.7(1317.3)116191
ABFRL 139.65(138.35)571586
ABGSHIP 9(8.95)9150
ACC 1554.8(1562.9)339628
ADANIENT 160.95(160.6)9395255
ADANIPORTS 370(364.3)1780257
ADANIPOWER 25.8(26.1)11160757
ADANITRANS 194.5(186.75)2407465
AEGISCHEM 246.8(245.2)131995
AHLUCONT 387.4(392.3)17015
AIAENG 1393.6(1354.95)42889
AJANTPHARM 1384.15(1391.15)228763
AKZOINDIA 1762.4(1771.9)2744
ALBK 49.35(49.4)4816215
ALLCARGO 151(151.3)277886
ALOKTEXT 3(3.05)5546752
AMARAJABAT 784.3(775.2)372218
AMBUJACEM 230.4(231.15)1711628
AMTEKAUTO 23.7(23.95)444734
ANANTRAJ 50.95(52.1)988266
ANDHRABANK 42.55(41.9)29324584
APARINDS 748.35(749.1)3195
APLLTD 535.25(540.95)42405
APOLLOHOSP 1042.8(1056.2)545440
APOLLOTYRE 263.25(261.25)1132351
ARVIND 388.3(386.15)1074495
ASHIANA 158.8(158.45)57078
ASHOKA 232.4(229.9)239937
ASHOKLEY 146(145.7)11845334
ASIANPAINT 1106.5(1102.55)720303
ASTRAL 839.8(843.45)42869
ASTRAZEN 939.5(950.35)2880
ATUL 2644.2(2604.25)3694
AUROPHARMA 571.6(572.9)2432442
AVANTIFEED 2295.05(2297.15)110691
AXISBANK 521.1(519.45)5398111
BAJAJ-AUTO 2873(2849.45)227109
BAJAJCORP 459.85(462.05)78009
BAJAJELEC 553.35(557.55)696753
BAJAJFINSV 5080.85(4963.45)107777
BAJAJHIND 10.1(10.1)4188647
BAJAJHLDNG 2543.75(2531.9)5301
BALKRISIND 1085.1(1060.1)274906
BALLARPUR 13.15(13.5)940064
BALMLAWRIE 219.8(222.1)59995
BALRAMCHIN 85.75(81.8)7906412
BANKBARODA 135.85(133.35)27633823
BANKINDIA 100.7(100.4)15975916
BASF 1982.7(1992.4)6043
BATAINDIA 693(676.9)470099
BBTC 1202.85(1187.6)323286
BEML 1049.25(1029.3)1356113
BERGEPAINT 245.2(245.15)843397
BFUTILITIE 393.15(393.4)406906
BGRENERGY 105.75(102.3)565779
BHARATFIN 1062.1(1064.8)626357
BHARATFORG 707.75(709.25)1013796
BHARTIARTL 400.4(399.65)7463026
BHEL 84.1(83.75)4103288
BHUSANSTL 41.75(40.6)3147446
BIOCON 576.3(579.1)2434797
BIRLACORPN 749.4(743.2)91810
BLISSGVS 197.3(196.35)550684
BLUEDART 3980.65(4054.8)5360
BLUESTARCO 767.95(785.5)56854
BOMDYEING 264.5(267.7)4359889
BOSCHLTD 17876.75(17515.05)15492
BPCL 424.9(430.75)2812798
BRFL 45.8(46.65)141152
BRIGADE 255.25(264.3)28402
BRITANNIA 4825.05(4815.55)161626
CADILAHC 385.45(376.95)554872
CANBK 254.2(264.2)14253284
CAPF 636.25(635.15)550665
CARERATING 1272.95(1271.15)23915
CASTEXTECH 4.15(4.25)858902
CASTROLIND 202.25(200.65)1300793
CCL 288.15(282.65)57115
CEATLTD 1524.6(1538.2)430520
CENTRALBK 74.3(77.2)7986163
CENTURYPLY 319.45(325.25)84025
CENTURYTEX 1155(1160.4)293994
CERA 3290.35(3288.85)12351
CESC 900.65(919.75)701679
CHAMBLFERT 167.2(165.55)340765
CHENNPETRO 340.5(338.6)325072
CHOLAFIN 1444.85(1436.45)109929
CIPLA 552.9(559.75)9119209
CLNINDIA 543.85(545.8)10997
COALINDIA 270.25(272.3)1804554
COLPAL 1040.65(1034)224802
CONCOR 1185.15(1199.1)455502
COROMANDEL 520.5(510.85)74662
CORPBANK 30.15(30.25)288539
COX&KINGS 236.3(238.05)43075
CRISIL 1961.25(1950.15)12648
CUB 174.95(176.3)457788
CUMMINSIND 744.7(755.15)376615
CYIENT 643.55(641.95)143537
DABUR 319.35(319.7)2312806
DALMIABHA 2893.6(2841.35)138025
DBCORP 311.35(315.7)30237
DBREALTY 51.25(53.9)710345
DCBBANK 162.95(161.8)514389
DCMSHRIRAM 443.65(454.3)97986
DEEPAKFERT 316.25(318.4)51152
DELTACORP 289.45(296.4)2323886
DEN 89.05(90.75)267586
DENABANK 19.5(19.85)1306842
DHANUKA 579.95(571.25)19310
DHFL 503.4(496.9)3921257
DISHTV 66.4(67.25)5586421
DIVISLAB 1094.4(1088)545426
DLF 215.4(214.35)6577013
DREDGECORP 645.1(651.15)163438
DRREDDY 2157.15(2119.85)387372
DYNAMATECH 1700.7(1725.8)2313
ECLERX 1215.55(1233.5)26804
EDELWEISS 251.7(253.45)1885405
EICHERMOT 28360.45(27403.05)47070
EIDPARRY 276.55(282.25)104212
EIHOTEL 167.2(166.05)366888
ELECTCAST 26.95(27.1)332336
ELGIEQUIP 271.4(274.75)10196
EMAMILTD 1031.65(1025.65)55282
ENGINERSIN 154.65(157.95)1524736
EROSMEDIA 173.5(175.85)485187
ESCORTS 826.6(827.65)545053
ESSDEE 47.2(48.8)5759
ESSELPACK 254.95(244.85)109274
EVEREADY 384.15(381.5)94074
EXIDEIND 212.3(210.2)931216
FCONSUMER 55.65(55)7110258
FDC 267.75(266.6)31244
FEDERALBNK 91.25(90.7)4040369
FINCABLES 647.85(659.9)43933
FINPIPE 668.2(664.1)21522
FLFL 415(411.05)210384
FORTIS 156.65(153.5)9023908
FSL 49.45(48.15)4720948
GAIL 438.5(442.05)1975422
GATI 100.4(100.95)261752
GDL 188.95(190.55)40955
GEPIL 845.55(815.45)26210
GESHIP 347.85(347.7)531487
GET&D 384(398.1)43271
GILLETTE 6458.95(6438.3)3887
GLAXO 2226.05(2227.65)12635
GLENMARK 546.4(543.85)377843
GLOBOFFS 24.95(25.6)30706
GMDCLTD 127.65(126.8)191642
GMRINFRA 17.8(17.6)21469293
GODFRYPHLP 833.85(832.5)37859
GODREJCP 1068.45(1047.3)230240
GODREJIND 539.7(540.95)244383
GODREJPROP 732.3(735.75)69711
GPPL 131.5(132.5)48891
GRANULES 108.55(108.1)1397458
GREAVESCOT 116.75(116.95)426913
GREENPLY 329.1(334.45)48666
GRINDWELL 492.4(495.05)13592
GRUH 537.75(543.55)127749
GSFC 122.9(121.95)1580856
GSKCONS 6612.9(6527.5)6209
GSPL 177.7(188.1)2821387
GUJFLUORO 782.3(782.95)43511
GUJGASLTD 835.15(825.9)262600
GULFOILLUB 929.85(920)13869
GVKPIL 14.1(14.45)2926939
HATHWAY 34.1(34.5)88729
HAVELLS 499(506.5)1365921
HCC 30.5(31.15)13747288
HCL-INSYS 52.8(53.55)1810485
HCLTECH 937.2(926.5)1853893
HDFC 1800.05(1774.5)3441458
HDFCBANK 1839.5(1847.25)914343
HDIL 42.2(42)5968551
HEIDELBERG 149.25(151.05)61951
HEROMOTOCO 3513.8(3515.3)212901
HEXAWARE 374.45(361.55)1299196
HFCL 26.8(27.3)7013550
HIMATSEIDE 340(338.8)36299
HINDALCO 217.3(214.55)9600657
HINDCOPPER 67.1(67.3)2098547
HINDPETRO 354.85(352.35)2465054
HINDUNILVR 1313.25(1309.4)1249242
HINDZINC 313(308.7)2430725
HMT 30.85(29.85)3913
HMVL 225.85(227)11700
HONAUT 15241.3(15346.35)665
HOTELEELA 17.5(17.65)247346
HSIL 388.95(399.7)39980
HTMEDIA 86.8(86.2)142930
IBREALEST 199.45(197.85)4540988
IBULHSGFIN 1198.3(1187.85)714240
ICICIBANK 292(294.55)10880002
ICRA 3603.75(3609.8)12534
IDBI 73.7(73.75)75054926
IDEA 77.15(77.8)12418167
IDFC 49.95(49.75)3077673
IFBIND 1297.8(1287.1)7238
IFCI 20.55(20.45)10141334
IGARASHI 802.55(800)189254
IIFL 725.35(733.6)351253
IL&FSTRANS 66(67.3)283977
INDHOTEL 129(129.45)1796176
INDIACEM 142.95(141.7)4134302
INDIANB 288.75(293.65)1751015
INDOCO 247.45(251.35)124119
INDUSINDBK 1716.65(1718.8)779431
INEOSSTYRO 859.65(861.8)5129
INFRATEL 341.9(325.35)5524750
INFY 1164.55(1146.75)4276883
INGERRAND 688.15(691.7)12320
INOXLEISUR 257.9(257.2)31028
INOXWIND 115.25(116.85)187058
INTELLECT 172.05(169.9)365812
IOB 18.25(18.3)447041
IOC 173.85(177.9)14209418
IPAPPM 292.5(290.7)55066
IPCALAB 661.2(657.9)100021
IRB 217.6(219.05)1428327
ITC 259.2(259.15)7481088
J&KBANK 58.65(59)317262
JAGRAN 164.9(163.65)100104
JAICORPLTD 139.05(140.05)1535436
JBCHEPHARM 285.3(289.35)27081
JBFIND 108.85(112.6)850120
JCHAC 2461.65(2462.95)5966
JETAIRWAYS 669.25(673.35)3481065
JINDALPOLY 341.75(332.65)98189
JINDALSTEL 233.55(220.95)21033261
JISLJALEQS 106.6(106.2)4156749
JKCEMENT 1014.9(1023.2)17878
JKIL 299.2(300.25)31916
JKLAKSHMI 419.9(419.85)69706
JKTYRE 150.1(149.7)385263
JMFINANCIL 123.15(126.8)847691
JPASSOCIAT 20(19.55)171279223
JPINFRATEC 9.95(10.2)6477288
JPPOWER 5.2(5.6)19990531
JSWENERGY 75.35(73.55)2307915
JSWHL 1669.4(1680.15)573
JUBILANT 799.2(802.5)845747
JUBLFOOD 2121.8(2113.15)621810
JUSTDIAL 433.9(423.4)2209445
JYOTHYLAB 360.2(364.5)149350
KALPATPOWR 450.4(451.95)103380
KANSAINER 486.25(491.2)142138
KEC 388.55(380.15)477043
KESORAMIND 114.05(114.65)354048
KIRLOSENG 348.25(353.15)12563
KITEX 233.15(236.55)39897
KOLTEPATIL 313.7(314.25)126594
KOTAKBANK 1045.3(1049)987156
KPIT 230.8(226.2)2575885
KRBL 440(444.35)134249
KSCL 484.2(483.2)342033
KSK 10(9.85)594796
KTKBANK 118.75(117.6)1956776
KWALITY 85.5(87.65)1765595
L&TFH 153.6(157.3)6232154
LAKSHVILAS 99.85(98)637365
LAOPALA 649.75(649.1)36245
LAXMIMACH 6595.3(6633.1)7472
LICHSGFIN 518.05(511.25)1338772
LITL 1.2(1.25)3500317
LT 1293.5(1279.55)2831066
LUPIN 771.75(766.6)975082
M&M 740.95(742.7)1248986
M&MFIN 435.8(431.8)1172889
MAGMA 147.55(150.75)59337
MAHINDCIE 214.95(219.1)381624
MAHLIFE 431.5(435.4)15460
MANAPPURAM 104.35(102.95)2073095
MANPASAND 359(367.3)136993
MARICO 318.95(303.25)3252553
MARKSANS 34.1(34.75)1761579
MARUTI 8802.4(8773.5)408924
MAYURUNIQ 472.65(487.8)12747
MCDOWELL-N 3043.9(3038.25)229355
MCLEODRUSS 145.15(147.8)186628
MERCK 1508.3(1509.45)6098
MHRIL 279.7(281.95)64717
MINDACORP 180.2(185.35)489244
MINDTREE 772.95(779.4)3039294
MMTC 64.05(66.15)5379120
MOIL 194.2(193.6)207011
MONSANTO 2561.45(2559.25)6689
MOTHERSUMI 304.9(306.65)2410751
MOTILALOFS 1107.45(1127.55)42613
MPHASIS 841.8(855.6)157267
MRF 69593.05(70074.85)2849
MRPL 113.85(112.1)1642036
MTNL 19.4(19.7)1167336
MUTHOOTFIN 389.45(388.8)655410
NATCOPHARM 780.35(763.15)316538
NATIONALUM 65.95(67.5)5205247
NAUKRI 1272.65(1255.6)25182
NAVKARCORP 152.35(154)141149
NCC 121(119.15)2974881
NETWORK18 56.05(56.3)565956
NHPC 26.35(26.45)3648398
NIITTECH 918.05(881.8)3583752
NITINFIRE 4.2(4.4)346485
NLCINDIA 94(95.45)345293
NMDC 118.4(117.9)2813896
NTPC 166.4(167)3150362
OBEROIRLTY 482.6(495.5)343408
OFSS 3797.85(3880.05)29828
OIL 327.1(337)689486
OMAXE 227.95(226.3)410141
ONGC 174.1(176.85)3020586
ORIENTBANK 95.25(95.05)5806765
ORIENTCEM 139.5(138.65)61790
ORISSAMINE 1637.75(1627.8)2177
PAGEIND 20889(20282.1)21880
PARSVNATH 15.55(15.95)1360942
PCJEWELLER 361.05(365.15)3256639
PEL 2469.8(2492.25)185570
PERSISTENT 811.2(802.3)76588
PETRONET 235.65(233.65)2637166
PFC 88.95(87.7)9470767
PFIZER 2130.35(2144.55)9036
PFS 26.8(27.45)953018
PGHH 9237.15(9304.3)2755
PHOENIXLTD 608.45(592.45)587415
PIDILITIND 902.7(907.65)240585
PIIND 832.25(830.7)38853
PNB 96.85(96.55)27906714
POLARIS 473(473)28047
POWERGRID 194.9(194.2)5434545
PRAJIND 82.9(81.95)388160
PRESTIGE 293.45(299.85)139979
PRISMCEM 114.45(112.35)2503727
PTC 90.15(92.5)1950079
PUNJLLOYD 17.6(17.75)725780
PURVA 138.35(138.55)306776
PVR 1262.6(1267.75)176944
RADICO 321.2(321.7)837362
RAIN 383.85(373)3465407
RAJESHEXPO 742.45(748.15)58918
RALLIS 222.6(227.3)188684
RAMCOCEM 744.95(746.35)269176
RAMCOSYS 391.1(394.2)34061
RATNAMANI 893.75(891.8)5147
RAYMOND 913.8(904.65)355930
RCF 73.9(74.85)1535811
RCOM 23.1(23)35334974
RECLTD 127.1(124.75)5294362
REDINGTON 136.9(133.35)134900
RELAXO 610.65(617)5901
RELCAPITAL 424.2(418.85)5468515
RELIANCE 889.8(895.5)6945721
RELINFRA 453.05(424.25)5744461
RENUKA 15.5(15.4)5702825
REPCOHOME 565.25(563.45)84860
RIIL 443.3(440.7)441297
RKFORGE 734.95(738.45)23355
RNAVAL 33.2(32.85)2837202
ROLTA 60.75(60.95)589507
RPOWER 39(38.45)4338360
RTNPOWER 5.5(5.6)3789038
RUCHISOYA 17.65(17.7)646831
SADBHAV 378.15(379.85)26619
SADBHIN 125.6(129)116919
SAIL 72.25(68.9)24587743
SANOFI 5026.15(5063.55)5199
SBIN 249.1(247.95)20556571
SCHAEFFLER 5280.35(5343.05)3798
SCHNEIDER 116.3(115)157068
SCI 64.95(65.2)538723
SHARDACROP 372.5(372.75)32038
SHILPAMED 487.4(490.2)491163
SHK 247.95(246.2)74857
SHOPERSTOP 538.55(536)43321
SHREECEM 16423.75(16015.5)12523
SHRIRAMCIT 2126.55(2101.4)6145
SIEMENS 1108.5(1090.5)190944
SIMPLEXINF 482.5(495.85)25096
SINTEX 19.6(20.5)4690189
SITINET 14.8(14.95)179490
SJVN 33.55(33.75)451880
SKFINDIA 1731.95(1724.25)48259
SMLISUZU 754.4(760.6)25191
SNOWMAN 47(47.05)320132
SOBHA 490.7(502.75)459224
SOMANYCERA 655.4(655.9)13823
SONATSOFTW 307.15(311.35)88433
SOUTHBANK 24.05(24.3)6860541
SPARC 391.3(394.1)164699
SREINFRA 78.2(77.85)1095461
SRF 1914.45(1875.45)202883
SRTRANSFIN 1377.85(1404)952245
STAR 701.9(695.6)557924
STCINDIA 144.35(147.6)58250
SUNDARMFIN 1612.8(1626.1)24443
SUNDRMFAST 562.2(562.4)269604
SUNPHARMA 508.75(497.65)4615574
SUNTV 892.2(907.3)1006750
SUPREMEIND 1203.25(1201.4)114970
SUVEN 167.35(173.55)298782
SUZLON 11.3(11.25)32288626
SWANENERGY 181.65(180.1)322260
SYMPHONY 1740.1(1764.5)10544
SYNDIBANK 60.3(60.5)4453054
SYNGENE 562.65(544)140083
TAKE 160.15(159.55)131931
TATACHEM 671.7(667.05)571338
TATACOFFEE 118.4(118.65)270578
TATACOMM 637.5(626)1678875
TATAELXSI 985.25(979.2)513794
TATAGLOBAL 262.05(260.6)2855717
TATAMOTORS 338.8(335.7)5080453
TATAMTRDVR 190(188.9)1889126
TATAPOWER 80.35(79.55)2206517
TATASPONGE 961.4(958.2)78259
TATASTEEL 593(574.95)17645035
TBZ 92.85(95.05)138841
TCS 2864.85(2831)2012492
TECHM 633.4(609.9)3320421
TECHNO 372.8(360.85)111378
TEXRAIL 85.8(86.85)257438
THERMAX 1176.8(1158.7)18927
THOMASCOOK 267.9(268.25)313608
TIDEWATER 6192.55(6210.25)797
TIMKEN 731.55(744.85)31472
TITAN 871.75(869)1985478
TNPL 355(356.35)294776
TORNTPHARM 1254.8(1261.65)101598
TORNTPOWER 238.35(240)384759
TREEHOUSE 10.2(10.6)35069
TRIDENT 65.65(66.35)400518
TRITURBINE 107.6(110)151416
TTKPRESTIG 6327.9(6351.4)6043
TTML 6.25(6.4)1036260
TV18BRDCST 64.5(64.15)14161544
TVSMOTOR 622.75(614.3)700933
TVSSRICHAK 3186.6(3188.4)5829
TVTODAY 469.25(464.3)500270
UBL 1003.4(995.25)266710
UCOBANK 23.05(23.4)514468
UFLEX 352.8(355.5)89587
ULTRACEMCO 3936.8(3972.4)155144
UNICHEMLAB 337.7(343.2)44282
UNIONBANK 96.45(96.4)7137992
UNITECH 6.05(6.1)10255946
UPL 712.3(701.85)1296133
VAIBHAVGBL 706.55(704.5)4327
VAKRANGEE 272.95(260.3)9658162
VEDL 287.1(307.2)14598256
VIDEOIND 13.95(14.35)1748908
VIJAYABANK 54.55(54.85)593505
VINATIORGA 795.15(797.65)6387
VIPIND 302.05(297.1)215983
VOLTAS 620.7(620.9)894158
VRLLOG 387.5(389.35)117612
VSTIND 2920.85(2937.55)244
VTL 1240.45(1241.25)43089
WABAG 484.6(493.2)113023
WABCOINDIA 7332.1(7470.75)1401
WELCORP 146.65(148.6)286712
WELSPUNIND 58.55(58.8)643400
WHIRLPOOL 1527.1(1536.35)72652
WIPRO 293.6(288.65)3024209
WOCKPHARMA 748.8(750.4)1203798
WONDERLA 343.5(344.85)21633
ZEEL 575.1(566.45)1329829
ZEELEARN 36.65(37.05)206606
ZENSARTECH 901.7(881.45)6460
ZYDUSWELL 1203.7(1200.8)4616

వివేకానంద ఆస్పత్రి వ్యవస్థాపకులు

వెంకటరత్నం అస్తమయం


డాక్టర్ వల్లూరుపల్లి వెంకటరత్నం (ఫైల్)

బంజారాహిల్స్/హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : వివేకానంద ఆస్పత్రి (ఆదిత్య హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్) వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి వెంకట రత్నం (75) సోమవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. ఆయనకు భార్య రాణిప్రమీల, కుమారుడు రాజశేఖర్, కుమార్తెలు సీత, గీత ఉన్నారు. అంతిమ సంస్కారాలు బుధవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శ్రీనగర్‌కాలనీ స్వగృహంలోని ఆయన పార్థివదేహాన్ని పలువురు వైద్యులు, అభిమానులు సందర్శించి నివాళులర్పించారు. 1943లో కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం, గండిగుట్టలో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యాభ్యాసమంతా అక్కడే పూర్తి చేశారు. కాకినాడలో ఎంబీబీఎస్, లండన్‌లో డీఎల్ఓ పూర్తి చేశారు. ఐర్లాండ్‌లో రెండేళ్లు, ఇంగ్లాండ్‌లో పదేళ్ల పాటు వైద్యుడిగా పనిచేశారు. 1995లో హైదరాబాద్‌లో వివేకానంద ఆస్పత్రిని స్థాపించి ప్రజలకు సేవలందించారు. 1999లో వీఆర్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మొబైల్ మెడికల్ వ్యాన్ ద్వారా ఉచిత వైద్యసేవలు అందించారు. వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి రెసిడెన్షియల్ స్కూల్ (సీబీఎస్‌సీ)ను ఏర్పాటు చేశారు. పేద విద్యార్థుల చదువు కోసం ప్రతి ఏడాది రూ. 15 లక్షలు ఖర్చు చేసేవారు.

జస్టిస్ ధర్మారావుకు ఫుల్‌కోర్టు ఘననివాళి

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ధర్మారావు మృతికి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ఫుల్‌కోర్టు ఘననివాళులు అర్పించింది. అనారోగ్య కారణాలతో ఇటీవల జస్టిస్ ధర్మారావు తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఏసీజే నేతృత్వంలోని ఫుల్ కోర్టు మంగళవారం హైకోర్టు ప్రధాన హాల్‌లో సమావేశమైంది. ఈ సందర్భంగా జస్టిస్ ధర్మారావుతో తనకున్న అనుబంధాన్ని జస్టిస్ రమేశ్‌రంగనాథన్ గుర్తుచేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అక్రమంగా తవ్వుతున్న చేపల చెరువులతో పంటపొలాలు నాశనం అవుతున్నాయంటూ హైకోర్టుకు ఆయన లేఖరాశారన్నారు. దీనిని పిల్ కమిటీ సుమోటోగా విచారణకు స్వీకరించిందని, అయితే కేసు విచారణలో ఉండగానే ఆయన తుదిశ్వాస విడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పీపీ ప్రతాప్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పీపీ పోసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జస్టిస్ ధర్మారావు అందించిన న్యాయ సేవలను కొనియాడారు.

ఉపరాష్ట్రపతి పీఏనంటూ బ్లాక్‌మెయిల్

- సీసీఎస్‌లో కిషన్‌రెడ్డి ఫిర్యాదుతో నిందితుడి అరెస్టు


నవీన్

హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అతడి పేరు పసుపులేటి నవీన్ అలియాస్ అర్జున్ రావు(20). విజయనగరం జిల్లా భోగాపురానికి చెందిన యువకుడు. సువర్ణభూమి వెంచర్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. కానీ, ఉపరాష్ట్రపతి వ్యక్తిగత సహాయకుడినని చెప్పి మోసాలకు పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయి ఊచలు లెక్కపెడుతున్నాడు. ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు 9121347660, 9160564524 నంబర్ల నుంచి ఫోన్, మెసేజ్‌లు చేసి తనకు కావాల్సిన పనులు చేసి పెట్టాలని నవీన్ బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా బీజేఎల్పీ నేత కిషన్‌రెడ్డి చెవికి చేరింది. అనుమానం వచ్చి ఉపరాష్ట్రపతి కార్యాలయంలో ఆరా తీయగా అలాంటి వ్యక్తి ఎవ్వరూ లేరని తెలిసింది. దీంతో ఆయన ఈ నెల 13న సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మంగళవారం నిందితుడిని అరెస్టు చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులతో బాగా పరిచయాలున్నాయని.. ఎలాంటి పనైనా ఇట్టే చేసేస్తానని నవీన్ తన స్నేహితులు, బంధువుల మధ్య ప్రచారం చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. అతడి వద్ద 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

మాల్స్, మల్టీప్లెక్స్‌లలో వాహనాల

పార్కింగ్ ఉచితం

- ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు
- ఆదేశాలు జారీ చేసిన పురపాలక శాఖ
- మొదటి అరగంట ఉచితం
- ఆ తరువాత బిల్లును బట్టి సదుపాయం



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మీరు మల్టీప్లెక్స్‌లో సినిమా చూడ్డానికి వెళ్తున్నారా? రకరకాల వస్తువులు కొనడానికి మాల్స్‌కు వెళ్తున్నారా? అయితే.. అక్కడ మీ వాహనాల పార్కింగ్‌కు రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలోని మాల్స్, మల్టీప్లెక్స్, వాణిజ్య భవన సముదాయాల్లో ఉచిత పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి రానుంది. దోపిడీకి చెక్ పెట్టేలా సరికొత్త పార్కింగ్ పాలసీని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి పార్కింగ్ రుసుం వసూలు చేయరాదని, కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్కింగ్ సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగిన గంటల వ్యవధిలోనే పురపాలక శాఖ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కొత్త పాలసీకి సంబంధించి గతేడాది జూలైలో ప్రభుత్వం జీవో 187 విడుదల చేసింది. అనంతరం పలుమార్లు ఉన్నతస్థాయి సమావేశాల్లో చర్చించి విధివిధానాలను రూపొందించారు. ప్రభుత్వం తాజాగా పార్కింగ్ రుసుము నియంత్రణకు కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో యేళ్లుగా జరుగుతోన్న పార్కింగ్ దోపిడీకి చెక్ పడే అవకాశముందని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అంతకుముందు హైదరాబాద్‌లో 56 పార్కింగ్ లాట్‌ల ద్వారా రూ.96 లక్షల ఆదాయం జీహెచ్ఎంసీకి వచ్చేది. రోడ్లపై ఉండే ఈ పార్కింగ్ లాట్‌లలో నిర్ణీత రుసుం కాకుండా రెట్టింపు వసూలు చేసేవారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ బాధ్యతలు స్వీకరించాక నగరంలో రోడ్ల పక్కన ఉచిత పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

పార్కింగ్ సౌకర్యం బాధ్యత యజమానులదే

భవన నిర్మాణ నిబంధనల ప్రకారం వాణిజ్య భవనాలు, మాల్స్, మల్టీప్లెక్స్‌లలో నిర్ణీత స్థాయి పార్కింగ్ సదుపాయం తప్పకుండా కల్పించాలి. ఆయా భవనాల్లోకి వచ్చే సందర్శకులు, వినియోగదారులు, అతిథుల వాహనాలు ప్రాంగణంలోనే (రోడ్డుపై కాకుండా) నిలుపుకొనేలా వసతులు ఉండాలి. ఇది ఆయా సంస్థల యజమానుల బాధ్యత. ఇకనుంచి సినిమా చూసేందుకు వచ్చిన ప్రేక్షకుడి నుంచి, షాపింగ్ చేసేందుకు వచ్చిన వినియోగదారుడి నుంచి పార్కింగ్ రుసుం వసూలు చేయవద్దు

ఇవీ కొత్త నిబంధనలు

- 30 నిమిషాల్లోపు పార్కింగ్ రుసుము వసూలుచేయకూడదు.
- 30 నిమిషాల నుంచి గంట లోపు సంబంధిత వాణిజ్య సముదాయం, మాల్‌లోని దుకాణాలలో షాపింగ్ చేసిన రశీదు చూపిస్తే.. పార్కింగ్ ఉచితం
- గంట కంటే ఎక్కువ సమయం పార్కింగ్ చేస్తే.. పార్కింగ్ రుసుము కంటే ఎక్కువ మొత్తం బిల్లు/సినిమా టికెట్ చూపిస్తే వారినుంచి పార్కింగ్ రుసుం వసూలు చేయవద్దు

మాల్స్, థియేటర్లలో దోపిడీ

గ్రేటర్ పరిధిలో వందల సంఖ్యలో మాల్స్, థియేటర్లు ఉన్నాయి. ద్విచక్ర వాహనాలకు రూ.20, కార్లకు రూ.50- 60 వరకు ప్రస్తుతం పార్కింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారు. పార్కింగ్ రుసుము ఎంతుండాలనే దానిపై ప్రభుత్వ విభాగాలు దృష్టి సారించకపోవడంతో ఆయా సంస్థల యజమాన్యాలు ఇష్టారాజ్యంగా రుసుం వసూలు చేయడం ప్రారంభించాయి. ఇదేంటని అడిగే పరిస్థితి కూడా లేకపోయింది. ఈ విషయంపై ప్రజల నుంచి పెద్దఎత్తున వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది.

ఇది.. 'టీడీఆర్ఎస్ ప్రభుత్వం'!

- రాజకీయాల్లో శాశ్వత శత్రువులుండరు: ఎల్.రమణ

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇప్పుడు కొనసాగుతున్నది టీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, టీడీఆర్ఎస్(తెలుగుదేశం రాష్ట్ర సమితి) ప్రభుత్వమని టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు ఎల్. రమణ వ్యాఖ్యానించారు. కేబినెట్‌లో కొనసాగుతున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, తలసాని శ్రీనివాసయాదవ్, కడియం శ్రీహరితో పాటు కొంతమంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చూస్తుంటే, తనకు టీడీఆర్ఎస్ ప్రభుత్వమనే అభిప్రాయమే కలుగుతోందని అన్నారు. తోటి తెలుగువాళ్లను సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని, విభజన చట్టం హామీలపై జరుగుతున్న ఆందోళన తనకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మంగళవారం టీడీఎల్పీలో రమణ మీడియాతో చిట్‌చాట్ చేశారు. పొత్తులపై ఎన్నికలప్పుడే తుది నిర్ణయం ఉంటుందన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరని చెప్పారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని తామెప్పుడూ అధికారికంగా ప్రకటించలేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుపై రాష్ట్రంలోని సమస్యలకే దిక్కులేదు.. ఇక దేశంలోని సమస్యలను ఆయన (సీఎం) పరిష్కరిస్తారా? అని ఎద్దేవా చేశారు. ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను కేంద్రం నెరవేర్చాలని టీడీపీ-టీఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. మరోవైపు.. రాజ్యసభ ఎన్నికల్లో తటస్థంగా ఉండాలని టీడీపీ-టీఎస్ దాదాపుగా నిర్ణయం తీసుకుంది.

ఉమ్మడి హైకోర్టులో

జడ్జీల కొరత



- సబార్డినేట్ జ్యుడీషియరీలోనూ అదే పరిస్థితి
- సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల
- పదవీ విరమణ వయస్సు పెంచాలి
- న్యాయ వ్యవస్థలో మహిళా ప్రాధాన్యం పెరగాలి
- పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఏపీ, తెలంగాణ ఉమ్మడి హైకోర్టులో న్యాయమూర్తుల కొరత తీవ్రంగా ఉందని, 30 జడ్జి పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటరీ స్థాయీ సంఘం తేల్చింది. దీంతోపాటు అలహాబాద్, కర్ణాటక, కలకత్తా, బొంబాయి , పంజాబ్- హరియాణా హైకోర్టుల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఈ మేరకు న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం తన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ కేసుల పరిష్కారానికిగాను ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును 67 ఏళ్లకు, హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని గతంలో కమిటీ సిఫారసు చేసిందని గుర్తు చేసింది. పెండింగ్ కేసుల పరిష్కారానికి, ఖాళీల సమస్యను పరిష్కరించడానికి ఈ సిఫారసు అమలు తోడ్పడుతుందని స్పష్టం చేసింది. మరోవైపు కింది స్థాయి న్యాయాధికారుల నియామకాల్లో కూడా అదే పరిస్థితి ఉందని, దేశవ్యాప్తంగా 5927 న్యాయాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కమిటీ తేల్చి చెప్పింది. న్యాయవ్యవస్థలో మహిళలకు ప్రాధాన్యం పెరగాలని కాంక్షించింది, సుప్రీంకోర్టులో ఇప్పటివరకు కేవలం ఆరుగురు మహిళా జడ్జీలను మాత్రమే నియమించారని పేర్కొంది.. కింది స్థాయి న్యాయవ్యవస్థలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిసాల్లో 33.33 శాతం చొప్పున బిహార్ 35 శాతం మహిళా రిజర్వేషన్లను కల్పిస్తున్నాయని ప్రస్తావించింది. ఉత్తరాఖండ్, అసోం, రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో 30 శాతం, ఉత్తరప్రదేశ్ 20 శాతం, జార్ఖండ్ 5శాతం కల్పిస్తున్నట్లు స్థాయీ సంఘం తెలిపింది. మొత్తం జడ్జీల సంఖ్యలో కనీసం 50 శాతం మహిళలు ఉండాలని గతంలోనే కమిటీ తన నివేదికలో పేర్కొందని గుర్తు చేసింది. న్యాయవ్యవస్థలో మహిళలకు అవకాశాలు పెంచడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల తరహాలో జాతీయన్యాయ విశ్వవిద్యాలయాల్లో మహిళల కోసం సూపర్ న్యూమరీ సీట్లను సృష్టించాలని సిఫారసు చేసింది. న్యాయ విశ్వవిద్యాలయాల్లో, కిందిస్థాయి న్యాయ వ్యవస్థలో నియామకాల్లో మహిళా కోటాను ప్రవేశపెట్టాలని అన్ని రాష్ట్రాలను కోరాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇలా..

- నోటరీ కోటా పోస్టులు 865 ఉండగా 453 నోటరీ పోస్టులు ఖాళీ.
- కింది స్థాయి న్యాయవ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న 9,15,410 కేసులు.
- ఉమ్మడి హైకోర్టులో 3,25,119 కేసులు పెండింగ్‌లో.

స్థాయీ సంఘం చేసిన ఇతర సూచనలు

- న్యాయపరమైన పదాలు సామాన్యులకు అర్థమయ్యేలా సాధారణ భాషను ఉపయోగించాలి
- ప్రాంతీయ భాషల్లోకి చట్టాలను, ఆర్డినెన్సులను, నిబంధనలను తర్జుమా చేసి వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి.
- వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి 100 శాతం ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేయాలి.
- ఓటరు కార్డుపై ఓటరు ఫొటో నాణ్యతను మెరుగుపర్చాలి.
- ఇండియన్ లీగల్ సర్వీస్ కేడర్‌లో 37 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలి
- నేషనల్ లా ఇన్‌స్టిట్యూట్‌కు జాతీయ ప్రాముఖ్య హోదా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి.

పే కమిషన్ సిఫారసు మేరకే వేతనాల పెంపు

- అంతకు మించి పెంచేది లేదు.. రాజ్యసభకు తెలిపిన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 20: ఏడో కేంద్ర పే కమిషన్ (సీపీసీ) సిఫారసులకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఫిట్‌మెంట్, మూల వేతనాలను పెంచుతున్నట్లు వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసింది. చిరుద్యోగుల కనీస వేతనాన్ని రూ. 7 వేల నుంచి రూ. 18 వేలకు పెంచాలని పే కమిషన్ సిఫారసు చేయగా.. ప్రభుత్వం రూ. 21వేలకు పెంచనుందనే వార్తలు కొంత కాలంగా పత్రికలు, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై స్పష్టత ఇవ్వాలంటూ సమాజ్‌వాదీ ఎంపీ నీరజ్ శేఖర్ మంగళవారం రాజ్యసభలో అడిగారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పీ రాధాకృష్ణన్ దీనిపై లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. 'సీపీసీ సిఫారసు మేరకే వేతనాల పెంపు ఉంటుంది. ఫిట్‌మెంట్‌ను 2.57 రెట్లుగా ఇవ్వాలని సీపీసీ సూచించింది. దాన్ని 3 రెట్లకు పెంచుతున్నామంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. సీపీసీ సూచన మేరకు కనీస వేతనం రూ.18 వేలకు పెరుగుతుంది' అని తెలిపారు.

● గోవా, గుజరాత్ పీసీసీ చీఫ్‌ల రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 20: యువతకు ప్రాధాన్యమివ్వాలంటూ ఇటీవలి కాంగ్రెస్ ప్లీనరీలో రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొందిన గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) చీఫ్ తన పదవికి రాజీనామా చేశారు. గుజరాత్ పీసీసీ అధ్యక్షుడు కూడా అదే బాటలో పయనించారు. 'వాస్తవానికి నేను ప్లీనరీ సమావేశంలోనే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి నా రాజీనామాను సమర్పించాలనుకున్నా. ఆయన ఉపన్యాసంతో స్ఫూర్తిని పొందాను. అందుకే.. యువతకు అవకాశం ఇవ్వాలని నేను తప్పుకొంటున్నా' అని గుజరాత్ పీసీసీ అధ్యక్షుడు శాంతారాం నాయక్ అన్నారు. మరోవైపు గుజరాత్ పీసీసీ చీఫ్ భరత్‌సింహ్ సోలంకి కూడా రాహుల్‌కు రాజీనామా సమర్పించారు.

● కశ్మీర్‌లో నలుగురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, మార్చి 20: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో నలుగురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో కుప్వారా జిల్లాలోని హల్మత్‌పొర అటవీ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం ఆర్మీ, పోలీసులు సంయుక్త గాలింపు చేపట్టారు. ఈ క్రమం లో భద్రతాబలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు కల్నల్ రాజేశ్ కాలియా తెలిపారు.

● అమెరికా స్కూల్‌లో కాల్పులు

వాషింగ్టన్, మార్చి 20: అమెరికా స్కూళ్లో మళ్లీ తుపాకీ పేలింది. వాషింగ్టన్‌కు 112 కిలోమీటర్ల దూరంలో ఉన్న దక్షిణ మేరీలాండ్‌లోని గ్రేట్ మిల్స్ హైస్కూళ్లో ఈ ఘటన చోటుచేసుకుంది. స్కూల్ రిసోర్స్ పర్సన్‌తో వివాదం నేపథ్యంలో ఆస్టిన్ వియాట్ రోలిన్స్ (17) అనే విద్యార్థి తొలుత ఓ విద్యార్థిని (14)పై కాల్పులు జరిపాడు. దీంతో రిసోర్స్ పర్సన్ అతనిపై కాల్పులకు దిగాడు. ఈ క్రమంలో రోలిన్స్‌తో పాటు, మరో విద్యార్థి (16)కి గాయాలయ్యాయి. వీరందరినీ ఆసుపత్రికి తరలించగా.. రోలిన్స్ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

● టీబీ రోగుల సమాచారం ఇవ్వాల్సిందే!

న్యూఢిల్లీ, మార్చి 20: దేశంలో క్షయ(టీబీ) వ్యాధిగ్రస్థులను గుర్తించే వ్యవస్థను పటిష్ఠం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం దేశంలో క్షయ రోగులు ఎంత మంది ఉన్నారన్న విషయం పక్కాగా లెక్క తేలడం లేదు. కొందరు రోగులు సొంతంగా మందుల షాపులకు వెళ్లి టీబీ ఔషధాలను కొనుగోలు చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టీబీ వ్యాధిగ్రస్థులకు మందులు అమ్మే దుకాణదారులు తప్పనిసరిగా రోగుల వివరాలను, మందుల వివరాలను ప్రభుత్వానికి తెలియజేయాల్సిందేనని కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం స్పష్టం చేసింది. అలా తెలియజేయనివారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపింది.

● కుప్పకూలిన యుద్ధ విమానం

బారిపాడా(ఒడిసా), మార్చి 20: భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం మంగళవారం ఒడిసాలోని మయూర్‌భంజ్ జిల్లాలో కూలిపోయింది. పశ్చిమబెంగాల్‌లోని కలౌకుండా వైమానిక స్థావరం నుంచి టేకాఫ్ చేసిన ఈ విమానం సువర్ణరేఖ నది ఒడ్డున కూలింది. అంతకు కొద్దిసేపటి ముందే పైలట్ పారాచుట్ సాయంతో దూకేసి, ప్రాణాలు దక్కించుకున్నాడు.

అమెరికాలో భారతీయుల ర్యాలీలు

- బ్రేక్ ది బ్యాక్‌లాగ్ సమావేశాలు
- గ్రీన్ కార్డు నిబంధనల మార్పు కోసం నినాదం
- అమెరికన్ల మద్దతు



గ్రీన్‌కార్డు జారీ నిబంధనల్లో మార్పులు కోరుతూ వాషింగ్టన్‌లో శ్వేతసౌధం వద్ద భారత టెకీల ర్యాలీ

వాషింగ్టన్, మార్చి 20: లాటరీ పద్ధతిలో ఒక్కో దేశానికి పరిమితంగా గ్రీన్ కార్డులు జారీ చేయాలన్న అమెరికా నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులు అభద్రతా భావనకు లోనయ్యారు. గ్రీన్ కార్డుల జారీకి అడ్డంకిగా మారిన నిబంధనలను మార్చి వాటి మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అమెరికాలోని పలు నగరాల్లో వందల సంఖ్యలో భారతీయులు శాంతియుతంగా ర్యాలీలు నిర్వహించారు. హెచ్ 1బి వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ నిపుణులకు గ్రీన్ కార్డు నిబంధనలు ఆశనిపాతంలా మారాయి. ఇదే నిబంధనలు కొనసాగితే ఇప్పటికే వున్న జాబితాకు కార్డుల జారీకి సుమారుగా 70 ఏళ్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సియాటెల్ కేంద్రంగా జీసీరిఫార్మ్స్ పేరిట ఓ సంస్థ ఏర్పాటయ్యింది. జీసీరిఫార్మ్స్ పిలుపు మేరకు అర్కన్‌సాస్, కెంటకి, ఒరిగావ్, ఫ్రాంక్‌ఫోర్ట్ తదితర ప్రాంతాలలో భారతీయులు శాంతి ర్యాలీలు నిర్వహించారు. భారతీయుల శాంతియుత ప్రదర్శనలకు, రౌండ్ టేబుల్ చర్చలకు అమెరికన్లు, ప్రజాప్రతినిధులు మద్దతుగా నిలిచారు. హిల్స్‌బరో, ఒరిగావ్‌లలో జరిగిన బ్రేక్ ది బాక్‌లాగ్ ప్రదర్శనలలో భారతీయ సమాజానికి చెందిన నాయకులు జైసన్ మోదీ, డబ్ల్యూ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాల్ సెంటర్లపై అమెరికా కన్ను

- ఉద్యోగుల వివరాలకై సెనెట్‌లో బిల్లు
- అమెరికన్లకే దక్కేలా చర్యలు

వాషింగ్టన్, మార్చి 20: భారతీయ నిరుద్యోగులను మరో రూపేణా కూడా దెబ్బతీసే ప్రయత్నాలను అమెరికా మొదలెట్టింది. ఇన్నాళ్లూ హెచ్-1బీ వీసాలపై దృష్టిపెట్టిన అమెరికా ప్రభుత్వం -కాల్ సెంటర్ల వ్యవహారాలను కూడా నియంత్రించి- అక్కడి ఉద్యోగాలను, కాంట్రాక్టులను అమెరికన్లకే ఇప్పించే అంశాన్ని చేపట్టింది. ట్రంప్ నినాదం- అమెరికా ఫస్ట్ కు అనుగుణంగా అడుగుముందుకేసింది. కాల్ సెంటర్ ఉద్యోగుల వివరాలు, కంపెనీల విధివిధానాలకు సంబంధించిన ఓ బిల్లును- అమెరికా సెనెట్‌లో- ఒహాయో సెనేటర్ షెరాడ్ బ్రౌన్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం- విదేశాల్లోని కాల్ సెంటర్ ఉద్యోగులంతా ఇకపై తప్పనిసరిగా తాము ఉంటున్న ప్రదేశాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. కాల్ సెంటర్ ఉద్యోగాలను ఔట్‌సోర్స్ చేసే కంపెనీల జాబితాను తయారుచేసి పబ్లిక్‌కు అందుబాటులో ఉంచాలి. ఈ ఉద్యోగాలను విదేశీయులకు కేటాయించని కంపెనీలకే (అమెరికా ప్రభుత్వ) కాంట్రాక్టులు దక్కాలన్నది ఇంకొక కీలక అంశం.



పద్మవిభూషణ్ అందుకున్న ఇళయరాజా

- ముస్తఫా ఖాన్ సహా 41 మందికి 'పద్మ' అవార్డులు
- ప్రదానం చేసిన రాష్ట్రపతి కోవింద్

న్యూఢిల్లీ, మార్చి 20: ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా మంగళవారం ఇక్కడి రాష్ట్రపతి భవన్‌లో.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డును అందుకున్నారు. ఆయనతోపాటు.. హిందుస్తానీ సంగీత గాయకుడు గులాం ముస్తఫా ఖాన్‌కు పద్మవిభూషణ్ అందజేశారు. కేరళకు చెందిన బిషప్ ఫిలిపోస్ మార్ క్రిసోస్టోమ్, చరిత్రకారుడు, పురావస్తు శాస్త్రవేత్త రామచంద్రన్ నాగస్వామి, న్యాయ కోవిదుడు వేద్ ప్రకాశ్ నందా, హిందుస్తానీ సంగీత విద్వాంసుడు, సితార్ వాయిద్యకారుడు పండిట్ అర్వింద్ పరీఖ్‌లు పద్మభూషణ్ అందుకున్నారు. హిందుత్వ వాది పీ పరమేశ్వరన్ సహా.. 35 మందికి పద్మశ్రీ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.

● శశికళ భర్త నటరాజన్ మృతి

చెన్నై, బెంగళూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):అన్నాడీఎంకే మాజీ ప్రధాన కార్యదర్శి వీకే శశికళ భర్త, 'పుదియ పార్వై' సాహిత్య పత్రిక సంపాదకుడు ఎం.నటరాజన్(75) మృతి చెందారు. గుండెపోటుతో గత శనివారం గ్లోబల్ ఆస్పత్రిలో చేరిన ఆయన.. మంగళవారం వేకువజామున 1.30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. గత అక్టోబరు 3వ తేదీన ఆయనకు కిడ్నీ, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయి. ఆయన స్వస్థలమైన తంజావూరు జిల్లా విలార్ గ్రామంలో బుధవారం అంత్యక్రియలు జరుగుతాయి. బెంగళూరు అగ్రహార జైలులో ఉన్న శశికళకు 15 రోజుల పెరోల్ లభించింది.

కన్ను గీటారో సస్పెన్షనే!

- ప్రియా వారియర్‌లా చేయొద్దు
- విద్యార్థినులను హెచ్చరించిన కోవైలో ఓ కాలేజీ యాజమాన్యం




చెన్నై, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఓ మలయాళ సినిమాలో కన్ను కొడుతూ కుర్రకారు గుండెల్లో బుల్లెట్ దింపిన నటి ప్రియా వారియర్ వ్యవహారంతో, తమిళనాడు లోని పలు కాలేజీలు అప్రమత్తం అయ్యాయి. కుర్రకారు ప్రియావారియర్ కన్ను గీటుడుకు ఠపీమని పడిపోగా, అమ్మాయిలు ఆమెనే అనుసరిస్తున్నారు. ఈనేపథ్యంలో కోయంబత్తూరులోని ఓ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఆంక్షలు విధించింది. ప్రియావారియర్‌లా ఎవరైనా కన్నుగీటితే, వారం రోజుల పాటు కాలేజీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. ఈ వ్యవహారం సామాజిక మీడియాలో హల్‌చల్ చేస్తోంది. దీంతో ఆ కళాశాల యాజమాన్యం వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 'మా కళాశాలలో ఎక్కువమంది కేరళ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. వేర్వేరు భాషలు, సంస్కృతులు కలిగిన విద్యార్థుల మధ్య సఖ్యత పెంచాలనేది మా ఉద్దేశ్యం. దాని కోసం చర్యలు తీసుకొంటున్నాం. మేం ఎవరినీ సస్పెండ్ చేయకపోయినా, విద్యార్థులను గెంటివేశామంటూ, కొంత మంది కావాలనే మా కాలేజీపై దుష్ప్రచారం సాగిస్తున్నా"రని పేర్కొంది.

నకిలీ హెల్మెట్ తయారీదారులపై చర్యలు

- గడ్కరీని కోరిన సచిన్ టెండూల్కర్



న్యూఢిల్లీ, మార్చి 20: నకిలీ హెల్మెట్ తయారీదారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని క్రికెట్ లెజెండ్, రాజ్యసభ సభ్యుడు సచిన్ టెండూల్కర్ కోరారు. ద్విచక్ర వాహనదారుల రక్షణపై ప్రచారం నిర్వహిస్తున్న సచిన్ ఈ మేరకు గడ్కరీకి లేఖ రాశారు. కొందరు నాణ్యత లేని పదార్థాలతో హెల్మెట్లను తయారు చేసి నకిలీ ఐఎస్ఐ మార్క్‌తో విక్రయిస్తున్నారని, ప్రమాదాల సమయంలో ద్విచక్ర వాహనదారులను ఇవి రక్షించలేకపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో 70%కు పైగా వాహనదారులు నకిలీ హెల్మెట్లను వాడుతున్నారని తెలిపారు. మైదానంలోకి వెళ్లేటప్పుడు నాణ్యత కలిగిన హెల్మెట్ల ప్రాధాన్యతను క్రీడాకారులుగా తాము అర్థం చేసుకుంటామని, వాహనదారులు కూడా ప్రాణ రక్షణకు నాణ్యత కలిసిన హెల్మెట్లే వాడాలని సూచించారు. కాగా, ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్లు వాడుతున్న వాహనదారులకు జరిమానా విధిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు.



'హైబ్రిడ్' పదార్థానికి గాలి, నీటి కాలుష్యాలు బందీ

లండన్, మార్చి 20: వాయు, నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు అతి చవకైన, మన్నికగల పర్యావరణహిత పదార్థాన్ని శాస్త్రవేత్తలు తయారు చేశారు. సహజంగా దొరికే సోడియం ఆల్గినేట్, సిలికా ఫ్యూమ్ అమార్ఫస్‌ను సంశ్లేషణ చెందించి 'హైబ్రిడ్' పదార్థాన్ని ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రెసి యా పరిశోధకులు రూపొందించారు. డీజిల్ కార్లు, పరిశ్రమల నుంచి వెలువడే అతి సూక్ష్మ రేణువుల నుంచి ప్రజల్ని కాపాడుతుందట. కాలుష్యాలను తగ్గించేందుకు వాడుతున్న 'ఉత్తేజిత కార్బన్'కు ఇది ప్రత్యామ్నాయం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గాలి, నీటి కాలుష్యాలను తగ్గించేందుకు ఉత్తేజిక కార్బన్‌ను వాడుతున్నా.. దాని తయారీకి ఖర్చు ఎక్కువవుతుంది. అదే హైబ్రిడ్ పదార్థం.. తక్కువ ఖర్చులోనే నీటిలోని వ్యర్థాలను, గాలిలోని రేణువులను గ్రహించి కాలుష్యాన్ని దూరం చేస్తుంది.

హమ్మయ్య.... అనుకోవద్దు!

లైఫ్ లాంగ్ లెర్నింగ్

సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం 'కొడక్' ప్రపంచంలో అత్యంత లాభాల్లో ఉన్న కంపెనీల్లో ఒకటి. లక్ష డెబ్బయివేల మంది ఉద్యోగులతో వెలుగొందింది. ఫొటో ప్రింటింగ్ కోసం ఉపయోగించే పేపర్లో 85 శాతం ఆ కంపెనీ తయారు చేసేది. డిజిటల్ ఫొటోగ్రఫీ వచ్చిన తరవాత మొత్తం తలకిందులై అంతా రోడ్ల మీదికి వచ్చేశారు. నోకియా, డైనోరా, అంబాసిడర్ ఇలా చెప్పుకొంటూ వెళితే కోకొల్లలు. కాలానుగుణంగా అప్‌డేట్ కాకుంటే ఎవరైనా అంతే.



- ఉద్యోగులైన, కంపెనీలైనా సరే ఉద్యోగంలో చేరాం లేదా కంపెనీ పెట్టాం ఇక అప్‌డేట్ కావాల్సింది ఏమీ లేదు అనుకుంటే అంతే సంగతులు. అలాంటి రోజులకు కాలం చెల్లింది. రాబోయే పదేళ్లలో ఇప్పుడు కనిపించే వాటిలో 70 నుంచి 80 శాతం మార్కెట్‌లో నుంచి ఔట్ అవుతాయంటే ఆశ్చపోవాల్సిన పనిలేదు. మరీ ముఖ్యంగా ప్రైవేటు రంగంలో ఇది మరింత ఎక్కువ. అప్‌డేట్ కాకుండా అలానే కూర్చుంటే అసలుకే మోసం వస్తుంది. కంప్యూటరైజేషన్ లేదా నాలుగో పారిశ్రామీకరణ ప్రపంచాన్నే మార్చేసింది. రాబోయే పదేళ్లలో సగం ఉద్యోగాలు ఎగిరిపోవడం ఖాయం. మిగిలిన సగంలో కూడా ముప్పై నలభై శాతం మెడపై కత్తి వేలాడుతూ ఉంటే ఉద్యోగాలు చేస్తుంటారు. సూపర్ స్పెషాలిటీ చేసిన పది ఇరవై శాతం మాత్రమే భద్రంగా ఉద్యోగాలు చేసుకోగలుగుతారు.
- పాతికేళ్ల క్రితం బ్యాంకు సిబ్బంది క్యాష్ లెడ్జర్లతో కుస్తీపట్టేవారు. మరికొంతమంది క్యాష్ కౌంటర్లో కూర్చునేవారు. ఏవో పెద్ద బ్రాంచీల్లో మాత్రమే అరకొరగా టైపిస్టులు కనిపించేవారు. ఇప్పుడో అంతా పీసీ ముందే కూర్చుంటున్నారు. అందుకు విముఖత వ్యక్తం చేసిన వ్యక్తులు ఎన్నడో గోల్డెన్ షేక్‌హ్యాండ్ మార్గం పట్టారు.

కాలానుగుణంగా మారాల్సిందే!




- ఐటి రంగం ఉనికిలోకి వచ్చిన తరవాత మొత్తం పరిస్థితే మారింది. వైటెకె, మెయిన్‌ఫ్రేమ్స్‌తో మొదలుపెట్టి ఇప్పటి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వరకు ఏదీ కలకాలం కొనసాగని పరిస్థితి. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్తగా నేర్చుకోవాల్సిన, శిక్షణ పొందాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొత్తగా చేరే వారే కాదు, అప్పటికే ఆ రంగంలో ఉన్న వారు సైతం శిక్షణ పొందుతున్నారు. ఐటి రంగంలో ఉన్న సీనియర్లు సైతం రెండు మూడు సర్టిఫికెట్ కోర్సులు చేస్తుండటం విశేషం. వాటిలో మళ్ళీ సంస్థ నిర్వహించే ఇంటర్నల్ ఎగ్జామ్స్ కొన్ని కాగా బైటి వ్యవస్థలు నిర్వహించే పరీక్షలు ఇంకొన్ని ఉంటున్నాయి.



- ఒక ప్రముఖ సర్వే సంస్థ సమాచారం ప్రకారం 58 శాతం కంపెనీలకు చెందిన హ్యూమన్ రిసోర్స్ విభాగాలు తమకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం పది శాతం మొత్తాన్ని ఉద్యోగుల నైపుణ్య అభివృద్ధి సంబంధిత శిక్షణ కోసం ఖర్చుచేయాల్సి వస్తోంది.
- బ్యాంకింగ్ రంగంలోకి వస్తే, ద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్షలను లక్షకు మించి బ్యాంకర్లు రాస్తుండటం విశేషం. ఈ ఏడాది మే నెలలో ఆ సంస్థ నిర్వహించే జూనియర్ అసోసియేట్ ఆఫ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ ఎగ్జామ్‌కు ఏకంగా లక్ష నలభై వేల మంది హాజరుకానున్నారని సమాచారం. మరో అరవై అయిదువేల మంది సర్టిఫైడ్ అసోసియేట్ ఆఫ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ ఎగ్జామ్ రాయనున్నారు.
- ఉద్యోగంలో చేరిన తరవాత పలువురు ఇంజనీర్లు ప్రత్యేకించి పర్సనల్, ఫైనాన్స్, మార్కెటింగ్ డొమైన్లలో పనిచేస్తున్న వ్యక్తులు ఐఐఎం తదితర ప్రఖ్యాత మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ సంస్థలు నిర్వహించే ఎగ్జిక్యూటివ్ ఎంబిఎ వైపు మొగ్గు చూపుతున్నారు. మరికొంత మంది క్యాట్‌లో ర్యాంకు ద్వారా నేరుగా ఆయా ఎంబిఎ కోర్సుల్లో చేరి వృత్తిపరంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారు. నాలుగైదు లక్షల వార్షిక ప్యాకేజీతో పనిచేస్తున్న ఉద్యోగులు మళ్ళీ చదువుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. ఎదుగుదలకు ఆటంకంగా ఉందనిపిస్తే చాలు, మళ్ళీ అకడమిక్ కోర్సులు చదివేందుకు లేదా ప్రత్యేక శిక్షణ పొందేందుకు హెచ్చు మంది ఉద్యోగులు అస్సలు వెనుకాడటం లేదు. మిడ్ కెరీర్‌లో ఉన్నవారు కూడా కొంత విరామం తీసుకుని అయినాసరే ముందుకు వెళుతున్నారు. ఒక రెండేళ్ళు కష్టపడితే భవిష్యత్తులో కెరీర్ బాగుంటుందనే ఆలోచనే ఇందుకు ప్రేరణగా నిలుస్తోంది.
- ఈ సందర్భంలో ఒక అకడమీషియన్ మాటలు సందర్భోచితం. రెండు వేలు సంవత్సరానికి ముందే ఐటి రంగం అప్పుడప్పుడే మన దేశంలో కాలూనుతున్న రోజుల్లో ఖరగ్‌పూర్ ఐఐటి ఎల్‌నెట్‌3కి శ్రీకారం చుట్టింది. లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ప్రోగ్రామ్ దీని విస్తృతరూపం. ఈ కార్యక్రమం కింద ఆరు నెలల నుంచి ఏడాది కాలవ్యవధి కలిగిన ఐటి కోర్సులను ఆఫర్ చేసింది. దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో ఫ్రాంచైజీల ద్వారా ఆయా కోర్సులను అందించింది. ఢిల్లీ ఐఐటి సైతం అదేబాట పట్టింది. తరవాతి రోజుల్లో అంతర్జాతీయ సంస్థలు ఎగ్జామ్స్ నిర్వహణ చేపట్టాయి. ఉద్యోగం ఏదైనా సరే నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అకడమిక్, కెరీర్ పరంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాల్సిందే.

దిక్సూచి



ఎన్‌సీఈఆర్‌టీ కామన్ ఎంట్రెన్స్

- ఎన్‌సీఈఆర్‌టీ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ (సీఈఈ) - 2018కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మే 9 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రాత పరీక్షను జూలై 10న నిర్వహిస్తారు. ఈ పరీక్ష ద్వారా మైసూర్, షిల్లాంగ్, భోపాల్, అజ్మీర్, భువనేశ్వర్‌లలోని ఎన్‌సీఆర్‌టీఈ రీజనల్ సెంటర్లలో ప్రవేశం కల్పిస్తారు. ఈ సెంటర్లలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఈడీ, బీఈ - ఎంఈడీ (మూడేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు), నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, ఎంఎస్సీఈడీ (ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు) కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

జామ్ ఫలితాలు విడుదల

- జాయింట్ అడ్మిషన్ టెస్ట్ (జామ్) ఫలితాలను ఐఐటీ - బాంబే విడుదల చేసింది. ఫలితాలను jam.iitb.ac.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. జామ్ ఈ ఏడాది ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా ఐఐఎస్సీ, ఐఐటీల్లోని ఎంఎస్సీ, జాయింట్ ఎంఎస్సీ - పీహెచ్‌డీ, ఎంఎస్సీ - పీహెచ్‌డీ డ్యూయల్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తారు.

సీజీఎల్ టయర్-3 పరీక్ష వాయిదా

- మార్చి 31న జరగాల్సిన సీజీఎల్ టయర్-3 రాత పరీక్షను స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) వాయిదా చేసింది. ఈ పరీక్షను వచ్చే మేలో నిర్వహించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో వివిధ ఉద్యోగాల భర్తీ కోసం సీజీఎల్ (కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్) పరీక్షను ఎస్ఎస్‌సీ మూడు దశల్లో నిర్వహిస్తుంది. అదే సమయంలో ఎస్ఎస్‌సీ సీజీఎల్ పేపర్ లీకైందని వేలాది మంది అభ్యర్థులు చాలా రోజులుగా ఆందోళన చేస్తున్నారు. దీంతో వచ్చే ఏప్రిల్‌లో విడుదల కావల్సిన సీజీఎల్ - 2018 నోటిఫికేషన్ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

గూగుల్‌లో ఉద్యోగాలు

ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ భారతదేశంలో, విదేశాల్లోని తమ కార్యాలయాల్లో పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

సేల్స్ అండ్ అకౌంట్ మేనేజ్‌మెంట్

- లొకేషన్: గుర్గ్రామ్
- అర్హత: బీఏ / బీఎస్ / తత్సమానం.
- సంబంధిత రంగంలో రెండేళ్ల అనుభవం
- ఇంగ్లీష్ భాషలో మాట్లాడటం, రాయటంలో ప్రావీణ్యం ఉండాలి.
- క్లౌడ్ కంప్యూటింగ్ వంటి టెక్నాలజీలపై అవగాహన ఉండాలి.
- ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు తప్పనిసరి.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

- ఎంపికైన వారు సాఫ్ట్‌వేర్లను మరింత మెరుగుపరిచే విధంగా డిజైన్, డెవలప్, టెస్ట్ వంటి రంగాల్లో బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

అర్హత

- బీఎస్ (కంప్యూటర్ సైన్స్) / తత్సమానం.
- సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో అనుభవం ఉండాలి.
- వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, యూనిక్స్ / లినిక్స్, మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై అవగాహన ఉండాలి.
- కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరి.
- అవసరమైనప్పుడు కోడింగ్ తదితర లాంగ్వేజెస్‌ను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి.
- ఆసక్తి ఉన్న వారు careers.google.com. ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల ఆధారంగా గూగుల్ ఇంటర్వ్యూకి పిలుస్తుంది.

గవర్నమెంట్ జాబ్స్

ఎస్‌బిఐలో స్పెషలిస్ట్ ఆఫీసర్లు

ఖాళీలు 119

ముంబైలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) - స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్స్ నియామకానికి ప్రకటన విడుదల చేసింది. తాజా నోటిఫికేషన్ ద్వారా మొత్తం 119 ఖాళీలను భర్తీ చేయనున్నారు.

స్పెషల్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్

- ★ ఖాళీలు: 35 (జనరల్ వర్గానికి 19, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ఓబీసీలకు 9 ఖాళీలను కేటాయించారు)
- ★ పోస్టింగ్: ముంబై, ఢిల్లీ
- ★ వయసు: 2017 డిసెంబరు 31 నాటికి 30 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
- ★ అర్హత: సీఏ / ఐసీడబ్ల్యుఏఐ / ఏసీఎస్ / (ఎంబీఏ / పీజీ డిప్లొమా) (ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి. కరస్పాండెన్స్ లేదా పార్ట్ టైం కోర్సులు చేసిన అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల్లోగానీ, అసోసియేట్/ సబ్సిడియరీ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల్లోగానీ, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల్లోగానీ ఎగ్జిక్యూటివ్‌గా అయిదేళ్ల అనుభవం ఉండాలి.
- ★ ఎంపిక: అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. సంస్థ నిర్ణయం ప్రకారం ఇంటర్వ్యూలో కనీసార్హత మార్కులు సాధించాల్సి ఉంటుంది.

డిప్యూటీ జనరల్ మేనేజర్

- ★ ఖాళీలు: 2 ★ విభాగం: లా ★ పోస్టింగు: ముంబై
- ★ వయసు: 42 నుంచి 52 ఏళ్ల మధ్య ఉండాలి.
- ★ అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి మూడేళ్ల/ అయిదేళ్ల లా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. పీజీ(లా) అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా గుర్తింపు పొంది ఉండాలి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు/ ప్రముఖ ఆర్థిక సంస్థల్లో 'లా ఆఫీసర్‌గా కనీసం 17 ఏళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ గుర్తింపు పొందిన తరవాతి అనుభవాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

డిప్యూటీ మేనేజర్

- ★ ఖాళీలు: 82 ★ విభాగం: లా
- ★ వయసు: 2017 డిసెంబరు 31 నాటికి 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- ★ అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. బార్ కౌన్సిల్‌లో గుర్తింపు పొందిన తరవాత న్యాయవాదిగా లేదా ఏదైనా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులో లా ఆఫీసర్‌గా నాలుగేళ్లు పనిచేసి ఉండాలి. లేదా న్యాయవాది, లా ఆఫీసర్ రెంటిలో కలిపి నాలుగేళ్ల అనుభవం ఉన్నా పరిగణనలోకి తీసుకుంటారు.
- ★ ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- ★ రాత పరీక్ష వివరాలు: ఆన్‌లైన్ టెస్ట్‌లో మూడు విభాగాలనుంచి ప్రశ్నలు ఇస్తారు. రీజనింగ్ నుంచి 70 ప్రశ్నలు (70 మార్కులు), ఇంగ్లీష్ లాంగ్వేజ్ నుంచి 50 ప్రశ్నలు (50 మార్కులు), ప్రొఫెషనల్ నాలెడ్జ్ నుంచి 50 ప్రశ్నలు (100 మార్కులు) ఇస్తారు. రీజనింగ్, ఇంగ్లీష్ విభాగాలకు కలిపి 90 నిమిషాల పరీక్ష సమయం ఉంటుంది. ప్రొఫెషనల్ నాలెడ్జ్‌కు విడిగా 45 నిముషాల సమయం ఇస్తారు. ప్రొఫెషనల్ నాలెడ్జ్ పేపర్ మినహా మిగిలిన రెండు పేపర్లలో బ్యాంకు నిర్ణయం మేరకు కనీసార్హత మార్కులు రావాలి. ప్రశ్నపత్రాన్ని హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఇస్తారు. ఆన్‌లైన్ టెస్ట్‌లో అర్హత పొందినవారికి ఇంటర్వ్యూ ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయించారు. ఇంటర్వ్యూలో అర్హత పొందాలంటే ఎన్ని మార్కులు రావాలో బ్యాంకు నిర్ణయిస్తుంది. అభ్యర్థులు ఇంటర్వ్యూలో సాధించిన మార్కులను 25 మార్కులకు లెక్కకడతారు. వీటికి ప్రొఫెషనల్ నాలెడ్జ్ పేపర్‌లో వచ్చిన మార్కులను కలిపి మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు.

ముఖ్యసమాచారం

- ★ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 7
- ★ రాత పరీక్ష: మే 6
- ★ వెబ్‌సైట్: www.sbi.co.in/careers

జూనియర్ రెసిడెంట్లు

ఖాళీలు 59

ఢిల్లీలోని చాచా నెహ్రూ బాల చికిత్సాలయ (సీఎన్‌బీసీ)- జూనియర్, సీనియర్ రెసిడెంట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఉద్యోగాలు: జూనియర్ రెసిడెంట్లు 18, సీనియర్ రెసిడెంట్లు 41
- ★ విభాగాలవారీ సీనియర్ రెసిడెంట్ల ఖాళీలు: అనెస్థీషియా 8 / బయో కెమిస్ట్రీ 1 / డెర్మటాలజీ 1 / ఈఎన్‌టీ 1 / మైక్రోబయాలజీ 1 / ఆప్తల్మాలజీ 2 / ఆర్థోపీడిక్స్ 3 / పాథాలజీ, బ్లడ్ బ్యాంక్ 2 / పీడియాట్రిక్స్ 19 / రేడియాలజీ 3
- ★ అర్హత: జూనియర్లకు ఎంబీబీఎస్ పూర్తయితే చాలు. సీనియర్లకు సంబంధిత విభాగంలో పీజీ / పీజీ డిప్లొమా / డిఎన్‌బి పూర్తిచేసి ఉండాలి.
- ★ వయసు: జూనియర్లకు 30 ఏళ్లలోపు, సీనియర్లకు 33 ఏళ్లలోపు ఉండాలి.
- ★ నెలవారీ వేతనం: జూనియర్లకు రూ.56,100 సీనియర్లకు రూ.67,700 తోపాటు ఇతర అలవెన్సులు ఇస్తారు.
- ★ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 24
- ★ వెబ్‌సైట్: www.delhi.gov.in

ఎన్ఐఓఎస్‌లో సూపర్‌వైజర్లు

ఖాళీలు 44

నోయిడాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్)- కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఉద్యోగాలు: ఈడీపీ సూపర్‌వైజర్లు 31, జూనియర్ అసిస్టెంట్లు 13
- ★ అర్హత: సూపర్‌వైజర్లకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్ / హార్డ్‌వేర్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్లకు సీనియర్ సెకండరీ సర్టిఫికెట్‌తోపాటు హిందీ, ఇంగ్లీష్ పరిజ్ఞానం ఉండాలి.
- ★ వయసు: సూపర్‌వైజర్లకు 37 ఏళ్లు, అసిస్టెంట్లకు 27 ఏళ్లు మించకూడదు.
- ★ ఎంపిక: రాత పరీక్ష / ట్రేడ్ టెస్ట్ / స్కిల్ టెస్ట్ / ఇంటర్వ్యూ ద్వారా
- ★ తెలుగు రాష్ట్రాల్లో దరఖాస్తు కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం
- ★ వెబ్‌సైట్: www.nios.ac.in

హైట్స్‌లో ప్రొఫెషనల్స్

ఖాళీలు 113

నోయిడాలోని హెచ్ఎల్ఎల్ ఇన్‌ఫ్రా టెక్ సర్వీసెస్ లిమిటెడ్ (హెచ్ఐటీఈఎస్)- వివిధ విభాగాల్లో ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ విభాగాలు: సివిల్ / ఎలక్ట్రికల్ / మెకానికల్ / బయో మెడికల్ / ఫైనాన్స్ / లీగల్ / పీఆర్ & సెక్రటేరియల్.
- ★ ఉద్యోగాలు: వైస్ ప్రెసిడెంట్ 1, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ 2, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ 8, డిప్యూటీ జనరల్ మేనేజర్ 6, సీనియర్ మేనేజర్ 26, చీఫ్ ఇంజనీర్ 9, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ 10, చీఫ్ ఆర్కిటెక్ట్ 1, సీనియర్ ఆర్కిటెక్ట్ 1, ప్రాజెక్ట్ మేనేజర్ 6, ప్రాజెక్ట్ ఇంజనీర్ 12, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఇంజనీర్ 30, అసిస్టెంట్ కంపెనీ సెక్రటరీ 1
- ★ అర్హత: సంబంధిత విభాగంలో ఎంఈ / ఎంటెక్ / బీఈ / బీటెక్ / బీఆర్క్. / సీఏ / ఐసీడబ్ల్యుఏఐ / ఎల్ఎల్‌బీ / పీజీ (మాస్ కమ్యూనికేషన్ / జర్నలిజం) ఉత్తీర్ణులై ఉండాలి. ఆయా ఉద్యోగాలకు నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
- ★ వయసు: జనవరి 31 నాటికి ఉద్యోగాన్ని అనుసరించి 35 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ★ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:ఏప్రిల్ 1
- ★ వెబ్‌సైట్: www.hllhites.com

ప్రైవేట్ జాబ్స్

అస్టీరియా ఏరోస్పేస్

- ఉద్యోగం: సీనియర్ ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
- అర్హత: బ్యాచిలర్స్/మాస్టర్స్ డిగ్రీ
- అనుభవం: 3 - 5 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: http://www.asteria.co.in/sr-embedded-software-engineer-gnc

ఇన్వెసిస్ టెక్నాలజీస్

- ఉద్యోగం: పైథాన్ డెవలపర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 2 - 3 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://www.invensis.net/myjob-list/ submit_app.php?jid=345428

ఐరాయిడ్ టెక్నాలజీస్

- ఉద్యోగం: ఐఓఎస్ డెవలపర్
- అర్హత: బీఎస్/ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 3 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: http://www.iroidtechnologies.com/jobs/apply/6443/

ఒరాకిల్


- ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ టెస్ట్ ఇంజనీర్
- అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ
- అనుభవం: 2 సంవత్సరాలు
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
- వెబ్‌సైట్: https://oracle.taleo.net/careersection/2/jobdetail.ftl?job=170017PF&tz=GMT-06:00&src=DJ

అడిగిన అందరికీ 'ప్రత్యేక మతం' ఇస్తారా?

కర్ణాటక మాజీ లోకాయుక్త జస్టిస్ సంతోష్ హెగ్డే

బెంగళూరు, మార్చి 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజలను విభజించే రాజకీయాలు దేశానికి మంచి దికాదని కర్ణాటక మాజీ లోకాయుక్త జస్టిస్ సంతోష్ హెగ్డే పేర్కొన్నారు. వీరశైవ, లింగాయత్‌లకు ప్రత్యేక మతం హోదా కల్పించాలంటూ మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయంపై ట్విటర్‌లో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 'విభజించడానికి వీరు సదా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. జైన మతంలో దిగంబర, శ్వేతంబర, క్రైస్తవ మతంలో రోమన్, కేథలిక్, ప్రొటెస్టెంట్లున్నారు. వీరందరికీ ప్రత్యేక మతం హోదా ఇస్తారా? రేపు ముస్లింలలో షియాలు, సున్నీలు ఇలాగే అడుగుతారు? ఇలా అందరికీ ప్రత్యేక మతం హోదాలు ఇచ్చుకుంటూ పోతే దేశం ముక్కలు చెక్కలు కాదా?' అని నిలదీశారు. అభివృద్ధి అజెండాతోనే రాజకీయాలు ఉండాలని కులాలు, మతాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఆయన వ్యాఖ్యలకు పెద్దపెట్టున అభినందనలు వెల్లువెత్తగా లింగాయత్‌లు మాత్రం మండిపడ్డారు. వాస్తవ స్థితిగతులు గుర్తెరగాలని లింగాయత్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







కర్ణాటక శాసనసభకు మరికొద్ది రోజుల్లోనే ఎన్నికలు జరుగనున్న తరుణంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనే చందాన లింగాయత, వీరశైవ లింగాయతులకు ప్రత్యేక మతం హోదా కల్పిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు కేంద్రానికి సిఫారసు చేశారు. మైనారిటీ కమిషన్ యాక్ట్ సెక్షన్ 2(డీ) మేరకు లింగాయత కులాన్ని ఇకపై ప్రత్యేక మతంగా గుర్తించాలని సూచించారు. అలాగే 2సీ కోటాలో మైనారిటీ హోదా కూడా కల్పించాలని తీర్మానించారు. ఈ లెక్కన ముస్లిం మైనారిటీల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తం కాకుండా జాగ్రత్త పడ్డారు. ఈ నేపథ్యంలో లింగాయతకు ప్రత్యేక మతం హోదాపై కేంద్రం తీసుకోబోయే నిర్ణయంపై ఆసక్తి నెలకొంది.

లింగాయతులు ఎవరు?

సంఘ సంస్కర్త బసవణ్ణను ఆరాధించి, ఆయన వచనాలను మత గ్రంథంగా తలిచేవారు లింగాయతులు! వారి నమ్మకాలు, ఆచారాలు వేరుగా ఉంటాయి. బసవణ్ణ వచనాల్లో పేర్కొన్నది హిందూ పురాణాల్లోని శివుడు కాదు. రూపం లేని ఓ ఇష్ట లింగంగా శివుడిని వర్ణించాడు. లింగాయతులు తమ మెడలో లింగధారణ తప్పనిసరిగా చేస్తారు. లింగాయతులలోనూ పలు ఉప కులాలు ఉన్నాయి. బంజలింగ లింగాయత్, పంచమశాలి లింగాయత్, గాణిగ లింగాయత్, గౌడ లింగాయత్, వీరశైవ లింగాయతులు ఉన్నారు. కర్ణాటక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీఎస్ యడ్యూరప్ప, పార్టీ కీలక నేత జగదీశ్ షెట్టర్‌లు లింగాయత సామాజికవర్గానికి చెందినవారే!

వీర శైవులు ఎవరు?

లింగాయతులలో ఉప వర్గం వీరశైవులు! వీరు పరిపూర్ణ శివ భక్తులు! వేదాలు, ఆగమాలను అనుసరిస్తారు. శివుడిని తప్ప మరే దైవాన్ని పూజించరు. లింగాయతిజం సృష్టికర్త అయిన బసవణ్ణను కేవలం గురువుగా మాత్రమే భావిస్తారు. వీరి ఆచార వ్యవహారాలు బ్రాహ్మణ కులం తరహాలోనే ఉంటాయి. కాకపోతే మాంసాహారం తినే శైవులను క్షత్రియ శైవులుగా, శాకాహారం తినే శైవులను బ్రహ్మశైవులుగా పిలుస్తారు. కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వీరశైవులు విస్తరించారు. లింగాయతులు, వీరశైవుల్లో 92 ఉప కులాలు ఉన్నాయి.

ఏమి సేతురా లింగా!

'లింగాయతకు మతం హోదా'.. కర్ణాటక ప్రభుత్వ సిఫారసుపై తర్జనభర్జనలో కేంద్రం.. బీజేపీ ఓటు బ్యాంకుపై కాంగ్రెస్ గురి

లింగాయతులకు ప్రత్యేక మతం హోదా ఇస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెనుసంచలనం సృష్టిస్తోంది. కొద్ది సంవత్సరాలుగా లింగాయత ప్రత్యేక ధర్మ పోరాటం ఉత్తర కర్ణాటక జిల్లాల్లో జరుగుతోంది. ప్రత్యేకించి ఏడాది కాలంగా ఈ పోరాటం తీవ్రరూపం దాల్చింది. సుదీర్ఘకాలంగా బసవణ్ణను గురువుగాను, ఆయన వచనాలను పవిత్ర మత గ్రంథంగాను పరిగణించే లింగాయతులు ఈ తాజా నిర్ణయంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లింగాయతులతో పాటు వీరశైవ లింగాయతులకు కూడా మతం హోదా కల్పించాలని సిఫారసు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కర్ణాటక జనాభాలో లింగాయతులు, వీరశైవులు దాదాపు 20 శాతం వరకు ఉన్నారు. ఇంతవరకు రాష్ట్ర రాజకీయాల్లో వీరు బీజేపీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ లింగాయతులకు ప్రత్యేక మతం హోదా ఇవ్వడంతో.. బీజేపీ ఓటు బ్యాంక్ కు తూట్లు పడటం ఖాయమని భావిస్తున్నారు. దీంతో తమకు రాజకీయంగా వాటిల్లే నష్టం గురించి కర్ణాటక బీజేపీ నేతలు తర్జనభర్జన పడుతున్నారు. 224 అసెంబ్లీ స్థానాల్లో.. 100కుపైగా నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే స్థితిలో లింగాయతులు ఉండటమే ఇందుకు కారణం.

లింగాయతులు వర్సెస్ వీరశైవులు

కొందరు వీరశైవ మఠాధిపతులు వ్యతిరేకించినా సొంత పార్టీలోనే ముగ్గురు మంత్రులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోని సీఎం సిద్దరామయ్య లింగాయతులకు ప్రత్యేక మతం హోదా కల్పించి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. ఒక దశలో ఆయన అఖిలభారత వీరశైవ మహాసభ అధ్యక్షుడు శ్యామనూరు శివశంకరప్పను కూడా ఒప్పించగలిగారు. కేబినెట్ సమావేశంలో ఐదు గంటల పాటు ఈ అంశంపై చర్చ జరిగింది. మంత్రి మండలిలో ఏకాభిప్రాయ సాధనలో భాగంగా.. చివరి నిమిషంలో లింగాయత ప్రత్యేక మతం హోదా వ్యాఖ్యంలో వీరశైవ లింగాయతులను కూడా చేర్చడం ద్వారా.. వీరశైవుల ఆగ్రహాన్ని కొంతమేరకు చల్లార్చే ప్రయత్నాన్ని సీఎం సిద్దరామయ్య చేశారనే చెప్పాలి. ఈ తాజా నిర్ణయంతో బసవణ్ణ సిద్ధాంతాలు, ఆయన ప్రతిపాదించిన పరంపరను విశ్వసించేవారికి మాత్రమే మైనారిటీ హోదా కింద ప్రయోజనాలు దక్కుతాయి. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఈ వర్గాలు రాజ్యాంగ పరంగా లభించే ప్రయోజనాల కోసమైనా లింగాయత మతాన్ని అంగీకరిస్తారన్నది సీఎం సిద్దరామయ్య వ్యూహంగా కనబడుతోందని పరిశీలకులు అంటున్నారు.



కర్ణాటక సర్కారు నిర్ణయంతో వీరశైవుల నిరసన

మతం పేరుతో రాజకీయాలు : బీజేపీ

లింగాయతులకు ప్రత్యేక మతం హోదా కల్పించడం ద్వారా హిందూమతాన్ని సిద్దరామయ్య ప్రభుత్వం నిట్ట నిలువుగా చీల్చిందని బీజేపీ ఆరోపిస్తోంది. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి సీఎం నిప్పుతో చెలగాటమాడుతున్నారని హెచ్చరించింది. 'మతం పేరుతో సిద్దరామయ్య సర్కారు రాజకీయాలు చేస్తోంది. కర్ణాటక ప్రభుత్వ సిఫార్సును కేంద్రం అంగీకరిస్తే.. లింగాయతులు, వీరశైవుల్లోని ఎస్సీలు రిజర్వేషన్ ప్రయోజనాలను కోల్పోతారు. ఈ కారణాన్ని చెప్పే 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం లింగాయతులకు ప్రత్యేక మత హోదాను నిరాకరించింది' అని పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ పేర్కొన్నారు. బీజేపీ లింగాయత్ నేత యడ్యూరప్పను సీఎం కాకుండా అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు.

- బెంగళూరు, ఆంధ్రజ్యోతి

సంకట స్థితిలో బీజేపీ..

లింగాయతులకు ప్రత్యేకమతం హోదా కల్పించాలంటూ సిద్దరామయ్య ప్రభుత్వం చేసిన సిఫారసులను కేంద్రం ఆమోదించి తీరాల్సిన పరిస్థితి నెలకొని ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవేళ ఇందుకు వ్యతిరేక నిర్ణయం తీసుకుంటే బీజేపీకి రాజకీయంగా నష్టం వాటిల్లుతుందని భావన వ్యక్తమవుతోంది. 2013 ఎన్నికల్లో బీజేపీ ఓటమికి లింగాయతులే కారణం కావడం గమనార్హం! గతంలో బీజేపీ నుంచి బయటకు వచ్చి పార్టీ పెట్టిన యడ్యూరప్ప.. బీజేపీ ఓట్లను గణనీయంగా చీల్చారు. ఇప్పుడు కూడా ప్రత్యేక మతహోదాను నిరాకరిస్తే అదే పరిస్థితి బీజేపీకి ఎదురయ్యే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

లింగాయతులు మతం హోదా ఎందుకు కోరుతున్నారు?

12వ శతాబ్దంలో బసవణ్ణ కుల రహిత సమాజాన్ని ప్రతిపాదించారు. కుల వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించినట్లు బసవతత్వాలను విశ్వసించే లింగాయతులు చెబుతారు. అలాంటప్పుడు కులం పరిధిలో తాము ఉండలేమని కుండబద్దలు కొడుతూ వచ్చారు. వీరశైవ మఠాధిపతుల ఆధిపత్యం పెరిగిపోవడం.. లింగాయతుల్లో అసంతృప్తికి ప్రధాన కారణంగా మారింది. వీరశైవులు ఆర్థిక, సామాజిక, విద్యాపరంగా దూసుకెళుతుంటే.. లింగాయతులు బాగా వెనుకబడిపోయారు. దీంతో ప్రత్యేక మతం, మైనారిటీ హోదా అంశాలకు ఈ వర్గం ప్రజలు ఆకర్షితులై చాలా ఏళ్లుగా పోరాడుతున్నారు. అయితే వీరశైవులు, లింగాయతులు ఒక్కరేననీ.. బసవణ్ణ గురువు మాత్రమేనని.. శివారాధన హిందూ మతంలో భాగమేనని.. అందరం కలిసి ఉండామని వీరశైవులు వాదిస్తున్నారు.





కాంగ్రెస్ ఓటుబ్యాంకు పెరుగుతుందా?

2013 శాసనసభ ఎన్నికల్లో 'అహింద' (అల్పసంఖ్యాకులు, దళితులు, బలహీనవర్గాలు) సామాజిక వర్గం ఓట్లను ఒకే తాటికిందకు తీసుకురావడం ద్వారా సిద్దరామయ్య కాంగ్రెస్‌కు ఘన విజయం సాధించిపెట్టారు. ఈ కోటాలో తాజాగా లింగాయతులు కూడా చేరితే ఇక రాజకీయంగా కాంగ్రెస్‌కు తిరుగు ఉండదని భావిస్తున్నారు. ఈ తాజా నిర్ణయంతో ప్రభుత్వ వ్యతిరేకత నుంచి ప్రజలను దృష్టి మళ్లించడం ద్వారా సిద్దరామయ్య రాజకీయ అస్త్రాన్ని తన ప్రత్యర్థి బీజేపీపై వ్యూహాత్మకంగా ప్రదర్శించారని భావిస్తున్నారు.

చిట్టచివరి తెల్ల మగ ఖడ్గమృగం ఇక లేదు

సూడాన్.. తెలుపు వర్ణానికి చెందిన ప్రపంచంలోనే చివరి మగ ఖడ్గమృగం. అరుదైన జాతికి చెందిన ఈ ఖడ్గమృగాన్ని వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు కెన్యా ప్రభుత్వం సాయుధ సైనికులతో రక్షణ కూడా కల్పిస్తోంది. అయితే, 45 ఏళ్ల వయసు కలిగిన ఈ ఖడ్గమృగం వయోభారంతో కనీసం నిలబడలేని స్థితికి చేరుకుంది. దీంతో దీనికి మంగళవారం కారుణ్య మరణం ప్రసాదించాల్సి వచ్చిందని కెన్యా అధికారులు తెలిపారు. ఇప్పుడు తెలుపు వర్ణానికి చెందిన రెండు ఆడ ఖడ్గమృగాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.





ఫేక్‌బుక్

డేటా లీక్ స్కాంలో పూర్తిగా ఇరుక్కున్న జుకర్‌బర్గ్

వ్యక్తిగత విచారణ జరపాలంటున్న బ్రిటన్, ఈయూ

500 కోట్ల డాలర్ల నష్టం.. విశ్వసనీయతపై నీలినీడ

శాన్‌ఫ్రాన్సిస్కో, మార్చి 20: సామాజిక మాధ్యమ దిగ్గజం ఫేస్‌బుక్ కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద కుంభకోణంలో ఇరుక్కుంది. దాదాపు 5 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత డేటాను లీక్ చేసి డొనాల్డ్ ట్రంప్- అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి పరోక్షంగా ఫేస్‌బుక్ సహకరించిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఫేస్‌బుక్ షేర్లు ప్రపంచ మార్కెట్లలో ఏడుశాతానికి పైగా పడిపోయాయి. ఇంకా పతనమవుతూనే ఉన్నాయి. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ కేవలం మూడురోజుల్లో తన నికర సంపదలో దాదాపు 500 కోట్ల డాలర్ల మేర నష్టపోయినట్లు తాజా సమాచారం. బ్రిటన్‌తో పాటు ఐరోపా సమాఖ్య దేశాల రాజకీయవేత్తలు.. ఈ డేటా లీక్ పై జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా తమ దేశాలకు వచ్చి వివరణలు ఇవ్వాలని, విచారణను ఎదుర్కొనాలని డిమాండ్ చేస్తున్నారు.

అసలేం జరిగింది?

డాక్టర్ అలెగ్జాండర్ కోగన్.. కేంబ్రిడ్జ్‌లో సైకాలజీలో ప్రొఫెసర్.. మనుషుల మనస్తత్వం ఎలా మారుతోంది, ముఖ్యంగా ఈ ఆధునిక యుగంలో వారి ప్రవర్తనలో వస్తున్న మార్పులేంటి అనే అంశంపై 'ది సీజ్ యువర్ డిజిటల్ లైఫ్' అనే యాప్ రూపొందించాడు. దాన్ని ఫేస్‌బుక్‌కు అనుసంధానం చేశారు. వ్యక్తిగత డేటాను పొందడానికి ఫేస్‌బుక్ రూల్స్ ఒప్పుకోవు. అయితే తన టార్గెట్ అంతా మనిషి సైకాలజీని డిజిటల్ కోణంలో నుంచి చూడడమేని ఆయన నమ్మబలికాడు. వేల మంది ప్రజలతో ఫేస్‌బుక్ మాధ్యమం ద్వారా ఇంటరాక్ట్ అవుతూ వారి డేటా సేకరించాడు. ఇక క్రిస్టొఫర్ వైలీ.. ఈయన డేటా అనలిటిక్స్‌లో అఖండుడు. ఒకప్పుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రచార సహాయకుడిగా తరువాత ప్రభుత్వంలో సలహాదారుగా పనిచేసిన స్టీవ్ బానన్‌కు సన్నిహితుడు. సామాజిక మాధ్యమాల్ని విరివిగా వాడుకొని, వాటి ద్వారా ఓటర్లకు చేరువ కావొచ్చని, పెద్ద పెద్ద నెట్‌వర్కింగ్ సైట్లకు డబ్బు ఎరవేసి డేటాను తీసుకోవచ్చని వైలీ ఓ ప్రతిపాదన చేశాడు. బానన్ దానిపై ఆసక్తి చూపడంతో.. కేంబ్రిడ్జ్ అనలిటికా అనే సంస్థను స్థాపించి దాని ద్వారా ఆపరేషన్ కొనసాగించాలని భావించాడు. 'అయితే అందుకు నా మనస్సాక్షి ఒప్పుకోలేదు.. మనస్ఫూర్తిగా ఆ పని చేయలేకపోయాను' అని ఆ తరువాత ఆయన గార్డియన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. కానీ డేటా అనలిటిక్స్ సంస్థలోని మిగిలిన వారు మాత్రం అలెగ్జాండర్ కోగన్‌ను సంప్రదించి డేటా సేకరించి ట్రంప్ ప్రచార సమయంలో వాడుకున్నారు. విశేషమేమంటే ఈ డేటా లీక్ గురించి మొదట బయటపెట్టినది వైలీయే. ఆయనిచ్చిన సమాచారం ఆధారంగానే మొత్తం డొంకంతా కదిలింది.



ఫేస్‌బుక్ ఏమంటోంది?

అటు కోగన్, ఇటు వైలీల కార్యకలాపాలను ఫేస్‌బుక్ గమనించినా.. చర్య తీసుకోకుండా ఓ అడ్వయిజరీని పంపి 'చట్టవిరుద్ధంగా డేటా ను తీసుకోవడం నేరం' అని చెప్పి ఊరుకుంది. స్కాం బయటపడ్డాక.. కోగన్ రూపొందించిన యాప్‌ను తొలగించింది.. వైలీ అకౌంట్లను స్తంభింపజేసింది. ఇది కుంభకోణం కాదు.. కేవలం డేటా బ్రీచ్ (ఉల్లంఘన) మాత్రమే.. ఇందులో మాకు ప్రత్యక్ష సంబంధం లేదన్నది ఫేస్‌బుక్ వాదన.

ట్రంప్‌కు కొత్త తలనొప్పి



ఇప్పటికే అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటూ చిక్కుల్లో ఉన్న ట్రంప్‌కు ఈ వ్యవహారం కొత్త తలనొప్పిగా మారింది. ఆయనకు సహకరించినట్టుగా భావిస్తున్న డేటా అనలిటిక్ సంస్థే బ్రెగ్జిట్ నిర్ణయం సమయంలోనూ సాయపడినట్లు ఆరోపణలు రావడం గమనార్హం. మెజారిటీ బ్రిటిషర్లు 'బ్రెగ్జిట్'ను కోరుకుంటున్నట్లు ఆనాడు సామాజిక మాధ్యమాల్లో వెలువడ్డ సర్వేలన్నీ సృష్టించినవేనని, డేటా అనలిటిక్స్ సంస్థే దానికి పాల్పడిందని ఆరోపణల సారాంశం.

బ్లడ్ సుగర్ ఎంతుండాలి?

టైప్-2 డయాబెటిస్ బాధితులకు హెచ్‌బీఎ1సీ 7-8% మధ్య ఉండొచ్చు

అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ సిఫారసు

ప్రస్తుత ప్రమాణాల ప్రకారం 6.5-7 శాతమే లక్ష్యం

తాజా సిఫారసులతో విభేదిస్తున్న భారత వైద్యులు



న్యూఢిల్లీ, మార్చి 20: హెచ్‌బీఏ1సీ (హిమోగ్లోబిన్ ఏ 1సీ).. గడచిన 3 నెలల కాలంలో సగటు చక్కెర స్థాయిలను (బ్లడ్‌షుగర్ లెవెల్స్) తెలుసుకోవడానికి చేసే రక్తపరీక్ష. హెచ్‌బీఏ1సీ 6.5% అంతకన్నా ఎక్కువ ఉంటే మధుమేహం ఉన్నట్టుగా పరిగణించి చికిత్స ప్రారంభిస్తారు. ఇప్పటికే మధుమేహం ఉన్నవారికి ఈ స్థాయిలను 6.5% నుంచి 7% మధ్యలో ఉంచడమే లక్ష్యంగా వైద్యులు చికిత్స అందిస్తుంటారు. ఈ లక్ష్యాన్ని 7-7.5 శాతంగా కూడా పెట్టుకోవచ్చని కొందరు పాశ్చాత్యవైద్యులు వాదిస్తున్నారు. అయితే, గత 30 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా వైద్యులు 6.5-7 శాతాన్నే లక్ష్యంగా పెట్టుకుని వైద్య సేవలు అందిస్తున్నారు. తాజాగా.. ఆ సగటును 7 నుంచి 8కి సవరించాలని అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ 'యానల్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్స్' అనే జర్నల్‌లో రాసిన వ్యాసంలో సిఫారసు చేశారు. కానీ ఈ సిఫారసుతో భారతీయ వైద్యులు ఏకీభవించట్లేదు. హెచ్‌బీఏ1సీ 7 నుంచి 8 శాతం వరకు ఉంటే మధుమేహ బాధితుల ఆరోగ్యపరంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, చికిత్స విధానాల్లో సైతం గందరగోళానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ సిఫారసులను పట్టించుకోవాల్సిన పని లేదని.. కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని, మనదేశంలో ప్రస్తుతం ఉన్న ప్రమాణాల మేరకే చికిత్స చేయవచ్చని మరికొందరు వైద్యులు స్పష్టం చేస్తున్నారు. భారతదేశంలో మధుమేహ చికిత్సకు సంబంధించి ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్), ఆర్ఎస్ఎస్‌డీఐ (రీసెర్చ్ సొసైటీ ఫర్ ద స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా), ఏపీఐ (అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా) ప్రమాణాలను పాటించాలని వారు సూచిస్తున్నారు.

ముస్లింలు, ఎస్టీల రిజర్వేషన్లు పెంచాల్సిందే

» గట్టి పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం

» కేంద్రానికి తిరిగి ఫైలు పంపనున్న సర్కారు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ముస్లింలు, ఎస్టీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాల్సిందేనని, దీనిపై కేంద్రాన్ని డిమాండ్ చేసి సాధించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపిన ఫైలును మళ్లీ కేంద్రానికి పంపించేందుకు కసరత్తు పూర్తిచేసింది. రిజర్వేషన్ల పెంపు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని, సామాజిక న్యాయం జరగాలంటే వివిధ రాష్ట్రాల సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించుకొనే అవకాశం ఉండాలని టీఆర్ఎస్ ఇప్పటికే పార్లమెంటులో డిమాండ్ చేస్తోంది. 'వన్ కంట్రీ.. వన్ లా' నినాదాన్ని బలంగా వినిపిస్తోంది. తమిళనాడుకు ఒక రకంగా, మహారాష్ట్రకు మరో రకంగా, తెలంగాణకు ఇంకో రకంగా న్యాయ వ్యవస్థ ఉండడమేమిటని, రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి తేవటం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వాదిస్తోంది. కాగా సామాజిక రిజర్వేషన్లను పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఇటీవల తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే. సామాజిక రిజర్వేషన్ల కోటా 50 శాతానికి మించి ఉండటం, అందుకు సుప్రీంకోర్టు (జస్టిస్ ఇంద్రసహానీ) తీర్పును ఉదహరిస్తూ.. ఫైలును వెనక్కి పంపించింది. అయితే 50 శాతం కంటే మించి పెంచటం సాధ్యం కాదని, అసాధారణ పరిస్థితులుంటే పెంపుదల అంశాన్ని పరిశీలించవచ్చని అదే తీర్పులో సుప్రీంకోర్టు చెప్పింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లను పెంచాల్సిన అసాధారణ పరిస్థితులేంటి? పెంచాల్సిన ఆవశ్యకత ఏంటి? అనే అంశాలపై మరింత సమాచారం కావాలని కేంద్రం కోరింది. దీంతో రిజర్వేషన్లను పెంచాల్సిన ఆవశ్యకతను (జస్టిఫికేషన్) వివరిస్తూ బీసీ సంక్షేమశాఖ నివేదికను సిద్ధం చేసింది. ఎస్టీలకు 10 శాతం, ముస్లిం మైనారిటీలకు 12 శాతం పెంచాలని ప్రతిపాదించింది. జస్టిస్ చెల్లప్ప కమిటీ అధ్యయన నివేదిక ఆధారంగా ఎస్టీలకు, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు పెంచి ఇవ్వాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో ముస్లిం జనాభా వారి ఆర్థిక, సామాజిక, విద్యాపరంగా వెనకబాటు తనం అంశాల ఆధారంగా రిజర్వేషన్ల పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వివరాలను కేంద్రానికి పంపించనుంది. కాగా ఎస్టీలు, ముస్లిం మైనారిటీల రిజర్వేషన్ల పెంచాలంటూ గతంలో అసెంబ్లీ తీర్మానం చేశారు. రెండు అంశాలను ఒకే ఫైలులో పంపించారు. తాజాగా ఈ రెండు వర్గాల రిజర్వేషన్లకు సంబంధించి వేర్వేరుగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గతంలో అసెంబ్లీ సెక్రటరీ ద్వారా ప్రతిపాదనలు వెళ్లాయని.. మళ్లీ అసెంబ్లీ సెక్రటరీ ద్వారానే పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే కేంద్రానికి ఫైళ్లు వెళ్లనున్నాయి.

● ఐపీఎం సర్వీస్ రూల్స్‌లో మార్పులు

తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) విభాగం సర్వీసు నిబంధనల్లో మార్పులు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎంలో ఇప్పటి వరకు ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హోదాను ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, డైరెక్టర్‌ను 'కమిషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్'గా పరిగణించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

● ఏప్రిల్‌లో 'స్మార్ట్‌సిటీ హాకథాన్' ఫైనల్

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ స్మార్ట్‌సిటీ హాకథాన్-2018' ఫైనల్ పోటీలు ఏప్రిల్ మొదటి వారంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఐటీ శాఖ అధికారులు మంగళవారం తెలిపారు. స్మార్ట్ నగరాలు, పట్టణాలు ఎదుర్కొంటున్న సమస్యలకు వినూత్న పరిష్కారాలు సూచించిన విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేయనున్నట్లు వారు వివరించారు.

● ఏపీకి 16.. తెలంగాణకు 17 టీఎంసీలు: బోర్డు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీటి వినియోగంపై ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో ఉన్న నీటిని ఇరు రాష్ట్రాలకు పంపిణీ చేయాలని కృష్ణా బోర్డు నిర్ణయించింది. శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లలో 33 టీఎంసీల వరకు అందుబాటులో ఉంటాయని తేల్చింది. ఇందులో ఏపీకి 16 టీఎంసీలు, తెలంగాణకు 17 టీఎంసీలు కేటాయిస్తూ నిర్ణయించింది.

● ఆరుగురు సీసీఐ అధికారులపై కేసు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : మద్దతు ధర కన్నా ఎక్కువకు పత్తిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి రూ. 1.68 కోట్ల కుచ్చుటోపీ పెట్టిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కి చెందిన ఆరుగురు పత్తి కొనుగోలు అధికారులపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మంగళవారం మూడు వేర్వేరు కేసులు నమోదు చేసింది. వీరంతా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోచేరా, నేరడిగూడ, అసిఫాబాద్, జైనూర్, నార్నూర్, చెన్నూరు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్నారు. కొనుగోళ్లలో అవినీతికి పాల్పడడంతో పత్తికొనుగోలు అధికారులైన సీకే భాటీ, రూజ్వెల్ట్ భగవాన్, సుమిత్ సుభాష్‌రావ్ దేశ్‌ముఖ్, మహేశ్ రమేశ్‌రావు, బయాస్ రూపేశ్ సింగ్, కేవీ కృష్ణారెడ్డిలపై మూడు వేర్వేరు కేసులు నమోదు చేసింది.

● 'రాజ్యసభ' మాక్ పోలింగ్

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి) : రాజ్యసభ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనే ఎమ్మెల్యేలకు ఓటేసే విధానంపై అవగాహన కల్పించేందుకు టీఆర్ఎస్ పార్టీ మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించింది. టీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో జరిగిన మాక్ పోలింగ్‌కు సీఎం కేసీఆర్ మినహా మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. బుధ, గురు వారాల్లో కూడా ఈ మాక్ పోలింగ్ కొనసాగనుంది.

● గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీకరణ వద్దు: ఉద్యోగులు

న్యూఢిల్లీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. మంగళవారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న ఉద్యోగులు తమ డిమాండ్లపై గళం విప్పారు. టీఆర్ఎస్ ఎంపీలు వినోద్‌కుమార్, బూరనర్సయ్యగౌడ్, కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి వీరికి మద్దతు తెలిపారు.

● మా ఆదేశాలంటే నిర్లక్ష్యమా?: హైకోర్టు

హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణలో నిర్లక్ష్యం వహించారని మంచిర్యాల కలెక్టర్ కర్ణన్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలంటే అంత నిర్లక్ష్యమా? అని ప్రశ్నించిన న్యాయమూర్తులు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వానికి చెందిన 2 వేల ఎకరాలను కొందరు ఆక్రమించుకొని నకిలీ పట్టాదార్ పాస్ బుక్కులు సృష్టించి రుణాలు పొందిన ఘటనపై గతంలో పిల్ దాఖలైంది. విచారణ చేపట్టిన కోర్టు సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. మంగళవారం పిల్ మరోసారి విచారణకు రాగా.. ఘటనపై నివేదిక సమర్పించకపోగా మరింత గడువుకావాలని కూడా కోరలేదు. దీంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

● ఇది.. అందమైన అబద్ధాల బడ్జెట్: లక్ష్మణ్

హైదరాబాద్, మార్చి20 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ రోడ్లపై ఒక గుంత చూపిస్తే వెయ్యి రూపాయలు ఇస్తామని గతంలో మంత్రి ప్రకటించారని, ప్రస్తుతం రోడ్లపై ఉన్న గుంతలకు ఆ లెక్కన చెల్లిస్తే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సరిపోదని బీజేపీ ఎమ్మెల్యే లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. సభలో మంగళవారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టింది అందమైన అబద్ధాల బడ్జెట్ అని అభివర్ణించారు. "పాతబస్తీని ఇస్తాంబుల్‌గా మారుస్తామని.. ఇంత వరకు మెట్రోరైలు వేయలేకపోయారు. హుస్సేన్‌సాగర్‌ను కొబ్బరి నీళ్లతో నింపుతామని.. ప్రక్షాళనను విస్మరించారన్నారు. ప్రభుత్వ శాఖల్లో 90 శాతం మేర ఖాళీలు ఉన్నాయని, ఉద్యోగాల భర్తీని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

హైదరాబాద్‌కు 2 శాతం నిధులా!: కిషన్‌రెడ్డి

రాష్ట్ర ఆదాయంలో 70 శాతం హైదరాబాద్ నుంచే వస్తుంటే.. బడ్జెట్‌లో ప్రభుత్వం కేవలం 2 శాతం నిధులే కేటాయించిందని బీజేఎల్పీ నేత కిషన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో 30 శాతం ఉన్న భాగ్యనగరానికి ఆ నిధులు ఎలా సరిపోతాయో? విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారో? ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం శాసన సభ వాయిదా అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయని... అభివృద్ధి పనులు మాత్రం ప్రగతి భవన్ దాటడం లేదని ఎద్దేవా చేశారు.

సినిమావాళ్లకేమైంది?

» ఏపీకి అన్యాయం జరుగుతుంటే పట్టదా?

» ఉద్యమించకపోతే ప్రజలు వెలేస్తారు

» తమిళ పరిశ్రమను చూసి బుద్ధి తెచ్చుకోండి: ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



అమరావతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు. ప్రజా సంఘాలు, సంస్థలు తీవ్రంగా ఆందోళన చేస్తున్నా, ఆంధ్ర ప్రజల తరుపున సినీ పరిశ్రమకు చెందిన సినిమా హీరోలు, కళాకారులు ఎందుకు పోరాటం చేయటంలేదని టీడీపీ ఎమ్మెల్సీ యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తమిళనాడులో జల్లికట్టు ఉద్యమం జరిగితే తమిళ హీరోలు, కళాకారులు, అగ్ర నటులు ఉద్యమానికి నాయకత్వం వహించి, ముందుండి నడిపించారన్నారు. వారిని చూసైనా తెలుగు సినీపరిశ్రమ రాష్ట్రం కోసం పోరాటం చేయాలన్నారు. రాష్ట్రం విషయంలో తెలుగు సినీ పరిశ్రమకు, తెలుగు కళాకారులకు ఏమైందని, ఏ మాయ రోగం దాపురించిందని ఎమ్మెల్సీ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. తెలుగు సినీ హీరోలకు, కళాకారులకు పోరాడే చేవ చచ్చిపోయిందా? లేక తెలుగు ప్రజలు కురిపించే బాక్సాఫీస్ కలెక్షన్ల మత్తులో మునిగిపోయారా? మునిగిపోతే, ఆ మత్తులో నుంచి బయటికి రారా? అని నిలదీశారు. తెలంగాణలో ఉండి, బానిస బతుకులు బతుకుతూ, ఆంధ్రోళ్లకు మద్దతు పలికితే హైదరాబాద్ నుంచి తన్ని తరిమేస్తారని, ఆస్తులు లాక్కుంటారని భయం ఉందనుకోవచ్చా? అంటూ ప్రశ్నించారు. ఆ రాష్ట్ర సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీ కవితలు కూడా మనకు మద్దతు పలికారని, ఇంక భయమెందుకని ఆయన ప్రశ్నించారు. ఎవరికైనా అవార్డులు రాకపోతే సామాజిక మాధ్యమాల్లో లొల్లి పెట్టేస్తారని మండిపడ్డారు. ఏపీకి నిధులు రావటం లేదంటే ఏసీ గదులను వదలరేం? అంటూ దుయ్యబట్టారు. తమిళనాడులోని నటీనటుల్ని చూసైనా మీరు బుద్ధి తెచ్చుకోండని హితవు పలికారు. ఏజ్‌బార్ నటులని, హాలీవుడ్ నటులుకాదని ఎద్దేవా చేశారు. తనకు ఇంకా కఠినంగా మాట్లాడాలని ఉందని, కానీ సంస్కారం అడ్డువస్తోందన్నారు. ఇప్పటికైనా గళం విప్పాలని.., ఆంధ్ర ప్రజల తరుపున సినీపరిశ్రమ మాట్లాడాలని కోరారు. ఇప్పటికైనా మాట్లాడకపోతే ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల సినీ పరిశ్రమను, కళాకారులను వెలివేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఏపీలోని 13 జిల్లాల్లో పుట్టిన సినీ ప్రముఖులు తమ ఆస్తులు రాసివ్వాల్సిన అవసరం లేదని, రాష్ట్రానికి తరలివస్తే చాలని అన్నారు. సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత మరిచిపోతే ఆంధ్ర ప్రజలు తెలుగు సినీపరిశ్రమను సహించరని హెచ్చరించారు.

ఏపీపై ఎందుకీ పగ?

ప్రత్యేక హోదా ఎందుకివ్వరు?.. అవిశ్వాసంపై అన్ని పార్టీలతో మాట్లాడతా

» వైసీపీ, జనసేనలు బీజేపీ కోవర్టులు

» టీడీపీ లేకుండా మోదీ ఎలా వచ్చారు?

» పవన్ కల్యాణ్ నోట పచ్చి అబద్ధాలు

» ఏపీ అసెంబ్లీ లో చంద్రబాబు ధ్వజం

అమరావతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): "విభజన వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు అన్ని విధాలా సహకరిస్తామన్నారు. కానీ, ఇప్పుడు నవ్యాంధ్రపై ఎందుకీ పగ?" అని బీజేపీని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మంగళవారం పార్టీ ఎంపీలు, నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ తర్వాత అసెంబ్లీలోనూ ఇదే అంశంపై ప్రసంగించారు. బీజేపీ, వైసీపీ, జనసేనలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. "పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని విభజన సమయంలో చెప్పింది బీజేపీనే కదా! మరి ఇప్పుడెందుకు ఇవ్వరు? నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఆగస్టు సంక్షోభం.. తర్వాత విభజన సంక్షోభం.. ఇప్పుడీ సంక్షోభాన్ని చూస్తున్నాం. విభజనతో నష్టపోయిన ఏపీని ఇంకా కష్టాల్లోకి నెట్టడం సరికాదు" అని అన్నారు. సున్నితమైన విషయాలపై ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే ఏపీకి నష్టం జరుగుతుందన్నారు. వైసీపీ, జనసేన పార్టీలు బీజేపీకి కోవర్టులుగా పని చేస్తున్నాయని, టీడీపీని దెబ్బతీయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. "ప్రజలు నాపై సంతోషంగా లేరట. మోదీపట్ల సంతోషంగా ఉన్నారని జగన్ చెప్తున్నారు. ఇక పవన్ కల్యాణ్ పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. నిన్న లోకేశ్‌కు-శేఖర్‌రెడ్డికి సంబంధం పెట్టారు. ఇప్పుడు పోలవరానికి పునరావాసం కింద కేంద్రం సహాయం చేస్తామని చెప్పిందని.. కానీ ఏపీ ప్రభుత్వమే ఆ పని చేస్తామని ముందుకొచ్చినట్లు చెప్పారు. ఇది పచ్చి అబద్ధం" అని చంద్రబాబు చెప్పారు. బీజేపీ, వైసీపీ, జనసేన పార్టీల స్క్రిప్ట్ ఒక్కటేనన్నారు. వైసీపీ, జనసేనలు తనపై విమర్శలు తప్ప.. మోదీపై ఈగను కూడా వాలనివ్వడం లేదని ఆరోపించారు. 'అసలు టీడీపీ లేకుండా మోదీ ఎక్కడి నుంచి వచ్చారు? కాంగ్రెసేతర భావజాలాన్ని టీడీపీ పెంచడం వల్లే మోదీకి చాన్స్ వచ్చింది' అని చెప్పారు. అవిశ్వాసంపై అన్ని పార్టీల నేతలతో మాట్లాడతానని, ఏపీకి సహకరించాలని అడుగుతానని ఎంపీలకు చెప్పారు. కుట్రలను ఎదుర్కోవడం తెలుగువారికి కొత్తకాదని, ఈ విషయంలో రాటుదేలిపోయారని అన్నారు.



తిరుపతిలో చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న టీటీడీ ఈవో ఏకే సింఘాల్


పవన్ వ్యాఖ్యలపై లోకేశ్ మండిపాటు

ఎవరికి వారు నోటికొచ్చినట్లు బురద చల్లిపోతే తుడుచుకోవడమే నా పనా?... అని ఏపీ మంత్రి లోకేశ్ ప్రశ్నించారు. ఆరోపణలు చేసేవారు వాటికి ఆధారాలు చూపాలన్నారు. మంగళవారం అసెంబ్లీ లాబీల్లో లోకేశ్ విలేకరులతో మాట్లాడారు. ఆయనపై ఇటీవల పవన్ చేసిన ఆరోపణలను ప్రస్తావించగా.. ఆయన దగ్గర తన ఫోన్ నెంబరు ఉందని, ఎవరైనా ఏమైనా అంటే తనను నేరుగా అడిగి వివరాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేయడమేంటని ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తారా..? అన్న ప్రశ్నకు దానిపై పార్టీ నిర్ణయం తీసుకొంటుందన్నారు.

మాటా.. మడతా!

» పవన్ వ్యాఖ్యలపై విస్మయం

» వక్రీకరణ వద్దని జనసేన అధిపతి విన్నపం



అమరావతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): 'ప్రత్యేక హోదా ఇవ్వలేం. కానీ, దానికి సమానమైన ప్రయోజనాలను ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అందిస్తాం'... ఇది 2016 సెప్టెంబరులో అరుణ్ జైట్లీ చెప్పిన మాట! పేరు ఏదైనప్పటికీ, అవే ప్రయోజనాలు కల్పిస్తామన్నందుకే అప్పట్లో ఏపీ ప్రభుత్వం ఇందుకు అంగీకరించింది. ప్యాకేజీ కింద కూడా నిధులు ఇవ్వనందుకే ఇప్పుడు కేంద్రంతో పోరు మొదలుపెట్టింది. అయితే... ప్యాకేజీని పాచిపోయిన లడ్డూలతో పోల్చిన జనసేన అధిపతి పవన్ కల్యాణ్ కూడా ఇప్పుడు 'పేరు ఏదైనప్పటికీ, నిధులు ఇవ్వడమే ముఖ్యం' అని పేర్కొనడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. 'హోదాకు మేం కట్టుబడి ఉన్నాం! ఆ విలేకరి తప్పుగా అర్థం చేసుకున్నారు' అని జనసేన వివరణ ఇచ్చినప్పటికీ... సీఎన్ఎన్ న్యూస్ 18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ 'పేరు ఏదైనప్పటికీ, నిధులు ఇవ్వడమే ముఖ్యం' అని నొక్కిమరీ చెప్పారు. 'ప్రత్యేక హోదా ఉండబోదని, ప్యాకేజీయే ఇస్తామని మోదీ సర్కారు అంటోంది. బీజేపీ వైఖరి ఇదే అయితే...' అని ఆ విలేకరి చెబుతుండగానే పవన్ కల్పించుకున్నారు. "మీరు ఏ పేరైనా పెట్టండి. నిధుల అవసరం ఉంది. పారిశ్రామిక రాయితీల అవసరం ఉంది' అని చెప్పారు. ఇక, పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డ పవన్ కల్యాణ్... తాజాగా మరో జాతీయ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మోదీ అంటే నాకు వ్యక్తిగతంగా ఇష్టం' అని తెలిపారు. అయితే, ప్రస్తుతం బీజేపీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. మొత్తానికి పవన్ కల్యాణ్ ఏపీలో ఒకలాగా, జాతీయ చానళ్లతో ఒకలాగా మాట్లాడుతుండటంపై విస్మయం వ్యక్తమవుతోంది. రాజకీయ వర్గాల్లోనూ ఇది చర్చనీయాంశంగా మారింది. కాగా, ప్రత్యేక హోదా సాధనకు సంబంధించి కీలకంగా, సున్నితంగా ఉన్న ఈ సమయంలో అభిప్రాయాలను ఎవరూ వక్రీకరించవద్దని మనవి చేస్తున్నాను" అని పవన్ కోరారు.

అమరావతి చదువు.. అమెరికా అవకాశాలు

» మిషిగాన్ వర్సిటీతో 'విట్' ఒప్పందం

అమరావతి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): విట్-ఏపీ అమరావతి ప్రాంగణంలో 2018-19 విద్యా సంవత్సరంలో మూడేళ్ల బీబీఏ డిగ్రీ, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో ఏడాది డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టనుంది. ఈమేరకు యూనివర్సిటీ ఆఫ్ మిషిగాన్-డియర్‌బార్న్ (యుఎం-డి)తో లెటర్ ఆఫ్ ఇండెంట్ ద్వారా ఒక అవగాహనకు వచ్చింది. సీఎం కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహనతో అమరావతి విట్ వర్సిటీ ప్రాంగణంలో బీబీఏ చేసే విద్యార్థులు అమెరికా వెళ్లి చదువుకునే వీలు ఏర్పడింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలతో, పరిశోధనా సంస్థల సహకారంతో విట్ అమరావతి విశ్వవిద్యాలయ ప్రాంగణ విద్యార్థులకు విదేశీ చదువునకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఇక్కడ చదివి ఉజ్వల భవిష్యత్తు కోసం అమెరికాలో కొంతకాలం చదివే వీలు కల్పించిన విట్ యాజమాన్యాన్ని సీఎం అభినందించారు. ఇక్కడ డిగ్రీ లేదా పీజీ చేసిన విద్యార్థులకు దేశ విదేశాల్లో ఎక్కడైనా ఉద్యోగాలు లభిస్తాయని విట్ వైస్ చాన్సెలర్ డాక్టర్ విశ్వనాథన్ తెలిపారు. విట్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శేఖర్ విశ్వనాథన్ మాట్లాడుతూ ప్లస్-2 లేదా ఇంటర్మీడియెట్ చదివిన విద్యార్థులు కూడా బీబీఏ చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దిగిరాకపోతే రాజీనామాలే

» ఏపీకి ఘోర అన్యాయం చేస్తున్నారు

» వైసీపీ ఎంపీల ఆగ్రహం

న్యూఢిల్లీ, మార్చి 20(ఆంధ్రజ్యోతి): ఏపీకి ప్రత్యేక హోదా సాధించే వరకు తమ పోరాటం ఆపేదిలేదని, కొనసాగిస్తూనే ఉంటామని వైసీపీ ఎంపీలు స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటామన్నారు. మరోసారి అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చామని, చర్చకు అన్ని పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే గతంలో చెప్పిన విధంగా సమావేశాల చివరి రోజో లేదా ఏప్రిల్ 6నో రాజీనామాలు చేసి ప్రజల్లోకి వెళ్తామన్నారు. కాగా, ప్రత్యేక హోదాను హేళన చేస్తూ టీడీపీ మాటలు మార్చుతోందని వైసీపీ ఎంపీ వరప్రసాద్ ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఘోర అన్యాయం చేస్తోందని ఎంపీ రాజమోహన్‌రెడ్డి విమర్శించారు. ఇంతకాలం టీడీపీ.. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉండి రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రత్యేక హోదా ఏపీ ప్రజల హక్కని, దాన్ని ఎప్పటికైనా సాధించుకుంటామని అన్నారు.



పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో టీడీపీ ఎంపీల నిరసన ప్రదర్శన

మూడో రోజూ నిరాశే

» అవిశ్వాసంపై లోక్‌సభలో కొనసాగిన డ్రామా

» టీడీపీకి పెరిగిన విపక్షాల మద్దతు

» వెల్‌లోనే అన్నాడీఎంకే, టీఆర్ఎస్

» రాజ్యసభలోనూ గందరగోళమే

న్యూఢిల్లీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో వరసగా మూడోరోజూ నిరాశే మిగిలింది! 'మేం అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలుపుతున్నాం. కావాలంటే సభ్యులను లెక్కపెట్టుకోండి' అంటూ టీడీపీ ఎంపీలు అరుస్తూ చెప్పినా స్పీకర్ సుమిత్రా మహాజన్ తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే సభను వాయిదా వేశారు. అవిశ్వాసానికి మద్దతుగా కావాల్సిన సంఖ్యకంటే రెట్టింపు ఉన్నా స్పీకర్ సభ ఆర్డర్‌లో లేదంటూ తోసిపుచ్చారు. రెండో విడత బడ్జెట్ సమావేశాలు 12వ రోజైన మంగళవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. టీడీపీ, వైసీపీ సభ్యులు మాత్రం వారి స్థానాల్లో ఉండే నినాదాలిచ్చారు. సభ ప్రారంభమైన రెండో నిమిషంలోనే మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తర్వాత కూడా టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్‌లోకి వచ్చారు. సభ్యులు, కమిటీలు పత్రాలను సమర్పించాలని స్పీకర్ ప్రకటించారు. అది పూర్తయిన వెంటనే ఇరాక్‌లో మరణించిన 39 మంది భారతీయుల గురించి సుష్మాస్వరాజ్ మాట్లాడతారని తెలిపారు. దానికి ముందే కాంగ్రెస్ ఎంపీ జ్యోతిరాదిత్య సింధియా విపక్ష పార్టీల ఫ్లోర్‌లీడర్ల దగ్గరకు వెళ్లి సుష్మ ప్రసంగాన్ని అడ్డుకోవాలని కోరారు. దాంతో కొన్ని పార్టీల ఎంపీలు సుష్మ ప్రసంగానికి అడ్డుపడగా స్పీకర్ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం స్పీకర్ సుమిత్రా మహాజన్ మాట్లాడుతూ.. 'కేంద్ర మంత్రి మండలిపై తమకు విశ్వాసం లేదని ఎంపీలు తోట నర్సింహం, వైవీ సుబ్బారెడ్డి నుంచి నోటీసులు అందాయి. హౌస్ ఆర్డర్‌లో ఉంటే దీనికి మద్దతుగా నిలబడే 50 మందిని నేను లెక్కించగలను. అప్పుడే తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోవాలా వద్దా అనేది నిర్ణయించగలను' అంటూ రూలింగ్ ఇచ్చారు. అదే సమయంలో కాంగ్రెస్, తృణమూల్, ఎస్పీ, ఆర్జేడీ, ఆప్, ఎంఐఎం, ఆర్జేడీ, ఎన్సీపీ, జేడీఎస్, బీజేడీ, వామపక్షాల ఎంపీలు లేచి నిలబడ్డారు. ఎవరు మద్దతిస్తున్నారో తనకు అర్థం కావడం లేదంటూ సభను వాయిదా వేశారు. బుధవారం కూడా అవిశ్వాస తీర్మానానికి టీడీపీ, వైసీపీ నోటీసులిచ్చాయి.

పెద్దల సభలోనూ..

టీడీపీ ఎంపీలు రాజ్యసభలో మంగళవారం కూడా నిరసనలను కొనసాగించారు. సభ ప్రారంభమైన వెంటనే టీడీపీ ఎంపీలు సీఎం రమేశ్, టీజీ వెంకటేశ్, తోట సీతారామ లక్ష్మి, గరికపాటి మోహన్ రావు వెల్‌లోకి వెళ్లారు. కావేరి నది అంశంపై అన్నాడీఎంకే ఎంపీలు కూడా వెల్‌లోకి వచ్చారు. అయితే సభ వాయిదా పడడానికి కొద్దిసేపటి ముందు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్లకార్డు పట్టుకొని వెల్‌లోకి వచ్చి నిల్చున్నారు. ఈ గందరగోళం మధ్యనే ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు గులాం నబీ ఆజాద్ మాట్లాడుతూ.. ఏపీ అంశంతో పాటు బ్యాంకింగ్ కుంభకోణం, కావేరి అంశాలపై చర్చించాలన్నారు. ఎంపీలు తమ స్థానాల్లో కూర్చోవాలని చైర్మన్ కోరినా ఫలితం లేకపోవడంతో సభను బుధవారానికి వాయిదా వేశారు.

వెంకయ్య విందు రద్దు

రాజ్యసభ ఎంపీలకు తెలుగు వంటకాలతో బుధవారం ప్రత్యేక విందు ఇవ్వాలని రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు భావించారు. కానీ, రెండు వారాలుగా ఎగువ సభ సజావుగా సాగకపోవడంపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చూస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుత తరుణంలో విందు ఇవ్వడం సముచితం కాదని భావించిన ఆయన. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

టీడీపీ ఎంపీలతో కలిసి సుబ్బిరామిరెడ్డి నినాదాలు

ఏపీని ఆదుకోవాలంటూ పార్లమెంటు భవనం ప్రధాన ద్వారం వద్ద నిరసనలు తెలుపుతున్న టీడీపీ ఎంపీలతో కలిసి కాంగ్రెస్ ఎంపీ సుబ్బిరామిరెడ్డి నినాదాలు చేశారు. కాగా, టీడీపీ ఎంపీలు తొలుత గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకొని ఆందోళనలు చేశారు. తర్వాత పార్లమెంటు భవనం ప్రధాన ద్వారం దగ్గర నిరసనలు తెలిపారు. మరోవైపు వైసీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బా రెడ్డి, వరప్రసాద్, అవినాశ్ రెడ్డి, మిథున్‌రెడ్డి పార్లమెంటు ప్రధాన ద్వారం ముందు ప్లకార్డులు పట్టుకొని ఆందోళన చేశారు.

పోలవరంపై కేంద్రం కన్ను

» పనులు, నిధుల ఖర్చుపై పీఎంవో ఆరా

» అవకతవకలుంటే చెప్పాలని కేంద్ర జలవనరుల కార్యదర్శికి ఆదేశం

» ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టిస్తారా?



న్యూఢిల్లీ, మార్చి 20(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తయితే ఆ ఘనత మొత్తం ఏపీ సీఎం చంద్రబాబుకే దక్కుతుందని బీజేపీ భావిస్తోందా? జాతీయ హోదా ఇచ్చిన ఆ ప్రాజెక్టుకు 'కొత్త' అడ్డంకులు సృష్టించే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయా? ప్రస్తుతం ఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ కేంద్రంగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరిగిందని.. ప్రత్యేక హోదా, ప్యాకేజీలపై కేంద్రం మొండిచేయి చూపిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటును స్తంభింపజేస్తూ.. కేంద్ర మంత్రులతో రాజీనామా చేయించి.. ఎన్డీఏ నుంచి కూడా వైదొలగి.. ఏకంగా అవిశ్వాస తీర్మానమే ప్రతిపాదించింది. దీంతో టీడీపీని, చంద్రబాబును రాజకీయంగా ఇబ్బందుల పాల్జేసేలా పావులు కదులుతున్నట్లు సమాచారం. అందులో భాగంగా ఢిల్లీ పెద్దలు పోలవరంపైనా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు పనులు సాగుతున్న తీరు, చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల గురించి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) కేంద్ర జలవనరుల శాఖ అధికారుల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. కాంట్రాక్టర్లతో కుదిరిన ఒప్పందాలు, నిధుల వ్యయంపై ఆరా తీయడంతోపాటు... 'ఏవైనా అవకతవకలు ఉంటే చెప్పండి' అని నిర్దేశించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీనిపై కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి ఉపేంద్ర ప్రసాద్ సింగ్‌తో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు తెలిసింది. పోలవరంపై ఏదో రకంగా తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాల్జేయాలన్నదే పీఎంవో ఉద్దేశంగా కనిపిస్తోందని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుపై చొరవ కనబరుస్తున్న కేంద్ర జలవనరులు, రోడ్డు, రవాణా, నౌకాయాన శాఖల మంత్రి నితిన్ గడ్కరీ నుంచి జలవనరుల శాఖను తప్పించాలని ప్రధాని మోదీ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చంద్రబాబుతో, రాష్ట్ర అధికారులతో గడ్కరీ నేరుగా సమావేశాలు జరిపి సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నించారు. పోలవరం వల్ల ముంపునకు గురయ్యే వారి పునరావాసం విషయంలో 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని కేంద్రమే భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇది మోదీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి అసంతృప్తి కలిగించినట్లు వార్తలు వచ్చాయి. గడ్కరీ ఇలాంటి హామీ ఎందుకిచ్చారు? పోలవరం విషయంలో ఆయనకు ఎందుకంత ఆసక్తి? చంద్రబాబుతో ఎందుకు సానుకూలంగా వ్యవహరించారు? మొదలైన అంశాలపై పీఎంవో ఆరా తీసినట్లు సమాచారం. పోలవరం పునరావాస ఖర్చు భరించడం గురించి ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీని ప్రశ్నించినప్పుడు... ఆయన సమాధానం దాటవేసిన సంగతి తెలిసిందే!



చాంపియన్స్ ట్రోఫీ ఫార్మాట్ మార్చేద్దాం!

ఐసీసీ ప్రతిపాదన • వ్యతిరేకించిన బీసీసీఐ

న్యూఢిల్లీ: చాంపియన్స్ ట్రోఫీ ఫార్మాట్‌ను మార్చేందుకు ఐసీసీ చేస్తున్న ప్రయత్నాలపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. 2021లో భారత్‌లోనే జరగబోయే ఈ మెగా టోర్నీ ఇప్పటిదాకా వన్డే ఫార్మాట్‌లోనే నిర్వహించడం జరిగింది. అయితే మరింత ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించడంతో పాటు తమ నష్టాలను అధిగమించాలనే ఆలోచనలో ఐసీసీ ఉంది. అలాగే భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌కు కేంద్రం నుంచి పన్ను మినహాయింపు లభించడం లేదు. అందుకే చాంపియన్స్ ట్రోఫీని ఇతర వేదికలకు తరలించే అవకాశం ఉందని గతంలో ఐసీసీ పేర్కొంది. ఇప్పుడు ఫార్మాట్‌ను కూడా మారుస్తామనడంతో బీసీసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అందుకే ఈ ప్రతిపాదనను వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకుంది. 'చాంపియన్స్ ట్రోఫీ ఫార్మాట్‌ను ఎట్టి పరిస్థితుల్లో మార్చడానికి వీల్లేదు. ఈ ప్రతిపాదన ముందుకు తెస్తే మా నుంచి వ్యతిరేకతే వస్తుంది' అని బోర్డు వర్గాలు తెలిపాయి.

'పద్మ' పురస్కారాలు అందుకున్న శ్రీకాంత్, సోమ్‌దేవ్



న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు కుర్రాడు కిడాంబి శ్రీకాంత్, టెన్నిస్ ఏస్ సోమ్‌దేవ్ దేవ్‌వర్మన్ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం జరిగిన అవార్డుల కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పురస్కారాలు అందజేశారు. వీరితో పాటు పారా అథ్లెట్ మురళీకాంత్ పేట్కర్ కూడా అవార్డును స్వీకరించాడు. ఇక దేశ మూడో అత్యున్నత పురస్కారమైన పద్మభూషణ్‌కు ఎంపికైన టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీ, బిలియర్డ్స్ స్టార్ పంకజ్ ఆడ్వాణీ, పద్మశ్రీకి ఎంపికైన మహిళా వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను వివిధ కారణాల రీత్యా కార్యక్రమానికి గైర్హాజరయ్యారు.



భారత క్రికెట్ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఈసారి ఐపీఎల్‌కు న్యూలుక్‌తో దర్శనమివ్వనున్నాడు. కొత్త హెయిర్‌స్టయిల్ చేయించుకుంటున్న ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు

షమిని రోడ్డు మీద కొట్టాలి..!



హసీన్

న్యూఢిల్లీ: పేసర్ మహ్మద్ షమి భార్య హసీన్ జహా మరోసారి అతడిపై విరుచుకుపడింది. పాక్ మహిళ అలీష్బాతో షమికి అక్రమ సంబంధం ఉందని హసీన్ ఆరోపించిన నేపథ్యంలో అలాంటిదేమీ లేదని, తాను షమికి అభిమానినని అలీష్బా తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై హసీన్ తీవ్ర ఆరోపణలు చేసింది. 'అలీష్బా నా భర్త అభిమాని కాదు. ఆమె అతడి గర్ల్‌ఫ్రెండ్ లేక వ్యభిచారి అయినా అయ్యుండాలి. ఓ వివాహితుడిని అంత రహస్యంగా హోటల్లో కలవాల్సిన అవసరం ఏముంది? ఆమె నా వివాహ జీవితాన్ని నాశనం చేేందుకే వచ్చింది. ఈ విషయాన్ని ఎన్నోసార్లు చెప్పాను. నాకు మీరంతా మద్దతుగా నిలిచి షమిని నడిరోడ్డుపై నిలబెట్టి కొట్టేందుకు సహకరించాలి. అతడికి ఆ శాస్తి జరగాల్సిందే. ఇంకా ఎంతమంది జీవితాలను నాశనం చేస్తాడు?' అని హసీన్ మీడియా సమావేశంలో విరుచుకుపడింది.

షమి దుబాయ్‌కు వెళ్లింది నిజమే..


దక్షిణాఫ్రికా పర్యటన ముగిసిన అనంతరం పేసర్ షమి గత నెల 17,18న దుబాయ్‌లో ఉన్నది నిజమేనని బీసీసీఐ కోల్‌కతా పోలీసులకు సమాచారం ఇచ్చింది. అతడి భార్య చేసిన ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ఈ సమాచారం కోసం ఇంతకుముందే బీసీసీఐకి లేఖ రాశారు.

విండీస్ ఆటగాళ్లకు బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ: వెస్టిండీస్ ఆటగాళ్లకు బంపర్ ఆఫర్ తగిలింది. పాకిస్థాన్‌లో వచ్చే నెల 1 నుంచి 3 వరకు జరిగే టీ20 సిరీస్‌లో ఆడే తమ క్రికెటర్లకు మ్యాచ్‌కు 25 వేల డాలర్ల (భారత కరెన్సీలో రూ.16 లక్షలు)ను ఇవ్వాలని విండీస్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. ఇది రెగ్యులర్‌గా తమ ఆటగాళ్లకు ఇచ్చే మొత్తంకన్నా రెట్టింపు. ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్), వరల్డ్‌కప్ క్వాలిఫయర్ ముగిసిన అనంతరం ఈ మూడు టీ20ల సిరీస్ కరాచీలో జరుగుతుంది. 'తమ దేశంలో ఎక్కువ క్రికెట్ మ్యాచ్‌లు జరగాలని పాకిస్థాన్ భావిస్తోంది. దీంట్లో భాగంగా వచ్చే ఏడాది పీఎస్ఎల్‌లో సగభాగంతో పాటు ప్రస్తుత ఎఫ్‌టీపీలో వీలైనన్ని మ్యాచ్‌లను స్వదేశంలో నిర్వహించాలనుకుంటోంది. ఇప్పుడు ఈ టీ20 సిరీస్ కూడా ఎఫ్‌టీపీలో లేదు. కేవలం పాక్‌కు మద్దతు ఇచ్చేందుకు మేం ఆడబోతున్నాం. మాకు పాక్ బోర్డు నుంచి అందే మొత్తాన్ని మా ఆటగాళ్లకు పంచుతున్నాం' అని విండీస్ బోర్డు సీఈవో జానీ గ్రేవ్ తెలిపారు.

ఒలింపిక్స్‌లో పోటీని తట్టుకోలేం. అక్కడ మనోళ్లు సాధించే ఒకటి రెండు పతకాలకే తెగ సంబరపడిపోతాం. ప్రపంచ స్థాయి పోటీల్లో ఇప్పుడిప్పుడే పతకాల వేట మొదలు పెడుతున్నాం. ఆసియా క్రీడల్లో మెరుపులు మెరిపిస్తున్నా.. అది ఒక ఖండానికే పరిమితమైన పోరు కావడంతో అది అంత కిక్కివ్వడం లేదు..! మరి, భారత అథ్లెట్లు స్వర్ణాలతో సగర్వంగా నిలిచే క్రీడా సంబరం ఏది..? మనోళ్లు పతకాల వేటలో దూసుకెళ్లే వేదిక ఎక్కడ..? గెలుపు గర్వంతో మువ్వన్నెల పతాకం రెపరెపలాడే చోటేది..? వీటన్నింటికీ సమాధానం కామన్వెల్త్ క్రీడలు..! ఒకప్పుడు బ్రిటిష్ వలస పాలన కింద ఉన్న అనేక దేశాల మధ్య జరిగే ఈ క్రీడల్లో భారత్‌ది ఘన చరిత్ర. నాలుగేళ్లకోసారి జరిగే ఈ మెగా క్రీడా పండుగ మరోసారి క్రీడాభిమానుల్ని అలరించేందుకు ముస్తాబవుతోంది. ఆస్ట్రేలియా గోల్డ్‌కోస్ట్ వేదికగా వచ్చే నెల 4న ఆరంభమయ్యే కామన్వెల్త్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది..!

కమాన్.. కామన్వెల్త్!



క్రీడా సంబరానికి కౌంట్‌డౌన్ మొదలు

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

జనాభాలో ప్రపంచంతో పోటీ పడుతున్న మనదేశం.. ప్రపంచస్థాయి క్రీడా పోటీల్లో ఎప్పుడూ వెనకే..! అయితే, కామన్వెల్త్ అంటే మాత్రం మన క్రీడాకారులకు కొత్త ఉత్సాహం వస్తుంది. ఈ క్రీడల్లో పతకాల కోసం ఆవురావురుమంటుంటారు. వచ్చేనెల 4 నుంచి 15 వరకు 12 రోజుల పాటు జరిగే 21వ కామన్వెల్త్ క్రీడల్లో భారత్ భారీ బృందంతో బరిలోకి దిగుతోంది. 15 క్రీడల్లో 215 మంది క్రీడాకారులు పతకాల వేటలో నిలవనున్నారు. ఆసీస్ గడ్డపై జరిగే ఈ క్రీడల్లో ఆరంభ రోజునే మన అథ్లెట్లు భిన్నంగా కనిపించనున్నారు. సాధారణంగా ఆరంభ వేడుకల్లో మన క్రీడాకారిణులు చీరలు ధరించడం ఆనవాయితీ. కానీ, గత సంప్రదాయాన్ని వీడి ఈ సారి పురుషులతో పాటు మహిళలూ బ్లేజర్, ట్రౌజర్లు వేసుకొని మార్చ్‌పాస్ట్ చేయనున్నారు.

2002 నుంచి టాప్-5లో..

కామన్వెల్త్ అనగానే 2010లో ఢిల్లీ ఆతిథ్యం ఇచ్చిన క్రీడలు మనకు గుర్తొస్తాయి. నీచ రాజకీయాలతో ఈ ప్రతిష్ఠాత్మక క్రీడలు దేశంలో అతి పెద్ద ఆర్థిక కుంభకోణానికి దారి తీసినా.. ఆ మకిలి ఆటకు అంటుకోకుండా భారత క్రీడాకారులు అత్యద్భుత ప్రదర్శన చేశారు. ఈ క్రీడల చరిత్రలో అత్యధిక పతకాలతో రికార్డు సృష్టించారు. 38 స్వర్ణాలు సహా 101 మెడల్స్‌తో పట్టికలో రెండో స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. అంతకుముందు మెల్‌బోర్న్‌లో జరిగిన 2006 క్రీడల్లో 50 పతకాలు నెగ్గితే.. స్వదేశంలో వాటిని రెండింతలు చేయడం అబ్బురపరిచింది. అయితే, 2014లో గ్లాస్గోలో జరిగిన గత క్రీడల్లో మాత్రం భారత్ 64 పతకాలతో సరిపెట్టి ఐదో స్థానానికి పడిపోయింది. గత పర్యాయం పోటీల సంఖ్యను తగ్గించడం కూడా ఇందుకు ఒక కారణం. ఢిల్లీ క్రీడల్లో 21 విభాగాలు ఉంటే.. గ్లాస్గోలో వాటిని 17కు పరిమితం చేయడం ప్రభావం చూపింది. అయినా.. మిగతా మేజర్ టోర్నీలతో పోలిస్తే కామన్వెల్త్ క్రీడలు భారత్‌కు బంగారు బాతు అనొచ్చు. ఎందుకంటే ఇప్పటివరకూ పోటీపడ్డ 14 అంచెల్లో భారత్ ఏకంగా 438 పతకాలు నెగ్గిందంటే ఇందులో మన హవా ఎలా నడుస్తుందో చెప్పొచ్చు. అందులో.. 155 స్వర్ణాలు, 155 రజతాలు, 128 కాంస్యాలు ఉన్నాయి. పైగా, 2002 నుంచి గత నాలుగు అంచెల్లో భారత్ 50కి పైగా పతకాలు సాధించి టాప్-5లో నిలవడం విశేషం. అయితే, పాల్గొనే దేశాల సంఖ్య తక్కువ ఉండడం.. చాలా విభాగాల్లో అంత కఠిన పోటీ లేకపోవడం వల్ల కూడా భారత్‌కు పదుల సంఖ్యలో పతకాలు వస్తున్నాయన్న వాదన లేకపోలేదు. అదీ నిజమే. ఎందుకంటే 2014లో 60 పైచిలుకు మెడల్స్ తెచ్చిన మన అథ్లెట్లు.. రెండేళ్ల తర్వాత జరిగిన రియో ఒలింపిక్స్‌లో రెండే పతకాలతో సంతృప్తి పడ్డారు. అయినా పోటీ తక్కువగా ఉంటే ఏంటి.. పతకాలు తెస్తే చాలన్నది అభిమానుల భావన. అందుకే, ఆరు ఖండాల నుంచి 71 దేశాలు పోటీ పడే టోర్నీలో పతకం నెగ్గిన వారిని గుర్తుంచుకుంటున్నారు.

అలా మొదలైంది..



కామన్వెల్త్ క్రీడలకు సుదీర్ఘ చరిత్ర ఉన్నది. రవి అస్తమించని సామ్రాజ్యంగా పేరొందిన బ్రిటిష్ వలస పాలనలో ఉన్న దేశాలను కామన్వెల్త్ దేశాలు అంటారు. ఆట ద్వారా వీటన్నింటిని ఒక్కచోటికి తెచ్చి వాటి మధ్య స్నేహబంధాన్ని పెంచాలనే ఉద్దేశంతో మొదలవైనవే ఈ క్రీడలు. ఆష్లే కూపర్ 1891లో మొదట ఈ ఆలోచన చేశాడు. అయితే, అది కార్యరూపం దాల్చడానికి చాలా కాలం పట్టింది. 1911లో కింగ్ జార్జి-5 పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని లండన్‌లో 'ఫెస్టివల్ ఆఫ్ ఎంపైర్' పేరిట ఇంటర్-ఎంపైర్ చాంపియన్‌షిప్ (అంతర-రాజ్యాల పోటీ) నిర్వహించారు. ఆస్ట్రేలియా, కెనడా, సౌతాఫ్రికా, యూకే... బాక్సింగ్, రెజ్లింగ్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్‌లో పోటీ పడ్డాయి. కానీ, ఈ ఆటల వేడుక ఏడాదికే పరిమితమైంది. ఆ తర్వాత 17 ఏళ్ల వరకూ మళ్లీ పోటీల ఊసెత్తలేదు. అయితే, 1928లో ఆమ్‌స్టర్‌డామ్‌లో ఒలింపిక్స్.. కామన్వెల్త్ క్రీడలకు పరోక్షంగా ఊపిరి పోసింది. నాటి ఒలింపిక్స్‌లో బ్రిటిష్ పాలిత దేశాల అథ్లెట్లు చాలా స్నేహంగా మెలిగారు. దాంతో, కామన్వెల్త్ దేశాల మధ్య ప్రత్యేక క్రీడలు నిర్వహించాలన్న డిమాండ్ పెరిగింది. అలా.. రెండేళ్ల తర్వాత 1930 కెనడాలోని హామిల్టన్‌లో తొట్టతొలి కామన్వెల్త్ క్రీడలు మొదలయ్యాయి. నాడు 'బ్రిటిష్ ఎంపైర్ గేమ్స్' పేరిట నిర్వహించిన ఈవెంట్‌లో 11 దేశాల నుంచి 400 మంది అథ్లెట్లు పోటీ పడ్డారు. 1950 వరకు వీటిని అదే పేరుతో పిలిచారు. 1954 నుంచి 66 వరకు బ్రిటిష్ ఎంపైర్ అండ్ కామన్వెల్త్ గేమ్స్‌గా, 1970, 74లో బ్రిటిష్ కామన్వెల్త్ గేమ్స్‌గా పరిగణించారు. 1978 నుంచి కామన్వెల్త్ గేమ్స్‌గా నామకరణం చేశారు. మొత్తంగా ఈ క్రీడలు ఇప్పటిదాకా 20 సార్లు జరిగాయి.

ధోనీ శిఖరం.. నేనింకా విద్యార్థినే!

నా కెరీర్‌లో అభిషేక్‌ది కీలక పాత్ర



దినేశ్ కార్తీక్

చెన్నై: భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ శిఖరాగ్రంలో ఉన్న క్రికెటర్ అని, అతడి ముందు తానింకా విద్యార్థినేనని దినేశ్ కార్తీక్ స్పష్టం చేశాడు. అతడితో తనని పోల్చడం ఏమాత్రం సరికాదని చెప్పాడు. 'ఓ యూనివర్సిటీలో ధోనీ టాపర్ అయితే నేనింకా స్టూడెంట్‌ను మాత్రమే. నేనెప్పుడూ అతడిని ఆదర్శంగానే తీసుకుంటాను. అందుకే అతడితో నన్ను పోల్చడం కరెక్ట్ కాదు' అని డీకే అన్నాడు. ధోనీకన్నా మూడు నెలల ముందే దినేశ్ కార్తీక్ జట్టులోకి వచ్చినా ఇంకా సుస్థిర స్థానం కోసం పోరాడుతూనే ఉన్నాడు. 'ధోనీ ప్రయాణం పూర్తిగా విభిన్నమైంది. అతడో అద్భుత ఆటగాడు. రిజర్వ్‌గా ఉంటూ తక్కువగా మాట్లాడతాడనే పేరున్నా కూడా యువ ఆటగాళ్లకు తన సలహాలతో మార్గదర్శిగా ఉంటున్నాడు' అని తెలిపాడు. అలాగే గత రెండున్నరేళ్లుగా తన కెరీర్‌లో అభిషేక్ నాయర్ పాత్ర ఎంతో ముఖ్యమైనదిగా తేల్చాడు. మ్యాచ్‌లకు సన్నద్ధమయ్యే విషయంలో అతడు సహాయపడేవాడని, అతడు నది అయితే తాను పడవలాంటి వాడినని చమత్కారంగా డీకే వ్యాఖ్యానించాడు. రాబోయే ఐపీఎల్ వ్యక్తిగతంగా తనకు చాలా కీలకమైనదిగా ఈ కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ చెప్పాడు.


పంజాబ్ వేదికల మార్పు!

న్యూఢిల్లీ: ఈ సీజన్ ఐపీఎల్‌లో కింగ్స్ లెవన్ పంజాబ్ వేదికల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. మరమ్మతులు, విస్తరణ పనుల దృష్ట్యా మే 12 నుంచి 31 వరకు చండీగఢ్ విమానాశ్రయాన్ని మూసివేయనున్నారు. దాంతో మే 4, 6, 12, 14వ తేదీల్లో సొంత మైదానం మొహాలీలో జరగనున్న మ్యాచ్‌లను ఇండోర్‌కు తరలించనున్నారు. పంజాబ్ యాజమాన్యం అభ్యర్థన మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ఏప్రిల్ 8, 15, 19వ తేదీల్లో మొహాలీలో జరిగే మ్యాచ్‌ల్లో ఎలాంటి మార్పూ లేదు. ఏప్రిల్ 8న తమ ఆరంభ మ్యాచ్‌లో ఢిల్లీతో పంజాబ్ తలపడనుంది. ఈ ఏడాది కింగ్స్ లెవన్‌కు సీనియర్ స్పిన్నర్ అశ్విన్ సారథిగా ఎంపికైన సంగతి తెలిసిందే. కాగా, మే 23, 25న ఎలిమినేటర్, క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లను పుణెలో నిర్వహించనున్నారు.

9 మంది బౌలర్లపై ఫిర్యాదు

ముంబై: ప్రారంభ ముంబై టీ20 లీగ్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఏకంగా 9మంది బౌలర్ల బౌలింగ్ యాక్షన్ అనుమానాస్పదంగా ఉన్నట్టు అంపైర్లు ఫిర్యాదు చేశారు. ఇందులో మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ రాజేశ్ పవార్ కూడా ఉన్నాడు. అతడిపై ఫిర్యాదు అందినప్పటి నుంచి లీగ్‌కు దూరంగా ఉన్నాడు. ఆ తొమ్మిది మంది బౌలర్లకు చెందిన జట్లకు ఇప్పటికే విషయాన్ని తెలిపామని, వారిపై విచారణ జరుగుతోందని ముంబై క్రికెట్ సంఘం అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు నార్త్ ముంబై పాంథర్స్ తరపున ఆడిన అక్బర్ షేక్‌పై కూడా ఎంసీఏ చర్యలు తీసుకోనుంది. రాజస్థాన్‌లో జరిగిన టీ20 లీగ్‌లో అతను వసీం ఖాన్ పేరిట ఆడడమే ఇందుకు కారణం. ఎంసీఏలో రిజిష్టర్డ్ అయిన ఆటగాళ్లే ముంబై టీ20 లీగ్‌లో ఆడాల్సి ఉంది.

ఎదురులేని పంకజ్



యాంగాన్(మయన్మార్): భారత స్టార్ క్యూయిస్ట్ పంకజ్ ఆడ్వాణీ ఆసియా బిలియర్డ్స్ చాంపియన్‌షిప్‌లో టైటిల్ దిశగా దూసుకెళుతున్నాడు. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంకజ్ 4-1 ఫ్రేమ్‌ల తేడాతో స్థానిక ఆటగాడు పౌక్ సాను ఓడించాడు. మహిళల విభాగంలో భారత్‌కు చెందిన విద్యా పిళ్లై 2-1తో అక్రమ్ మొహమ్మది (ఇరాన్)పై గెలిచింది.

అమ్మాయిలకు తప్పని ఓటమి

ముంబై: ఇంగ్లండ్ మహిళలతో టీ-20 ప్రాక్టీస్‌లో భారత్-ఎ వరుసగా రెండో ఓటమి చవిచూసింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 6 వికెట్ల తేడాతో భారత్-ఎపై గెలిచింది. తొలుత భారత్-ఎ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 85 పరుగులే చేసింది. అనంతరం ఇంగ్లండ్ వికెట్ మాత్రమే కోల్పోయి మరో 69 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. కాగా, బ్యాటింగ్ ప్రాక్టీస్ కోసం ఇంగ్లండ్ ఓవర్లన్నీ (20) ఆడి 4 వికెట్లకు 210 పరుగులు చేసింది.

రిజర్వ్ బలాన్ని పెంచుదాం..

మహిళల క్రికెట్‌పై బీసీసీఐ ఆలోచన



జులన్-మిథాలీ

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు 0-3తో వైట్‌వాష్‌కు గురవ్వడంతో బీసీసీఐ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. రిజర్వ్ బెంచ్‌ను పటిష్ఠం చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. దీంట్లో భాగంగా మరిన్ని భారత్ 'ఎ' పర్యటనలకు చోటివ్వాలని అనుకుంటోంది. అంతే కాకుండా పేసర్లు, స్పిన్నర్లు, వికెట్ కీపర్లను ఎంపిక చేసి వారిని ఈ నెలాఖరున ఆరంభమయ్యే జాతీయ క్రికెట్ శిబిరం (ఎన్‌సీఏ)లో పరీక్షించాలని సెలెక్టర్లకు తెలిపింది. వెటరన్స్ మిథాలీ రాజ్, జులన్ గోస్వామి ఇంకా ఎంతోకాలం క్రికెట్ ఆడలేరు కాబట్టి జట్టు బలాన్ని పెంచడానికి ఇదే సరైన సమయమని బోర్డు భావిస్తోంది. ఆసీస్‌తో సిరీస్‌కు జులన్ గోస్వామి గాయం కారణంగా ఆడకపోవడంతో జట్టు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది. మరోవైపు ఈ సిరీస్‌లో వైఫల్యంపై సీఓఏ సభ్యురాలు డయానా ఎడుల్జీ, మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేమలత కాలా (సెలెక్షన్ కమిటీ చీఫ్), రత్నాకర్ శెట్టి (కన్వీనర్)లతో కూడిన కమిటీ ఈనెల 28న సమావేశం కానుంది. 'ఆసీస్‌తో సిరీస్ తర్వాత భారత జట్టులో మరింత నాణ్యమైన పేసర్లు, స్పిన్నర్లు ఉండాల్సిన అవసరం కనిపించింది. మన స్పిన్నర్లను వారు చాలా స్వేచ్ఛగా ఆడారు. కానీ వారితో మన బ్యాట్స్‌వుమెన్ ఇబ్బంది పడ్డారు. బ్యాటింగ్ విభాగాన్ని పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉంది' అని ఎడుల్జీ అభిప్రాయపడ్డారు.

మరో రెండేళ్లు పడుతుంది: మిథాలీ

సమర్థవంతమైన రిజర్వ్ బెంచ్ కావాలంటే కనీసం రెండేళ్లయినా పడుతుందని భారత మహిళల జట్టు కెప్టెన్ మిథాలీ రాజ్ స్పష్టం చేసింది. గురువారం నుంచి ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలతో కలిసి భారత జట్టు ముక్కోణపు టీ20 టోర్నీ ఆడనుంది. 'ప్రపంచకప్ నుంచి తిరిగి వచ్చాకే భారత్ 'ఎ' పర్యటనలను ప్రారంభించాం. అందుకే మా ద్వితీయ శ్రేణి జట్టు తయారయ్యేందుకు రెండేళ్ల సమయం పట్టవచ్చు. నాణ్యమైన ఆటగాళ్లున్నప్పటికీ వారికి ఆడే అవకాశం రావాల్సి ఉంది. ఇక ఇంగ్లండ్, ఆసీస్ తమ కొత్త ఆటగాళ్లతో ఆడిస్తున్నప్పటికీ టీ20 సిరీస్‌లో ఆ జట్లు పటిష్ఠమైనవే' అని 35 ఏళ్ల మిథాలీ పేర్కొంది.

అద్దాలు పగులగొట్టింది షకీబ్



కొలంబో: ముక్కోణపు సిరీస్‌లో భాగంగా శ్రీలంక, బంగ్లాదేశ్ మ్యాచ్ తర్వాత జరిగిన విధ్వంసంపై నివేదిక వెలువడినట్టు సమాచారం. మ్యాచ్ ముగిశాక బంగ్లా ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్ అద్దాలను పగులగొట్టడంపై మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ నివేదిక తయారుచేశాడు. మైదాన సిబ్బందితో పాటు డ్రెస్సింగ్ రూమ్‌లోని క్యాటరింగ్ సిబ్బందిని విచారించడంతో పాటు సీసీటీవీ ఫుటేజ్‌ను బ్రాడ్ పరిశీలించాడు. మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లోకొచ్చిన బంగ్లా కెప్టెన్ షకీబల్ హసన్ తలుపును బలంగా కొట్టడంతో అద్దాలు పగిలిపోయినట్టు తేలింది.

సీమా కనబడుటలేదు!



న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడలకు ముందు భారత అథ్లెటిక్స్‌లో కలకలం. కామన్వెల్త్ జట్టులో సభ్యురాలైన ప్రముఖ డిస్కస్ త్రోయర్ సీమా పునియా కనిపించడంలేదు. మొత్తం 30మందిలో ఇప్పటికే 24మంది ఆసీస్ చేరుకోగా.. మిగిలిన ఆరుగురు త్వరలోనే పయనమవనున్నారు. అయితే, ఈ రెండు బృందాల్లోనూ సీమా లేకపోవడం గమనార్హం. 'సీమా ఎక్కడుందో నాకు సమాచారం లేదు. ఆమె ఆస్ట్రేలియా వెళ్లలేదు.. అలాగని పటియాల శిక్షణ కేంద్రంలోనూ లేదు' అని భారత అథ్లెటిక్స్ జట్టు చీఫ్ కోచ్ బహదూర్ సింగ్ వెల్లడించాడు. కాగా రియో ఒలింపిక్స్‌కు ముందు సీమా శిక్షణ శిబిరానికి రాకుండా సొంతంగా రష్యా వెళ్లి శిక్షణ తీసుకుంది.

ఆ 39 మంది చనిపోయారు!

- ఐఎస్ ఉగ్రవాదుల రక్తకేళికి బలి
- మోసులో మృతదేహాల గుర్తింపు
- రాజ్యసభలో సుష్మాస్వరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, బాగ్దాద్, మార్చి 20: ఇరాక్‌లో అపహరణకు గురయిన 39 మంది భారతీయులు చనిపోయినట్లు విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ రాజ్యసభలో వెల్లడించారు. వాయవ్య మోసుల్ ప్రాంతంలోని బడోష్ గ్రామ సమీపంలో వారి మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. బంధువుల డీఎన్ఏలను పరీక్షించి, ధ్రువీకరించుకొన్న తరువాతే తాము ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ప్రత్యేక విమానంలో మృతదేహాలను భారత్‌కు తీసుకొచ్చి, వారి కుటుంబసభ్యులకు అప్పగిస్తామని ప్రకటించారు. ఆమె చేసిన ప్రకటనతో పార్లమెంటులోనే కాక, దేశమంతటా విషాదఛాయలు అలుముకొన్నాయి. కూలినాలి పనులు చేసుకోవడానికి ఇరాక్‌కు వెళ్లిన భారతీయ బృందం.. నాలుగేళ్ల క్రితం మోసుల్‌లో ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) చెరలో చిక్కుకొంది. ఈ బృందంతోపాటు కిడ్నాప్‌నకు గురై.. తప్పించుకొన్న హర్జిత్ మాసీ అనే వ్యక్తి మాత్రం, 'నా కళ్ల ముందే వాళ్లందరినీ చంపేశారు' అని ఇన్నాళ్లుగా వాదిస్తున్నాడు. ఇరాక్‌లో ఇస్లామిక్ స్టేట్ తుడిచిపెట్టుకుపోయిన తరువాత, ఆ సంస్థ శిబిరాల్లో మన దౌత్యాధికారులు గాలింపు చేపట్టారు. ఈ బృందానికి విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ స్వయంగా నాయకత్వం వహించారు. ఎక్కడా వారి ఆచూకీ దొరకలేదు. గత ఏడాది జూలైలో పార్లమెంటులో సుష్మాస్వరాజ్ ఇదే విషయం ప్రకటించారు. "పూర్తిగా నిర్ధారించుకోకుండానే, ఒక వ్యక్తి చనిపోయాడని ప్రకటించడాన్ని మించిన పాపం లేదు" అని అప్పట్లో వ్యాఖ్యానించారు. చివరి ప్రయత్నంగా.. మోసుల్‌కు భారతీయ ఎంబసీ అధికారులు వెళ్లారు. ఆ ప్రాంతాల్లో పూడ్చిపెట్టిన సమాధులను స్థానిక అధికారుల సాయంతో తవ్వి.. పరిశీలించారు. ఈ క్రమంలోనే భారతీయుల మృతదేహాలు వెలికివచ్చాయి.


ఇరాక్‌లో ఉగ్రవాదుల రక్తకేళికి 39 మంది కార్మికులు బలైన వార్త విని అమృత్‌సర్‌లో విషాదంలో మునిగిపోయిన ఓ కార్మికుడి కుటుంబం

మోకాళ్లపై కూర్చోబెట్టి.. గుండ్ల వర్షం!

మోసుల్‌లోని ఓ ఫ్యాక్టరీలో భారతీయ కూలీలు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువమంది పంజాబీలు. హిమాచల్ ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్ నుంచి వలస వచ్చినవారు కూడా ఉన్నారు. తమ పని ముగించుకొని ఇళ్లకు వెళుతున్న ఈ బృందాన్ని 2014 జూన్‌లో ఉగ్రవాదులు అపహరించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం జారీచేసిన గుర్తింపు కార్డులను పరిశీలించి.. 40 మంది భారతీయులను వేరుచేశారు. ఆ కూలీల్లోని బంగ్లాదేశీయులను వేరే ప్రాంతానికి తరలించారు. భారతీయులకు మాత్రం తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. ఆ తర్వాత వీరిని బడోష్‌కు తీసుకెళ్లి.. వరుసగా మోకాళ్లపై కూర్చోబెట్టి.. కాల్పులు జరిపారు. ఒకరి వెంట ఒకరుగా భారతీయ బందీలు కుప్పకూలిపోయారు. ఈ టీమ్‌లోని హర్జిత్ మాసీ అనే వ్యక్తి తొడకు తూటా తగిలింది. కదిలితే చంపేస్తారనుకొని.. చనిపోయినట్టు హర్జిత్ నటించాడు. ఆ తరువాత అక్కడినుంచి తప్పించుకొన్నాడు.



నా నోరు నొక్కారు

మేం నలుగురం. ఇరాక్ నుంచి వచ్చినప్పటినుంచీ వ్యవసాయ కూలీగా పని చేసుకొని బతుకుతున్నా. ఇల్లు గడవడం కష్టంగా ఉంది. నాకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోండి. అలాగే, నాపై ప్రభుత్వం పెట్టిన మానవ అక్రమ రవాణా కేసును తీసివేయండి. ఇరాక్‌నుంచి వచ్చాక ఏడాది కాలం నన్ను ప్రభుత్వం నిర్బంధించింది. గుర్గావ్, ఢిల్లీ, బెంగళూరులో కస్టడీలో ఉంచింది. ఇరాక్‌లో నాతోపాటు ఉన్నవారంతా చనిపోయారనే విషయం బయటకు చెప్పొద్దని బెదిరించింది. వారి గురించి నాకేం తెలియదని, ఆ దేశం నుంచి పారిపోయి వచ్చానని చెప్పాలని ఒత్తిడి తెచ్చింది.
- హర్జిత్ మాసీ

హర్జిత్ ద్వారానే తొలిసారిగా ఈ విషయాలు బయటకు వచ్చాయి. అయితే, హర్జిత్ కథనాన్ని సుష్మ కొట్టివేశారు. 'హర్జిత్ తన గురించి చెప్పిందంతా కల్పితమే. బంగ్లాదేశీ ముస్లింనని నకిలీ ఐడీకార్డును చూపించి తప్పించుకొన్నాడు" అని సభకు వివరించారు.

మౌనం పాటించిన సభ

సుష్మాస్వరాజ్ రాజ్యసభలో చేసిన ప్రకటనతో సభ మొత్తం నిశ్శబ్దం ఆవహించింది. 'చాలా విచారకరం' అంటూ ఛైర్మన్ వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సూచనపై సభ్యులంతా లేచి నిలబడి.. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కాగా, ఇరాక్ నుంచి మృతదేహాలను తీసుకురావడం కోసం విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ బయలుదేరినట్టు సుష్మ తెలిపారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా 38 మృతదేహాలను గుర్తించామని, చివరి మృతదేహం విషయంలో మాత్రం 70శాతమే డీఎన్ఏ సరిపోలినట్టు చెప్పారు. వీరిలో 31 మంది పంజాబీలు, నలుగురు హిమాచల్ వాసులు, చెరో ఇద్దరు బిహార్, బెంగాల్‌లకు చెందిన వారు ఉన్నారని తెలిపారు.

ప్రభుత్వం దాచిపెట్టింది : బాధితులు

మోసుల్‌లో హత్యలకు గురయినవారిలో పంజాబ్‌లోని అమృత్‌సర్, తరన్‌తరాన్ జిల్లాలకు చెందిన ఎనిమిది మంది ఉన్నారు. సుష్మాస్వరాజ్ ప్రకటనతో వీరి కుటుంబాలు విషాదంలో కూరుకుపోయాయి. మొదటినుంచీ ప్రభుత్వం తమ దగ్గర ప్రతి విషయాన్ని దాచిందని బాధితులు వాపోయారు.

ఐఐటీ జేఏఎం ఫలితాల విడుదల

న్యూఢిల్లీ, మార్చి 20: పోస్టుగ్రాడ్యుయేషన్‌లో ఎమ్మెస్సీ అడ్మిషన్లకు నిర్వహించిన ఐఐటీ జేఏఎం-2018 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఐఐటీ-బాంబే ఒక ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 11న జరిగిన పరీక్షలకు హాజరైన అభ్యర్థులు http://jam.iitb.ac.in, http://joaps.iitb.ac.in వెబ్‌సైట్లలో తమ ఫలితాలను పొందవచ్చని తెలిపింది. డౌన్‌లోడ్ చేసుకున్న ఫలితాల కాపీలను అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించింది.

షాక్‌కు గురయ్యాను: రాహుల్



న్యూఢిల్లీ/కోల్‌కతా: ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) ఉగ్రవాదుల చేతికి చిక్కిన భారతీయుల మరణంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. '39 మంది భారతీయులు చనిపోయినట్లు నిర్ధారణ కావడం షాక్‌కు గురిచేసింది. తమ వారికి ఏమీ కాదని, క్షేమంగా తిరిగి వస్తారని ఇన్నాళ్లుగా ఎదురుచూసిన మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నాను' అని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇది మొత్తం దేశానికే విషాదకర సంఘటన అని రాజ్యసభ కాంగ్రెస్ పక్ష నేత గులాం నబీ ఆజాద్ అన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను నాలుగేళ్లుగా మభ్యపెట్టిందని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పార్లమెంట్ బయట ఆరోపించారు. మృతుల్లో ఎక్కువ మంది పంజాబ్‌కు చెందినవారే ఉన్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్ స్పందించారు. గుండె కోత మిగిల్చిన ఈ వార్త విని తన హృదయం ముక్కలైందంటూ ట్వీట్ చేశారు. కాగా మూడేళ్లకు పైగా బాధిత కుటుంబాల భావోద్వేగాలతో ప్రభుత్వం ఆటలాడుకుందని కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ప్రతాప్‌సింగ్ బజ్వా ఆరోపించారు. ఇన్నాళ్లుగా తప్పుడు సమాచారం ఇచ్చినందుకు సుష్మాస్వరాజ్ తన పదవికి రాజీనామా చేయాలని ఆప్ పంజాబ్ ఎమ్మెల్యే కన్వర్ సంధూ డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. భారతీయుల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

లోక్‌సభలో కాంగ్రెస్ చెప్పనివ్వలేదు: సుష్మా



న్యూఢిల్లీ, మార్చి 20: ఇరాక్‌లో 39 మంది భారతీయులు హతమైన విషయంపై లోక్‌సభలో ప్రకటన చేయకుండా కాంగ్రెస్ అడ్డుపడిందని విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ అన్నారు. పార్లమెంటు వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సభా వ్యవహారాలకు ఆటంకం కలిగించడం ద్వారా కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. దీనిపై ఆ పార్టీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అన్న చనిపోయాడంటే నమ్మలేను: మన్జిందర్‌సింగ్ సోదరి గుర్పిందర్

చండీగఢ్: ఇరాక్‌లో తన అన్న చనిపోయాడంటూ వస్తున్న వార్తలను తాను నమ్మలేనని మృతుల్లో ఒకరైన మన్జిందర్‌సింగ్ సోదరి గుర్పిందర్ కౌర్ అన్నారు. ఇన్నాళ్లూ తన అన్న బతికే ఉన్నాడని, ఎక్కడ ఉన్నాడో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ చెబుతూ వచ్చారని తెలిపారు. టీవీల్లో అతడు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయని, ఇందులో దేనిని నమ్మాలో తెలియడం లేదని అన్నారు.

ఎకాయెకి అరెస్టులు కుదరవు

- ముందస్తు అనుమతి తప్పనిసరి
- ప్రభుత్వోద్యోగులకైనా, ఇతరులకైనా...
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంలో సుప్రీం కీలక మార్పులు

న్యూఢిల్లీ, మార్చి 20: ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం దుర్వినియోగమవుతోందని కొంతకాలంగా వస్తున్న విమర్శలను దృష్టిలో పెట్టుకుని, సుప్రీంకోర్టు సోమవారం- 1989 నాటి ఆ చట్టంలో కొన్ని కీలక మార్పులు చేసింది. ఇకపై ముందస్తు అనుమతి లేకుండా ఈ చట్టం కింద ప్రభుత్వోద్యోగులను అరెస్ట్ చేయడం కుదరదు. ప్రభుత్వ ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ఒకవేళ ఆరోపణలకు గురయ్యే వ్యక్తి ప్రైవేటు ఉద్యోగి అయినా వెంటనే అరెస్ట్ చేయకూడదు. జిల్లా సీనియర్ సూపరింటిండెంట్ ఆ కేసును పరిశీలించి, అనుమతి ఇచ్చాకే అరెస్ట్ చేయాలి. జస్టిస్ ఏకే గోయల్, జస్టిస్ యూయూ లలిత్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. తమను అవహేళన చేశారంటూ తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేస్తే.. పోలీసులు వాటిని అనుమతించరాదని కోర్టు స్పష్టం చేసింది. సుభాష్ కాశీనాథ్ మహాజన్ అనే ప్రభుత్వోద్యోగి బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వేసిన అప్పీలు మీద బెంచ్ ఈ తీర్పిచ్చింది.



కోర్టు ఉత్తర్వుల్లో ముఖ్యాంశాలివీ..

- పుట్టుకను హేళన చేస్తూ తమను అవమానించారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే మొదటగా దానిపై ప్రాథమిక దర్యాప్తు చేయాలి
- ఒకవేళ అరెస్ట్ చేయాల్సి వస్తే.. నిందారోపణలు చేసిన వ్యక్తి ప్రభుత్వోద్యోగి అయినపుడు అపాయింటింగ్ అథారిటీని పోలీసులే సంప్రదించాలి. దీనిని కోర్టుకు తెలియజేయాలి.
- దూషణలకు పాల్పడ్డ, లేక దాడులకు పాల్పడ్డ వ్యక్తి ప్రభుత్వేతర లేదా ప్రైవేటు సంస్థ ఉద్యోగి అయినపుడు.. కేసును జిల్లా ఎస్పీ పరిశీలనకు పంపాలి. అయితే.. అంతకు ముందు బాధితుడు చెబుతున్న విషయం నిజమేనా? లేక వేరే ఉద్దేశాలతో అభియోగాలు మోపుతున్నాడా? అన్నది డీఎస్పీ స్థాయి అధికారి దర్యాప్తు చేసి, నివేదికను ఎస్పీకి పంపాలి.
- కేసు కోర్టు విచారణకు వచ్చినపుడు.. మెజిస్ట్రేట్లు తమ వివేచన ప్రదర్శించాలి. కేసు అన్ని రకాలుగా పరిశీలనార్హమా? కాదా? అన్నది తక్షణం తేల్చాలి. ఆ తరువాతే అరెస్ట్ పొడిగింపునకు, విచారణకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.
- కేసు ఉద్దేశపూర్వకంగా బనాయించినదని, అందులో దురాలోచన ఉందని జడ్జి భావించినపుడు.. యథేచ్ఛగా ముందస్తు బెయిలు ఇచ్చేయవచ్చు.
- ఈ కేసు వ్యక్తి స్వేచ్ఛను హరిస్తుందా? లేదా? అన్నది కూడా చూడాలి. ఆర్టికల్ 21 ప్రకారం.. ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా బతికే అవకాశం ఉంది. ఆరోపణలకు గురైన వ్యక్తి కేవలం తప్పుడు కేసుల వల్ల దీన్ని కోల్పోరాదు. న్యాయ స్థానాలు దీన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

రానున్నది గడ్డుకాలం!

- 2050 నాటికి 570 కోట్ల మందికి చుక్క నీరు దొరక్కపోవచ్చు
- బ్రెజిల్ ప్రపంచ నీటి సదస్సులో ఐక్య రాజ్య సమితి హెచ్చరిక

బ్రెజీలియా(బ్రెజిల్), మార్చి 20: నీటి ఎద్దడి ప్రపంచ దేశాలను గడగడలాడిస్తోంది. దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో కళ్ల ముందు కనిపిస్తూనే ఉంది. వేసవికి ముందే ఈ దుస్థితి రావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇలాంటి తరుణంలో బ్రెజిల్‌లోని బ్రెజీలియా పట్టణంలో ప్రారంభమైన '8వ వరల్డ్ వాటర్ ఫోరమ్' నీటి ఎద్దడిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. 15 దేశాధినేతలు, 300 మంది మేయర్లు, వందలాది మంది నిపుణులు, దాదాపు 40 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనే అవకాశం ఉంది. 'ప్రపంచ నీటి అభివృద్ధి-2018' పేరుతో ఐక్యరాజ్యసమితి రూపొందించిన నివేదికపై ప్రధానంగా చర్చిస్తారు. ఏటా ఒక నెలలో 360 కోట్ల మంది ప్రజలకు నీరు లభించడం లేదని ఆ నివేదికలో ప్రస్తావించారు. ఇది ప్రపంచ జనాభాలో దాదాపుగా సగం కావడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. 2050 నాటికి ఈ సంఖ్య 570 కోట్లకు చేరుకునే ప్రమాదం ఉందని నివేదికలో హెచ్చరించారు. 'నీటిని పంచుకుందాం' అనే నినాదంతో మొదలైన ఈ సదస్సులో బ్రెజిల్ అధ్యక్షుడు మైఖేల్ టిమర్ ప్రారంభోపన్యాసం చేస్తూ.. 'నీటిని కోల్పోవడానికి ఇంక ఎంత మాత్రం సమయం లేదు' అని హెచ్చరించారు. 'ప్రకృతిని రక్షించుకోకపోతే మానవ జీవితం ప్రమాదంలో పడుతుందనడంలో సందేహం లేదు. ఈ విషయంలో భిన్నాభిప్రాయమూ లేదు' అని ఆయన అన్నారు. బ్రెజిల్‌లో సమృద్ధిగా తాగునీటి వ్యవస్థ ఉన్నా.. కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. అందుకే 2017 జనవరి నుంచి అక్కడ రేషన్ పద్ధతిలో నీటి సరఫరా చేస్తున్నారు. 'నీటి సంరక్షణ పద్ధతులు పెరగాలి. నీరు భూమిలో ఇంకేలా చేయాలి. ఇది వ్యవస్థీకృతంగా ఉండాలి' అని ఐరాస నివేదిక సూచిస్తున్నట్లు సర్వే చీఫ్ ఎడిటర్ రిచర్డ్ కాన్నర్ తెలిపారు.

రక్తపాతం సృష్టిస్తాం!

- అంగుళం భూమినీ వదులుకోం
- అందుకోసం ఎంతకైనా తెగిస్తాం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హెచ్చరికలు



బీజింగ్, మార్చి 20: అంగుళం భూమిని కూడా వదులుకొనేందుకు చైనా సిద్ధంగా లేదని ఆ దేశ అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే రక్తపాతానికి కూడా వెనకాడబోమన్నారు. అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైనా.. ఆ పదవిలో జీవితాంతం కొనసాగనున్న జీ మంగళవారం చైనా పార్లమెంటులో జాతినుద్దేశించి ప్రసంగించారు. చైనా పునరుజ్జీవమే దేశ ప్రజల అతిపెద్ద కల అని చెప్పారు. "దేశానికి చెందిన ఒక్క అంగుళం భూమిని కూడా వదులుకొనే ప్రసక్తే లేదు. ఇదే చైనా ప్రజల దృఢ నిశ్చయం" అని తేల్చిచెప్పారు. సాధారణంగా ప్రధాని నిర్వహించే విలేకర్ల సమావేశంతో పార్లమెంటు సమావేశాలు ముగుస్తాయి. కానీ, తొలిసారి ఎన్‌పీసీ ముగింపు సమావేశంలో అధ్యక్షుడు జీ ప్రసంగించారు. చైనాకు ఇరుగుపొరుగు దేశాలతో అనేక వివాదాలు కొనసాగుతున్నాయి. భారత్‌తో సరిహద్దు వివాదాలు, దక్షిణ చైనా సముద్రంలోని దీవులపై జపాన్, వియత్నాం, ఫిలిప్పీన్స్, మలేసియా, బ్రూనై, తైవాన్‌లతో వివాదం కొనసాగుతోంది. అయినా జీ ఏ ఒక్క దేశాన్ని ప్రస్తావించకుండా పరోక్ష హెచ్చరికలు చేశారు. తాను ప్రజలకు సేవకుడిగా ఉంటూ పనిచేస్తానన్నారు. చైనా అంటే ఏంటో నిరూపించుకునేందుకు అవసరమైన సామర్థ్యాలన్నీ తమకు ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం 170 ఏళ్లుగా పోరాడుతున్నామని, తాజాగా ఆ లక్ష్యానికి అతి చేరువగా వచ్చామని స్పష్టం చేశారు. చైనా పునరుజ్జీవమే 130 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అని, అది వాస్తవరూపం దాల్చే సమయం ఆసన్నమైందని చెప్పారు. మరోవైపు అధికార కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనా నాయకత్వం కనుసన్నల్లో పనిచేయాలని 20 లక్షల మంది సైనికులు, ప్రభుత్వ సంస్థలను జీ ఆదేశించారు.

జిన్‌పింగ్‌కు మోదీ అభినందనలు

బీజింగ్, మార్చి 20: చైనా అధ్యక్షుడిగా ఎన్నికైన జిన్‌పింగ్‌ను భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. జిన్‌పింగ్‌కు ఫోన్ చేసిన మోదీ.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను కోరుకున్నట్లు చైనా అధికార పత్రిక జిన్‌హువా పేర్కొంది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.